ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM, VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM

11-10-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 251, పేజీలు : 10+6 వెల : 6.50

ముగ్గురు ఆర్థిక వేత్తలకు నోబెల్ పురస్కారం 2లో

న్యాయమూర్తుల నియామకం నిలిపివేత 5లో

## రాజకీయ కురువృద్ధుడు ములాయం ఇకలేరు



**దీర్ఘ అస్వస్థతతో ఆసుపత్రిలో మృతి**

**రాజకీయ ప్రయోగాలలో ఆరితేరిన దిట్ట.. యుపికి మూడుసార్లు ముఖ్యమంత్రి**

సమాజ్‌వాది పార్టీ అధినేతగా జాతీయ రాజకీయాల్లోనూ కీలక పాత్ర

బడుగువర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషిచేసిన నేత

**లక్నో, అక్టోబరు 10:** ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాది పార్టీ చీఫ్ ములాయం సింగ్ యాదవ్ కన్నుమూశారు. ఆయన వయస్సు 82 సంవత్సరాలు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. గురుగావ్‌లోని మేదాంత ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆదివారం మధ్యాహ్నం ఆరోగ్య పరిస్థితి మరింత విషమించడంతో వెంటనే ఆయనను ఐసియూకు తరలించారు. ఆయన ప్రాణాలను నిలపడానికి డాక్టర్లుశాయశక్తులా ప్రయత్నించారు. అత్యాధునిక వైద్య సేవలను అందించారు అయినప్పటికీ ఫలితం లేకపోయింది. సోమవారం ఉదయం ఆయన కన్నుమూశారు. శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు ములాయం సింగ్ యాదవ్. దీన్ని గమనించిన డాక్టర్లు హుటాహుటిన ఐసియూ నంబర్ 5కి తరలించారు. ఆంకాలజీ స్పెషలిస్ట్ డాక్టర్ నితిన్ సూద్, డాక్టర్ సుశీల కఠారియా పర్యవేక్షణలో చికిత్స అందించారు. ములాయం సింగ్ యాదవ్‌ను ఐసియూలోకి తరలించినట్లు సమాచారం అందిన వెంటనే కుమారుడు, మాజీ ముఖ్యమంత్రి అఃలేష్ యాదవ్, కోడలు డింపుల్ యాదవ్, తమ్ముడు శివపాల్‌సింగ్ యాదవ్ హుటాహుటిన మేదాంత ఆసుపత్రికి చేరుకున్నారు. ములాయం సింగ్ యాదవ్‌కు ఇద్దరుభార్యలు. వారిద్దరూ మరణించారు. ≫2

## రాష్ట్రంలో అనుబంధ పరిశ్రమలకు పెద్దపీట



మచిలీపట్టణం, దొనకొండ, రామాయపట్నం, భావనపాడుల్లో పారిశ్రామిక నోడల్స్ అభివృద్ధి

రామాయపట్నం పోర్టులో 2024 మార్చినాటికి కార్యకలాపాలు,2023 డిసెంబర్‌కు పోర్టు పనులు పూర్తి

జువ్వలదిన్నె, నిజాంపట్టణం, మచిలీపట్టణం, ఉప్పాడ పిషింగ్ హార్బర్ల పనులు జూన్ 2023కు పూర్తి

డిసెంబర్ మాసాంతానికి రాష్ట్రంలో పూర్తి స్థాయిలో ఇంటర్నెట్ సదుపాయం, డిజిటల్ లైబ్రరీలు: సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని పోర్టులను ఆసరాగా చేసుకుని అనుబంధ పారిశ్రామికాభివృద్ధికి పెద్దపీట వేయాలనే లక్ష్యంతో కార్యాచరణను రూపొందించినట్లు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. విశాఖ పట్టణం- చెన్నయి ఇండస్ట్రియల్ కారిడార్‌లో ఇప్పటికే ఉన్న పారిశ్రామిక నోడల్స్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. దీంతో పాటుగా మచిలీపట్టణం, దొనకొండ, రామయపట్నం నోడ్‌లనుకుడా ఏర్పాటు చేయాలన్న అధికారుల ప్రతిపాదనలను ఆమోదించారు. అదే దిశలో భావనపాడు నోడ్‌ను అభివృద్ధి చేయాలన్నారు.
నోడల్ ఏర్పాటు, అందుకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు, ఇతరంశాలకు సంబంధించిన అధ్యయనానికి ఇద్దరు లేదా ముగ్గురు ఐఎఎస్ అధికారులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు. మౌలిక సదుపాయాలపై తన మజిలీ కార్యాలయంలో సిఎం జగన్ సోమవారం ఉన్నత స్థాయి సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఐపిబీలో గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ప్రాజెక్టులు వీలైనంత త్వరగా ప్రారంభమయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని రకాలుగా ఆయా పారిశ్రామిక సంస్థలకు చేయూతను ఇవ్వాలన్నారు. పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు కల్పించే సంస్థలకు అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. ఎస్ఐపిబిలో గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ప్రాజెక్టులకు చేయూతను ఇచ్చేందుకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని సిఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు. ఇందులో సిఎస్, సిఎంఓ అధికారులు ఉండేలా చూడాలని సిఎం జగన్ అన్నారు. అనుమతుల్లో జాప్యం లేకుండా నిర్ణీత కాల వ్యవధిలోగా వాటికి క్లియరెన్స్ ఇచ్చే విధంగా చూడాలన్నారు. పోర్టులు, పిషింగ్ ≫2

## మాది బిజినెస్ ఫ్రెండ్లీ సర్కార్

**ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో రాష్ట్రాన్ని మూడేళ్లుగా నంబర్ వన్‌గా నిలిపాం**

**హైదరాబాద్-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌తో జిల్లాలో కనీవిని ఎరుగని అభివృద్ధికి అవకాశం**




**అనంతపురం, అక్టోబరు 10 ప్రభాతవార్త బ్యూరో :** వ్యాపారస్తులను దోచుకునే వారిలాగా కాకుండా రాష్ట్ర ఆర్థికాభివృద్దిలో భాగస్వాములుగా చూసే ప్రభుత్వం నేడు అధికారంలో ఉందని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ, శాసన సభ వ్యవహారాల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పేర్కొన్నారు. గతంలో జై జవాన్-జై కిసాన్ నినాదాల ద్వారా స్థానికులను, రైతులను సమాజంలో ఉన్నతంగా చూసినట్టుగా నేడు రాష్ట్రప్రభుత్వం వ్యాపారస్తులను అంతే ఉన్నతంగా చూస్తోందన్నారు.
సోమవారం మధ్యాహ్నం స్థానిక జడ్పి సమావేశ మందిరంలో మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, జిల్లా వాణిజ్య సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషా శ్రీచరణ్, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ చీఫ్ కమిషనర్ గిరిజ శంకర్, ఎంపి తలారి రంగయ్య, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, నాటక అకాడమి చైర్‌పర్సన్ హరిత, పాలిసీ కమిషనర్ రవి శంకర్, సేల్స్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ జె.నీరజ, వ్యాపార సంస్థలు, సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులను ఉద్దేశించి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడుతూ.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం విధానపరంగా తీసుకుంటున్న చర్యల కారణంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో రాష్ట్ర పరంగా మూడేళ్ల నెంబవర్ వన్‌గా నిలుస్తూ వస్తోందన్నారు. ఎగుమతుల్లో మూడేళ్ల కాలంలో 7వ స్థానం నుంచి 4వ స్థానానికి ఎగబాకిందన్నారు. వ్యాపార వేత్తలకు నైపుణ్యం కలిగిన సిబ్బందిని అందించేందుకు నియోజకవర్గా నికి ఒక స్కిల్ డెవలప్‌మెంట్ హబ్ ≫2

## అరసవిల్లి పాదయాత్ర విరమించండి

**మంత్రి అమర్‌నాథ్ పిలుపు**

**అల్లిపురం (విశాఖపట్నం), అక్టోబరు 10, ప్రభాతవార్త :** విశాఖలో రాజధాని వద్దన్న అచ్చెన్నాయుడు ఆ వాఖ్యాలను ఇక్కడి వారంతా ఖండిస్తున్నారు. ఏనాడూ ఉత్తరాంధ్ర అభివృద్ధి కొరని అచ్చెన్నాయుడు చంద్రబాబు బంట్రోతులా బూట్లు నాకుతున్నారు. ఇక్కడ రాజధాని వద్దంటే తమవంతుగా మౌనం వహించండి అచ్చెన్నాయుడుకు సిగ్గుంటే వైఖరి మార్చుకోవాలి అని మంత్రి గుడివాడ అమర్నాథ్ హెచ్చరించారు. ఈనెల 15వ భారీ స్థాయిలో విశాఖ గర్జన ఆ ప్రదర్శనకు అన్ని చోట్ల నుంచి భారీ మద్దతు వపన్‌కళ్యాణ్‌వి అర్థం లేని విమర్శలు ట్వీట్లు చంద్రబాబు పవన్‌కళ్యాణ్ ఇద్దరూ ఒక్కటే నాడు వికేంద్రీకరణను సమర్థించిన పవన్‌కళ్యాణ్ ఒక్కసారి ఏం మాట్లాడారో గుర్తు చేసుకోవాలని పవన్‌కు మంత్రి సూచించారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ వికేంద్రీకరణకు మద్దతుగా జేఏసీ పిలుపు మేరకు ఈనెల 15న భారీ ర్యాలీ నిర్వహించబోతున్నాం విశాఖ గర్జనకు ఎక్కడికక్కడ అందరూ మద్దతు ప్రకటిస్తున్నారు. ప్రజల నుంచి కూడా మంచి స్పందన వస్తోంది. మళ్లీ మనకు గొప్ప అవకాశం వచ్చింది కాబట్టి వదులుకోవద్దు అని ప్రాంత ప్రజలు స్పష్టం చేస్తున్నారన్నారు.

## 5 ఆలయ పాలక మండళ్లకు ఆమోదం

**- మంత్రి సత్యనారాయణ**

**సచివాలయం, అక్టోబరు 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఐదు దేవాలయాల పాలక మండళ్లకు ఆంధ్రప్రదేశ్ ధార్మిక పరిషత్ ఆమోదం తెలిపినట్లు ఉపముఖ్యమంత్రి, దేవాదాయ, ధర్మాదాయ శాఖమంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. ముత్యాలమ్మవారి దేవాలయం(ముత్యాలమ్మపురం, తాడేపల్లిగూడెం), శ్రీవెంకటేశ్వరస్వామి వారి దేవస్థానం (అమలాపురం కోనసిమ జిల్లా), శ్రీ సోమేశ్వరస్వామి దేవాలయం (గుణుపూడి, భీమవరం), శ్రీనీల మణి దుర్గా అమ్మవారి దేవాలయం (పాతపట్నం, శ్రీకాకుళం జిల్లా), శ్రీ కోదండరామ స్వామి దేవాలయం (తిమ్మయ్యపట్నం, తిరుపతి జిల్లా) దేవాలయాల పాలక మండళ్లకు రాష్ట్ర ధార్మిక పరిషత్ ఆమోదం తెలిపింద ≫2

## లోన్ యాప్స్ వేధింపుల కట్టడికి టోల్‌ఫ్రీ నంబర్

**విజయవాడ,అక్టోబరు10,ప్రభాతవార్తప్రతినిధి:** లోన్ యాప్స్ వేధింపుల నిరోధానికి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హోంశాఖ అధికారులు సోమవారం టోల్ ఫ్రీ నెంబరు1930ను విడుదల చేసారు. ఈ సందర్భంగా లోన్ యాప్‌ల వేదింపులపై బాధితులేవ్వరు భయం ఇబ్బంది పడనవసరంలేదని హోంశాఖ స్పష్టం చేసింది. వేదింపులు ఎదురైనప్పుడు 1930కి ఫోన్ చేస్తే తక్షణ స్పందన ఉంటుందని స్పష్టం చేసింది. క్షణాల్లో ఎటువంటి పూచికత్తు లేకుండానే రుణాలు ఇస్తామంటూ కొన్ని యాప్‌లు వినియోగదారులకు నమ్మబలుకుతున్నాయి. వినియోగదారుడు వద్దన్నా, కాల్స్ చేసి మరి రుణం తీసుకునే విధంగా ప్రేరేపిస్తున్నాయి. వారి మాయలో పడిగాని, అవసరాల కోసం గాని రుణాలు తీసుకున్న వారిని మానసికంగా వేధిస్తున్నాయి. వారి సమాచారాన్ని అందరికి తెలియజేస్తూ..ఫోటోలను మార్ఫింగ్ చేసి ప్రదర్శించడం, రాయడానికి వీలులేని భాషలో దూషిస్తున్నాయి. దీంతో అప్పు తీసుకున్న వారు మానసిక క్షోభకు గురికావడంతో పాటు, ఎవ్వరి ముందు తలెత్తుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. చదువుకునే యువతులనుంచి, చిన్నారి పిల్లలతోకలిసి కుటుంబాలకు కుటుంబాలు ఈ యాప్ వేదింపులతో ఆత్మహత్యచేసుకున్న ఘటనలు చోటు చేసుకున్నాయి.



SAATCHI & SAATCHI



సోమవారం ఉక్రెయిన్ రాజధాని కీవ్‌పై రష్యా ఉధృతంగా క్షిపణిదాడి జరిపిన దృశ్యం

# ములాయం ఇకలేరు

2003లో ఆయన మొదటి భార్య మాలతీ దేవి కన్నుమూశారు. ఆ తర్వాత సాధన గుప్తాను వివాహనం చేసుకున్నారు. ఈ యేడాది జులైలో ఆమె తుదిశ్వాస విడిచారు. కాలేయ వ్యాధితో బాధపడిన సాధన గుప్తా ఇదే మేదాంత ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నారు. కాగా దేశంలోనే అతిపెద్ద రాష్ట్రం ఉత్తరప్రదేశ్‌కు మూడుసార్లు ములాయం సింగ్ యాదవ్ ముఖ్యమంత్రిగా పనిచేశారు.

1989, 1993, 2003లో ముఖ్యమంత్రిగా బాధ్యతలను నిర్వర్తించారు. కేంద్రమంత్రిగా వేర్వేరు శాఖలకు ప్రాతినిథ్యాన్ని వహించారు. కుమారుడు అఖిలేష్ యాదవ్ పూర్తిస్థాయిలో క్రియాశీలక రాజకీయాల్లోకి ప్రవేశించిన తర్వాత, ఆయన దూరమయ్యారు. అదే సమయంలో వయస్సు మీదపడడం, అనార్యోగం చుట్టుముట్టడంతో పూర్తిస్థాయిలో రాజకీయాలకు దూరంగా ఉంటూ వచ్చారు.

ములాయం సింగ్ మృతిపట్ల దేశవ్యాప్తంగా సంతాపాలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సంతాపం తెలిపారు. ములాయం సింగ్ యాదవ్‌తో వేర్వేరు సందర్భాల్లో కలిసి దిగిన కొన్ని పాత ఫొటోలను ప్రధాని మోడీ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆయనతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ సమాచారం తెలిసిన వెంటనే అమిత్ సా, గురుగావ్ మేదాంత ఆసుపత్రికి వెళ్లారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ముఖ్యమంత్రులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కెసిఆర్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అఖిలేష్ యాదవ్, ఇతర కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ప్రముఖ సోషలిస్టు నాయకుడు రామ్ మనోహర్ లోహియా, స్వాతంత్ర్య సమరయోధులు రాజ్ నారాయణ్ వంటి నేతల స్ఫూర్తితో ములాయం రాజకీయాల్లోకి వచ్చారని పేర్కొన్నారు. దేశంలోనే అతిపెద్ద రాష్ట్రానికి మూడుసార్లు ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం పనిచేశారని కెసిఆర్ అన్నారు.

## రాష్ట్రంలో ఏడు జిల్లాలకు డిఎంహెచ్‌వోల నియామకం

**విజయవాడ.అక్టోబరు10,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని ఏడు జిల్లాలకు కొత్తగా వైద్యఆరోగ్య శాఖ(డీఎంహెచ్‌వో)లను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అల్లూరి సీతారామరాజు జిల్లాకు డాక్టర్ జమాల్‌పాషాను, తూర్పుగోదావరి జిల్లాకు డాక్టర్ కె.వెంకటేశ్వరరావును, పశ్చిమ గోదావరి జిల్లాకి డాక్టర్ డి.మహేశ్వరరావు, బాపట్లకు విజయమ్మ, చిత్తూరుకు వై.వెంకటేశ్వర రావును, శ్రీసత్యసాయి జిల్లాకు కృష్ణారెడ్డిని, కాకినాడ జిల్లాకు డాక్టర్ శాంతి ప్రభలను డీఎంహెచ్‌వోలుగా ప్రభుత్వం నియమించింది. వీరంతా వెంటనే విధుల్లో చేరాల్సి ఉంటుంది. ఈ నెలల్లో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను ప్రభుత్వం అమలులో కి తీసుకుని వచ్చే ప్రయత్నాల్లో ఉంది. ఈ క్రమంలో రాష్ట్రంలో ఆయా జిల్లాలో ఖాళీగా ఉన్న డిఎంహెచ్‌వో పోస్టులను భర్తీ చేస్తోంది. ఇదే సందర్భంలో వైద్య విధాన పరిషత్ పరిధిలోని ఏరియా, సామాజిక వైద్యకేంద్రాల్లోను ఖాళీగా ఉన్న వైద్యాధికారుల పోస్టులను భర్తీ చేస్తోంది

# పరిశ్రమలకు పెద్దపీట

విషయంలోను పూర్తి స్థాయిలో నిర్మాణ జాప్యాన్ని నియంత్రించాలన్నారు. రామాయపట్నం పోర్టులో మార్చి 2024 నాటికి కార్యకలాపాలు ప్రారంభమయ్యేలా పనులు వేగంగా జరుగుతున్నాయని సమావేశంలో సీఎం జగన్‌కు వివరించారు. డిసెంబరు 2023నాటికి పనులు పూర్తయ్యే విధంగా ప్రయత్నించాలన్నారు. నవంబరు నుంచి మచిలీపట్టణం పోర్టు పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్న అధికారులు ఆ దిశలో ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు. అదే రీతిలో అధికారులు అన్నట్లుగానే డిసెంబరులో భావనపాడు పోర్టు పనులను డిసెంబరుల్లో ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. మొదటి విడుతలో నిర్మించనున్న జువ్వలదిన్నె. నిజాంపట్టణం, మచిలీపట్టణం, ఉప్పాడ పిషింగ్ హార్బర్ల పనుల పురోగతి మరింత వేగవంతంఆ ఉండాలన్నారు. 2023 జూన్ నాటికి వీటిని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రెండో దశలో, నిర్మించనున్న ఫిషింగ్ హార్బర్లు, పిష్ ల్యాండ్ సెంటర్ల నిర్మాణంపై శ్రద్ధ పెట్టాలన్నారు. రాష్ట్రానికి మంజూరైన బల్ డ్రగ్ పార్కు ఏర్పాటు చర్యలు ముమ్మరం కావాలన్నారు. ఇందులో కంపెనీలు పెట్టేందుకు ఇప్పటికే మేజర్ ఫార్మా కంపెనీల నుంచి ప్రతిపాదనలు వచ్చినట్లు సమావేశంలో అధికారులు వివరించారు. డిసెంబరు నాటికి రాష్ట్రంలో పూర్తి స్థాయిలో ఇంటర్నెట్ వినియోగాన్ని అమలులోకి తీసుకుని వస్తాయన్నారు. అప్పటి కల్లా అన్ని గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, పాఠశాలలు వీటన్నింటికి కుడా ఫైబర్ అనుసంధానం చేసే సౌకర్యం కల్పించాలన్నారు. 5జీ సేవలను గ్రామాలకు చేరవేయడంలో ఎపిఎస్‌ఎఫ్‌ఎల్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. దీని కోసం టెలికాం దిగ్గజాలతో కలిసి పని చేస్తున్నామని అధికారులు తెలిపారు. డిజిటల్ లైబ్రరీలు గ్రామాల్లో విప్లవాత్మక మార్పులకు దారి తీస్తాయన్నారు. వైఎస్సాఆర్ జిల్లా వేల్పులలో ఏర్పాటు చేసిన డిజిటల్ లైబ్రరీ ద్వారా సుమారు 30 మంది అక్కడ నుంచి ఐటీ ఉద్యోగాలు చేస్తున్న విషయాన్ని సీఎం జగన్ ప్రస్తావించారు. రాష్ట్ర వ్యాప్తంగా డిజిటల్ లైబ్రరీలు వస్తే ,యువకులు వర్క్ ఫ్రంహోం విధానంలో సొంత గ్రామాల నుంచి మెరుగైన ఉద్యోగాలు చేసుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. తాను తరచుగా చెబుతున్నట్లు రాష్ట్రంలో ఎంఎస్‌ఎంఈలకు అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో పరిశ్రమలు, వాణిజ్యం, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, ఐటి శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ, పరిశ్రమల శాఖప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాలవలవెన్, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్‌రావత్, పరిశ్రమల శాఖ డైరెక్టర్, ఏపీఐఐసీ వీసీ అండ్ ఎండీ ఎన్, భరత్‌గుప్తా, ఏపీ మారిటైం బోర్డు సీఈవో షన్మోహన్, ఎపి ఫైబర్ ఎండీ మధుసూధన్‌రెడ్డి, మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి, ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి, ఎపిఐఐడిసి చైర్‌పర్సన్ బండి పుణ్యశీల, ఏపీటీపీసీ కె.రవిచంద్రారెడ్డి, ఏపీఎండీసీ చైర్‌పర్సన్ షమీమ్ అస్లాం, ఏపీఎస్‌ఏఎల్ చైర్మన్ పూనూరు గౌతమ్‌రెడ్డి, ఇండస్ట్రీయల్ ప్రమోషన్ సలహాదారు రాజీవ్ కృష్ణ, ఇన్‌ఫ్రాస్టక్చర్ అండ్ ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ సలహాదారు లంక శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పాలక మండళ్లకు ఆమోదం

న్నారు. సోమవారం అమరావతి సచివాలయంలో నాలుగో బ్లాక్‌లో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 2009 తదుపరి 13 సంవత్సరాల తరువాత ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ ధార్మిక పరిషత్ తొలి సమావేశం సోమవవారం జరిగిందన్నారు. దేవాలయాలు, మఠాలకు సంబంధించి ప్రభుత్వానికి కూడా లేని అధికారాలు అత్యున్నతమైన అధికారాలు ధార్మిక పరిషత్‌కు రాజ్యాంగ పరిషత్‌కు రాజ్యాంగ పరంగా ఉన్నాయని ఆయన తెలిపారు. మఠాలకు సంబంధించి ముఖ్యంగా హాథీరాంజీ మఠం, బ్రహ్మంగారి మఠం, గాలిగోపురం మఠం, బ్రహ్మానంద మఠం, జగ్గయ్యపేట, అహోబిలం శ్రీ లక్ష్మి నృసింహస్వామి దేవస్థానంపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించి వాటి విధి, విధానాలను పరిశీలించడం జరిగిందన్నారు. హాథీరాం మఠం దాదాపు 650 సంవత్సరాల క్రితం ఏర్పడిందని, ఈ మఠానికి సంబంధించి కొన్ని నిర్ణయాలు తీసుకున్నామన్నారు. జగ్గయ్యపేటలతో బ్రహ్మానంద మఠానికి సంబంధించి సమగ్ర వివరాలపై నివేదిక రూపొందించి ధార్మిక పరిషత్‌కు అందజేసేందుకు ఒక ఉప కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

**నాయీ బ్రాహ్మణులకు కనీస వేతనంగా రూ.20 వేలు**

అసిస్టెంట్ కమిషనర్, డిప్యూటి కమిషనర్, జాయింట్ కమిషనర్ హోదా స్థాయి దేవాలయాల్లో పరిచేసే నాయి బ్రాహ్మణుల న్యాయమైన కోర్కెను సానుకూలంగా పరిశీలించాలని సిఎం జగన్ ఆదేశించారని ఉపముఖ్యమంత్రి తెలిపారు. వారి జీవనోపాధికి ఎటువంటి ఆటంకం కలుగకుండా ప్రతి నెలా వారికి కనీస వేతనం రూ.20 వేలు అందేలాచూడాలని కూడా ముఖ్యమంత్రి సూచించారన్నారు. అదేవిధంగా ప్రస్తుతం కేశఖండనకై వసూలు చేసే సొమ్ము రూ.25 నుంచి రూ.35కు పెంచాలని నాయీ బ్రాహ్మణులు కోరుతున్నారని ఈ విషయం కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు.



మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినిలో నిర్మించిన మహాకాళ్ లోక్‌లోని ఓ దృశ్యం. మంగళవారం ప్రధాని మోడీ ప్రారంభిస్తారు.

## వ్యక్తులపై కక్షతో సిఎం వ్యవస్థలను నాశనం చేస్తున్నాడు: చంద్రబాబు

**మంగళగిరి, అక్టోబరు 10, ప్రభాతవార్త :** అధికారంలో ఉన్నవారు వ్యక్తులపై కక్షతో వ్యవస్థలను నాశనం చేయకూడదు. రాష్ట్రంలో సీఎం జగన్ మొదటి నుంచి ఇదే చేస్తున్నారని టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అమరావతికి ప్రతిష్టాత్మకమైన విఐటి, ఎస్ఆర్ఎం వంటి విద్యాసంస్థలు వచ్చాయని అన్నారు. మన రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా వేల సంఖ్యలో విద్యార్థులు వచ్చి ఇక్కడ చదువుకుంటున్నారని తెలిపారు. అలాంటి సంస్థలు రాజధానిలో ఉండకూడదని కనీసం రోడ్ల సదుపాయం కల్పించకపోవడం, మరమ్మత్తులు చేయకపోవడం ఎంతటి దారుణమైన మానసిక స్థితి ఆయా సంస్థలకు వెళ్లడానికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎంత ఇబ్బంది పడుతున్నారో ఒక్కసారి ఆలోచించండన్నారు.

**మూలాయం సింగ్ మృతికి చంద్రబాబు సంతాపం**

మూలాయం సింగ్ యాదవ్ మరణవార్త ఎంతో భాద కలిగించింది. తనకు అత్యంత ఆప్తులు, సోదరుడని ఈ రోజు కోల్పోయాను అని చంద్రబాబు నాయుడు సంతాపం వ్యక్తంచేశారు. 4దశాబ్దాలుగా హుందా రాజకీయాలతో తనను ఎప్పుడూ ఆకట్టుకున్న నేత మూలాయం అన్నారు. తన ఆలోచనల ద్వారా లక్షలాది మంది జీవితాలను మార్చిన నేత మూలాయం సింగ్ యాదవ్ అని కొనియాడారు.

## మూడు రాజధానులు రాష్ట్ర అధోగతికా? పవన్ కల్యాణ్

**గుంటూరు, అక్టోబరు 10, ప్రభాతవార్త ప్రతినిధి:** మూడు రాజధానులకు అనుకూలంగా వైఎస్సార్సీ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలపై జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ మండి పడ్డారు. దేనికోసం వైకాపా ప్రభుత్వం గర్జనలు నిర్వహిస్తోందని ప్రశ్నించారు. మూడు రాజధానులతో రాష్ట్రాన్ని ఇంకా అధోగతి పాలు చేయటానికా? అని ధ్వజమెత్తారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అసెంబ్లీలో చెప్పినదానికి భిన్నంగా చేస్తున్నందుకా? అంటూనిలదీసారు. ఉత్తరాంధ్ర నుంచి వలసలు ఆపలేకపోయినందుకు, మత్స్యకారులకు సొంతతీరంలో వేటకు అవకాశంలేక గోవా, గుజరాత్, చెన్నై వెళ్ళిపోతున్నందుకు గర్జనలు నిర్వహిస్తున్నారా? అనిప్రశ్నించారు. విశాఖపట్నంలో రుషికొండను అడ్డగోలుగా ధ్వంసం చేసి తమ కోసం భవనం నిర్మించుకొంటున్నందుకా? దసపల్లా భూములను తమ సన్నిహితులకు ధారాదత్తం చేసేలా ఆదేశాలు ఇచ్చినందుకా సమాధానం చెప్పాలన్నారు.

### వారం - వర్జ్యం

**11-10-2022 మంగళవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
ఆశ్వయుజ మాసం, కృష్ణ పక్షం, కార్తి చిత్త
విదియ రా.12-53; అశ్విని సా.04-54
వర్జ్యం మ.12-51 ల 2-28
తిరిగి వర్జ్యం తె.2-48 ల 04-27
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

### వార్తాఫలం

**మేషం:** వివాదాలకు దూరంగా ఉండండి. వృత్తి విద్యాకోర్సుల్లో చేరతారు.

**వృషభం:** బ్యాంకు రుణాలు తీరుస్తారు. ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి.

**మిథునం:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. ప్రయాణ సూచన.

**కర్కాటకం:** అకారణంగా మానసిక సంఘర్షణకు లోనవుతారు. చర్చలు వాయిదా.

**సింహం:** శుభ కార్యాలకు హాజరవుతారు. చిరు వ్యాపారులకు లాభదాయకం.

**కన్య:** కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి. హోల్ సేల్ వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది.

**తుల:** అనుకోని సంఘటనలు జరుగుతాయి. బ్యాంకు రుణాలు మంజూరు.

**వృశ్చికం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. తీర్థ యాత్రలు చేస్తారు. గృహ ప్రాప్తి.


**ధనుస్సు:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి. సాహస నిర్ణయాలు అమలు.

**మకరం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. వాహన యోగం.

**కుంభం:** శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. ఉద్యోగులకు బాధ్యతలు అదనం.

**మీనం:** దేశాంతర ప్రయాణం చేస్తారు. ఎదురు చూస్తున్న ఉద్యోగం లభిస్తుంది.

*- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్*





# ఆర్థికశాస్త్రంలో ముగ్గురికి నోబెల్

## బెన్ షాలోమ్ బెర్నాంకే, డగ్లస్ డబ్ల్యూ డైమండ్, ఫిలిప్ హెచ్.డైబ్‌విగ్‌లకు అత్యున్నత పురస్కారం

**స్టాక్‌హోం:** ఆర్థికశాస్త్రంలో ఈ ఏడాది ప్రతిష్ఠాత్మక నోబెల్ బహుమతికి ముగ్గురిని ఎంపిక చేశారు. బ్యాంకులు, ఆర్థిక సంక్షోభాలపై పరిశోధనలకుగాను ప్రముఖ ఆర్థికవేత్తలు బెన్ షాలోమ్ బెర్నాంకే (అమెరికా), డగ్లస్ డబ్ల్యూ డైమండ్ (అమెరికా), ఫిలిప్ హెచ్.డైబ్‌విగ్ (అమెరికా)లను ఈపురస్కారానికి ఎంపిక చేసినట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ సోమవారం ప్రకటించింది. ఈ ముగ్గురు ఆర్థికవేత్తలు ఆర్థిక వ్యవస్థలపై, ముఖ్యంగా ఆర్థిక సంక్షోభాల సమయంలో బ్యాంకుల పాత్రపై కీలక పరిశోధనలు జరిపారు. బ్యాంకుల పతనాన్ని నివారించడం ఎందుకు ముఖ్యం..? అనేది వారి పరిశోధనల్లో ప్రధానాంశం. బ్యాంకులు చేయాల్సిందేమిటి.? ఆర్థిక సంక్షోభాల ప్రభావం వాటిపై తగ్గించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి..?లాంటి పలు అంశాలపై వీరు పరిశోధనలు జరిపారు. ఆధునిక బ్యాంకింగ్ వ్యవస్థలపై పరిశోధనలకు ఈ ముగ్గురు ఆర్థికవేత్తలు 1980ల్లోనే పునాదులు వేశారు. ఆర్థిక సంక్షోభాలను ఎదుర్కోవడంలో వీరు తమ పరిశోధనల ద్వారా చేసిన విశ్లేషణలు ఆచరణాత్మకంగా ఉపయోగపడ్తాయని పలువురుచెబుతున్నారు. డిపాజిట్లు, ఇన్సూరెన్స్‌లు, రుణాల విషయంలో డైమండ్, డైబ్‌విగ్‌ల పరిశోధనలు బ్యాంకుల నిర్వహణలో ఎంతో ఉపయోగపడనున్నాయి. ఈ ముగ్గురి పరిశోధనలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభాల్లో బ్యాంకులు మూసివేతకు గురి కాకుండా నివారించేందుకు ఉపయోగపడ్తాయని నోబెల్ ప్రైజ్ కమిటీ చైర్మన్ టోర్ ఎల్లింగ్‌సెన్ తెలిపారు.

# మాది బిజినెస్ ఫ్రెండ్లీ సర్కార్

ఏర్పాటు చేసి ప్రాంతీయ పరిశ్రమలకు అవసరమైన నిపుణులను తయారు చేసే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. మొదట ఫేజ్‌లో 66 స్కిల్ డెవలప్‌మెంట్ హబ్‌లు అభివృద్ధి చేస్తున్నామన్నారు. అదే విధంగా జిల్లాకు ఒక సెంటర్ ఫర్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేయనున్నామన్నారు.

**జిల్లాపై ప్రత్యేక శ్రద్ధ :**

అనంతపురం జిల్లాపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని, కేవలం అనంతపురం-కర్నూలు రెండు జిల్లాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి హైదరాబాద్-బెంగుళూరు ఇండస్ట్రియల్ కారిడార్ తీసుకొచ్చామన్నారు. దేశంలో రెండు జిల్లా లకోసం ఏర్పడుతున్న పారిశ్రామిక కారిడార్ ఎక్కడా లేదని తెలిపారు. ఇప్పటికే కియా, సిమెంట్-స్టీల్ పరిశ్రమలున్న జిల్లాలో ముందు ముందు ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ తరహాలో పారిశ్రామిక అభివృద్ధి కనిపించనుందన్నారు.

**పన్నుల భారాన్ని మోపబోము :**

వ్యాపారస్తులపై పన్నుల భారాన్ని తగ్గించేందుకు చిత్తశుద్ధితో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. జిఎస్టీ సమావేశాల్లో కేంద్రంలో మాట్లాడి చింతపండు, నాపరాయి, మామిడి పండ్లు, గుజ్జులపై జిఎస్‌టి తగ్గించడంలో సఫలీకృతమయ్యామన్నారు. రాష్ట్రంలో కమర్షియల్ ట్యాక్స్ శాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. పెద్ద పన్ను చెల్లింపుదారుల కోసం రాష్ట్రస్థాయిలో, డివిజనల్ స్థాయిలో ఎల్టీఓలను నియమించామన్నారు. అడిట్ వింగ్‌ను సెపరేట్ చేసి, నూతన సర్కిల్స్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఇక నుంచి జిల్లా స్థాయిలో ప్రతి మూడు నెలలకోసారి సలహా మండలి సమావేశం నిర్వహించి పన్ను చెల్లింపుదారుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డిలు తమ ప్రాంతాల్లో వ్యాపారస్తులు ఎదుర్కొంటున్న సమస్యలు లేవనెత్తారు.


**గార్మెంట్స్ కూలీలను ఇబ్బంది పెట్టొద్దు : ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి**

రాయదుర్గం గార్మెంట్స్ పరిశ్రమకు ప్రసిద్ధి. ఎంతో మంది బళ్లారి నుంచి ముడి వస్త్రం తెచ్చుకుని కూలీకి బట్టలుగా కుట్టి తిరిగి బళ్లారికి తీసుకెళ్తారు. వారికి దక్కేదల్లా కూలీ డబ్బులు మాత్రమే. వారిపై కూడా ట్యాక్స్ అధికారులు దాడులు చేసి పెద్ద ఎత్తున ఫైన్లు వేస్తున్నారు. నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న కర్ణాటక నుంచి ఉప్పు, పప్పు కొనుగోలు చేసేవాళ్లను ఇబ్బంది పెడుతున్నారు. కూలీలపై, సామాన్యులపై పన్నుల దాడి తగదన్నారు.

**పన్నులు భారం కాకూడదు : ఎమ్మెల్సీ శివరామిరెడ్డి**

పామిడి, ఉరవకొండ ప్రాంతాల్లో జీన్స్, నైటీలు కుట్టు కూలీలు సైతం ఇదే సమస్య ఎదుర్కొంటున్నారు. చిన్న చిన్న నేత కార్మికులను అధికారులు ఇబ్బంది పెడుతున్నారు. ఏ పన్ను అయినా విపరీతంగా పెంచి ఆదాయం పెంచుకోవాలి అని చూడటం వల్ల ఇబ్బందులు వస్తాయి. పన్నుల భారం తక్కువగా ఉంటే ప్రతివాడూ చెల్లించేందుకు మొగ్గు చూబుతాడు. ఎక్కువ పన్నులు కట్టాల్సి వస్తే ఎగ్గొట్టే దారులు వెతుకుతారు. ఎంత పన్ను భారం తగ్గిస్తే ఎంత ఆదాయం పెంచుకోవచ్చు అనే కోణంలో ఆలోచించాలన్నారు.

### కరోనా సమాచారం



**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 62.97 కోట్లు
మరణాలు-65.61 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 2412
మరణాలు - 3

**తెలంగాణలో**
తాజా కేసులు- 87
మృతులు -0

### SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:10/10/22

| | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:156 | DAY - KUIL SERIES Dr No:156 |
| 1st Prize Rs.100000/- 338273 | 1st Prize Rs.100000/- 921759 |
| 2nd Prize Rs.7000/- 34667 | 2nd Prize Rs.7000/- 48132 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07104 09621 16449 17158 18509 | 31665 51394 52290 56682 77133 |
| 20400 22173 60482 62880 78083 | 86729 88896 90904 96474 98865 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0864 1953 2055 2200 2764 2916 6184 | 0223 0424 2563 3191 3262 5339 7846 |
| 6206 7657 9535 | 8513 9482 9991 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0148 2370 2546 2688 3912 4009 4216 | 0599 1902 4757 5028 5935 5963 7097 |
| 6353 7453 8656 | 7251 8036 9145 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0147 1749 3162 4961 6561 8661 9438 | 0134 1551 2972 4556 5680 7129 8965 |
| 0194 1860 3488 4963 6815 8721 9526 | 0191 1581 3034 4561 5739 7195 8994 |
| 0204 1863 3596 5101 6916 8741 9559 | 0264 1782 3039 4615 5762 7348 9055 |
| 0280 1888 3597 5118 7015 8937 9602 | 0357 2163 3137 4799 6006 7395 9154 |
| 0469 2080 3651 5130 7068 8956 9730 | 0386 2194 3177 4803 6211 7713 9324 |
| 0702 2223 3778 5163 7172 9052 9741 | 0416 2266 3537 4886 6269 8047 9340 |
| 0760 2335 3924 5222 7200 9093 9749 | 0451 2332 3704 4943 6320 8111 9354 |
| 0791 2443 4048 5660 7437 9151 9752 | 0454 2371 3742 5066 6419 8195 9421 |
| 0854 2473 4062 5781 7475 9167 9776 | 0581 2378 3743 5267 6436 8224 9566 |
| 0998 2617 4073 6059 7801 9225 9847 | 0652 2381 3811 5299 6702 8264 9690 |
| 1124 2636 4186 6128 8067 9235 | 0714 2393 3839 5410 6758 8309 |
| 1348 2698 4426 6157 8072 9237 | 0959 2598 3960 5415 6917 8398 |
| 1546 2806 4447 6307 8304 9369 | 1098 2693 4071 5454 6938 8512 |
| 1582 2816 4576 6321 8525 9371 | 1120 2733 4228 5553 6970 8543 |
| 1646 2908 4769 6418 8630 9380 | 1489 2945 4517 5646 7051 8955 |

### ROSA DEER ROYAL MONDAY
DrawDate on:10/10/22

| | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:156 | DAY - DEER SERIES Dr No:156 |
| 1st Prize Rs.100000/- 782346 | 1st Prize Rs.100000/- 943825 |
| 2nd Prize Rs.7000/- 15847 | 2nd Prize Rs.7000/- 26478 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00714 15929 23820 30839 36191 | 02473 16458 21413 31469 52134 |
| 45305 48629 69374 69506 81444 | 59051 70121 87212 89042 93645 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0300 1425 2337 3643 4360 4742 4901 | 0303 0464 1884 3330 5544 6187 6235 |
| 5272 6628 8223 | 8382 9897 9991 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1211 1259 1804 3989 4166 4895 5864 | 0176 1192 3073 3987 6106 6609 6862 |
| 8394 8910 9386 | 7090 8028 8686 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0125 1191 2520 4134 5774 7525 8888 | 0026 1467 3012 4514 5763 7126 8777 |
| 0212 1326 2530 4254 5778 7763 9584 | 0065 1640 3022 4539 5930 7166 8987 |
| 0229 1362 2948 4347 5784 7885 9625 | 0196 1647 3177 4679 5973 7250 8992 |
| 0319 1535 2954 4513 5810 7892 9695 | 0231 1665 3485 4700 5982 7389 9253 |
| 0347 1574 2960 4644 5835 7926 9752 | 0366 1917 3546 4710 6108 7808 9313 |
| 0480 1726 3097 4700 6019 7990 9756 | 0717 1979 3689 4803 6109 7835 9385 |
| 0556 1842 3173 4865 6208 8212 9815 | 0736 1995 3704 5021 6220 7880 9466 |
| 0639 1969 3408 4889 6209 8215 9823 | 0766 2037 3801 5157 6368 7883 9725 |
| 0658 1972 3518 5138 6362 8291 9844 | 0862 2139 3958 5244 6584 8000 9761 |
| 0661 2096 3591 5375 6384 8464 9982 | 0869 2534 3997 5263 6606 8154 9936 |
| 0726 2142 3620 5399 6815 8577 | 0960 2626 4075 5305 6809 8240 |
| 0874 2248 3670 5673 6848 8617 | 0999 2724 4103 5320 6812 8270 |
| 0881 2399 3912 5702 7185 8663 | 1319 2883 4160 5460 6877 8328 |
| 0931 2474 3937 5710 7214 8667 | 1323 2899 4398 5689 7087 8508 |
| 1006 2492 3982 5745 7312 8846 | 1344 2974 4403 5738 7123 8516 |

### THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:10/10/22

| | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:156 | DAY - VAIRAM SERIES Dr No:15 |
| 1st Prize Rs.100000/- 813194 | 1st Prize Rs.50000/- 578147 |
| 2nd Prize Rs.7000/- 93397 | 2nd Prize Rs.7000/- 47334 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04533 20200 38728 48585 58681 | 01626 13929 23023 31153 40033 |
| 62854 72523 76464 97725 98161 | 40960 43176 90586 94249 96561 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1878 2866 3110 4211 6417 7071 7185 | 0714 1291 1896 2391 3896 4132 7183 |
| 7403 8008 8584 | 7747 8887 9281 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0328 1043 1761 2260 2975 4646 6900 | 1201 1471 1813 3413 6857 6981 7262 |
| 6923 6957 7740 | 7895 8611 9143 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0028 1452 3228 4128 6079 7111 8593 | 0243 1914 3588 5313 6374 7347 8607 |
| 0037 1681 3278 4254 6146 7286 8742 | 0248 1955 3631 5634 6508 7443 8814 |
| 0312 1697 3355 4428 6167 7306 8798 | 0439 2149 3870 5769 6535 7501 9005 |
| 0319 1734 3369 4429 6175 7505 8990 | 0530 2341 3907 5797 6584 7530 9049 |
| 0391 1860 3398 4430 6246 7544 9052 | 0544 2447 4193 5800 6641 7604 9058 |
| 0552 1927 3423 4443 6347 7608 9349 | 0778 2481 4194 5832 6643 7687 9114 |
| 0631 2135 3427 4909 6404 7633 9420 | 1089 2636 4302 5835 6769 7759 9224 |
| 0660 2146 3460 4916 6430 7658 9764 | 1366 2679 4335 5883 6795 7940 9302 |
| 0784 2207 3606 4942 6497 7786 9850 | 1428 2707 4451 5944 6853 8035 9368 |
| 1007 2557 3637 5241 6713 7954 9864 | 1447 2874 4535 6028 6896 8168 9694 |
| 1092 2859 3669 5425 6886 8163 | 1596 3028 4620 6029 7077 8292 |
| 1126 2940 3828 5502 6972 8190 | 1603 3169 4695 6146 7108 8333 |
| 1241 3022 3836 5665 7041 8299 | 1664 3201 4808 6219 7145 8438 |
| 1259 3082 3892 5686 7047 8358 | 1823 3206 4953 6301 7224 8575 |
| 1392 3216 4094 5933 7087 8456 | 1872 3447 5162 6336 7267 8599 |

### NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:10/10/22

| | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:156 | DAY - MANI SERIES Dr No:15 |
| 1st Prize Rs.50000/- 245148 | 1st Prize Rs.50000/- 414903 |
| 2nd Prize Rs.7000/- 69818 | 2nd Prize Rs.7000/- 42541 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00086 07708 27568 37850 38143 | 03841 27186 29909 30206 50297 |
| 41769 67603 77651 78092 89786 | 50609 62352 63043 64885 84066 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1403 1439 2277 4004 4161 4192 6004 | 0171 1266 3528 4013 4092 4923 5326 |
| 8168 9220 9553 | 6098 6233 8993 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0644 2919 4838 5200 5621 5735 7444 | 1712 3646 3729 5032 5173 5304 6300 |
| 8567 8761 8938 | 6816 9142 9567 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0054 1323 2743 3795 5436 6879 9413 | 0340 2007 3511 4741 6062 8001 9333 |
| 0069 1610 2761 4038 5552 6891 9490 | 0418 2010 3703 4752 6063 8070 9383 |
| 0073 1667 2903 4103 5573 6986 9639 | 0514 2141 3767 4833 6157 8149 9464 |
| 0172 1696 2987 4244 5667 7090 9694 | 0565 2314 3877 4921 6172 8355 9667 |
| 0243 2029 3017 4363 5732 7432 9735 | 0683 2574 3887 4933 6214 8416 9694 |
| 0244 2131 3026 4374 5759 7726 9809 | 0718 2575 3894 5103 6800 8462 9710 |
| 0361 2133 3039 4377 5978 7953 9822 | 0787 2619 3899 5223 7107 8486 9767 |
| 0441 2145 3115 4398 6151 8201 9847 | 0845 2777 3929 5226 7408 8556 9826 |
| 0753 2148 3205 4428 6464 8212 9888 | 0893 2985 4267 5588 7427 8569 9841 |
| 0764 2253 3408 4672 6470 8337 9889 | 0942 3025 4375 5661 7478 8808 9938 |
| 0978 2263 3509 4899 6577 8511 | 1214 3064 4379 5681 7481 8896 |
| 1200 2370 3620 5063 6733 8681 | 1288 3092 4475 5718 7719 8943 |
| 1234 2436 3638 5238 6798 8815 | 1570 3104 4677 5761 7790 9026 |
| 1286 2521 3734 5398 6830 9046 | 1763 3264 4690 5949 7952 9038 |
| 1301 2592 3756 5410 6877 9167 | 1929 3421 4734 5987 7985 9207 |

### KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:10/10/22

| | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:156 | DAY - VISHNU SERIES Dr No:156 |
| 1st Prize Rs.50000/- 434578 | 1st Prize Rs.50000/- 375211 |
| 2nd Prize Rs.7000/- 32215 | 2nd Prize Rs.7000/- 85831 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 33562 42792 44134 46674 55758 | 10363 27525 49323 49403 50823 |
| 63724 71132 85708 87815 91031 | 59112 62026 66254 69182 89437 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0811 1013 2547 3364 4049 5308 6134 | 1960 1962 2653 2953 3118 6764 7106 |
| 6776 8788 9174 | 7175 7610 9347 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0123 2031 4001 4533 4687 5739 6955 | 1041 2450 5289 5883 6897 7900 8244 |
| 7643 9126 9368 | 8390 9014 9873 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0589 2459 4390 5374 6603 7796 8970 | 0025 1257 2936 4062 5452 6846 8589 |
| 0590 2551 4391 5571 6659 7820 8990 | 0098 1614 2959 4070 5571 6877 8776 |
| 0657 2662 4513 5583 6948 7904 9028 | 0160 1787 2981 4082 5573 6926 8979 |
| 0790 2693 4516 5693 6979 8084 9259 | 0245 1815 3019 4137 5661 7010 8990 |
| 1191 2713 4643 5832 6996 8146 9395 | 0246 1866 3075 4180 5715 7068 9092 |
| 1372 3023 4732 5988 7135 8147 9602 | 0266 1970 3124 4377 5715 7082 9061 |
| 1404 3203 4857 6029 7177 8251 9703 | 0314 2073 3142 4720 5810 7159 9353 |
| 1442 3217 4866 6163 7323 8265 9794 | 0360 2099 3230 4724 5892 7165 9464 |
| 1453 3670 4881 6174 7367 8337 9859 | 0396 2208 3235 4747 6111 7169 9522 |
| 1788 3851 4983 6295 7465 8440 9939 | 0598 2421 3493 4816 6186 7303 9802 |
| 1826 3928 4998 6320 7588 8521 | 0618 2560 3519 4888 6453 7552 9836 |
| 1905 3985 5072 6340 7651 8641 | 0748 2689 3667 4951 6557 7588 |
| 2032 4140 5142 6359 7658 8772 | 1054 2732 3752 5002 6604 7790 |
| 2347 4290 5249 6372 7660 8833 | 1188 2789 3819 5208 6670 8384 |
| 2444 4301 5357 6394 7744 8881 | 1198 2906 3826 5212 6671 8486 |
| | 1219 2910 3891 5306 6729 8491 |

### SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:10/10/22

| | |
|---|---|
| DAY - SWARNALAXMI SERIES Dr No:156 | DAY - LION SERIES Dr No:15 |
| 1st Prize Rs.50000/- 948994 | 1st Prize Rs.50000/- 558911 |
| 2nd Prize Rs.7000/- 72147 | 2nd Prize Rs.7000/- 71807 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15242 26510 37416 48737 59113 | 14907 25586 36865 47230 58553 |
| 59259 61422 72626 83233 94739 | 58765 69607 71354 82273 93108 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1981 2478 3811 3903 4674 6180 7309 | 0510 2400 2415 6075 6892 8334 8343 |
| 7919 8149 9227 | 9133 9216 9282 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0960 1870 2981 3190 4726 5787 6210 | 1659 2125 3818 6474 7260 7958 8630 |
| 6757 8645 9693 | 8634 8848 9814 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0028 1174 2284 3558 5136 6792 8240 | 0243 2229 3229 4680 5752 6822 8095 |
| 0048 1259 2505 3574 5146 6974 8309 | 0430 2537 3519 4887 5765 6852 8456 |
| 0073 1292 2526 3646 5178 7009 8342 | 0568 2560 3767 4912 5853 6862 8488 |
| 0107 1347 2641 3657 5337 7077 8857 | 0616 2720 3825 4917 6007 7080 8495 |
| 0123 1476 2683 3819 5416 7079 8857 | 0883 2757 3881 4939 6122 7234 8951 |
| 0150 1499 2738 3829 5429 7163 8906 | 0911 2801 3920 5115 6194 7253 9220 |
| 0222 1499 2927 4000 5547 7208 8936 | 1026 2820 3993 5117 6210 7462 9300 |
| 0223 1530 3012 4140 5603 7234 9117 | 1195 2912 4286 5195 6368 7474 9339 |
| 0286 1629 3175 4234 5741 7493 9206 | 1479 2940 4438 5223 6476 7671 9669 |
| 0341 1798 3221 4485 5916 7530 9214 | 1576 3034 4446 5348 6586 7732 9889 |
| 0421 1799 3252 4547 6088 7726 9515 | 1589 3075 4497 5486 6640 7823 |
| 0429 2035 3276 4690 6102 7762 | 1703 3088 4620 5508 6701 7823 |
| 0489 2054 3289 4846 6347 7922 | 1795 3102 4633 5579 6736 7854 |
| 0564 2221 3296 4890 6489 7945 | 1903 3164 4656 5616 6756 7867 |
| 0665 2223 3398 4892 6537 8122 | 2136 3173 4669 5750 6818 8031 |
| 0904 2240 3520 5114 6643 8231 | |

# అంతరిక్షంలో వ్యర్థాల నుంచి ఉపగ్రహాలను రక్షించడం అవసరం

**- ప్రపంచ శాస్త్రవేత్తల చూపు అటువైపు**

**- భవిష్యత్ పరిశోధనలకు అదే ఊపు**

**- షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్**

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 10 ప్రభాతవార్త:** అంతరిక్షంలో ఉపగ్రహాలు భద్రంగా ఉండాలంటే అక్కడ నుంచి వ్యర్థాలను వేరుచేసే ప్రక్రియ ముందుకు వెళ్లాలని షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ పేర్కొన్నారు. సోమవారం శ్రీహరికోటలోని ఎంఆర్ కురుప్పు ఆడిటోరియంలో జరిగిన ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు-2022 ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సారి ప్రపంచ వ్యాప్తంగా అంతరిక్షం సుస్థిరత్వం అనే నినాదంతో శాస్త్రవేత్తలు అంతరిక్ష వారోత్సవాలు నిర్వహించారు. ఇందులో ప్రత్యేకించి శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం శాస్త్రవేత్తలు, అధికారులు దక్షిణ భారతదేశంలోని నాలుగు రాష్ట్రాలలో ఘనంగా అంతరిక్ష వారోత్సవాలు జరిపారు. ఈ సందర్భంగా షార్ డైరెక్టర్ మాట్లాడుతూ గతంలో ఏడాదికి ప్రపంచం మొత్తంమీద పది నుంచి 15 ఉపగ్రహాల ప్రయోగం మాత్రమే జరిగేదని, ప్రస్తుతం 400 ఉపగ్రహాలకు పైగా అంతరిక్షంలోకి చేరవేస్తున్నామని చెప్పారు. భవిష్యత్‌లో ఏకంగా 10వేల ఉపగ్రహాలు అంతరిక్ష కక్ష్యలోకి విడిచిపెట్టే అవకాశం లేకపోలేదన్నారు. ఈ కారణంగా కాలంతీరిన ఉపగ్రహాలు సైతం అంతరిక్షంలోనే ఉండి కొత్తగా ప్రయోగాలకు అవసరమైన పనిచేసే ఉపగ్రహాలు పరిభ్రమించే క్రమంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. ఇందుకోసం ప్రపంచ వ్యాప్తంగా శాస్త్రవేత్తలు అంతరిక్షం నుంచి వ్యర్థాలను క్షేమంగా భూమికి చేర్చి ఈ ఉపద్రవాన్ని తప్పించడానికి వివిధ మార్గాలు అన్వేషిస్తున్నారని చెప్పారు. దీనివల్ల అంతరిక్ష విజ్ఞానం మరింత పెరిగి భవిష్యత్ ప్రయోగాలకు ఇబ్బందులు తొలగించడానికి ఈ సారి అంతరిక్ష వారోత్సవాలను సుస్థిరత్వానికి ఎక్కువ ప్రాధాన్యత కల్పిస్తూ నిర్వహించినట్లు చెప్పారు. శాస్త్రవేత్తలు ఇప్పటికే కొన్ని ఉపగ్రహాలను లోఎర్త్ ఆర్బిట్ అంటే భూమికి దగ్గర కక్ష్యలో ప్రవేశపెడుతూ ఆయా దేశాలకు ఉపయోగపడే విధంగా ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. ఇవి విజయవంతం కావడంతో ఇటువంటి పరిశోధనలు మరిన్ని చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలలో మన పిల్లలు కూడా కొన్ని నమూనాలను సిద్ధం చేసి తీసుకొచ్చారని, చిన్నవయస్సులో వారి విజ్ఞానాన్ని చూసి అభినందించామని చెప్పారు. **ఐఐటీకి ఇస్రోతో సత్సంబంధాలు:** విద్యావ్యాప్తి కోసం ఐఐటీ ఎంత ముఖ్యమో దానికి ఇస్రోతో కూడా అంత సత్సంబంధాలు ఉన్నట్లు తిరుపతి ఐఐటీ డైరెక్టర్ డాక్టర్ కలిదిండి ఎన్.సత్యనారాయణ తెలిపారు. అంతరిక్ష విజ్ఞానం, పరిశోధనలు, ప్రయోగాల వల్ల ప్రపంచానికి అందుతున్న వివిధ సౌకర్యాల గురించి వివరించారు. ఈ ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలలో ఎందరో సామాన్యులు, విద్యార్థులు ఆసక్తి చూపించడం సంతోషకరమన్నారు. భారతదేశంలో అంతరిక్ష విజ్ఞానం అభివృద్ధి చెందడానికి కారకులైన విక్రమ్‌సారాబాయ్, సతీష్‌ధవన్, అబ్దుల్‌కలామ్‌ల నుంచి నేటి ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ దాకా చేసిన సేవలను ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. గత ఐదు తరాలుగా తాను అంతరిక్ష పరిశోధనల గురించి తెలుసుకోవడమే కాకుండా ఇస్రో శాస్త్రవేత్తలతో ఎంతో అనుబంధం కలిగి ఉన్నానని చెప్పారు. ఐఐటీకి సంబంధించి ఏర్పడిన గవర్నింగ్ బాడీలో సబ్ కమిటీ ఛైర్మన్‌గా ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ కె.రాధాకృష్ణన్ ఉన్నారని, అందులో తాను ఒక మెంబర్‌గా ఉండటం ఎంతో గర్విస్తున్నానని అన్నారు. చెన్నైలో ప్రొఫెసర్‌గా పనిచేసినప్పుడు కూడా ఇస్రో పెద్దలతో మంచి సంబంధాలు కలిగి ఉన్నట్లు చెప్పారు. శ్రీసిటీ ఐఐటీ అభివృద్ధికి అక్కడి యాజమాన్యం, రాష్ట్రప్రభుత్వంతో పాటు ఇస్రో కూడా సహకరిస్తోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షార్ అసోసియేట్ డైరెక్టర్ ఆర్.వెంకటరామన్, కంట్రోలర్ ఎం.శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ డైరెక్టర్, అంతరిక్ష వారోత్సవాల కమిటీ ఛైర్మన్ ఆర్.సెంథిల్‌కుమార్, డిప్యూటీ డైరెక్టర్, షార్ అంతరిక్ష వారోత్సవాల కమిటీ ఛైర్మన్ టి.ఎస్.రఘురామ్, ఎస్ఎంసి సభ్యులు, జేసీఎం మెంబర్లు, పలువురు విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇక సామాన్యుడి కొండ !

## సంతృప్తికర దర్శనం కల్పించేలా టిటిడి అడుగులు!



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** రెండేళ్ళ తరువాత తిరుమలకు భక్తులు భారీగా తరలివస్తుండటంతో ఏడుకొండలు సామాన్యభక్తులకు సులభంగా వెంకన్న దర్శనం చేయించేలా ఏర్పాట్లు చేశారు. రోజువారీగా సరాసరి లక్షమంది వరకు భక్తులు చేరుకుంటున్నా వారాంతం, ప్రత్యేక పర్వదినాల్లో ఈ రద్దీ 1.50లక్షలమంది వరకు ఉంటుంది. సామాన్యభక్తుల రద్దీ పెరిగిన సమయంలో ఏకంగా వారాంతంలో శుక్ర, శని, ఆదివారాలు విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేశారు. మిగిలిన రోజుల్లో బ్రేక్ దర్శనాలు పరిమితంగానే జారీచేస్తున్నా ఈ సమయంలో కూడా మార్పుతీసుకువస్తున్నారు. ఉదయం వేళ ఏకంగా రెండుమూడుగంటలు పాటు బ్రేక్ దర్శనాల సమయాన్ని ఉదయం 10గంటల నుంచి 12గంటల వరకు అమలుచేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. ఇంకా తిరుమలలో గదుల కేటాయింపు కౌంటర్లను తిరుపతికి తరలించి, గదులు దొరకని భక్తులు తిరుపతిలోనే వసతి పొందేలా చూడనున్నారు. తిరుపతిలోకూడా టిటిడికి చెందిన శ్రీనివాసం, మాధవం. విష్ణునివాసం, భూదేవికాంప్లెక్స్, టిటిడి ఉచిత సత్రాలు ఉన్నాయి. దేశవిదేశాల నుంచి తిరుమలకు చేరుకుని దేవదేవుడిని దర్శనం చేసుకునే భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరిగింది. ఏడుకొండలవాడా... వేంకటేశ్వరా...ఆపదమొక్కులవాడా అనాధరక్షకా"గోవింద అంటూ పలురకాలుగా కొండకు చేరుకుంటున్న లక్షలాదిమందిభక్తుల్లో సామాన్యభక్తులకు సంతృప్తికరంగా శ్రీవారి దర్శనం కల్పించడమే ధ్యేయంగా టిటిడి అధికారులు కసరత్తుచేస్తున్నారు. ఆర్జితసేవలైన సుప్రభాతం, తోమాల, అర్చన, కల్యాణోత్సవం, ఇతరత్రా వారాంతపుసేవలకు టిక్కెట్లు పరిమితంగానే కేటాయిస్తున్నారు. మిగిలిన సమయంలో సర్వదర్శనం భక్తులకే దర్శన ప్రాధాన్యత కల్పిస్తున్నారు. సామాన్యభక్తుడు సంతృప్తికరంగా స్వామివారిని దర్శించుకునేందుకు టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఓ ఏవి ధర్మారెడ్డిలు చర్యలు తీసుకుంటున్నారు. సాధారణంగా శుక్ర, శని, ఆదివారాల్లో తిరుమలలో విపరీతంగా భక్తులు ఉంటున్నారు. సరాసరి 1.50మందికిపైగా చేరుకుంటున్న భక్తులకు రోజువారీలో 90వేల మంది నుంచి 1లక్షమందివరకు దర్శనం చేసుకుంటున్నారు. ఇక సాధారణరోజుల్లో సోమవారం నుంచి గురువారం వరకు రోజుకు 80వేలమందివరకు భక్తులు శ్రీవారిని దర్శించుకుంటున్నారు. రద్దీ పెరిగితే తిరుమలలో సామాన్యభక్తులకు 48గంటలు దర్శన సమయం కేటాయిస్తున్నారు. ఈ దర్శన సమయాన్ని తగ్గించాలని టిటిడి కసరత్తు చేస్తోంది. తిరుపతిలో టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేస్తే సామాన్యభక్తులకు కొంత సులభంగా ఉంటుందని భావిస్తున్నారు. ఆనందనిలయంలో భక్తులకు మూలవిరాట్టును సంతృప్తికరంగా దర్శించుకునేలా చూస్తున్నారు. రద్దీ పెరిగిన సమయాల్లో ,విశేష పర్వదినాల్లో తిరుమలకు చేరుకుంటున్న భక్తులు సరాసరి 2లక్షలమందివరకు వుంటున్నట్లు టిటిడి అధికారుల అంచనా. తిరుమలకు రోజురోజుకూ రెట్టింపవుతున్న భక్తుల సంఖ్యను దృష్టిలో పెట్టుకుని టిటిడి సౌకర్యాలు కూడా అదేస్థాయిలో కల్పిస్తోంది. తిరుమలలో ఇప్పుడు అదనంగా పాపవినాశనమ్ మార్గంలో గోగర్భండ్యామ్ వద్ద నుంచి శిలాతోరణం మీదుగా ఔటర్‌రింగురోడ్డులో పలుచోట్ల అదనపు క్యూలైన్లను ఏర్పాటుచేసి భక్తులను వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లలోనికి అనుమతినిస్తున్నారు. ఈ నెలలో తమిళభక్తులకు అత్యంత పవిత్రమైన పెరటాసి మాసం, తిరుమల శనివారాలు మొదలవడంతో గత నాలుగురోజులుగా తిరుమలకు చేరుకుంటున్న భక్తుల సంఖ్య విపరీతంగా వుంది. పెరిగిన భక్తులతో స్వామివారి దర్శనానికి 48గంటలుపైగా సమయం పడుతోంది. ఈసమయాన్ని తగ్గించాలని టిటిడి అధికారులు చూస్తున్నారు. నాలుగురోజులుగా వెంకన్నను దర్శించుకున్న భక్తుల సంఖ్యను పరిశీలిస్తే గురువారం 72,195 భక్తులు గోవిందుని దర్శనం చేసుకున్నారు.

## వైఎస్సార్సీ ప్రజలను పక్క తోవపట్టించే స్థితిలో రాజకీయాలు చేస్తోంది- జివిఎల్



**విజయవాడ, అక్టోబరు10, ప్రభాత వార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైకాంగ్రెస్‌పార్టీ ప్రజలను పక్క ద్రోవపట్టించే స్థితిలో రాజకీయాలు చేస్తోందని భారతీయ జనతాపార్టీకి చెందిన రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహరావు వ్యాఖ్యానించారు. కేంద్ర పథకాలన్నింటి తమ ప్రభుత్వ సొంత పథకాలుగా చెప్పుకుంటున్న అధికారపార్టీ పూర్తిగా డైవర్షన్ పాలిటిక్‌కు అలవాటుపడిందన్నారు. ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ అధికార పార్టీ విధానాలు సరిగ్గా లేవన్నారు. విశాఖలో రాజధాని అనే ఆలోచనను తమ పార్టీ అంగీకరించదన్నారు. ఆ నగరం అభివృద్ధిలో వైకాంగ్రెస్ పార్టీ వినాశనానికేనన్నారు. రాజధాని పేరుతో రాజకీయం తప్పితే మరి లేదన్నారు. కెసిఆర్ జాతీయ పార్టీ బిఎస్ఆర్ భవిష్యత్తులో కనుమరుగవుతుందన్నారు. ఏపీలో ప్రతిపక్షంగా టీడీపీ విఫలమైందనా న్నరు. ఆంధ్రప్రదేశ్‌కు తెలంగాణా చేసిన అన్యాయంపై మాట్లాడే దమ్ము సీఎం జగన్‌కుగాని, విపక్షనేత చంద్రబాబుకు లేవన్నారు. ఉమ్మడి అధికార చట్టాన్ని విస్మరించి చంద్రబాబు ఎందుకు రాజధాని హైదరాబాద్‌ను వదిలి అమరావతి అంటూ వచ్చారన్నారు. ఆంధ్రకు కేటాయించిన కార్యాలయాలు, భవనాలను ఎందుకు జగన్ కేసిఆర్‌కు అప్పగించారన్నారు. ఆంధ్రాకు అన్యాయం చేసిన టీఆర్ఎస్ బిఎస్ఆర్ అవతారమెత్తినా ఇక్కడి ప్రజలు క్షమించరన్నారు. ఏ ముఖం పెట్టుకుని కేసీఆర్ ఆంధ్రాకు వస్తారన్నారు.

# ఆసియా ఖండంలోనే గొప్ప అకాడమి నాసిన్

**- 500 ఎకరాల్లో నిర్మిస్తున్న నాసిన్ పనులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం - పాలసముద్రం వద్ద త్వరలో నూతన కేంద్ర విశ్వవిద్యాలయం - నాసిన్ పరిశ్రమలో అధికారులతో సమీక్షించిన ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి**


**గోరంట్ల, అక్టోబర్ 10 ప్రభాతవార్త:** ఆసియా ఖండంలోనే గొప్ప అగ్రగామిగా నాసిన్ పరిశ్రమ నిలుస్తోందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఈ పరిశ్రమ నిర్మాణం పనులు వేగవంతంగా జరుగుతున్నాయని రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తున్న నాసిన్ పరిశ్రమ నిర్మాణం పనులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలన్న లక్ష్యంలో భాగంగా జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించడానికి విచ్చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆర్థిక శాఖామంత్రితో పాటు స్థానిక ఎంపి గోరంట్ల మాధవ్, ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ, కలెక్టర్ బసంత్ కుమార్, ఎస్పి రాహుల్‌దేవ్, జాయింట్ కలెక్టర్ చైతన్య, డిఎస్‌పి రమ్య, ఆర్డీఓ భాగ్యరేఖ, డిపిఆర్ఓ వేలాయిదమ్, నాసిన్ పరిశ్రమ ఇన్‌చార్జ్ శ్రీకాంత్ రెడ్డి, డైరెక్టర్ నారాయణ స్వామి, తది తరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రాజేంద్రనాథ్‌రెడ్డి అక్కడికి చేరుకోగానే ఎంపి, ఎమ్మెల్యేలతో పాటు జిల్లా స్థాయి అధికారులు పుష్పగుచ్ఛాలతో ఆయనకు స్వాగతంపలికారు. అనంతరం రౌండ్‌టేబుల్ సమావేశంలో జిల్లా అధికారులతో సమీక్ష ి. ఈ నేపథ్యంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సహకారంతో కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలాసీతారామన్ చొరవతో నాసిన్ పరిశ్రమ పనులు వేగవంతంగా జరుగున్నాయని ఈ పరిశ్రమలో పనిచేసే ఉద్యోగుల పిల్లల సౌకర్యార్థం నూతనంగా కేంద్రీయ విశ్వవిద్యాలయం మంజూరు కావడం వాటికి స్థలాన్ని కేటాయించడం వంటి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు. నిర్మాణం పనులకు కావాల్సిన నీరు, ఇతర ముఖ్యమైన మౌలిక సదుపాయాలకు ఎలాంటి కొరత లేకుండా చూస్తామన్నారు. ముఖ్యంగా ఐఎఎస్‌ల కోసం కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే మసూరిలో ఒక పరిశ్రమ, ఐపిఎస్‌ల కోసం హైదరాబాద్‌లో సర్దార్‌వల్లభాయ్ అకాడమి ఏర్పాటు చేశారని వాటికి ధీటుగా ఏపిలో సైతం మరో అకాడమిని దాదాపు 500 ఎకరాల్లో నిర్మిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచు గంగప్ప, కురబ సత్యనారాయణ, జిల్లా కో ఆప్షన్ మెంబర్ డాక్టర్ బాష, నాగేనాయక్, పాటూరి శంకర్‌రెడ్డి, లక్ష్మినరసప్ప, గోవిందురెడ్డి, ఇదయతుల్లా, తదితరులు పాల్గొన్నారు.



మంత్రికి స్వాగతం పలుకుతున్న ఎంపి మాధవ్

# తోటమూల - వినగడప గ్రామాల మధ్య ఆర్ అండ్ బి కట్టలేరు వంతెన ధ్వంసం

**ఎ కొండూరు, అక్టోబరు 10, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గ గంపలగూడెం మండలం తోటమూల - వినగడప గ్రామాల మధ్య ఆర్ అండ్ బి రాష్ట్ర రహదారిపై ఉన్న కట్టలేరు వంతెన ఇటీవల ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీవర్షాల వరద ఉధృతికి ధ్వంసం కావడంతో ఆంధ్రా - తెలంగాణ రాష్ట్రాల మధ్య సుమారు 100 గ్రామాల ప్రజలకు, వ్యాపారులకు, ఉద్యోగులకు, రవాణా సౌకర్యానికి తీవ్ర అంతరాయం ఏర్పడి రాకపోకలు ప్రతిసారి వరద ఉధృతికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ కట్టలేరుపై ధ్వంసం అయిన వంతెనను ఆర్ అండ్ బి శాఖ ఎస్ఈ జాన్‌మోషే (విజయవాడ), ఈఈ ఏడు కాండలు, డిఇఇ రోజా కుమారి, ఎఇ అచ్చారావు పరిశీలించారు. ఈ వంతెనపై తాత్కాలిక రాకపోకలకు పునరుద్ధరిస్తామని, అవసరమైన ఎస్టిమేషన్ తయారు చేయాలని ఎస్ఈ ఎఈని ఆదేశించారు. వైసిపి నాయకుడు గౌరసాని శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కట్టలేరుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మించి తీరుతామని లేనిపక్షంలో తిరువూరు నియోజకవర్గం నుండి తిరిగి ఎమ్మెల్యేగా పోటీచేయను, ఓట్లు అడగను అని స్థానిక ఎమ్మెల్యే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో చెప్పడం గమనార్హం. ఈ బ్రిడ్జి నిర్మాణం విషయంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన నాయకులు కొందరు సిఎం జగన్‌ను తాడేపల్లి క్యాంప్



ఆఫీసులో కలిసి సిఎం దృష్టికి తీసుకెళ్లారు. జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో కూడా ఎమ్మెల్యే ఈ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు కేటాయించాలని సమస్యను ప్రస్తావించారు. ఈ విషయాన్ని సిఎం చీఫ్ సెక్రటరీ వద్దకు నివేదిక పంపారని ఎమ్మెల్యే పేర్కొన్న సంగతి పాఠకులకు విధితమే. ఈ కట్టలేరుపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి వెంటనే పూర్తి చేసి ఇబ్బందులు తొలగించాలని ప్రజలు, ప్రయాణీకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# రీ-సర్వే పేరిట రెవెన్యూ ఉద్యోగులను బలిచేయవద్దు

## ఎపిఆర్ఎస్ఎ అధ్యక్షుడు బొప్పరాజు

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 10 ప్రభాతవార్త** రీ-సర్వే పేరుతో రెవెన్యూ ఉద్యోగులను బలి చేయవద్దని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (ఏపిఆర్ఎస్ఏ) అధ్యక్షులు-ఏపిజేఏసీ అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రెండురోజుల పర్యటన నిమిత్తం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాకు వచ్చిన ఆయన ఆదివారం ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం స్పందించడం లేదని దుమ్మెత్తిపోసిన బొప్పరాజు సోమవారం రెవెన్యూశాఖ ఉద్యోగుల సమస్యలను ప్రస్తావించారు. నెల్లూరు కలెక్టరేట్‌లోని ఏపిఆర్ఎస్ఏ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల ఆయన మాట్లాడుతూ రీ-సర్వే, రీ-సెటిల్‌మెంట్ పేరుతో రెవెన్యూశాఖ ఉద్యోగులను బలి చేయవద్దని తాము ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. రాష్ట్రంలో వందేళ్ళ తర్వాత ప్రభుత్వం భూములకు సంబంధించి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రీ-సర్వేను తాము స్వాగతిస్తున్నామన్న ఆయన ఈ ప్రక్రియ సజావుగా జరిగితే రెవెన్యూశాఖపై వున్న చెడ్డపేరు దాదాపుగా పోతుందన్నారు. ఎక్కడ చూసినా భూసమస్యలే అధికంగా వున్నాయన్న ఆయన రీ-సర్వే పక్కాగా పూర్తయితే ఆయా సమస్యలన్నీ పరిష్కరింపబడ్తాయన్నారు. అయితే రీ-సర్వే, రీ-సెటిల్‌మెంట్ ప్రక్రియ పూర్తిచేసేందుకు అవసరమైన సమయం ఇవ్వకుండా ప్రభుత్వం రెవెన్యూ ఉద్యోగులపై వత్తిడి తీసుకువస్తుండడం అమానుషమన్నారు. తాము రీ-సర్వే ఒకసారి..రీ-సెటిల్‌మెంట్ సర్వే మరోసారి చేద్దామని ప్రభుత్వాన్ని కోరినా ఒప్పుకోకుండా రెండూ ఒకేసారి చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రెవెన్యూ ఉద్యోగుల పాలిటశాపమైందన్నారు. రెవెన్యూశాఖ ఉద్యోగులకు కేవలం రెవెన్యూశాఖకు చెందిన పనులు మాత్రమే కాకుండా అన్నిశాఖల పనులు అప్పజెప్తున్నారన్న బొప్పరాజు వెంకటేశ్వర్లు ఇక స్పందనకు వచ్చే అర్జీలలో 90 శాతం రెవెన్యూశాఖకు చెందినవేనన్నారు. వీటన్నింటినీ పరిష్కరిస్తూ..లబ్దిదారులతో ఫోటో దిగి అప్‌లోడ్ చేయాల్సిన రెవెన్యూ ఉద్యోగులు తమకు సంబంధం లేని ఇతర శాఖల పనులతో సతమతమవుతున్నారన్నారు. ఈ-క్రాప్ నమోదు, ఓటరు జాబితా తయారీ, ధాన్యం కొనుగోళ్ళు, ప్రకృతి వైపరీత్యాలు సంబవిస్తే ఆ పనులూ ఇలా అన్నీ చేస్తున్న రెవెన్యూ ఉద్యోగులు తాజాగా రీ-సర్వే, రీ-సెటిల్‌మెంట్ సర్వే పనులతో మరింత ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేటాయిస్తున్న పనులకు తగ్గట్టు రెవెన్యూశాఖకు అదనపు సిబ్బందిని కేటాయించడం లేదన్న ఏపిఆర్ఎస్ఏ రాష్ట్రనేత ఇటువంటి పరిస్థితులలో మూడు నెలల్లో రీ-సర్వే, రీ-సెటిల్‌మెంట్ సర్వేలు చేయడం ఎలా సాధ్యమన్నారు. పనిఒత్తిడి తట్టుకోలేక రాష్ట్రంలో రెవెన్యూ ఉద్యోగులు మానసికంగా నలిగిపోతున్నారన్న బొప్పరాజు వెంకటేశ్వర్లు ఈ నేపథ్యంలో రాజినామాలు చేయడం, సెలవులు పెట్టి వెళ్లిపోతుండడం జరుగుతోందన్నారు. ఇంతటి పనిఒత్తిడితో చేసే పనులలో, రికార్డులలో తప్పులు దొర్లితే అంతిమంగా రైతులకు నష్టం జరుగుతుందన్న ఆయన ఈ నేపథ్యంలో రీ-సర్వే, రీ-సెటిల్‌మెంట్ సర్వేకు అదనపు సమయం ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో ఏపిఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షులు అల్లంపాటి పెంచలరెడ్డి, డేనియల్ పీటర్, శేషయ్య, గోపి, అనిల్, సతీష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మాలధారణకు నిబంధనలు

# శ్రీకాళహస్తీశ్వరాలయంలోఅర్చకుల వింత పోకడలు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 10 ప్రభాతవార్త:** శైవ క్షేత్రాల్లో ప్రసిద్ధి చెందిన దివ్యక్షేత్రం. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తూ శాంతి సౌఖ్యాలందిస్తుంటే ఇక్కడ పని చేసే అధికారులు, అర్చకులు, పాలకులు రోజుకొక నిబంధలతోభక్తుల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ప్రస్తుతం అయ్యప్ప మాల ధారణ సీజన్ అయితే శ్రీకాళహస్తిలో వేలాది మంది అయ్యప్ప మాల ధారణ ధరించటం ఆనవాయితి. శ్రీకాళహస్తీశ్వరాలయ నిర్మాణం సమయంలోనే రాతి స్థంభాలపై ధ్వజస్థంభం పక్కనే గల ప్రస్తుతం అర్చనలు జరుపుతున్న ప్రాంతంలోని రాతి స్థంభాలపై అయ్యప్ప' విగ్రహం ఉండటం గమనించదగ్గ విషయం. మాలధారణకు నిబంధనలా: శ్రీకాళహస్తీశ్వరాలయంలో దశాబ్దాలుగా అయ్యప్ప మాల ధరించటానికి భక్తులు వస్తుంటారు. అలాగే అయ్యప్ప కొండకు వెళ్ళెందుకు ఇరుముడి' కట్టడానికి ఆలయంలోని 16కాళ్ళ మండపంలో ప్రత్యేకంగా అయ్యప్ప చిత్రపటం, 18వె ఎట్లు ఏర్పాటు చేసి పూజలు చేసి ఇరుముడి కట్టుకోవటం ఆనవాయితి. అక్టోబర్‌నుంచి మాల ధారణ చేయటం జరుగుతుంది.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ

నెం.19/2022-23/ఎ/ఇ/ **ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు** తేది: 06.10.2022

విజయనగరం జిల్లాలో ఎస్.కోట నియోజక వర్గం పరిధిలో గల 01 గ్రామానికి రక్షిత మంచినీటి పథకం ద్వారా ఇంటింటికి కుళాయి త్రాగునీటి సదుపాయం కల్పించుటకు, అంచనా విలువ: రూ.15.00 లక్షలతో ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ డాక్యుమెంట్ లభించు తేది: 14.10.2022, సా.5.00 గం. నుండి 21.10.2022 మ.3.00 గం.వరకు. తదుపరి వివరాలను www.tender.apeprocurement.gov.in లో పొందవచ్చును. ఫోన్: 9492747574.

సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, గ్రా.నీ.స & పారిశుధ్య విభాగము, విజయనగరం

DIPR.No.6221/CL/Advt/1/1/2022-23, తేది: 10.10.2022

**ANANTAPURAMU MUNICIPAL CORPORATION**

**e-PROCUREMENT - Tender Notice**

| | | |
|---|---|---|
| 1. | Tender Notice No | 431/2022-23/15th FC/TO & 432/2022-23/15th FC and 433/2022-23/General Funds /TO to 442/2022-23/General Funds/ TO |
| 2. | Name of the work | Maintenance of Water Supply (Distribution lines with DI Pipes and House Service Connections), Vehicles for Sanitation Maintenance, Development of Greenary (Plantation in Central Medians & Avenue Plantation), Supply & Delivery of LED Lights, S&D of Lap Top, Desktop, Printers Construction of Drains & Engaging of JCB, Tractor |
| 3. | Estimate Cost Ranging | Rs. to 2.45 Lakhs to Rs.185.00 Lakhs |

**Note :** The details of tender may be seen on e - procurement market Place available @ https://tender.apeprocurement.gov.in

**sd/- Commissioner, Anantapuramu Municipal Corporation**


# ఆశ్రం ఆసుపత్రిలో కేన్సర్ వైద్య

**-ఎంబిబిఎస్ సీట్లు 250కి పెంపుదల**

**-ఏలూరులో నూతన అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభం**



ఆశ్రం అర్బన్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్లనాని

**ప్రభాతవార్త-ఏలూరు:** గత 22 సంవత్సరాలుగా ఏలూరుతో పాటు ఉభయ గోదావరి జిల్లాల ప్రజలకు విశేష వైద్య సేవలందిస్తున్న ఆశ్రం ఆసుపత్రి ప్రాంగణంలో త్వరలో 550 పడకలతో అత్యాధునిక క్యాన్సర్ వైద్య చికిత్స సేవలు ప్రారంభించనున్నట్లు ఆశ్రం ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ గోకరాజు రతీదేవి స్పష్టం చేశారు. అదే విధంగా ఇప్పటి వరకు 150 సీట్లకే పరిమితమైన ఎంబిబిఎస్ వైద్య విద్య ఈ ఏడాది నుండి 250 సీట్లకు పెంపదల చేస్తూ జాతీయ మెడికల్ బోర్డు నుండి అనుమతి లభించిందన్నారు. సోమవారం ఏలూరులోని ఆర్ఆర్.పేట ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆశ్రం ఆసుపత్రి అర్బన్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్ (యుహెచ్‌టిసి)ను మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ళనాని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా ఏలూరు ప్రజలకే కాకుండా ఉభయ గోదావరి జిల్లా ప్రజలకు నామమాత్రపు ధరలతో ఉత్తమ వైద్య సేవలు అందించిన ఆశ్రం ఆసుపత్రి యాజమాన్యం నగర ప్రజలకు అందుబాటులో వుండే విధంగా అర్బన్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించడం అభినందనీయమన్నారు. కోవిడ్ సమయంలో కూడా ఆశ్రం ఆసుపత్రిలో వేలాది మంది రోగులకు చికిత్స అందించి ఎంతో మంది ప్రాణాలు కాపాడారన్నారు. అటువంటి ఆశ్రం ఆసుపత్రి యాజమాన్యం మరిన్ని మెరుగైన వైద్య సేవలు ప్రజలకు అందించే విషయంలో ముందుండాలని సూచించారు. ఆశ్రం ఎండి రతీదేవి మాట్లాడుతూ 2000వ సంవత్సరంలో ఏలూరు శివార్లలో ఆశ్రమ ఆసుపత్రి ప్రారంభించి ప్రత్యక్షంగా, పరోక్షంగా 2 వేల మందికి పైబడి ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. అదే విధంగా నిత్యం కొన్ని వేల మందికి తక్కువ ఖర్చుతో అత్యాధునిక వైద్యం అందిస్తున్నామన్నారు. ప్రస్తుతం 1200 పడకలతో నిపుణులైన వైద్యులతో అత్యాధునిక సాంకేతిక పరికరాలతో రోగులకు 24 గంటల వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సాధారణ వైద్య సేవలు, సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ఈ సెంటర్ ద్వారా అందిస్తారన్నారు. అందువల్ల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ్రం ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ కె.అంజిరెడ్డి, మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ చేబ్రోలు శ్రీనివాస్, జె.వేణుగోపాల్ రాజు, మెడికల్ డిప్యూటీ సూపరింటెండెంట్ కెవెస్ఎస్‌జిసి.కుమార్, ఎస్‌పిఎం విభాగం హెచ్ఓడి ఎన్.పార్థసారధి, లైలా గ్రూప్ డైరెక్టర్ నీరవ్ వర్మ, డిప్యూటీ మేయర్ నూకపెయ్యి సుధీర్ బాబు, ఏఎంసి చైర్మన్ నెర్సు చిరంజీవి, కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్.పెదబాబు, మున్నుల జాన్ గురునాథ్, వైసిపి నాయకులు ఎంఆర్‌డి.బలరాం తదితరులు పాల్గొన్నారు.

11-10Pg4 :Layout 1 10/11/22 12:51 AM Page 1



వార్త

మంచి పుస్తకాలు చదవడం అంటే గత శతాబ్దాలకు చెందిన గొప్ప వ్యక్తులతో సంభాషించినట్లే.

-రీన్ డెస్కార్టస్

# అమ్మభాషకు అన్యాయం చేయొద్దు


కడుపు చించుకుంటే కాళ్లమీద పడుతుందంటారు. తెలుగు భాషకు జరుగుతున్న అన్యాయం అందువల్ల సామాన్య ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి తెలుసుకుంటే ఆవేదన కలగకతప్పదు. ఇది ఎవరో చేస్తున్నది కాదు. తెలుగు ప్రజలకు ప్రతినిధులుగా చెప్పుకుంటున్న కొందరు నేతల నిరాదరణకు గురై తెలుగుతల్లి పడుతున్న వేదన ఇది. తెలుగురాష్ట్రాల్లో తెలుగును ఏమాత్రం అమలు చేస్తున్నారో పరిశీలిస్తే నేతల త్రికరణశుద్ధి స్పష్టం అవు తుంది. ప్రపంచమే గ్లోబల్ విలేజ్‌గా మారిందని, సాంకే తికంగా ఎంతో అభివృద్ధి చెందుతుంటే తెలుగు, తెలుగు అంటూ పరిమితులు గీసుకుంటే ఎలాఅని ప్రశ్నించేవారు ఉన్నారు. అభివృద్ధివైపు పరుగులీడవచ్చు. అందుకు అను కూలమైన అవసరమైన భాషలు నేర్చుకో వచ్చు. అన్యభాష లను ద్వేషించమని చెప్పడం లేదు. కానీ మాతృభాషపైన అభిమానం పెంచుకోవడం తప్పు కాదు. మాతృభాషగా విశేషస్థానం కలిగిన తెలుగును బలిపెట్టి మరోభాషకు అగ్రతాంబూలం ఇవ్వడం ఏ మాత్రం సమంజసంకాదు. మమ్మీడాడీ చదువులు ఆరంభమైన తర్వాత తెలుగులో బోధన క్రమేపీ తగ్గిపోతున్నది. తెలుగు బోధించే పాఠశాలలు దాదాపు కనుమరుగయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. తెలుగు మాట్లాడే వారిని ప్రభుత్వ కార్యాలయాల్లో సైతం చిన్నచూపు చూడడం పరిపాటి అయిపోయింది. తెలుగులో తమ భావాలను స్పష్టంగా వ్యక్తం చేయగలిగినా ఆంగ్లంలో స్పష్టంగా చెప్పేంత పరిజ్ఞానం లేకపోయినా, వచ్చీరాని మాటలతో ప్రయత్నిస్తారే తప్ప స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడటానికి నామూషీగా భావించే దురదృష్టపురోజులు దాపురించాయి. అలాని తెలుగుకు ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. తెలుగు భాష అమలుకు ఎన్నో చట్టాలు చేశారు. మరెన్నో నిబంధనలు విధించారు. కానీ వాటి అమలు గురించి పట్టించుకోవడం లేదు. తెలుగు రాష్ట్రాల్లో రెండు అధికారభాషా సంఘాలున్నాయి. అవి నామ మాత్రంగా మిగిలిపోతున్నాయి. కనీసం ప్రభుత్వ కార్యాలయాల్లో తెలుగును అమలు చేయని అధికారులపై చర్యలు తీసుకునే అధికారాలైనా కట్టబెట్టలేదు. అలంకార ప్రాయమైనవనే చెప్పొచ్చు. మరోకపక్క పొరుగు రాష్ట్రాల్లో మాతృభాషకు ప్రాధాన్యత ఇస్తూ ఉన్నత విద్యాబోధనలో కూడా ఆయా భాషల్లో చేసేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. దేశంలో తొలిసారిగా వచ్చేవిద్యాసంవత్సరం నుంచి ఎంబిబిఎస్ కోర్సును హిందీమాధ్యమంలో అందించేందుకు దాదాపు రంగం సిద్ధమైంది. గత ఏడాది నుంచి బిటెక్ ఆయా ప్రాంతీయ భాషల్లో ప్రారంభించారు. ఇప్పుడు ఎంబిబిఎస్‌కు సంబంధించి మధ్య ప్రదేశ్ రాష్ట్రరాజధానిలోని భోపాల్‌లోని గాంధీ మెడికల్ కళాశాల, చత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన బిలాస్‌పూర్‌లోని అటల్‌బిహారీ వాజ్‌పేయ్ విశ్వవిద్యాలయం దీనిని అందుబాటులోకి తీసుకురాబోతున్నట్లు ప్రకటించాయి. ఈనెల పదహారున భోపాల్‌లో జరిగే కార్యక్రమంలో కేంద్రహోంమంత్రి అమిత్‌షా ఆవిష్కరించ బోతున్నారు. ఇక హిందీ ప్రాంతీయ భాషలకు సంబంధించి హోం మంత్రి నేతృత్వంలో అధికారభాష పార్లమెంటరీ కమిటీ తాజాగా కీలక ప్రతిపాదనలు చేసింది. ఐఐటి లాంటి ఉన్నత సాంకేతిక,సాంకేతికర విద్యాసంస్థల్లో బోధన మాధ్యమంగా ఇంగ్లీష్‌ను క్రమంగా తప్పించాలని సూచించింది. హిందీమాట్లాడే రాష్ట్రాల్లో హిందీలో, మిగిలిన రాష్ట్రాల్లో ఆయా స్థానికభాషల్లో బోధన జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. మొత్తం మీద అన్నిరాష్ట్రాల్లోనూ ఇంగ్లీషుకంటే స్థానికభాషలకే అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కమిటీ సిఫారసుచేసింది. అంతేకాదు న్యాయస్థానాల్లో తీర్పును ఆయా మాతృభాషల్లోకి అనువదించి ఆ సమాచారాన్ని వెబ్‌సైట్‌లద్వారా ప్రజలకు అందుబాటులో ఉంచాలని సుప్రీంకోర్టుమాజీ ప్రధాన న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు. ఆంగ్లంలో వెలువడుతున్న సుప్రీంకోర్టు తీర్పు సంక్లిష్టంగా సామాన్యులకు అర్థంకాని విధంగా ఉంటున్నాయని ఈ విషయం ఎందరో పెద్దలు తమ దృష్టికి తీసుకువచ్చారని, కీలక తీర్పులను కొన్నింటిని ప్రాంతీయ భాషల్లోకి అనువదించి ఇప్పటికే వెబ్‌సైట్‌లో పెడుతున్నట్లు ఆయన వివరించారు. ప్రపంచంలోని అధిక శాతం అభివృద్ధి చెందినదేశాల్లో ఇంగ్లీషుపూర్తిగా కనుమరుగైంది. ఫ్రాన్స్, జపాన్, జర్మనీ, రష్యా, స్పెయిన్ వంటి దేశాలన్నీ తమ భాషల్లోనే వైద్యవిద్య వరకు అభ్యసిస్తున్నారు. సాంకేతికంగా శాస్త్రపరంగా పుస్తకాలన్నీ తమ భాషలోనే అభివృద్ధిచేసుకున్నారు. ఇంగ్లీషు రాకపోవడం వారి అభివృద్ధికి ఎంతమాత్రం ఆటంకం కావడంలేదు. ఇలా ప్రపంచవ్యాప్తంగా స్థానికభాషలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతుంటే తెలుగు రాష్ట్రాల్లో తెలుగుపట్ల అంత శ్రద్ధచూపడం లేదనే విమర్శలువెల్లుబుకుతున్నాయి. ఇందువల్ల ప్రజలకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గతంలో పోలీసు అకాడమీ చేసిన సర్వేలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. అంతగా ఇంగ్లీషులో ప్రావీణ్యంలేని కిందిస్థాయి పోలీసు ఉద్యోగులు తయారు చేస్తున్న అభియోగపత్రాల్లో అనేక పొరపాట్లు దొర్లుతున్నట్లు బయటపడింది. ఆంగ్లభాష అంతగా రాని ఈ అభియోగపత్రాలు తయారుచేయడం వల్లతాము చెప్పదలుచుకున్నది పూర్తిగా, స్పష్టంగా, వివరంగా చెప్పలేకపోతున్నారు. బాధితులు చెప్తున్న విషయాలను తర్జుమా చేయడంలో ముఖ్యాంశాలను ప్రస్తావించలేకపోతున్నారు. న్యాయస్థానం ముందుకు వచ్చినప్పుడు వాస్తవంగా జరిగినదానికి, చార్జ్‌షీట్‌లో ఉన్నదానికి తేడాఉండడంతో బాధితులు, సాక్షులు తడబడుతున్నారు. ఎన్నో కేసులు వీగిపోతున్నాయి. ఒక్క పోలీసుశాఖలోనే కాదు ఇలాంటి వైఫల్యాలు అన్నిశాఖల్లో కోకొల్లలు. ఇప్పటికైనా పాలకులు తెలుగుకు అన్యాయం చేయడం ఏమాత్రం సమంజసంకాదు.

ధనవంతులు తమ సంపదను సులభంగా దాచుకోగలరు. కానీ పేదవారు మాత్రం ఎంత ప్రయత్నించినా తమ పేదరికాన్ని దాచుకోలేరు.



కాల్టన్

పొదుపును నాటితే స్వేచ్ఛ అనే బంగారు పంట పండించవచ్చు. పొదుపే పెద్ద సంపాదన.



సెనెకా

## ప్రజావాక్కు



### బీచ్‌లలో భద్రత కల్పించాలి

కోస్తాతీరం వెంబడి సముద్రబీచ్‌లు ప్రాణాంతకాలుగా మారడం కలచివేస్తుంది. పండుగలు, సెలవురోజుల్లో సముద్ర స్నానాలకు యాత్రికులు ముఖ్యంగా విద్యార్థులు, యువకులు, మహిళలు వస్తుంటారు. వీరు రక్షణనిబంధనలు పాటించక సముద్ర అలల ధాటికి మృత్యువాతపడి కుటుంబాలలో విషాదాన్ని నింపుతున్నారు. మద్యంసేవించి సముద్రాల్లోఈతకు వెళ్లకూడదు. తీరం వెంబడి ప్రమాద హెచ్చరికల బోర్డులు ఏర్పాటుచేయాలి. తీరం వెంబడి నిర్దిష్ట ప్రదేశం దాటి ఎవరూ లోపలికి వెళ్లకుండా పోలీసుసిబ్బంది రోప్‌కట్టి, జెండాలు పాతిముందస్తు రక్షణ చర్యలు తీసుకోవాలి. మెరైన్ పోలీస్‌స్టేషన్లు పటిష్టం చేయడం, ప్రత్యేక బోట్లతో ఈతగాళ్లను అందుబాటులో ఉంచడం, తీర ప్రాంతంలో 24గంటలు ప్రత్యేక పోలీసు నిఘా ద్వారా యాత్రికులకు ప్రాణ రక్షణ కల్పించాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### యాత్రల సమయం

దేశంలో సార్వత్రిక ఎన్నికలుదగ్గర పడుతుండడంతో రాజకీయ పార్టీలు నాయకుల హడావిడి అంతా ఇంతా కాదు. పార్టీలు ప్రజాప్రతినిధులు ముఖ్యంగా వివిధ రకాల యాత్రలపై దృష్టిని పెడుతున్నాయి. అందులో భాగంగానే వందల కిలోమీటర్ల పాదయాత్రలు, బస్సు యాత్రలు, జోడో యాత్రలతో ప్రజలకు చేరువై పార్టీలుతమ మేనిఫెస్టోలను ప్రజలముందు ఉంచుతున్నారు. అలాగే ప్రతిపక్షాల వైఫల్యాలను ప్రజల ముందు ఉంచి ప్రజల మద్దతు కోరుతున్నారు. అలాగే అధికార పార్టీలు తాము చేసిన అభివృద్ధిగురించి ప్రజల వద్దకు వెళుతున్నారు. ఏదిఏమైనా ఇప్పుడు నడుస్తున్నది యాత్రల టైం.

-డి.చాంద్‌బాషా, కర్నూలు

### పోలీసు వ్యవస్థ పటిష్టం కావాలి!

గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రంలో హత్యలు, అత్యాచారాలు, అసాంఘికకార్యక్రమాలు యధేచ్ఛగా జరిగిపోతున్నాయి. జాతీయ గణాంకాలు కూడా రాష్ట్రం నేరాల్లో మొదటి స్థానంలో ఉంది. ఇందుకు ముఖ్యకారణం పోలీసు సిబ్బంది పెరగకపోవడం. గత నాలుగుసంవత్సరాలుగా సిబ్బంది నియామకాలు నోచుకోలేదు. పదవీ విరమణ, కొవిడ్ మరణాలు తదితర కారణాలతో ఉన్న సిబ్బంది సంఖ్య కూడా తగ్గిపోయింది. మరోవైపు నేరస్తులను పట్టుకోవడానికి సిసికెమెరాలు తగినన్ని ఏర్పాటుచేయలేదు. ఉన్నవి పనిచేయవు. గంజాయి వంటి మత్తు పదార్థాలు పల్లెలకుకూడా చేరుతున్నాయంటే మన పోలీసు వ్యవస్థ ఎంత బలహీనంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### అడకత్తెరలో పోక చెక్కలు

ప్రభుత్వంలో వివిధ శాఖలలో ఉద్యోగస్తులు తమ ఉద్యోగంతో పనులలో తలమునకలై ఉంటారు. వారి నియమాలననుసరించి వారికర్తవ్యాన్ని నెరవేర్చుతుంటారు. ఇంతవరకు బాగానే ఉంది. కానిరాజకీయ ప్రమేయం, ఒత్తిడులవలన కొన్ని శాఖలలో ఇబ్బందులెదురవుతుంటాయి. కరవమంటే కప్పకు కోపం విడవమంటే పాముకు కోపం అధికారంలో ఉన్నవారు ప్రస్తుత పనులు వారి కనుకూలంగా చేయకపోతే వారి ఆగ్రహానికి గుర వుతూ, కష్టాల పాలవకతప్పదు. అలాచేస్తే ప్రతిపక్షం వారు మేము అధికారంలోకొస్తే అంతు చూస్తామని వార్నింగులకు గురికాక తప్పదు. అందుకే చాలా మంది ఉద్యోగులు రకరకాల వ్యాధులతో హఠాణ్మరణాలు చెందుతున్నారు. ఒత్తిడిని తట్టుకోలేని కొందరు వి.ఆర్.ఎస్ తీసుకొని బతుకునీడుస్తున్నారు. కోరి కొంతమంది కండూతితో తెగించి చేయాలనే చేస్తుంటారు. అట్టివారితోనే సమస్యలు ఉత్పన్నమవుతుంటాయి. మొత్తం మీద ఉద్యోగులు అడకత్తెరలో పోక చెక్కలే కదా!

-డా. దన్నాన అప్పలనాయుడు, విజయనగరం

### పోలీస్ రిక్రూట్మెంట్‌లో న్యాయం చేయాలి

పోలీసు రిక్రూట్మెంట్ బోర్డు చేపట్టిన వేలాది ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ప్రిలిమ్స్ అర్హత పరీక్షలో ఓసియేతరులకు కట్ ఆఫ్ మార్కులుతగ్గించిన ప్రభుత్వంఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అభ్యర్థులను విస్మరించి వివక్షచూపడం సరికాదని తక్షణమే ఈడబ్ల్యూఎస్అభ్యర్థులకు కట్‌ఆఫ్ మార్కులుతగ్గించి న్యాయం చేయాలి. ఇటీవల తెలంగాణ పోలీసురిక్రూట్మెంట్ బోర్డు నిర్వహిస్తున్న పోలీసుఉద్యోగాలనియామకాల్లో పోస్టులభర్తీకి నిర్వహించే ప్రిలిమినరీ అర్హత పరీక్షలో రిజర్వేషన్లు గల ఓసియేతరులైన అభ్యర్థులకు కట్‌ఆఫ్‌మార్కులుగా నిర్ణయించినప్రభుత్వం ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్‌గల ఓసిసామాజికవర్గాల పేదలకు ప్రిలిమినరీ అర్హత పరీక్షలో కట్‌ఆఫ్ మార్కులు తగ్గించకుండా నోటిఫికేషన్ జారీ చేయడంలో దాదాపు 30వేల మంది మెయిన్ పరీక్ష రాసే అర్హత కోల్పోయి నష్టపోతారు.

-కామిడి సతీష్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### రోడ్డు మరమ్మతులు చేపట్టండి


పుండు మీదకారం చల్లిన చందంగా అసలే పాడైపోయిన రోడ్లు భారీ వర్షాలకు మరింతగా పాడైపోయాయి. గుంతల్లో నీరు నిల్వ ఉండడంతో రోడ్డుప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రయాణీకులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుప్రయాణాలు చేయడానికి భయపడుతున్నారు. తక్షణమే ప్రభుత్వంస్పందించి రోడ్డు మరమ్మత్తులు చేపట్టి ప్రమాదాలు జరగకుండా చూడగలరు.

-తూలుగు రమణారావు, విజయనగరం జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# బాలికల పట్ల నిర్లక్ష్య ధోరణి విడనాడాలి

**వరకట్న సమస్య ఇంకా కొనసాగుతూనే ఉంది. బాలికలు చదువుకోవడానికి అనువైన పూర్తిస్థాయి వాతావరణం ఇంకా ఏర్పడలేదు.ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయి విద్య ఏదోలా పూర్తి చేసినా, కళాశాల విద్య ఆడపిల్లలకు గగన కుసుమంలా మారింది. ఆర్థికఅవాంతరాలు దాటి చదువుకోవాలన్నా ఆడపిల్లలను భయాందోళనలకు గురిచేసే అనేక సంఘటనలు నేటి వ్యవస్థలో కొనసాగుతున్నాయి. ఇకనైనా ఈ అనైతిక స్వప్నజగత్తులో జీవించడం మాని, మానసిక వికాసంతో, వ్యక్తిత్వ వికాసంతో అభివృద్ధికిబాటలు వేసుకోవాలి. బాలికలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలి. బాలికా విద్యకు అన్నిఅడ్డంకులు తొలగిపోవాలి.**



సుంకవల్లి సత్తిరాజు

ప్రపంచవ్యాప్తంగా నేటికీ 60 మిలియన్ల మందికిపైగా బాలికలు విద్యావకాశాలకు దూరంగా ఉన్నారు. 5-14 సంవత్సరాల మధ్య గల బాలికల్లో అధికశాతం మంది ఇంటి పనులకే పరిమితమైపోతున్నారు. చిన్న వయసులోనే లైంగిక హింసకు, వేధింపులకు బలైపోతున్నారు. తినడానికి సరైన తిండి లేక, ఆర్థిక స్థితిగతులు సరిగా లేక అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. పాకిస్థాన్‌కు చెందిన మలాల యూజఫ్ జాయ్ అనే బాలిక ఉగ్రవాదుల బెదిరింపులకు సైతం లొంగక పాక్‌లో బాలికల విద్య కోసం విశేషంగా కృషిచేసి బాల్య దశలోనే నోబుల్ బహుమతి పొంది చరిత్రకెక్కిన విషయం గమనార్హం. అఫ్ఘానిస్థాన్‌లో తాలిబన్ల ఏలుబడిలో బాలికలు అనేక అరాచకాలకు బలైపోతున్నారు. అమెరికా నిష్క్రమణతో అఫ్ఘానిస్థాన్‌లో తాలిబన్ల దమననీతి పునరావృతమైనది. అఫ్ఘానిస్థాన్‌లో మహిళలపట్ల కొనసాగుతున్న హింసను అరికట్టడంలో ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ సమాజం ఘోరవైఫల్యం చెందడం ఆందోళనకరం. విద్య, వైద్య ఆరోగ్య సంబంధిత విషయాల్లో అడుగడుగునా బాలికల పట్ల చూపుతున్న నిర్లక్ష్యాన్ని ఎండగట్టి బాలికలపట్ల సానుకూల దృక్పథం ప్రదర్శించడానికి ప్రతియేటా అక్టోబరు 11వ తేదీన అంతర్జాతీయ బాలికల దినోత్సవం జరుగుతున్నది. తల్లిదండ్రుల, పెద్దల సహకారంతో బాలికలు నిర్మాణాత్మక పంథాలో పయనించడానికి, సమాజంలో ఎలాంటి వివక్ష లేకుండా జీవించడానికి వివిధ రకాల దోపిడీల నుండి కాపాడడానికి, ఇతరులతో సమానంగా మరింత ఉన్నతంగా జీవించడానికి తగిన ఏర్పాట్లు చేయడం, ఈ విషయంలో బాలికలకు అవగాహన కలిగించడం బాలికా దినోత్సవ ప్రధాన లక్ష్యం. ఇప్పటికే వివిధ రకాల పథకాల ద్వారా బాలికల స్థితిగతులను మెరుగుపరచడం జరుగుతున్నది. కొన్నిదేశాలు మినహా దాదాపు ప్రపంచవ్యాప్తంగా బాలికావిద్యకు అనుకూలత లభిస్తున్నది. అయినప్పటికీ ఇంకా స్త్రీ అక్షరాస్యత మెరుగుపడలేదు. సమాజంలో బాలికలకు ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించి, లింగ సమానత్వం సాధించడంలో మరింత కృషి జరగాలి. బాలురతోపాటు బాలికలకు కూడా సమాన విద్యాసదుపాయాలను అందించడంతో కొంత వరకు బాలికల పరిస్థితుల్లో మార్పువచ్చింది. ఇటీవల భారత ప్రభుత్వం ఆడపిల్లల వివాహ వయోపరిమితిని 18-21 సంవత్సరాలకు పెంచడం జరిగింది. దీనివలనవారు వివాహాల చెర నుండి విముక్తి పొంది ఉన్నత విద్యావకాశాలు, ఉద్యోగ అవకాశాలు పొందడానికి వీలు కలుగుతుంది. ఏదిఏమైనప్పటికీ బాలికల తల్లిదండ్రుల్లోను, సమాజంలోను బాలికల అభివృద్ధిపట్ల సరైన అవగాహన కలగాలి. లేకపోతే ఎన్నిచట్టాలు తెచ్చినా, ఎన్ని సంస్కరణలు చేపట్టినా ఫలితం శూన్యం. సమానత్వం జన్మతః ప్రాప్తించిన సహజ సిద్ధమైన ప్రాథమిక హక్కు. ఇది ఎవరూ కాదనలేని సత్యం. అయితే సమాజం ఏర్పాటు చేసుకున్న కట్టుబాట్లు, నియమ నిబంధనలు కుల, మతపరమైన విశ్వాసాలు, అనాదిగా పాటిస్తున్నఆచార వ్యవహారాలు, ఆధిపత్య భావజాలం వంటి అంశాలు లింగ వివక్షతకు బీజం వేశాయి. స్త్రీ పురుషుల్లో నెలకొన్న సహజ సిద్ధమైన మానసిక, శారీరక పరిణామాలను ఆసరాగా తీసుకుని, ఆధిపత్యం చెలాయించాలనే ఆరాటం తలెత్తడం, నాటి కాలంలో నెలకొన్న సామాజిక రుగ్మతలు, కట్టుకథలు స్త్రీని మానసికంగా హింసించి, ఆబలగా చిత్రీకరించి, కేవలం వంటింటికే పరిమితం చేసేందుకు దోహదపడ్డాయి. మూఢవిశ్వాసాలు, నిరక్షరాస్యత ఆడపిల్లల పాలిట శాపంలా తయారైన నేపథ్యంలో భారతదేశంలోని



నేడు అంతర్జాతీయ బాలికల దినోత్సవం

పలువురు సంఘసంస్కర్తలు తమ ఉద్యమాల ద్వారా, ప్రసంగాల ద్వారా, రచనల ద్వారాస్త్రీ స్వేచ్ఛకు ఊపిరిపోయడానికి శత విధాలా ప్రయత్నించి, కొంతమేరకు సఫలీకృతులైనారు. బెంగాల్‌కు చెందిన రాజా రామ్మోహన్ రాయ్ సతీసహగమన దురాచారంపై పోరాడి, వితంతు వివాహాలను ప్రోత్సహించాడు. బాలికల విద్య కోసం విశేషకృషి చేశాడు. ఈశ్వరచంద్ర విద్యాసాగర్ స్త్రీల జీవన స్థితిగతులను మెరుగుపరచడానికి విశేష కృషి చేశాడు. బహుభార్యత్వానికి వ్యతిరేకంగా, వితంతువివాహాలకు, బాలికల విద్యకు అనుకూలంగా ఉద్యమించాడు. జ్యోతిరావు పూలే, సావిత్రిభాయ్ పూలే 19వ శతాబ్దంలో బాలికల విద్య కోసం నిర్విరామ కృషి చేయడం జరిగింది. స్వామి వివేకానంద శిష్యురాలు సోదరి నివేదిత వివేకానంద ప్రేరణతో ఐర్లాండ్ నుంచి భారతదేశానికి వచ్చిబాలికల విద్య కోసం ఎంతగానో పాటుపడింది. గురజాడ అప్పారావు కన్యాశుల్కం నాటకం ద్వారా సామాజిక పరివర్తనకు ప్రయత్నించాడు. కందుకూరి వీరేశలింగం స్త్రీ విద్య కోసం, చిన్న వయసులోనే భర్తలను కోల్పోయి, వితంతువులుగా మారిన బాలికల కోసం వితంతు వివాహాలను ప్రోత్సహించాడు. తెలుగు సాహిత్యంద్వారా చలం ఆడవారి పట్ల సానుకూలవైఖరి ప్రదర్శించాడు. ఆర్యసమాజ స్థాపకుడుస్వామి దయానంద సరస్వతి కూడా స్త్రీవిద్య కోసం విశేషకృషి సల్పాడు. సరోజినీ నాయుడు ఒక స్త్రీవాది. ఆడవారి కోసం అహర్నిశలూ కృషి చేసి, నాటి కాలంలోనే మహిళల ఓటుహక్కు కోసం పోరాడిన వనితగా పేరుగాంచింది. ఇలా ఎంతోమంది మహనీయులు, సంఘసంస్కర్తలు అణగద్రొక్కబడుతున్న ఆడజాతికి పురుషులతో పాటు అన్నిరంగాల్లో సమాన అవకాశాలు కల్పించడా నికి ఇతోధిక సహాయం చేసారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పట్లో ఎన్టీరామారావు ప్రభుత్వం మహిళలకు తండ్రి ఆస్తిలోసమాన వాటా కల్పించింది. మహిళలకు రిజర్వేషన్ల విషయంలోను, సమాజంలో వారికి తగిన గౌరవం కల్పించడంలోను ఎన్టీరామారావు చూపిన చొరవ అభినందనీయం. పెరిగిన అక్షరాస్యతవలన ఉన్నత చదువుల వలన ఆడవారిని గౌరవించేసంస్కృతి కూడా పెరిగింది. అయినప్పటికీ ఇంకా పలుచోట్ల అర్థంలేని చాంధస భావాలు బాలికలను విద్యావకాశాలకు, అభివృద్ధికి దూరం చేయడం సిగ్గు చేటు. సుమారు 13 సంవత్సరాల నుండి 20సంవత్సరాలలోపు వయసును యవ్వనం లేదా యుక్తవయసు అంటారు. మానసిక పరిపక్వత రానిదశలో బాలికలపై పలురకాల హింస కొనసాగుతు న్నది. విద్యకు దూరం చేస్తూ, బాల్యవివాహాలు చేస్తూ బరువు దించుకుంటున్నామనే అపోహలో మనమున్నాం. ఆధునిక కాలంలో కూడా పాతకాలపు భావజాలం కొనసాగడం అవాంఛనీయం. గతంలో సమాజంలో అక్షరాస్యత లేక, మంచి చెడుల విచక్షణ తెలియక మూర్ఖంగా ప్రవర్తించే పరిస్థితులుండేవి. ఈ కారణంగానే కేవలం మూడు నాలుగేళ్ల వయసులోనే బాలికలకు వయసుడిగిన వారితో మనువు జరిపించి, భర్తపోయిన తర్వాత జీవితాంతం వితంతువుగా బతకమని ఆదేశించేవారు. ఒకవైపు కన్యాశుల్కం, మరోవైపు బాలికలపై లైంగిక హింస, బాల్యవివాహాలు ఒకటేమిటి ఎన్నో దురాచారాలకు బాలికలను బలితీసుకునే నాటికాలం నాటిపరిస్థితులువర్తమానంలో పెద్దగా అగుపించకపోయినా ఇంకా పలురుగ్మతలు ఆడపిల్లల వికాసానికి ప్రతిబంధకాలుగా తయారైనాయి. వరకట్న సమస్య ఇంకా కొనసాగుతూనే ఉంది. బాలికలు చదువుకోవడానికి అనువైన పూర్తిస్థాయి వాతావరణం ఇంకా ఏర్పడలేదు. ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయి విద్య ఏదోలా పూర్తి చేసినా, కళాశాల విద్య ఆడపిల్లలకు గగన కుసుమంలా మారింది. ఆర్థికఅవాంతరాలు దాటి, చదువుకోవాలన్నా ఆడపిల్లలను భయాందోళనలకు గురిచేసేఅనేక సంఘటనలు నేటి వ్యవస్థలో కొనసాగుతున్నాయి. ఇకనైనా ఈ అనైతిక స్వప్నజగత్తులో జీవించడం మాని, మానసిక వికాసంతో, వ్యక్తిత్వ వికాసంతో అభివృద్ధికిబాటలు వేసుకోవాలి. బాలికలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలి. బాలికా విద్యకు అన్నిఅడ్డంకులు తొలగిపోవాలి. ప్రపంచంలో పలు దేశాలు ఈనాటికీ బాలికలను కట్టుబానిసలుగా, ఆటబొమ్మలుగా చూస్తూ మానవత్వానికి ఘోరీ కడుతున్నారు. ఈ అనాగరిక, అమానుష పైశాచిక పర్వానికి స్వస్తి వాక్యంపలకాలి. ●

# విశ్రాంత బొగ్గు కార్మికుల జీవితాల్లో వెలుగునింపేదెవరు?

**ఆళవందార్ వేణు మాధవ్**

బాహ్య ప్రపంచానికి సంబంధం లేకుండా బొగ్గుపొరల్లోకి చొచ్చుకొని వెళ్లి ప్రకృతికి విరుద్ధంగా రాత్రనక, పగలనక కష్టపడి ఆటుసంస్థకు లాభాలు ఆర్జించేందుకు, ఇటు ప్రపంచానికి వెలుగు నింపేందుకు కృషి చేసిన సింగరేణి కార్మికుని బాధలు ఎన్నో ఉన్నాయి. పనిచేసిన కాలంలో యాజమాన్యం ఇచ్చే ప్రోత్సాహకాలు, బహుమతులు, బోనస్, ఉచిత నివాసం, ఉచిత కరెంట్, గ్యాస్ లాంటివి అనుభవించడంలో కార్మికుల పోరాటాలు ఎన్నో ఉన్నాయి. ఆనాడు గొప్ప జీతాలతో అనుభవించిన బొగ్గువిశ్రాంత కార్మికుల జీవితాల్లో చీకట్లు ముసురుకొని ఉన్నాయి. నేటి ధరలకు అనుగుణంగా పెన్షన్ పెరగకపోవడంతో ఎంతోమంది తీవ్ర అగచాట్లకు గురికావడం జరుగుతుంది. 1998లో ప్రవేశపెట్టిన కోల్‌మైన్స్ పెన్షన్ స్కీం ప్రకారం కార్మికుడు దిగిపోయిన చివరి నెలలోని బేసిక్, కరవుభత్యంలో 25 శాతంను పెన్షన్‌గా నిర్ణయిస్తారు. ఇట్టి పెన్షన్ నిధిని కేంద్రబొగ్గు మంత్రిత్వశాఖ ఆధీనంలో ఉన్న కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ట్రస్ట్ సభ్యులు పర్యవేక్షిస్తూ ఉంటారు. ఈ ట్రస్ట్‌బోర్డులో కార్మిక సంఘ ప్రతినిధులు కూడా ఉంటారు. 24 సంవత్సరాల క్రితం దిగిపోయిన కార్మికులకు వారి వేతనాలను బట్టి నిర్ణయించిన కనీసం పెన్షన్ 350 రూపాయలను ఇంతవరకు పెంచకపోవడం అమానుషం. ఇప్పటికీ మూడు వందలు, ఐదువందల రూపాయల పెన్షన్ తీసుకునేవారు ఉన్నారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం చెల్లించే వృద్ధాప్య పెన్షన్2,016 రూపాయల కన్నా తక్కువ పెన్షన్ లభించడం ఆశ్చర్యకరం. బొగ్గుపెన్షన్ తీసుకునేవారు ఆసరా పెన్షన్‌కు అర్హులుకారు. చాలా మంది దిగిపోయిన కార్మికులు వారి వారసులు, కుటుంబ సభ్యులు ఆలనా, పాలన సరిగా లేకపోవడం, కొంత మంది సెక్యూరిటీ గార్డులుగా, పండ్లు, కూరగాయల అమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. సర్వీస్‌లో ఉన్నప్పుడు దర్జాగా బతికిన వీరిని చూస్తే జాలి కలగకమానదు. పదవీ విరమణ పొందినప్పుడు లభించిన ప్రావిడెంట్ ఫండ్ గ్రాట్యూటీ సొమ్మును పిల్లల చదువులకు, వివాహాలకు హారతికర్పూరంలాగా కరిగిపోయాయి, కరిగిపోతున్నాయి. చేతిలో చిల్లిగవ్వలేకుండా కాలం వెళ్లబుచ్చుతున్నారు. చాలీచాలని పెన్షన్‌తోపాటు అధిక వయోభారం వల్ల జబ్బులకు యాజమాన్యం జారీ చేసిన మెడికల్ కార్డ్ ద్వారా లభించే ఎనిమిది లక్షల రూపాయల బీమా నేటి వైద్య ఖర్చులకు ఏమాత్రం సరిపోవు. సింగరేణి ఏరియా ఆస్పత్రికి వెళ్లితే అక్కడ కూడా విశ్రాంత ఉద్యోగుల త్యాగాలను మరిచి వారివద్ద నుండి వైద్యఖర్చులు వసూలు చేయడం కడు శోషనీయం. కనీసం పెన్షన్ పెంచాలని, నేటి ధరలకు అనుగుణంగా కరవు భత్యంతో కూడిన పెన్షన్ పెంచాలని కోల్‌మైన్స్ పెన్షన్ స్కీం 1998 ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి సమీక్షించి పెన్షన్ నిబంధనలను బొగ్గు సంస్థ యాజమాన్యాలు మరవడం బాధాకరం. చీకటి సూర్యులుగా జీవించిన వీరి జీవితాల్లో వెలుగు నింపేదెవరు? ●

# సర్వేలు ముందస్తు హెచ్చరికలా?

**రమాప్రసాద్ ఆదిభట్ల**

రెండువేల ఇరవై నాలుగులో జరగబోయే ఎన్నికల్లోఆంధ్రప్రదేశ్‌లో, ఏ రాజకీయ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయి? ఏ పార్టీ భవితవ్యం ఎలా ఉంటుంది? అనే అంశంమీద, తొందరపడిన సర్వే కోయిలలు, చాలా ముందుగానే కూతలు కూస్తున్నాయి. ఫలితంగా తరుచుగా ఏదోఒక సర్వే వస్తుండటం వింటున్నాం చూస్తున్నాం. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడున్న రాజకీయ వాతావరణాన్ని, పరిస్థితులను నిశితంగా పరిశీలన చేస్తే సర్వేలు ఎక్కువగా జరగడానికి కారణాలు ఇట్టే మనకు అవగతమవుతాయి. ఎన్నికలముందు వివిధ సంస్థలు సర్వేలు చేయడం పరిపాటే. పోలింగ్ అయ్యేముందు వరకు క్రమం తప్పని కాలపరిమితి (టైమ్ ఇంటర్వెల్)తో ఓపీనియన్ పోల్స్, మూడ్ ఆఫ్ ది పీపుల్ సర్వేలు చేయడం రివాజే. అలాగే ఎన్నికల హడావుడి మొదలయ్యాక, ప్రీపోల్ సర్వేలు జరగడం పరిపాటే. పోలింగు నాడు ఓటు వేసిన తర్వాత, ఓటర్ నాడి పట్టుకునేందుకు ఎగ్జిట్ పోల్స్ నిర్వహించడమూ ఎప్పటి నుంచో ఉన్నదే. పోలింగ్ అన్ని చోట్లా పూర్తయిన తర్వాత ఎగ్జిట్ పోల్స్ మీడియాలో ప్రసారం కావటమూ, నిపుణుల అభిప్రాయాలు, వివిధ కోణాలలో చర్చోపచర్చలు ప్రసారం చేయడం కూడా మనం చూస్తున్నాం. కౌంటింగుకు ముందే ప్రజానాడిని పట్టుకునే ప్రయత్నంలో భాగమే ఈ సర్వేల ముఖ్యోద్దేశం. సర్వేలలో దేశ, రాష్ట్ర ప్రజల ఆలోచనాసరళి స్థూలంగా ప్రతిఫలిస్తుందని నిపుణులు భావిస్తారు. అయితే సర్వేలు నిర్వహించేసంస్థల, వ్యక్తుల సామర్థ్యం, నేపథ్యం, నిజాయితీ, సాధికారత, విశ్వసనీయత అనే అంశాలు సర్వే అంచనాలను ప్రభావితం చేస్తాయనే విషయాన్ని ఇక్కడ మనం గుర్తించాలి. సర్వేచేసే వ్యక్తులు, సంస్థలు, శాస్త్రీయ పద్ధతిలో నిష్పక్షపాతంగా, ఏవిధమైన ప్రలోభాలకూ లోనుకాకుండా, నిష్పాక్షికంగా నిర్దేశిత శాస్త్రీయ పద్ధతిలో సర్వేలు చేయాలి. ఆ రకంగా చేసిన సర్వేల అంచనాలు, ఫలితాలతో కొంచెం అటు ఇటుగా సరిపోయి ప్రజల మన్ననలు అందుకుంటాయి. సర్వే అంచనాలు ఫలితాలతో ఇంచుమించు సరిపోయే సందర్భాలు గతంలో అనేకం ఉన్నాయి. అదే సమయంలో అందుకు భిన్నంగా రాజకీయ పార్టీలకు తొత్తులుగా మారిన సంస్థలు, వ్యక్తులు చేసిన సర్వేలు, ఫలితాలు వచ్చినరోజున ప్రజల ముందు బొక్కబోర్లాపడి, అభాసుపాలైన సందర్భాలు కూడా గతంలో ఉన్నాయి. అలాంటి బోగస్ సర్వేలు ఇటు రాజకీయ పార్టీలకు, అటు అమాయకులు ఎందరో కోట్లాది రూపాయలు బెట్టింగుల రూపంలో కోల్పోయి, చేతులు బాగా కాల్చుకోవడానికి కారణమై, తీవ్రమైన నష్టాన్ని కలిగించాయి. ఫలితంగా సర్వేలు చేసిన సంస్థలు, గతంలో వారికున్న ఇమేజ్ కోల్పోయి, అమాంతం కుప్పకూలిపోయి, ఆ సంస్థలు కనుమరుగు కావడమూ మనకు ఎరుకే. ఆ సంస్థలకు సంబంధించిన పేరుపొందిన వ్యక్తులు, నాయకులు రాజకీయ సన్యాసం తీసుకొని తెరమరుగు కావటం కూడా మనకు తెలిసిన విషయమే. నిజానికి ప్రజల మూడ్ ఎలా ఉందో తెలుసుకోవాలనే ఆసక్తి, రాజకీయాలంటే ఇష్టం ఉన్న అందరికీ ఉంటుంది. పర్యవసానంగా సర్వేలు చేయాలనే తలంపు సర్వే సంస్థలకు కలగడమూ సహజ పరిణామమే. అయితే ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నట్టుండి సర్వేల జోరెందుకు పెరిగిందో ఆలోచించాల్సిన అంశం. సర్వేలలో ముఖ్యమంత్రి జగన్‌కు అమాంతం అంతలా వ్యతిరేకత ఎందుకు పెరిగిపోయిందో అనేదీ ఆలోచించవలసిన విషయమే. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని కొంచెం ఆలోచన చేద్దాం. అన్ని దృక్కోణాలలో




కారణాలను కారకులను పరిశీలిద్దాం. రాజకీయ పార్టీల స్పోన్సర్డ్ సర్వేలు, ముందస్తు ఒప్పందపు సర్వేల ద్వారా వైకాపాలో అలజడి సృష్టించేందుకు చేసిన సర్వేలైనా కావొచ్చు. కాకపోతే ప్రజల్లో వైకాపా బాగా మసకబారిపోయిందనే భావన వైకాపా పార్టీలో కలిగించి, ఆ పార్టీలో అసంతృప్తిని రేకెత్తించి, పార్టీని అస్తవ్యస్త పరిస్థితులలోనికి నెట్టాలనే కొందరి రాజకీయ ఆలోచన కావొచ్చు. అదే సమయంలో జగన్ గ్రాఫ్‌బాగా తగ్గిపోయిందనే పాయింటుని, ప్రజలలోనికి బలంగా తీసుకుపోయి, ప్రజల్లో వైకాపాను మసకబారేలా చేయాలనే, రాజకీయపార్టీల అనైతిక రహస్య పొలిటికల్ ఎత్తుగడ కావొచ్చు. మరేదైనా అవవచ్చు. లేకపోతే ప్రజల్లో స్వల్ప కాలంలోనే వచ్చిన వ్యతిరేకతను ప్రతిబింబించే, నిజమైన ప్రజాభిప్రాయమైనా అవొచ్చు ఆ సర్వేలు. అయితే సర్వేలను ప్రజలు వ్యతిరేక భావనతో పరిగణించడానికి, ఈ విధంగా అనుమానించడానికి కారణాలు లేకపోలేదు. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో అత్యద్భుతమైన రీతిలో 175అసెంబ్లీ స్థానాలకు 151 స్థానాలు గెలుచుకుని చారిత్రక విజయాన్ని వైకాపా మూటకట్టుకుంది. తర్వాత జరిగిన పంచాయతీ, మునిసిపల్, స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా ఎనభై శాతానికిపైగా ఓట్ షేర్ వైకాపా పొందింది. అదే దామాషాలో అత్యధిక స్థానాలను వైకాపా తన ఖాతాలో వేసుకుంది. తిరుపతి పార్లమెంట్, బద్వేలు, ఆత్మకూరు అసెంబ్లీలకు జరిగిన ఉప ఎన్నికలలో కూడా అత్యధిక మెజారిటీని వైకాపా సంపాదించుకుంది. అలాగే ఇదే సమయంలో ఎలాంటి అవినీతికి తావులేకుండా నేరుగా డైరెక్టు బ్యాంకు ట్రాన్స్ఫర్ ద్వారా మెజారిటీ ప్రజలకు అంటే ఎనభై శాతంపైగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయి. ఇలాంటి నేపథ్యంలో ముఖ్యమంత్రి జగన్‌గ్రాఫ్ అమాంతం అంతలా పడిపోయే పరిస్థితులు/ మార్పులు కొత్తగా ఏమొచ్చాయి?అని ప్రజలు భావించే అవకాశమూ ఉంది. ప్రజలకు వచ్చే ఈ రకమైన ఆలోచనే, సర్వేలను అదోరకంగా ఏదోలా అనుకునేందుకు ఆస్కారం ఉంది. అయితే ఇదమిత్థంగా ఇదేనని ఈ సర్వేలగురించి ఏమీ చెప్పలేనిస్థితి. సానుకూలంగా గానీ ప్రతికూలంగా గానీ ఏమీ చెప్పలేని పరిస్థితి. కొంచెం లోతుగా ఆలోచన చేస్తే, సర్వేలను ప్రభావితం చేసే అంశాలు చాలా ఉంటాయి. తీసుకున్న సేంపిల్ సైజు, తీసుకున్న సేంపుల్ సంఖ్య, సంబంధించిన ప్రశ్నల తీరు, పరిగణనలోనికి తీసుకున్న వర్గాలు, సర్వే చేసిన సమయం, సర్వే ప్రత్యక్షంగా చేసేరా? ఫోనులో చేసేరా? శాస్త్రీయ పద్ధతిన సర్వే జరిగిందా, లేదా ఇత్యాధి తదనంతర విశ్లేషణా విధానం, ప్రాసెస్ ఎలా జరిగింది. సర్వే విశ్లేషణకు అవలంభించిన శాస్త్రీయ మోడల్ సూత్రాలు, సర్వే ఫలితాలు అంచనాలు వేయడంలో కీలక పాత్రను పోషిస్తాయి. అదేవిధంగా ప్రాథమిక అంశాలైన సేంపుల్ నిర్వహించే ఉద్యోగుల చిత్తశుద్ధి విశ్లేషకుల సామర్థ్యం, వారి అవగాహన, మొత్తం అంశాల సమన్వయం, ఎన్నికలకు మిగిలి ఉన్న సమయం, నిర్వాహకుల సాధికారత, నిజాయితీ, విశ్వసనీయత, వగైరా ఎన్నోఅంశాలు సర్వే అంచనాలు వేయడంలో ప్రభావితం చేస్తాయి. కాబట్టి సర్వే అంచనాలు వాస్తవ పరిస్థితిన ప్రతిబింబిస్తాయి అని కానీ, ప్రతిబింబించవు అని కానీ ఇతమిద్ధంగా ఖచ్చితంగా చెప్పలేం. అలా అని ఆషామాషీగా కూడా తీసుకోలేం. సర్వేలను తీసిపారేయలేం. ఏతావాతా సర్వే అంచనాలను ముందస్తు సూచికలుగా, హెచ్చరికలుగా రాజకీయ పార్టీలు భావించాలి. అవసరమైన తగుజాగ్రత్తలు తీసుకోవాలి. లోపాలను సవరించుకునే విజ్ఞత పార్టీలకుఉండాలి. స్వీయ నియంత్రణలో ఆత్మావలోకనం చేసుకోవాలి. సరైన దిశలో పార్టీని పటిష్టం చేసుకోవాలి. పార్టీశ్రేణులకు సరైన దిశానిర్దేశం చేయగలగాలి. ప్రజల మనసులను గెలుచుకునే దిశగా రాజకీయపార్టీలు తమ దృక్పథాన్ని మార్చుకోవాలి. తదనుగుణంగా ప్రజల అభిమానాన్ని రాజకీయ పార్టీలు మార్చుకునేందుకు ఈ సర్వేలను ప్రాతిపదికగా పార్టీలు భావించాలి. అన్ని రకాలైన ముందస్తు జాగ్రత్తలతో, ప్రణాళికలతో ముందుకు సాగవలసిన అవసరం అగత్యం అన్ని రాజకీయ పార్టీలకు ఎంతైనా అవసరం. ●



స్వర్గీయ ప్రధాని రాజీవ్ గాంధీతో...

# మలుపుతిప్పిన కుస్తీపోటీ!



**లక్నో, అక్టోబరు 10:** ఉత్తరప్రదేశ్ రాజకీయాలను తన కంటిచూపుతో శాసించిన సమాజ్‌వాదినేత ములాయంసింగ్ ఉన్నత విద్యతోపాటుక్రీడల్లో కూడా చురుకుగా పాల్గొనేవారు. ఆగ్రా వర్సిటీనుంచి పాలిటిక్స్‌లో ఎంఎ చేసిన యాదవ్ ప్రముఖ సోషలిస్టునాయకుడు రామ్‌మనోహర్‌లోహియా సిద్ధాంతాలకు ప్రభావితులయ్యారు. ఆయన పర్యవేక్షణలోని ఉద్యమంలో భాగం అయి జైలుకు కూడా వెళ్లారు. అప్పటినుంచి ములాయం సింగ్ తక్కువ కాలంలోనే తిరుగులేని నేతగా ఎదిగారు. స్వతహాగా మంచి మల్లయోదుడు అయిన ములాయంసింగ్ ఒక కుస్తీపోటీ ఆయన జీవితాన్ని మలుపుతిప్పింది. జశ్వంత్‌నగర్‌లోజరిగిన రెజ్లింగ్‌మ్యాచ్‌లో సత్తా చాటిన ములాయం యునైటెడ్ సోషలిస్టుపార్టీనేత నాథూసింగ్‌ను ఆకర్షించారు. ములాయంను రాజకీయాలకు ఆయనే పరిచయంచేసారు. 1967 అసెంబ్లీ ఎన్నికల్లో నాథూసింగ్‌ములాయంకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారు. అప్పటినుంచి పదిసార్లు ఎమ్మెల్యేగాను, ఏడుసార్లు ఎంపిగా కూడా ఎన్నికయ్యారు. 1989లో మొదటిసారియుపి సిఎం అయిన ఆయన మూడుసార్లు యుపి సిఎంగాపనిచేసారు. ఒకపర్యాయం కేంద్ర రక్షణమంత్రిగా కూడా పనిచేసారు. పార్టీప్రతిష్టపెంచేందుకే ఆయన నిరంతరం తహతహలాడేవారు. తన రాజకీయ చతురతతో ప్రత్యర్ధులకు చెక్‌పెట్టడం ఆయనకు వెన్నతోపెట్టిన విద్య. అయితే కుటుంబంలో వచ్చిన వివాదాలు ఆయన్ను తీవ్రంగా కృంగదీశాయి. ఒకరకంగా ఆయన స్థాపించిన పార్టీయే ఆయన్ను రాజకీయాలకు దూరంచేసింది. 2012లో కొడుకు అఃలేష్ యుపి సిఎం పగ్గాలుచేపట్టాక ములాయం కుటుంబంలో విభేదాలు తలెత్తాయి. అఃలేస్ ములాయం వర్గాలుగా చీలిక వచ్చింది. అఖిలేష్‌వర్గానికి ములాయం బంధువు ఎస్పీ జాతీయ ప్రధానకార్యదర్శి రామ్‌గోపాల్‌యాదవ్‌వర్గం మద్దతు ఉంది. ములాయం వర్గానికి ఆయన సోదరుడు శివ్‌పాల్ యాదవ్ మిత్రుడు అమర్‌సింగ్‌లు అండగా నిలిచారు. తర్వాతపార్టీలో ఎన్నో మార్పులుచేర్పులు, తగాదాలు వచ్చాయి. క్రమంగా పార్టీ అఃలేష్ సమాజ్‌వాదీ పార్టీకి కొత్త జాతీయ అధ్యక్షుడయ్యారు. పార్టీతోపాటు యుపిలోనూ ములాయం పట్టుకోల్పోయారు.



కలాంతో..



మన్మోహన్‌తో..



జయలలితతో..



సోనియాగాంధీతో..

## మోడీతో ఎంతో స్నేహం

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ పార్టీలో తిరుగులేని నాయకురాలిగా ఇందిరాగాంధీ తెరపైకి వచ్చిన సందర్భంలో తనను వ్యతిరేకించేవారిని అణచి వేయాలని చూశారన్న విమర్శలున్నాయి. ఆమె దేశ ప్రధానిగా తన స్థానాన్ని సుస్థిర పరచుకునే క్రమంలో 1975లో దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితి(ఎమర్జెన్సీ) విధించారు. ఆ సమయంలో ఆర్‌ఎస్‌ఎస్‌పై నిషేధం విధించారు. దాంతో, ఆ సమయంలో ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తగా ఉన్న ప్రస్తుత ప్రధాని మోడీ అజ్ఞాతంలోకి వెళ్లారు. విద్యార్థి నాయకుడిగా, ఆ తర్వాత జనసంఘ్(నేటి బిజెపికి పునాది) యువనేతగా ఉన్న వెంకయ్యనాయుడు జైలుకు వెళ్లారు. మరోవైపు లోక్‌నాయక్ జయప్రకాశ్‌నారాయణ పిలుపుమేరకు ప్రజాస్వామిక ఉద్యమంలో భాగస్వాములైన ఆనాటి యువ నేతలు ములాయంసింగ్‌యాదవ్, జైపాల్‌రెడ్డిలాంటివారు కూడా జైలు జీవితం గడిపారరు. ఎమర్జెన్సీ కాలాన్ని ఆనాటి ప్రతిపక్ష పార్టీలన్నీ( అప్పటి అధికార కాంగ్రెస్, దానికి మద్దతుదారుగా వ్యవహరించిన సిపిఐ మినహా) చీకటిరోజులుగా అభివర్ణిస్తాయి. ఆ సమయంలో ములాయం 19 నెలలపాటు జైలు జీవితం గడిపారు. ఆ చీకటి రోజుల జ్ఞాపకాలే ప్రధాని మోడీని, ములాయంకు సన్నిహితం చేశాయని చెప్పవచ్చు.. ప్రస్తుత రాజకీయ చిత్రపటంలో తమ రెండు పార్టీలు యుపిలో వైరి పక్షాలుగా ఉన్నప్పటికీ ములాయం మరణం పట్ల ప్రధాని మోడీ ఎంతో ఆత్మీయంగా స్పందించినతీరుకు ఆనాటి జ్ఞాపకాలే కారణమై ఉంటాయి.





## సంపదలోనూ దిట్ట

**లక్నో, అక్టోబరు 10:** ఉత్తరప్రదేశ్ రాజకీయాలకేకాకుండా దేశవ్యాప్త రాజకీయాల్లోకూడా తనదైన ముద్రవేసుకున్న ములాయం సింగ్ యాదవ్ తన కుటుంబానికి రాజకీయ వారసత్వాన్నేకాకుండా మంచి గుర్తింపును, అంతులేని సంపదను కూడా అందించారు. ములాయంసింగ్‌యాదవ్‌కు కోట్లాదిరూపాయల ఆస్తులున్నాయి అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫామ్స్(ఎడిఆర్)నివేదికప్రకారం 2019 నాటికిములాయంసింగ్ యాదవ్ ఆస్తుల విలువ 20 కోట్లరూపాయలకంటే ఎక్కువ.అచయితే ఆయనకు ఆస్తులేకాదు రెండుకోట్ల అప్పుకూడా ఉంది. మొత్తంగా ఆస్తుల విలువ 20,56,04, 593 రూపాయలుకాగా ఆయనకు రెండుకోట్లకుపైగా రుణం ఉంది. ఆ అప్పును తన కొడుకు అఖిలేష్ యాదవ్దగ్గరనుంచే తీసుకున్నట్లు ఎన్నికల అఫిడవిట్‌లో చూపించారు. 2017:18లో ఆయన దాఖలుచేసిన అఫిడవిట్‌ప్రకారం ఆయన ఆదాయం 32,02,615 రూపాయలు. ఆయన భార్య సాధనా యాదవ్ వార్షికాదాయం రూ.25,.61 లక్షలు. ములాయం సింగ్‌యాదవ్ దగ్గర స్థిర,చర ఆస్తులు 16.75 కోట్లకుపైగా ఉన్నాయి. ఇక బ్యాంకులు ఎన్‌బిఎఫ్‌సిల్లో రూ.40,13,928 రూపాయల డిపాజిట్లు ఉన్నాయి. ఆయన పేరుమీత రూ.9,52,298 విలువైన ఎల్ఐసి, ఇతర బీమాపాలసీలున్నాయి.

## 1996లోనే ప్రధాని అవకాశం

**న్యూఢిల్లీ:** సుదీర్ఘ రాజకీయ చరిత్రతో నేతాజీగా పేరుగాంచిన ములాయం సింగ్ యాదవ్‌కు ఓసారి ప్రధానమంత్రి అయ్యే అవకాశం కూడా వచ్చింది. కానీ, కొందరు నేతలు అభ్యంతరం చెప్పడంతో వచ్చిన అవకాశం చేజారింది. అందుకు సంబంధించిన ఘటన 1996 లోక్‌సభ ఎన్నికల తర్వాత జరిగింది. ఆ ఎన్నికల్లో అధికారం చేపట్టడానికి ఎవరికీ తగినంత మెజార్టీ రాలేదు. బిజెపికి 161, కాంగ్రెస్‌కు 141 సీట్లు వచ్చాయి. అతిపెద్ద పార్టీ నేతగా ప్రభుత్వం ఏర్పాటుకు బిజెపి సీనియర్ నేత అటల్‌బిహారీ వాజ్‌పేయికి రాష్ట్రపతి నుంచి ఆహ్వానం వచ్చింది. వాజ్‌పేయి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశారు. కానీ, ఆయన ప్రభుత్వం లోక్‌సభలో బలనిరూపణ చేసుకోలేని స్థితిలో 13 రోజులకే కుప్పకూలింది. 1989లోనూ దాదాపు అలాంటి పరిస్థితే తలెత్తింది. ఆ సమయంలో విపి సింగ్ నేతృత్వంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటైంది. విపి సింగ్ ప్రభుత్వం 11 నెలలకే కూలిపోయింది. ఆ ఘటనతో విపి సింగ్ పట్ల దేశవ్యాప్తంగా ఒబిసిల్లో సానుభూతి పవనాలు వీచాయి. ఆ నేపథ్యంలో 1996లోనూ కాంగ్రేసేతర పక్షాల చూపంతా విపి సింగ్‌పై పడింది. దాంతో, అందరి చూపూ ములాయంసింగ్ యాదవ్‌వైపు మళ్లింది. ఆ సమయంలో ప్రధాని పదవి కోసం లాలూప్రసాద్‌యాతవ్ కూడా ఆశపడ్డారు. అయితే, అప్పటికే లాలూపై బీహార్‌లో దాణా కుంభకోణం వెలుగు చూడటంతో ఆయణ్ని ప్రధాని రేస్ నుంచి తప్పించారు. దాంతో, ములాయంకు దాదాపు లైన్ క్లియరైంది. తగిన నేతను ఎంపిక చేసే బాధ్యతను సిపిఐ(ఎం) సీనియర్ నేత హారికిషన్‌సింగ్ సూర్జిత్‌కు అప్పగించారు. ములాయంవిషయంలో పార్టీలను సూర్జిత్ ఒప్పించగలిగారు. కాగా, ఈ ప్రతిపాదనను లాలూతోపాటు శరద్‌యాదవ్ వ్యతిరేకించారు. దాంతో, ములాయంకు ప్రధాని అయ్యే అవకాశం చేజారింది.



## పేద రైతు కుటుంబంలో పుట్టి..

సమాజ్ వాదీ పార్టీ వ్యవస్థాపకుడు, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ములాయం సింగ్ యాదవ్, దాదాపు40 రోజులకుపైగా గురుగావ్‌లోని మేదాంత ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఆరు దశాబ్దాలకుపైగా సుదీర్ఘ రాజకీయ జీవితంలో మూడు పర్యాయాలు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా, ఏడుసార్లు ఎంపీగా, పదిసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి కేంద్రమంత్రిగానూ సేవలందించి దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. రాజకీయ మల్లయోధుడిగా పేరొందిన ములాయం సింగ్ యాదవ్ నవంబర్ 22, 1939లో యుపిలోని ఇటావా జిల్లా సైఫయి గ్రామంలో ఓ పేద రైతు కుటుంబంలో పుట్టారు. ఆగ్రా వర్సిటీ పరిధిలోని బీఆర్ కళాశాల నుంచి పొలిటికల్ సైన్స్‌లో మాస్టర్ డిగ్రీ అందుకున్నారు. అనంతరం కర్హల్‌లో లెక్చరర్‌గానూ పనిచేశారు. రెజ్లింగ్ పట్ల ఎంతో మక్కువ ప్రదర్శించే ములాయం, అనంతరం రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చి రాజకీయమల్లయోధిడిగా ఎదిగారు. ములాయం మొదట మాలతిదేవిని వివాహమాడారు. వారికి 1973లో అఖిలేష్ జన్మించారు. 2003లో మాలతీ దేవి కన్నుమూయగా అనంతరం సాధనా యాదవ్‌ను పెళ్లి చేసుకున్నారు. ఇటీవల సాధన యాదవ్ కూడా కన్నుమూశారు. మొదటి భార్య కుమారుడు అఃలేష్ యాదవ్ కాగా, రెండో భార్య సాధనా యాదవ్‌కు ప్రతీక్ యాదవ్ ఉన్నారు. ప్రతీక్ యాదవ్ సతీమణి అపర్ణా యాదవ్ ఇటీవల ఉత్తరప్రదేశ్ ఎన్నికలకు ముందు బిజెపిలో చేరారు.



# యుపి నేతాజీ ఇకలేరు



**లక్నో, అక్టోబరు 10:** సమాజ్ వాదీ పార్టీ నేతలు, కార్యకర్తలు ప్రేమతో నేతాజీగా పిలుచుకునే ములాయం 1960లలో క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించారు. అనంతరం దేశంలో తిరుగులేని ప్రజా నాయకుడిగా ఎదిగారు. 1967 లో ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో కాలుపెట్టారు. ఆ తర్వాత రాజకీయాల్లో తన జైత్రయాత్రను కొనసాగించారు. 1996 లో తొలిసారిలోక్‌సభకు ఎన్నికైన ఆయన యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వంలో 1996 నుంచి 1998 మధ్య దేశ రక్షణశాఖ మంత్రిగా సేవలందించారు. అనంతరం మూడు పర్యాయాలు సిఎంగా పనిచేశారు. 1989 నుంచి 1991 వరకు తొలిసారి సిఎంగా కొనసాగగా, 1993 నుంచి 1995 వరకు, చివరగా 2003 నుంచి 2007 వరకు యుపి సిఎంగా సేవలందించారు. దేశంలో ప్రభుత్వాల ఏర్పాటులో గానీ, అధికార కూటమికి వ్యతిరేకంగా విపక్షాలను ఏకం చేయడంలో గానీ ములాయం నిర్మాణాత్మక పాత్ర పోషించారు.

**19 నెలలు నిర్బంధంలో..**

సోషలిస్టు నాయకుడు డాక్టర్ రాంమనోహర్ లోహియా సిద్ధాంతాలకు ఆకర్షితుడైన ములాయం చిన్న వయసులోనే రాజకీయాల వైపు ఆసక్తి కనబరిచారు. సర్వశ్రీ మధు లిమాయే, రామ్ సేవక్ యాదవ్, కర్పూరి ఠాకూర్, జనేశ్వర్ మిశ్రా, రాజ్ నారాయణ్ వంటి వ్యక్తులతో పరిచయం తర్వాత 15 యేళ్ల వయసులోనే రాజకీయాల్లో చేరారు. మాజీ ప్రధానులు చౌదరి చరణ్ సింగ్, విపి సింగ్, చంద్రశేఖర్ పనితీరుతో ప్రేరణ పొందారు. కార్మికులు, రైతులు, వెనకబడిన వర్గాలు, మైనార్టీలు, విద్యార్థుల సంక్షేమం, హక్కుల రక్షణ కోరుతూ ములాయం అనేక పోరాటాల్లో పాల్గొన్నారు. విద్యార్థి దశలో 1962 నుంచి 1963 వరకు ఇటావా డిగ్రీ కళాశాలలో విద్యార్థుల సంఘం అధ్యక్షుడిగా పనిచేశారు. ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ విధించిన సమయంలో అరెస్టయి జైలుకు వెళ్లిన ములాయం, 19నెలల పాటు నిర్బంధంలో ఉన్నార. 1977లో తొలిసారి మంత్రి అయ్యారు. సహకార, పశుసంవర్ధకశాఖ బాధ్యతలు నిర్వహించారు. ఆ తర్వాత 1980లో లోక్‌దళ్ పార్టీ అధ్యక్షుడిగా అయ్యారు. ఈ పార్టీ తర్వాత జనతాదళ్‌లో భాగమైంది. 1982లో ఉత్తరప్రదేశ్ శాసన మండలిలో ప్రతిపక్ష నేతగా ఎన్నికైన ఆయన, 1985 వరకూ ఆ పదవిలో కొనసాగారు. లోక్‌దళ్ పార్టీలో చీలిక ఏర్పడిన తర్వాత క్రాంతికారి మోర్చా పార్టీనిస్థాపించారు. ఆ తర్వాత 199లో కేంద్రంలోని విపి సింగ్ ప్రభుత్వం పడిపోవడంతో చంద్రశేఖర్ సారథ్యంలోని జనతాదళ్ పార్టీలో ములాయం చేరారు. కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మద్దతుతో యుపి ముఖ్యమంత్రిగా కొనసాగారు. తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో 1991లో కాంగ్రెస్ తన మద్దతును ఉపసంహారించుకుంది. దీంతో యుపి అసెంబ్లీకి మధ్యంతర ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ములాయం సింగ్ పార్టీపై బిజెపి గెలిచింది. తర్వాత 1992లో ములాయం సింగ్ సమాజ్ వాదీ పార్టీని స్థాపించారు. 1993లో జరిగిన ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీతో పొత్తుపెట్టుకొని గెలిచారు. దీంతో కాంగ్రెస్, జనతాదళ్ మద్దతుతో రెండోసారి ముఖ్యమంత్రిగా ములాయం ఆశీనులయ్యారు. మిత్ర పక్షాలతో విభేదాలు రావడం వల్ల 1995లో ఆయన ముఖ్యమంత్రి పీఠం నుంచి దిగిపోయారు. ఇక 2002లో బిజెపితో కలిసి మాయావతి నేతృత్వంలోని బహుజన్ సమాజ్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే 2003లో బిజెపి తన మద్దతు ఉపసంహారించుకోవడంతో ఆ ప్రభుత్వం పడిపోయింది. దీంతో రాజకీయ వ్యూహ పరిణతి ఉన్న ములాయం రెబల్ ఎమ్మెల్యేలతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి మరోసారి ముఖ్యమంత్రి అయ్యారు.



స్వర్గీయ ప్రధాని పివి నరసింహారావుతో..

## ఒడిదుడుకుల వైవాహిక జీవితం



**లక్నో, అక్టోబరు 10:** యుపి మాజీ సిఎం ములాయంసింగ్ యాదవ్ వ్యక్తిగత జీవితంలో కూడా అనేక ఒడిదొడుకులు చవిచూసారు. యాదవ్ రెండుసార్లు వివాహంచేసుకున్నారు. మొదటి భార్య మాల్తీదేవి బతికుండగానే సాధన గుప్తాతో సహజీవనంచేసారు. మాల్తీదేవి కొంతకాలం అనారోగ్యంతో బాధపడి 2003లో మరణించారు. సమాజ్ వాదిపార్టీ చీఫ్ యుపి మాజీ సిఎం అఃలేష్‌యాదవ్ వీరికి ఏకైక కుమారుడు. ములాయం 2007లో తన ఆదాయానికి సంబంధించి సుప్రీంకోర్టులో అఫిడవిట్‌దాఖలుచేసారు. అందులోనే ఆయన తన రెండోభార్య సాధానగుప్తా తొలిసారి వెలుగులోకి వచ్చింది. అఫిడవిట్‌లోప్రతీక్‌యాదవ్ వారి కుమారుడని ములాయంసింగ్ అన్నారు. ప్రతీక్ యాదవ్ సాధనా గుప్తాకు తన మొదటిభర్తకు పుట్టిన బిడ్డ. ప్రతీక్‌పుట్టిన రెండేళ్లకే సాధన చంద్రప్రకాష్ విడిపోయారు. విడాకుల తర్వాత గుప్తాకు ములాయంతో పరిచయం ఏర్పడింది. ములాయం తల్లి మూర్తిదేవి అనారోగ్యంతో బాధపడుతున్న సమయంలో సాధనగుప్తా అమెను చూసుకునేవారు. మూర్తిదేవికి ఒక నర్సు తప్పుడు ఇంజెక్షన్ ఇవ్వబోతే సాధనా అడ్డుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న ములాయంసింగ్ సాధన అంటే ఇష్టపడ్డారు. 2003లో తన భార్య మాల్తీదేవి మరణించిన తర్వాతనే ములాయంసింగ్ తనభార్య సాధనకు భార్యహోదా కల్పించారు. తర్వాత కాలంలో సాధనగుప్తా తన కుమారుడుప్రతీక్‌కూడా రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ప్రతీక్‌భార్య అపర్ణాయాదవ్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసారు.

# ఘనంగా తొలేళ్లు.. అమ్మవారికి పట్టువస్త్రాల సమర్పించిన రాజు కుటుంబం



విజయనగరం (ప్రభాతవార్త)

ఉత్తరాంధ్ర ప్రజల కల్పవల్లి శ్రీ పైడితల్లి అమ్మవారి తొలేళ్ల జాతర సంప్రదాయ బద్దంగా సోమవారం జరిగింది. ఆలయ అనువంశిక ధర్మకర్త, మాన్సాస్ ట్రస్టు చైర్మన్ పూసపాటి అశోక్ గజపతిరాజు దంపతులు గజపతుల ఆడపడుచు శ్రీ పైడితల్లి అమ్మవారికి రాజ కుటుంబం తరపున పట్టు వస్త్రాలు సమర్పించారు. సోమవారం ఉదయం కోట నుండి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, పులివేషాలు, కర్రసాముల విన్యాసాల నడుమ సాంప్రదాయంగా అమ్మవారికి సమర్పించే పట్టువస్త్రాలు, పసుపు, కుంకుమ, సారెను అలంకరించిన పల్లకీలో ఉంచి మూడు లాంతర్లు వరకు తోడ్కొని వచ్చారు. రాజకుటుంబానికి ఆలయ మర్యాదలతో దేవస్థానం అధికారులు, పూజారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం చేసుకున్నారు. అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం పూజారులు అనువంశిక ధర్మకర్తకు తలపాగ ధరింపజేసి అమ్మవారి వేద ఆశీర్వచనం, చిత్రపటం, ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అశోక్ సతీమణి సునీలాగజపతిరాజు, అశోక్ గజపతిరాజు కుటుంబ సభ్యులు, మాన్సాస్ సిబ్బంది, ఆలయ అధికారులు పాల్గొన్నారు. అమ్మవారి దర్శనం అనంతరం పలువురు పేదలకు అమ్మవారి ప్రసాదాన్ని రాజకుటుంబం పంపిణీ చేసింది.



# సాహిత్య సేవకు అపూర్వం సన్మానం

మెంటాడ, అక్టోబర్ 10 ప్రభాతవార్త

వాల్మీకి జయంతి సందర్భంగా శ్రీశ్రీ కళావేదిక నిర్వహించిన 111వ జాతీయ కవి సమ్మేళనం ఐఎస్ఒ గుర్తింపు పొందిన అంతర్జాతీయ సాహిత్య సామాజిక సంస్థ శ్రీశ్రీ కళావేదిక శ్రీకాకుళం జిల్లా గురజాడ విద్యాసంస్థలు డాక్టర్ బోయి బీమన్న సాహితీ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో సిక్కోలు సాహితీ పండగ జాతీయ శతాధిక కవి సమ్మేళనం వంశదార అక్షర పరవళ్లు నాగవళి కవితా గలలలు కార్యక్రమం శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ డాక్టర్ కత్తి మండ ప్రతాప్ ఆధ్వర్యంలో శ్రీశ్రీ కళావేదిక రాష్ట్ర ప్రదాన క్యాదర్శి మహమ్మద్ రఫీ, జాతీయ మీడియా ప్రతిని అమ్ము బొమ్మిడి నిర్వహణలో తెలుగు రాష్ట్రాలు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చి 150 మంది కవులు కవితా గానం చేశారు. ఈ సందర్భంగా సాహిత్య సేవ చేస్తున్న మెంటాడ మండలంలో గుర్ల ప్రాథమికోన్నత పాఠశాల సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కుసుమంచి నాగమణిని అబినందిస్తూ కళా వేదిక కార్యవర్గం డాక్టర్ కత్తి మండ ప్రతాప్, కొల్లి రమావతి, చిట్టి లలిత, మహమ్మద్ రఫీ అమ్ముబొమ్మిడి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, సాహితీ మిత్రులు అబినందనలు తెలియజేశారు.

# చట్టపరిధిలో చర్యలు చేపట్టి సత్వర న్యాయం అందించాలి

పార్వతీపురం రూరల్, అక్టోబర్ 10 ప్రభాతవార్త



పార్వతీపురం మన్యం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్‌నాయుడు, స్పందన కార ్యక్రమాన్ని అక్టోబర్ 19 సోమవారం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబందిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, వాటిని పరిష్కరించేందుకు చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని ఫిర్యాదుదారులకు న్యాయం చయాలని సంబందిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. స్వీకరించిన పిర్యాదులపై తక్షణమే స్పందించి, విచారణ చేపట్టి ఏడు రోజుల్లో సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను, వెంటనే తనకు నివేదించాలని అదికారులను జిల్లా ఎస్పీ పోలీసులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎప్పీ ఓ దిలిప్ కిరణ్, ఎస్బీ సిఐ ఎన్.శ్రీనివాసరావు, డిసిఆర్‌బి ఎస్.ఐ దినకర్ పోలీసు అధికారులు పాల్గొన్నారు

# సామాన్య భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలిగించవద్దు : జిల్లా ఎస్పీ ఎం.దీపిక

విజయనగరం (ప్రభాతవార్త)



శ్రీ పైడితల్లి అమ్మవారి తొలేళ్ల పండగ సందర్భంగా భద్రతా ఏర్పాట్లును జిల్లా ఎస్పీ ఎం.దీపిక సోమవారం పర్యవేక్షించారు. జిల్లా ఎస్పీ ఎం.దీపిక కోట జంక్షన్, మూడు లాంతర్లు, అమ్మవారి దేవాలయ ప్రాంగణం, గంటస్తంభం, బాలాజీ జంక్షన్, ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంతాలను సందర్శించి పోలీసుశాఖ చేట్టిన భద్రతా ఏర్పాట్లును పర్యవేక్షించి, అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం దేవాలయ ప్రాంగణం వద్ద తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంకు చేరుకొని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను. వాటిని అనుసంధానం చేసిన టివి స్క్రీన్‌ల్లో పరిశీలించారు. వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందిని కమాండ్ కంట్రోల్ రూంలో ఏర్పాటు చేసిన టివి స్క్రీన్లలో పరిశీలించి భద్రతాపరమైన పలు సూచనలు చేశారు. సేవాదళ్ వృద్ధులకు, గర్భిణీలు, దివ్యాంగులు శ్రీ పైడిమాంబను ఎటువంటి ఇబ్బంది కలగకుండా దర్శనం చేసుకొనే విధంగా సహాయపడ్డారు. ఎస్ఐ దేవి ఆధ్వర్యంలో పోలీసు బృందాలు వృద్ధులు, గర్భిణులు, దివ్యాంగులకు అవసరమైన సహాయ, సహకారాలను సేవాదళ్ పోలీసులు అందించారు.



### ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు

జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆదేశాలతో సామాన్య భక్తులకు సహాయపడేందుకు గంటస్తంభం, కోట జంక్షన్ వద్ద ప్రత్యేకంగా రెండు హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేశారు. ఈ హెల్త్ డెస్క్‌ల్లో మహిళా సంరక్షణ పోలీసులు మహిళలకు, యువతకు దిశా ఎస్ఓఎస్ యాప్ పట్ల అవగాహన కల్పించడం, ఆపద సమయంలో దిశ యాప్‌లో ఏవిధంగా రక్షణ పొందవచ్చునో వివరించారు. అంతేకాకుండా సామాన్య భక్తులకు అవసరమైన సమాచారాన్ని అందించడంతో పాటు ఇబ్బంది పడకుండా మార్గ నిర్దేశం చేశారు. జిల్లా ఎస్పీ వెంట ఎస్ఐబి అదనపు ఎస్పీ ఎన్.శ్రీదేవిరావు, అదనపు ఎస్పీ పి.సత్యనారాయణరావు, విజయనగరం ఇన్‌ఛార్జి డిఎస్పీ టి.త్రినాధ్, డిఎస్పీలు ఎల్.మోహనరావు, బి.మోహనరావు, ఎ.సుభాష్, ఆర్.శ్రీనివాసరావు, ఎం.శ్రీనివాసరావు, మహేష్, ప్రసాదరావు, వెంటక అప్పారావు, శ్రీనివాసరావు, ఎల్.శేషాద్రి, పలవురు సిఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# హతవిధీ! ఏమిటి ఈ రోడ్ల దుస్థితి



బొబ్బిలి, అక్టోబర్ 10 ప్రభాతవార్త

ప్రమాదం అని తెలిసినా ప్రయాణం తప్పదా అని బొబ్బిలి నియాజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జ్ ఆర్.వి. సుజయ్‌కృష్ణ రంగారావు అన్నారు. సోమవారం మండలంలో గొర్లెసీతారామం పురం గ్రామంవద్ద రోడ్డు గుంతలు కావడంతో ఇక్కడ రోజుకు ఒక యాక్సడెంట్ జరుగుతుంది .ఇటీవల 26 ఒడిసాకు చెందిన గొర్లె లారీ బోలా_పడి 26 గొర్లె మృతి చెందడం ఈ ప్రాంతవాసులను కలిచివేసిందని బేబినాయన అన్నారు.గోతులు కాదు జాతీయ రహదారి ఇలా మరమ్మతుకు గురైన ప్రభుత్వ అదికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహారించడం చూస్తే చాలా బాధాకరంగా ఉందని అన్నారు. ఎన్ని ప్రమాదాలు జరిగినా స్థానిక అధికారులు, సిబ్బందికి తెలియదా అని వాహన దారులు ఎన్ని సార్లు తెలియజేసిన పట్టించుకున్న వారే కరువయ్యారని అంటున్నారు. ఇకనైనా సంబందిత అధికార్లు ఈసమస్యపై స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఉర్రూతలూగించిన మెగా కల్చరల్ నైట్

విజయనగరం (ప్రభాతవార్త)



విజయనగరం ఉత్సవాల్లో భాగంగా అయోధ్యా మైదానంలో సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మెగా కల్చరల్ నైట్ ఆద్యంతం ఉర్రూతలూగించింది. యువత కేరింతల నడుమ ఈ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. ప్రముఖ విశ్వనృత్య కళాకారిణి స్వాతి సోమనాథ్ ఆధ్వర్యంలో ఈ మెగా సాంస్కృతిక కార్యక్రమం జరిగింది. నిశ్శబ్ద సంగీతం నృత్య రూపకం, ధర్మో రక్షిత రక్షిత:, పైడితల్లి అమ్మవారి నృత్య రూపకాలకు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. ఆనంద్ మిమిక్రీ, హరితేజ యాంకరింగ్ ఆకట్టుకుంది. సినీ సంగీత విభావరి అలరించింది. గాయకులు, గాయనీమణులు సురభి శ్రావణి, కల్పన, హరిప్రియ, హారిక, ధనుంజయ్, నిహార్ తదితరుల గాన మాధుర్యం మంత్ర ముగ్దలను చేసింది. ఈ కార్యక్రమాలను రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి, ఎమ్మెల్సీలు డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు, ఇందుకూరి రఘురాజు, పాలవలస విక్రాంత్, ఎమ్మెల్యేలు సంబంగి వెంకట చినప్పలనాయుడు, కంబాల జోగులు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, వేలాది మంది ప్రేక్షకులు తిలకించారు. వయోజన విద్య డిడి కోట్ల సుగుణాకరరావు, డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణ చక్రవర్తి, సిపిఓ పి.బాలాజీ ఈ ఉత్సవ వేదికకు ఇన్‌ఛార్జిలుగా వ్యవహరించారు.

# కరుణించిన వరుణుడు..పోటెత్తిన జనం..!

## ఘనంగా పైడితల్లి తొలేళ్ల ఉత్సవం

విజయనగరం కలెక్టరేట్, అక్టోబర్ 10 ప్రభాతవార్త




ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు శ్రీ పైడితల్లి అమ్మవారి తొలేళ్ల ఉత్సవం సోమవారం అత్యంత ఘనంగా జరిగింది.మేళతాళాలు, పులివేషాలు,సాముగరిడీలతో నగరమంతా సందడిగా మారిపోయింది. మూడేళ్ల తరువాత ప్రజల సమక్షంలో నిర్వహిస్తున్న పైడితల్లి అమ్మవారి ఉత్సవాలను ఘనంగా చేయాలని అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.అమ్మ పండగతో పాటు ఈ సారి విజయనగరం ఉత్సవాలను కూడా నిర్వహిస్తుండడంతో అధిక సంఖ్యలో హాజరవుతారని భావించి అందుకనుగునంగా సర్వం సిద్ధం చేసింది. తీరా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు వేదికలన్నీ తడిసి ముద్దయ్యాయి. దీంతో ఎంతో ఉత్సాహంతో సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు నిరుత్సాహపడ్డారు. అయితే సోమవారం వరుణుడు కరుణించాడు..వర్షం ఆగింది.అంతే ఎక్కడినుండి ఊడిపడ్డారో జనం..ఎక్కడ చూసినా జనం..ఏ మూల చూసినా జనం..దారులన్నీ నగరంలోకే. విజయనగరానికి తండోపతండాలుగా జనం పోటెత్తారు. దీంతో నగరమంతా కోలాహలంగా మారింది..సాంస్కృతిక కార్యక్రమాల వేదికలు కళకళలాడాయి. ప్రదర్శన వేదికలు జనంతో నిండిపోయాయి. యువత,పిల్లలు,పెద్దలు అంతా రోడ్లమీదకి వచ్చి ఎంజాయ్ చేసారు. మొత్తం మీద ఉత్సవాలను ఘనంగా నిర్వహించే క్రమంలో తీవ్రంగా శ్రమించిన ప్రభుత్వ,అధికార, అనధికార యంత్రాంగం కృషి ఫలించింది.





# జమీందారు వ్యవస్థతో ముడిపడిన మహారాజా వంటి మాటలు ఇప్పుడెందుకు ?

### ప్రభుత్వ బోధనాసుపత్రులన్నింటికీ అన్ని చోట్లా పేరు జిజిహెచ్ : ఎంపి విజయసాయి రెడ్డి



**విశాఖపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త** మూడున్నరేళ్లుగా ప్రతిపక్ష స్థానానికి పరిమితమైన టీడీపీకి ఎప్పుడూ ఓదో ఒక గొడవ కావాలి, విజయనగరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పేరును ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిగా మార ్చడంపై వివాదం సృష్టించడం ద్వారా రాజకీయ ప్రయోజనం పొందాలని మాజీ సీఎం చంద్రబాబు పార్టీ ప్రయత్నిస్తోందని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి ఒక ప్రకటనలో ఆరోపించారు. మహారాజా జిలా ్ల ఆసుపత్రి అనే పాతపేరును ఆధునిక కాలానికి అనుగుణంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి గా మార్చడంలో తప్పేముంది ఆయన ప్రశ్నించారు. కొత్త పేరు ప్రజాస్వామ్య బద ్ధంగా ఉందని, ఆంధ్ర ప్రదేశ్ అంతటా ప్రభుత్వ వైద్య కళాశాలలతో అనుబంధంగా ఉండే ప్రభుత్వ బోధనాసుప్రతులన్నింటికి జీజీహెచ్ అనే పేర్లు ఇప్పుడు కనిపిస్తాయన్నారు. గుంటూరు, విజయవాడ, రాజమండ్రిలో ఉన్న ఇలాంటి ప్రభుత్వ భోధనాసుపత్రులను కూడా ఇలాగే పిలుస్తున్నార న్నారు. పేర్లు రాస్తున్నారని ఆయన చెప్పారు. ఉత్తరాంధ్రలో విజయనగరం, బొబ్బిలి జమీందారీలు ఉండేవి, విజయనగరం జమీందారులకు లభించిన మహారాజా అనే బిరుదుతో అనే సంస్థలు ఉన్న మాట నిజమే, తెలుగు ప్రాంతాల్లో పూర్వపు నిజాంలు, ఒక్కరే మాజీ సంస్థానాధీశులని ఆయన పేర్కొన్నారు. ఇప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రాంతంలో బ్రిటిష్ కాలంలో రైతులు, ప్రభుత్వానికి మధ్య వారిధిగా ఉన్న జమీందారీ వ్యవస్థను స్వతంత్ర భారతదేశంలో తొలి ప్రధాని పండిత నెహ్రూ పాలనలో రద్దు చేశారని ఆయన తెలిపారు. జమీందార్లు చాలా మంది రైతులు సహా ప్రజలను పీడించిన మాట ఎంత వాస్తవమో, వారిలో కొందరు ప్రజలకు మేలు చేసిన మాట నిజమేనన్నారు. కాలం చెలి ంచిన రాజా, మహారాజా అనే మాటలపై 21వ శతాబ్దం మొదటి పాతికేళ్లలో కూడా అంత మక్కువ అవసరం లేదన్నారు. ఇప్పుడు స్వదేశీ సంస్థానాలు, జమీందారీలు లేవుని ఆయన చెప్పారు. వాస్తవానికి, బ్రిటిష్ (ఈస్టిండియా కంపెనీ సహా ఆంగ్లేయులు) చేసిన సేవలకు గుర్తింపుగా ఈ జమీందార్లకు రాజా, మహారాజా అనే ఘనమైన బిరుదులను ఇచ్చారన్నారు. 75 కిందట దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, 1950 జనవరి చివరి వారంలో ఇండియా–బ్రిటిష్ రాజ్యాంగబద్ధ రాచరిక వ్యవస్థతో ఎలాంటి సంబంధంలేని భారత సర్వసతా ్తక రాజ్యం (రిపబ్లిక్ ఆఫ్ ఇండియా) అయిందన్నారు. తర్వాత భారత పార్లమెంట్ చట్టాల ద్వారా రద్దయిపోయాయిని, ప్రజలను పీడించి, చెడ్డపేరు మూటగట్టుకున్న జమీందారీ వ్యవస్థతో ముడిపడిన మహారాజా వంటి పేర్లపై పార్లమెంటరీ ప్రజాస్వామ్యం వ్యవస్థలో మోజు ఉండకూడ దన్నారు. మాజీ సంస్థానాధీశులు, మాజీ జమీందార్లు చరిత్రలో భాగమే కాని వారి పాలనలో సాగిన వ్యవస్థలు శాశ్వతం కాదున్నారు. కాలగర్భంలో కలిసిన పాలన వ్యవస్థలతో ముడిపడిన మహారాజా వంటి పేర్లను ఎంత త్వరగా వదిలించుకుంటే అంత మంచిదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. రాజులు, మహారాజులు లేని ప్రజాతంత్ర వ్యవస్థలో బతుకుతూ కూడా మాజీ జమీందార్లపై మక్కువతో వారికి సంబంధించిన పేర్లను కొనసాగించడం వాంఛనీయం కాదన్నారు. రాజా, మహారాజా వంటి భూస్వామ్య వ్యవస్థకు చెందిన చారిత్రక అవశేషాలు ప్రజలకు చేసే మేలు ఉండదని ఆయన పేర్కొన్నారు.

# కొండపై కొనసాగుతున్న రద్దీ

## - సర్వదర్శనానికి 18 గంటలు

**తిరుమల,అక్టోబర్ 10 ప్రభాతవార్తప్రతినిధి:** దసరా సెలవులు ముగియడం...పెరటాసిమాసం రద్దీ కొనసాగుతుండటంతో శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలలో ఇంకా లక్షమంది వరకు భక్తులు నిరీక్షిస్తున్నారు. సోమవారం ఉదయం నుంచి భక్తులు మోస్తరుగా తిరుమలకు చేరుకోవడంతో కొండ కిటకిటలాడుతోంది.వరుసగా వారాంతం రెండవశని,ఆదివారాలు రావడంతో ఆదివారం రాత్రి వరకు తిరుమలకొండ భక్తులతో పోటెత్తింది. సోమవారం ఉదయం 6గంటలకే తిరుమలలో భక్తులు క్యూలైన్లు ఆలయం వెలుపల ఉన్నాయి. ఉదయానికే తిరుమలలో వైకుంఠం–1,2 క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయి భక్తుల క్యూలైన్లు టిబిసి వరకు చేరాయి. వెలుపల లైన్లలో భక్తులు వేలాదిమంది బారులుతీరి నిలబడ్డారు. సోమవారం ఉదయం 6గంటల సమయానికి సాధారణ సర్వదర్శనం కోసం 20గంటలు సమయం పడుతోంది. వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు మరో 8గంటలు అదనపు సమయం దర్శనానికి పట్టవచ్చు. సోమవారం సాయం త్రానికి తిరుమలలో నారా యణ గిరి ఉద్యానవనాలు క్యూలైన్లలో భక్తులు ఉన్నారు. శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంత రాయంగా సేవలంది స్తున్నారు. సోమవారం 58వేల మంది భక్తులకు మహాలఘు దర్శనం చేయిం చారు. పెరటాసి మాసం లో స్వామివారిని దర్శించుకుంటే రెట్టింపు ఆశీస్సులు లభిస్తా యనేది భక్తుల ప్రగాఢ విశ్వాసం.

# రాష్ట్రంలో ఆక్వా రంగానికి సిఎం అండగా నిలవడం అభినందనీయం

### హేచరీస్ అసోసియేషన్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్





**అల్లిపురం (విశాఖపట్నం) అక్టోబర్ 10, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఆక్వా రంగానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అండగా ఇలవడంతో ఆ రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఉత్తరాంధ్ర జిల్లా హేచరీస్ అసోసియేషన్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ విలేకరులతో చెప్పారు. వ్యాపారులు సిండికేట్‌గా మారి ధరలు తగ్గించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఆ తర్వాత ముగ్గురు మంత్రులు సీనియర్ అధికారులతో సాధికారత కమిటీని ఏర్పాటుచేయడం వారం రోజుల్లో నివేదిక అందించాలని ఆదేశించడాన్ని వారు స్వాగతిస్తున్నారు. నిజానికి ఆక్వా ఉత్పత్తుల విక్రయ ప్రక్రియలో సిండికేట్లు చెప్పిందే రేటు రొయ్యల సాగును చంటి బిడ్డలా సాకిన రైతుల కష్టానికి వీరి చర్యలతో తగిన ప్రతిఫలం దక్కడం లేదు. సిండికేట్లు ఎంత చెబితే అంతరేటుకు రైతు అమ్ముకోవాల్సి వస్తోంది. వాస్తవానికి అంతర్జాతీయ మార్కెట్ రొయ్యల ధరను నిర్ణయిస్తోంది. ఏపీలో ఆ రేట్లు అమలుకావడంలేదు, మరోవైపు మేతల ధరలూ ఆకాశాన్నంటుతున్నాయి. సిండికేట్లు ఇలా దోపిడీ చేస్తుండడంతో రైతులు, రైతు సంఘాల నేతలు శనివారం సీఎం దృష్టికి ఈ విషయాన్ని తీసుకురాగా ఆయన వెంటనే తక్షణ చర్యలు తీసుకోవడంపై ఆక్వా రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి రుణపడి ఉంటాం అని అన్నారు. ఆక్వా రంగాన్ని సీఎం జగన్ అన్నివిధాలా ఆదుకుంటున్నారు. కోవిడ్ విపత్కర పరిస్థితుల్లో సైతం ఉత్పత్తుల రవాణాకు అవకాశం కల్పించారు. ఆక్వా సాగులో మేతల రేట్లు పెరిగి విక్రయ రేట్లు తగ్గాయి. మేతల ధరల పెంపుపై సీఎం కమిటీని ఏర్పాటు చేయడం అభినందనీయం ఆయనకు రుణపడి ఉంటాం అని ఉత్తరాంధ్ర జిల్లాల హేచరీస్ అసోసియేషన్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ విలేకరులుతో చెప్పారు. ఆక్వాకు సర్కార్ అధిక ప్రాధాన్యం ఆక్వా రంగం ఆటుపోట్ల మధ్య సాగుతోంది. ముఖ్యంగా రొయ్యల సాగులో గిట్టుబాటు ధర రావడంలేదు. రేట్ల నిర్ణయంలో ప్రభుత్వం చొరవ తీసుకుంటోంది. ప్రభుత్వం ఆక్వా రంగానికి అధిక ప్రాధాన్యం కల్పిస్తోంది, రేట్లు మేతలు ధరల నియంత్రణపై ప్రత్యేక దృష్టిసారించాలి అని దాసరి శ్రీనివాస్ తెలిపారు.

# షార్‌లో అంతరిక్ష వారోత్సవాలు ముగింపు



దూసుకుపోతున్న రాకెట్

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 10 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్ (షార్)లో సోమవారం చిన్నారుల కేరింతలు ప్రతిధ్వనించాయి. షార్‌లో ఆర్‌హెచ్ 560 సౌండింగ్ రాకెట్ ప్రయోగాన్ని బడి పిల్లలు దగ్గరుండి వీక్షించారు. సౌండింగ్ రాకెట్ కాంప్లెక్స్ వద్ద ఉదయం 11.40 గంటలకు ఈ రాకెట్‌ను ప్రయోగించారు. ఉపగ్రహాలను మోసుకెళ్లే రాకెట్ ప్రయోగంలాగానే ఒకవైపు మైకులో కౌంట్‌డౌన్‌ను సెకన్లకు తగ్గిస్తుండగా, జీరో రావడంతో వందలాది మంది పిల్లలు కేరింతలు, హర్షధ్వానాలతో రాకెట్ ప్రయోగాన్ని స్వాగతించారు. ఈ మినీ రాకెట్ అంతరిక్షంలోని సుమారు 10 కిలోమీటర్ల దూరానికి కేవలం 6 సెకన్లలో దూసుకెళ్లింది. ఇలా ఎగిరి అలా కనుమరుగైనప్పటికీ ఆ ఆనందం వర్ణనాతీతం. కేవలం 500 మీటర్ల దూరం నుంచి ఈ రాకెట్ ప్రయోగాన్ని వీక్షించారు. తిరువళ్లూరు, తిరుపతి జిల్లాలకు చెందిన వందలాది మంది విద్యార్థులకు ఈ సారి షార్‌ను సందర్శించే అవకాశం కల్పించారు.

వారందరికీ గత వారంరోజులుగా వ్యాసరచన, వకృత్వం, డ్రాయింగ్ వంటి పోటీలు నిర్వ హించి విజేతలకు షార్ అధికారుల ద్వారా బహుమతులు అందజేశారు. షార్‌లోని స్పేస్ మ్యూజియంను సిద్ధం చేసి సందర్శనకు అనుమతిచ్చారు. శ్రీహరికోట ప్రధాన ద్వారం వద్ద పెద్దవైన రాకెట్ నమూనాల వద్ద నిలబడి విద్యార్థులు, వారితో పాటు వచ్చిన టీచర్లు, తల్లిదండ్రులు ఫొటోలు, సెల్ఫీలు తీసుకున్నారు. షార్ మొత్తం కోలాహలంతో నిండిపోయింది.

# ఉత్తరాంధ్ర దోపిడీ కోసమే అభివృద్ధి వికేంద్రీకరణ రాగం ఆలపిస్తున్నారు

### 3 రాజధానులపై అసెంబ్లీని రద్దుచేసి ఎన్నికలకు వెళ్లే ధైర్యం ముఖ్యమంత్రికి ఉందా?

**టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు**



**మంగళగిరి, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** వికేంద్రీకరణ ముసుగులో మూడు రాజధానుల జపం చేస్తూ సీఎం విసిరే పదవుల కోసం ఆశపడుతున్న వైసీపీనేతలు ఉత్తరాంధ్రవాసుల్ని రెచ్చగొడుతూ, అమరావతి రైతులపై అవాకులు, చవాకులు మాట్లాడుతున్నారని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తంచేశారు. సోమవారం ఆయన మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు, నక్కా ఆనంద్ బాబులతో కలసి విలేఖరులతో మాట్లాడారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజల్లో తనపై వ్యతిరేకత వచ్చినప్పుడల్లా, దాన్ని పక్కదారి పట్టించడానికి ముఖ్యమంత్రి ఏదో ఒక అంశాన్ని తెరపైకి తేవడం ఆయనకు అలవాటుగా మారిందని ఆరోపించారు. ప్రభుత్వం సాగిస్తునన దోపిడి, ప్రజాకంటక పాలన నుంచి ప్రజలు,మీడియా దృష్టి మళ్ళించడానికే ముఖ్యమంత్రి,మంత్రులు మూడు రాజధానుల రాగం ఆలాపిస్తూ,వికేంద్రీకరణ జపం చేస్తున్నారని విమర్శించారు. అభివృద్ధి వికేంద్రీకరణ పేరుతో జగన్‌రెడ్డి ప్రాంతాలు,ప్రజల మధ్య విద్వేషాలు సృష్టి ్టసు ్తన్నారని ఆరోపించారు. విభజనాంతరం ఏర్పడిన రాష్ట్రానికి రాజధాని లేని సమయంలో నిండు శాసనసభలో రాజధాని ఏర్పాటురై చర్చించాక,అన్ని పార్టీలు, 5కోట్ల ప్రజల ఆమోదంతో అమరావతిగా రాజధానిని ఎన్నుకోవడం జరిగిందన్నారు. అమరావతి రాజధానిగా ఉంటే అభివృద్ధి జరగదని,అన్ని ప్రాంతాలచ సొమ్మును అమరావతిలో పెడుతు న్నారని అసత్యప్రచారం జరుగుతోందని చెప్పారు.ముఖ్యమంత్రి మాటమీద నిలబడేవాడయితే తక్షణమే అసెంబ్లీ రద్దుచేసి ఎన్నికలకు వెళ్ళాలని సవాల్ విసిరారు.నిజంగా మాటమీద నిలబడేవాడ యితే తక్షణమే అసెంబ్లీని రద్దుచేసి,మూడు రాజధానుల రిఫరెండంపై ఎన్నికలకు వెళ్ళాలన్నారు. 2019లో అమరావతే రాజధాని అని టిడిపి ఎన్నికలకు వెళ్ళింది.2024లో కూడా అలానే వెళ్తుందని స్పష్టంచేశారు.

# దసరా పండుగ సందర్భంగా ఆర్టీసికి రూ.10 కోట్ల ఆదాయం

### కార్తీక మాసంలో పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులు ఆర్టీసిని ఆదరించిన ప్రయాణికులందరికి ప్రత్యేక ధన్యవాదాలు : ఆర్టీసి ఎండి ద్వారకా తిరుమలరావు

**సచివాలయం. అక్టోబర్ 10. ప్రభాతవార్త.** దసరా పండుగ సందర్భంగా ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని రూట్లలో సాధారణ ఛార్జీలతోనే బస్సులను ఏర్పాటు చేయడం వలన ఆర్టీసికి రూ.5.40 కోట్ల నుండి రూ.10.20 కోట్ల ఆదాయం రావడం జరిగిందని ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు తెలిపారు. ఆర్టీసీని ఆదరించిన ప్రయాణికులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సంవత్సర ం దసరా పండుగను పురస్కరించుకొని సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 10వ తేది వరకు 4504 బస్సులను సాధారణ ఛార్జీలతోనే అన్ని రూట్లలో ఏర్పాటు చేయడం వలన ప్రయాణికులు వారి సొంత వాహనాలు మరియు ప్రవేటు బస్సులను వదిలి ఆర్టీసీ బస్సులలో ముందస్తు రిజర్వేషన్ చేసుకోవడం ఈ సంవత్సరం ప్రత్యేకత అన్నారు. ముఖ్యంగా హైదరాబాద్, బెంగుళూరు మరియు చెన్నై వంటి అంతరాష్ట్ర ప్రయాణికులు ఎక్కువగా ఏపీఎస్‌ఆర్టీసీనే ఎంచుకున్నారన్నారు. అక్టోబర్ 9వ తేది పౌర్ణమి సందర్భంగా కడప, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, పుంగనూరు, నెల్లూరు మరియు నరసరావుపేట నుండి 11 బస్సులను తిరువ న్నామలై మరియు అరుణాచలంకు దిగ్విజయంగా నడపడం జరిగిందన్నారు. అలాగే రాబోవు పవిత్ర కార్తీక మాసంలో పంచారామాలు, శబరిమల పుణ్య క్షేత్ర దర్శనాలకు మరియు కారీ ్తక పౌర్ణమి నాడు అరుణాచల గిరి ప్రదక్షిణ దర్శనాలకు ఆర్టీసీ నడిపే ప్రతే ్యక బస్సులను కూడా ఆదరించవలసినదిగా ప్రయాణికులను కోరారు. గత ఆర్ధిక సంవత్సరంలో 1321 ఆర్టీసీ పల్లెవెలుగు మరియు సిటీ బస్సులను రూ.15 కోట్ల ఖర్చుతో నవీకరణ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా 1064 సూపర్ లగ్జరీ, అల్ట్రా డీలక్స్, ఎక్స్‌ప్రెస్ బస్సులను కూడా మార్చి 2023 లోపు నవీకరణ చేయడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు. అయితే సాలూరు డిపోకు చెందిన అల్ట్రా డీలక్స్ బస్సు రూఫ్ టాప్ లీకేజీ అవటంతో బస్సును వెంటనే ఆపివేసి తగిన మరమ్మత్తులు చేసిన తరువాత మాత్రమే సర్వీసు తిరిగి ప్రారంభించాలని ఆదేశించడం జరిగిందన్నారు. లీకేజీకి కారణమైన సంబంధిత సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలకు కూడా ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇలాంటి సంఘటనలు భవిష్యత్‌లో పునరావృత్తం కాకుండ చర్యలు తీసుకుంటామని ఆర్టీసీ అధికారులు తెలిపారు.



# రాష్ట్రంలో ఆక్వా రంగానికి సీఎం అండగా నిలవడం అభినందనీయం





### ఉత్తరాంధ్ర జిల్లాల హేచరీస్ అసోసియేషన్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్

అల్లిపురం, అక్టోబర్ 10, ప్రభాతవార్త

రాష్ట్రంలో ఆక్వా రంగానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అండగా ఇలవడంతో ఆ రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఉత్తరాంధ్ర జిల్లా హేచరీస్ అసోసియేషన్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ విలేకరులతో చెప్పారు. వ్యాపారులు సిండికేట్‌గా మారి ధరలు తగ్గించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఆ తర్వాత ముగ్గురు మంత్రులు సీనియర్ అధికారులతో సాధికారత కమిటీని ఏర్పాటుచేయడం వారం రోజుల్లో నివేదిక అందించాలని ఆదేశించడాన్ని వారు స్వాగతిస్తున్నారు. నిజానికి ఆక్వా ఉత్పత్తుల విక్రయ ప్రక్రియలో సిండికేట్లు చెప్పిందే రేటు రొయ్యల సాగును చంటి బిడ్డలా సాకిన రైతుల కష్టానికి వీరి చర్యలతో తగిన ప్రతిఫలం దక్కడం లేదు. సిండికేట్లు ఎంత చెబితే అంతరేటుకు రైతు అమ్ముకోవాల్సి వస్తోంది. వాస్తవానికి అంతర్జాతీయ మార్కెట్ రొయ్యల ధరను మిగతా11లో

### జమీందారు వ్యవస్థతో ముడిపడిన

# మహారాజా వంటి మాటలు ఇప్పుడెందుకు ?

### ప్రభుత్వ భోధనాసుపత్రులన్నింటికీ అన్ని చోట్లా పేరు జీజీహెచ్
### ఎంపీ విజయసాయి రెడ్డి



విశాఖపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త

మూడున్నరేళ్లుగా ప్రతిపక్ష స్థానానికి పరిమితమైన టీడీపీకి ఎప్పుడూ ఓదో ఒక గొడవ కావాలి, విజయనగరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పేరును ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిగా మార్చడంపై వివాదం సృష్టించడం ద్వారా రాజకీయ ప్రయోజనం పొందాలని మాజీ సీఎం చంద్రబాబు పార్టీ ప్రయత్నిస్తోందని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి ఒక ప్రకటనలో ఆరోపించారు. మహారాజా జిల్లా ఆసుపత్రి అనే పాతపేరును ఆధునిక కాలానికి అనుగుణంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిగా మార్చడంలో తప్పేముంది ఆయన ప్రశ్నించారు. కొత్త పేరు ప్రజాస్వామ్య బద్ధంగా ఉందని, ఆంధ్ర ప్రదేశ్ అంతటా ప్రభుత్వ వైద్య కళాశాలలతో అనుబంధంగా ఉండే ప్రభుత్వ బోధనాసుప్రతులన్నింటికి జీజీహెచ్ అనే పేర్లు ఇప్పుడు కనిపిస్తాయన్నారు. గుంటూరు, విజయవాడ, రాజమండ్రిలో ఉన్న ఇలాంటి ప్రభుత్వ భోధనాసుపత్రులను కూడా ఇలాగే పిలుస్తున్నారన్నారు. పేర్లు రాస్తున్నారని ఆయన చెప్పారు. ఉత్తరాంధ్రలో విజయనగరం, బొబ్బిలి జమీందారీలు ఉండేవి, విజయనగరం జమీందారులకు లభించిన మహారాజా అనే బిరుదుతో అనే సంస్థలు ఉన్న మాట నిజమే, తెలుగు ప్రాంతాల్లో పూర్వపు నిజాంలు, ఒక్కరే మాజీ సంస్థానాధీశులని ఆయన పేర్కొన్నారు. ఇప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రాంతంలో బ్రిటిష్ కాలంలో రైతులు, ప్రభుత్వానికి మధ్య వారిధిగా ఉన్న జమీందారీ వ్యవస్థను స్వతంత్ర భారతదేశంలో తొలి ప్రధాని పండిత నెహ్రూ పాలనలో రద్దు చేశారని ఆయన తెలిపారు. జమీందార్లు చాలా మంది రైతులు సహా ప్రజలను పీడించిన మాట ఎంత వాస్తవమో, వారిలో కొందరు ప్రజలకు మేలు చేసిన మాట నిజమేనన్నారు. కాలం చెలి ంచిన రాజా, మహారాజా అనే మాటలపై 21వ శతాబ్ధం మొదటి మిగతా11లో



# 15 నాటి విశాఖ
# గర్జన సక్సెస్ కావాల్సిందే

### - ఆవేదన, ఆవేశం వ్యక్తం చేయండి.. రైతుల యాత్రను మరిపించండి -పార్టీ క్యాడర్‌కు దిశానిర్దేశం చేసిన మంత్రి బొత్స

ప్రభాతవార్త, విశాఖపట్నం

వికేంద్రీకరణకు మద్దతుగా విశాఖ పరిపాలనా రాజధాని సాధనకై ఈనెల 15న చేపట్టిన విశాఖ గర్జన గ్రాండ్ సక్సెస్ చేసేందుకు పార్టీ తరపున అన్నివర్గాల వారు సంపూర్ణ సహాయ సహకారాలందించాలని, ఆవేదన, ఆవేశం వ్యక్తం చేయాలని రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం నగర పార్టీ ప్రధాన కార్యాలయంలో మరో మంత్రి బూడి ముత్యాలనాయుడు, ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షుడు ముత్తంశెట్టి శ్రీనివాసరావుతో పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. విశాఖ పరిపాలనా రాజధాని సాధనకై వైకాపా శ్రేణులంతా ఆవేదన, ఆవేశం వ్యక్తం చేయాల్సిన సమయం ఆసన్నమైందని, మూడు రాజధానులకు వైఎస్సార్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్న ఉత్తరాంధ్రను ఆదుకునేందుకు వీలుగా రాష్ట్ర ముఖ్యమంత్రి విశాఖను పరిపాలనా రాజధానిగా ఎంపిక చేశారని, దీన్ని కొందరు స్వార్ధపరులు అడ్డుకుని పబ్బం గడుపుకోవడానికి చూస్తున్నారని ఆయన ఆరోపించారు. ఉత్తరాంధ్రపై ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ విషం చిమ్ముతోందని ఆరోపించారు. ఆ పార్టీకి చెందిన ఉత్తరాంధ్ర నేతలు కూడా చంద్రబాబుకు వత్తాసు పలుకుతూ ఉత్తరాంధ్ర ద్రోహులుగా మిగిలిపోయారన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే అమరావతి రాజధాని మిగతా11లో

# ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలు
# ఆకాంక్షలు గుర్తించండి



### ఇకనైనా వెంటనే అరసవెల్లి పాదయాత్ర విరమించండి
### మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పిలుపు

అల్లిపురం, అక్టోబర్ 10, ప్రభాతవార్త

విశాఖలో రాజధాని వద్దన్న అచ్చెన్నాయుడు ఆ వాఖ్యాలను ఇక్కడి వారంతా ఖండిస్తున్నారు. ఏనాడూ ఉత్తరాంధ్ర అభివృద్ధి కొరని అచ్చెన్నాయుడు చంద్రబాబు బంట్రోతులా బూట్లు నాకుతున్నారు. ఇక్కడ రాజధాని వద్దంటే తమవంతుగా మౌనం వహించండి అచ్చెన్నాయుడుకు సిగ్గుంటే వైఖరి మార్చుకోవాలి అని మంత్రి గుడివాడ అమర్నాథ్ హెచ్చరించారు. ఈనెల 15వ భారీ స్థాయిలో విశాఖ గర్జన ఆ ప్రదర్శనకు అన్ని చోట్ల నుంచి భారీ మద్దతు పవన్‌కళ్యాణ్‌వి అర్ధం లేని విమర్శలు ట్వీట్లు చంద్రబాబు పవన్‌కళ్యాణ్ ఇద్దరూ ఒక్కటే నాడు వికేంద్రీకరణను సమర్ధించిన పవన్‌కళ్యాణ్ ఒక్కసారి ఏం మాట్లాడారో గుర్తు చేసుకో పవన్‌కళ్యాణ్‌కు మంత్రి సూచించారు. ఈ నేపధ్యంలో ఆయన మాట్లాడుతూ వికేంద్రీకరణకు మద్దతుగా జేఏసీ పిలుపు మేరకు ఈనెల 15న భారీ ర్యాలీ నిర్వహించబోతున్నాం విశాఖ గర్జనకు ఎక్కడికక్కడ అందరూ మద్దతు ప్రకటిస్తున్నారు. ప్రజల నుంచి కూడా మంచి స్పందన వస్తోంది. మళ్లీ మనకు గొప్ప అవకాశం వచ్చింది కాబట్టి వదులుకోవద్దు అని ప్రాంత ప్రజలు స్పష్టం చేస్తున్నారన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోరుకునే వారి ముందుకు వస్తున్నారు. కూడా ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ అచ్చెన్నాయుడు తీరు పై మడ్డిపడ్డారు. కానీ వింత ఏమిటంటే ఈ ప్రాంతంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంకా చెప్పాలంటే ఈ ప్రాంతానికి చెందిన (ఉత్తరాంధ్ర) అచ్చెన్నాయుడు మిగతా11లో

### పరిశ్రమలు, సదుపాయాలపై సీఎం సమీక్ష సమావేశంలో పాల్గొన్న

# ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల



అల్లిపురం, అక్టోబర్ 10, ప్రభాతవార్త

మౌలిక సదుపాయాలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధ్యక్షతన సమీక్షా సమావేశం ప్రారంభమైంది తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో జరుగుతున్న ఈ సమావేశానికి పరిశ్రమల, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, సీఎస్ సమీర్‌శర్మ, పరిశ్రమలశాఖ సె ్పషల్ సీఎస్ కరికాల వలవెన , ఆర్థిక శాఖ స్పెషల్ సీఎస్ ఎస్ ఎస్ రావత్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ జి సృజన, ఏపీఐఐసీ వీసీ అండ్ ఎండీ ఎన్ భరత్‌గుప్తా, ఏపీ మారిటైం బోర్డు సీఈఓ షమోహన్, ఏపీ మారిటైమ్ బోర్డుచైర్మన్ కాయల వెంకటరెడ్డి ఏపీఐఐసీ నెట్ మొట్టు గోవిందరెడ్డి, ఏపీఐడసీ చైర్మపర్సన్ బండి పుణ్యశీల, ఏపీటిపీసీ చైర్మన్ కె రవిచంద్రారెడ్డి, ఏపీఎండీసీ చైర్‌పర్సన్ షమీమ్ అస్లాం, ఏపీ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌వంకా రవీంద్రనాథ్, ఏపీఎస్ఎఫ్ఎల్ చైర్మన్ వూనూరు గౌతమ్‌రెడ్డి, ఇండస్ట్రియల్ ప్రమోషన్ సలహాదారు లంక శ్రీధర్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

### మలకలాపల్లి ఊరు ఊరంతా జగన్ వెంటే...

# డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు వెల్లడి



అనకాపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త

కొత్తపెంట గ్రామ సచివాయం పరిధిలో (రెండవ రోజు) ములకలాపల్లి గ్రామంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు పాల్గొన్నారు. నేడు ద్వారా 18.67 లక్షలతో అభివృద్ధి చేసిన పనులు ప్రారంభోత్సవం చేశారు. గ్రామంలో 12 బోర్లు నిర్మాణం తాను జెడ్పీటీసీగా ఉన్నప్పుడే ఏర్పాటు చేశానని, ప్రజలు అవసరాలు వారికంటే ముందే తనకు తెలుసుకాబట్టే నన్ను ప్రజలు ఈ స్థాయిలో ఉంచారని మంత్రి అన్నారు. మరింతగా అదనపు అభివృద్ధి పనుల నిమిత్తం 20 లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నామని ముత్యాలనాయుడు అన్నారు. వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అమలు తీరుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు, జెడ్పీటీసీ కర్రి సత్యం, మండల పార్టీ అధ్యక్షుడు బూరె బాబూరావు, మండల గ్రామ స్థాయి అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# సాయిరెడ్డికి ఘన స్వాగతం పలికిన నేతలు



విశాఖపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త

వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డికి సోమవారం రాత్రి విశాఖ ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం లభించింది. ఎంపీలు, ఎమ్మెల్యేలతో పాటు పలువురు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన్ని పలువురు నాయకులు కలి సి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొనివచ్చారు. ఆయన్ని కలిసిన వారిలో ఎంపీ సత్యవతి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాస్, మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, మాజీ ఎమ్మెల్యేలు తిప్పల గురుమూర్తిరెడ్డి, పంచకర్ల రమేష్‌బాబు, చెంగల వెంకటరావు, గాజువాక నియోజకవర్గం ఇన్‌చార్జి దేవన్‌రెడ్డి, డి ప్యూటీ మేయర్లు శ్రీధర్, సతీష్, శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవ స్థానం ఛైర్మన్ కొల్లి సింహాచలం, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా నాయకురాలు రోజారాణి తదితరులు వున్నారు.

### ప్రమాదాలకు నిలయంగా మారిన

# వంజంగి మేఘాల కొండ ఘాట్‌రోడ్డు



- అధ్వాన్నంగా వంజంగి రోడ్డు- ఎక్కడ చూసినా గోతులు- వర్షాలు కారణంగా కోతకు గురైన వంజంగి రహదారి- బెంబేలెత్తిపోతున్న పర్యాటకులు - ఐటిడిఏ-పర్యాటక శాఖపై పర్యాటకులు అసంతృప్తి

11లో



# రాజుకుంటున్న రాజధాని రగడ...

### రాజీనామాలతో టీడీపీకి చెక్ పెట్టబోతున్న వైసీపీ

విశాఖపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త

ఏపీ రాజధాని విషయంలో రాజకీయంగా పెద్ద రగడ జరుగుతోంది. ఇప్పటికే తెలుగుదేశం పార్టీ అమరావతి రాజధానిగా కొనసాగాలంటూ డిమాండ్ చేస్తున్న నేపధ్యంలో వైకాపా మాత్రం మూడు రాజధానుల నిర్ణయానికి కటు ్టబడి ఉన్నామంటూ పదే పదే ప్రకటించడం జరిగింది. తాజాగా అమరావతి రైతుల పాదయాత్ర జరురుగుతున్న నేపధ్యంలో మరోవైపు విశాఖ ఎగ్జిక్యూ ్యటివ్ క్యాపిటల్‌గా ప్రకటించారు. దీన్ని కొనసాగించాల్సిందే అంటూ వైఎసా ్సఆర్ కాంగ్రెస్ ఉత ్తరాంధ్ర నాయకులు పెద్దఎత్తున డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల విశాఖ కేంద్రంగా నాన్ పొలిటికల్ జేఏసీ ఏర్పాటుచేసి విశాఖని రాజధానిగా మారా ్చలంటూ ఆందోళనలు జరుగుతున్నాయి. ఈనెల 15న పెద్దఎత్తున విశాఖ గర్జన పేరుతో ర్యాలీ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. చోడవరం వైసీపీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ తన పదవికి రాజీనామా చేస్తూ విశాఖలోనే రాజధాని ఉండాలంటూ డిమాండ్ మిగతా11లో

### అచ్చెన్న, అయ్యన్న, బండారు, వెలగపూడి మీకు రాజకీయ భిక్ష పెట్టింది

# ఉత్తరాంధ్ర ప్రజలు కాదా...



### వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం

అల్లిపురం, అక్టోబర్ 10, ప్రభాతవార్త

చరిత్ర చూసుకుంటే మొదట చెన్నై రాజధానిగా ఉండేది తరువాత కర్నూలు రాజధానిగా మార్చడం జరిగింది. ఆ తరువాత హైదరాబాద్ రాజధానిగా ఏర్పడింది అప్పటి నుంచి ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాలు అభివృద్ధికి నోచుకోలేదు. వికేంద్రీకరణ అనే నినాదంతో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలన్న దృడ సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందుకు వెళుతుంటే ప్రతిపక్షాలు కోర్టులు, పాదయాత్రలు అంటూ అభివృద్ధిని మిగతా11లో

## కేరళసాయి హాస్టల్‌కు నక్కపల్లి హాకీ క్రీడాకారుడు ఎంపిక

నక్కపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త



నక్కపల్లి బిఎస్ హాకీక్రీడాకారుడు కెసాయి రాం కొల్లాంసాయి హాస్టల్‌కు ఎంపికైన ట్లుబిఎస్ హాకీఫౌం డర్ సూరిబాబు, కార్యదర్శి కొల్నాటితాతాజీ తెలియ చేసారు. గత మేనెల 10, 11, 12 తేదీల్లో కేరళ రాష్ట్రం కొ ల్లాంలాల్ బహుదూర్ స్టేడియంలో అండర్-14 హాకీ సెలక్షన్‌లో మంచిప్రతిభక నపర చడంతో సాయిరాం ఎంపికైనట్లు తెలిపారు. నక్కప ల్లిహాకీ క్రీడాకారులు ఇలా ఎన్నో విజయాలు సాధిం చాలని అలాగే సాయిరాంకు మంచి భవిష్యత్‌ఉండాలని అధ్యక్షులు చిన్నఅప్పారావు అన్నారు. ఈసంధర్భంగా కోచ్‌రాంబాబు, రంజిత్ గ్రామపెద్దలుహైస్కూలు పిడి కుందూరురాజు, రామచం ద్రరావు, ప్రసాద్, నానాజీ క్రీడాకారులు తల్లిదండ్రులు తదితరులు అభినందనలు తెలియచేసారు.

## మత్స్యకారుల సొసైటీ భూములకు నష్టపరిహారం చెల్లించాలి



నక్కపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త

మత్సకారుల సొసైటీ భూములకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ సోమవారం నక్కపల్లి మం డలం అమ లాపురం గ్రామానికి చెందిన మత్స కారులు నాయకులు అనకాపల్లి జిల్లా కల క్టర్ కార్యాలయంలోస్పందనలో వినతి పత్రం అందచేసారు. ఈసం ధర్భంగా నాయకులు మాట్లాడుతూ 1994లో ప్రభుత్వం అమలాపురం గ్రామానికి చెందిన శ్రీకనకమహాలక్ష్మి సాగరమత్స్య పారిశ్రామిక సహకారసంఘంకి వేంపాడు రెవెన్యూలో సర్వేనెంబర్లు 410/4, 417, 418లలో ఎకరాలు 43-15సెంట్లు భూములుఇవ్వడం జరిగిందని ఆనాటినుండి ఆభూములను నమ్ముకుని జీవిస్తున్నామని తెలిపారు. అయితేప్రభుత్వం చెన్నై-కారిడార్ పేరుతో భూములు సేకరిస్తున్నారని ఆభూసేకరణ వలన తామంతాభూములు కోల్పోయి ఉపాధికోల్పోతున్నట్లు తెలిపారు. దీని కారణంగా మాభూములకు ప్రభుత్వంనష్టపరిహారం చెల్లించాలని కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ పరిశీలించి తగిన విధంగాన్యాయం చేస్తామన్నారని అన్నారు. ఈకార్యక్రమంలో రైతుసంఘం జిల్లాకార్యదర్శి ఎంఅప్పలరాజు, మత్స్యకారుల నాయకులు ఎరుపల్లి అప్పలరాజు, పారాతాతారావు, వంకాసూరిబాబు, చిట్టిమానిరాంబాబు, వంకాసత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పేటలో పలు పాఠశాలలను సందర్శించిన ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషన్ ఛైర్మన్

పాయకరావుపేట, అక్టోబర్ 10 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ఫుడ్‌కమీషన్ ఛైర్మన్ డిప్యూటీడైరెక్టర్ సిహెచ్ విజయప్రతాప్ సోమవారంపాయ కరావుపేటలో పలు పాఠశాలల్లోగల విద్యార్థుల మధ్యా హ్నభో జనపధకం పనితీరులపట్లపర్యవేక్షించారు. విద్యార్థులతో కాస్తంతసేపు మాట్లాడారు. నిభందనలప్రకారం మెనూ అమ లుతీరుపైప్రశ్నించారు. గ్రుడ్లు సరఫరా జర గని విషయంపై ఆయాపాఠశాలల హెచ్‌ఎంలు విజయప్రతాప్‌దృష్టికి సమస్య తెలియచెయ్యడంతో నిర్వాహకులతో మాట్లాడతానని తెలిపారు. ఎంఈఓ గాంధీతదితరులు ఈకార్యక్రమంలో ఉన్నారు.

## గ్రామాలలో పరిశుభ్ర వాతావరణం దిశగా పనిచేయండి

### ఎండీఓ సాంబశివరావు

పాయకరావుపేట రూరల్, అక్టోబర్ 10 ప్రభాతవార్త



జగనన్న స్వచ్ఛసంకల్పం అమలు పట్ల సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్దఎండీఓ సాంభశివరావు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. స్పందన, సచి వాలయ సేవలుపారిశుద్యనిర్వహణ తదితర అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో గ్రామాలలో పరిశుభ్రవాతావరణం నెలకొల్పాలని ఆదేశించారు. ఈకార్య క్రమంలోఇఓపిఆర్‌డి చంద్రశేఖర్, కార్యదర్శులు సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## వరల్డ్ మెంటల్ హెల్త్ డే పురస్కరించుకుని శ్రీరామపురంలో అవగాహనా ర్యాలీ

పాయకరావుపేట రూరల్, అక్టోబర్ 10 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం శ్రీరామపురం ప్రాధమిక ఆరోగ్యకేంద్రం వద్ద వరల్డుమెంటల్ హెల్తుడే పురస్కరించుకుని డాక్టర్ పికావ్య ఆధ్వర్యంలో సోమ వారం అవగాహనార్యాలీ నిర్వహించారు. అలాగే ప్రతి రోజూ జరిగే ప్రధానమంత్రి మాతృత్వయోజన కార్యక్ర మంలో భాగంగా గర్భిణీమహిళలకు రక్తపరీక్షలుచేసి హైరిస్కుగర్భిణీమహిళలను గుర్తించి వారికి డాక్టర్ కావ్య ఇందుకు తగిన జాగ్రత్తలు తెలియచేసారు. మలేరియా ఇంచార్జి నోడల్ ఆఫీసర్‌పిఎన్‌వివిఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఏదోరకమైన ఆందోళనలతో జీవితాలునెట్టుకు వస్తున్నారని ముఖ్యంగా మానశికవ్యాదిలక్షణాలు మనసులో కృంగుబాటు పనిలో ఒత్తిడి గుర్తుతెలియని వినికిడి ఆపుకోలేని కోపం తదితర లక్షణాలు గల వ్యక్తులు మానశికఅనారోగ్యం బారిన పడుతున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ మానశిక ఆరోగ్యం మెరుగుపరచుకోవాలనిఅప్పుడే గర్భంలో ఉన్న శిశువుపై ఎటువంటి ఒత్తిడి ఉండదని తద్వారా పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగాఉంటారని ప్రసాద్ ఈస ంధర్భంగా తెలియచేసారు. వరల్డుమెంటల్ హెల్తుడే సంధర్భంగా నిర్వహించిన అవగాహనా ర్యాలీలో హెల్తువిజిటర్ రాజ్యలక్ష్మి, హెల్తుసూపం వైజండిసూర్యనారాయణ, సచివాలయం హెల్తుసెక్రటరీలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## భారీవర్షంతో లోతట్టుప్రాంతాలు జలమయం





పాయకరావుపేట, అక్టోబర్ 10 ప్రభాతవార్త

సోమవారం పాయకరావుపేటలో ఎడతెరపిలేకుండా కురిసిన భారీవర్షంవల్ల లోతట్టుప్రాంతాలు పూర్తిగా జలమయం అయ్యాయి. రహదారులపై మోకాలులోతున నీరుప్రవహించేవీలులేక తటస్థంగా ఉండిపోవడంతో ఆయాప్రాంతప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కంటోన్మెంటు, అ ంభేధ్కర్‌కోలనీతదితర లోతట్టుప్రాంతాలలో వర్షంనీరు ఇళ్ళల్లోనికి ప్రవేశించడంతో భయాందోళనలతో నివాశీయులు బైటకు పరుగులు తీసారు. అంభేధ్కర్‌కోలనీవద్ద ఇళ్లల్లోఉన్న వంటపాత్రలు సామాన్లు వర్షంలో కొట్టుకుపోవడంఅలాగే ఇళ్ళుచుట్టూ నీరుచేరి బైటకు వచ్చేందుకు వీలుకాని పరిస్థితులపట్ల అధికారులు పట్టించుకోవలసిన అవసరం ముఖ్యంగా ఉందని పెదపాటిమేఘరంజన్‌తెలియచేస్తున్నారు. భారీవర్షాలు కురిసే సమయంలో ప్రతిఏటా అ ంభేధ్కర్‌కోలనీ నీటముంపుకు గురిఅవుతున్నట్లు ఆప్రాం తవాసి కువ్వలకుమార్ అంటున్నారు. అధికారులకు ఇబ్బందులు ప్రత్యక్షంగా చెప్పుకుంటున్నప్పటికీ వారు పట్టించుకున్న దాఖలాలు కనపడలేదన్నారు. ఇప్పటికైనా ప్రాంతవాసులు నీటిముంపుకు గురికాకుండా శాశ్వతచర్యలు చేపట్టాలని తెలియచేస్తున్నారు. కంటోన్మెంటుప్రాంతంలో రహదారులపై నుండి నీరు ప్రవహించి ఇళ్ళల్లోనికి చేరడంతో ప్రజాప్రతినిదులు అధికారులు పట్టించుకోవాలంటూ ఎందుర్గాప్రసాద్ సమస్యను తెలిపారు.

## ఓటును నమోదు చేయించుకోవాలి



నక్కపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వం యువతను నిర్వీర్యం చేస్తున్నందువల్ల పట్టభద్రుల ఎన్నికల్లో విద్యావం తులైన యువత తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవలసిందిగా బీజేపీ పాయకరావు పేటనియో జకవర్గ సమన్వయకర్త, న్యాయ వాది దూళినూకరాజు తెలియచేసారు. సోమవారం ఈసంధర్భంగాదూళి తెలియచేస్తూ రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల సంధర్భంగా ఉత్తరాంధ్రా పట్టబద్రులం తాభాద్యతగా తమ ఓటును నమోదుచేయించు కోవాలన్నారు. తమసమస్యలపై పోరాడే అభ్యర్ధిని గెలిపించుకునే అవకాశం వినియోగించు కోవాలన్నారు.

## అచ్చెన్నాయుడి దృష్టికి సమస్యలు

పాయకరావుపేట, అక్టోబర్ 10 ప్రభాతవార్త



అచ్చెన్నాయుడి దృష్టికి విద్యార్థుల సమస్యలుటిడిపి రాష్ట్రఅధ్యక్షులు అచ్చెన్నా యుడి దృష్టికి విద్యార్ధులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలియచేసినట్లు అనకాపల్లి జిల్లా తెలుగునాడు విద్యార్ధివి భాగం అధ్యక్షులు పెదిరెడ్డివందు సోమ వారంతెలియచేసారు. విజయవాడ పార్టీ కార్యాలయంలో అచ్చెన్నా యుడిని తనతో పాటుగా విజయనగరం, జిల్లా నాయకులు తారక్, శ్రీకాకుళం జిల్లానాయకులు శ్రీహర్ష కలవడం జరిగిందన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం దిశగా పోరాటాలు మరింత ఉద్రితం చేయాల్సిందిగాఅచ్చెన్నాయుడు ఆదేశించినట్లు పెదిరెడ్డి వందు ఈసంధర్భంగా తెలియచేసారు.

## మానవత్వం చాటుకున్న ప్రేమసమాజం నిర్వాహకులు



చోడవరం, అక్టోబరు 10, ప్రభాతవార్త

ఒక అనాధవృద్ధులు మరణించడంతో స్థానిక ప్రేమ సమాజం ప్రసాద గణేష్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ పుల్లేటి గణేష్ స్వయంగా అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. కరోనా కాలంలో ప్రాణ ాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నప్పుడు ఆ వృద్ధున్ని కొంతమంది యువకులు సహాయంతో గణేష్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ గణేష్ ప్రేమ సమాజంలో జాయిన్ చేశారు. అప్పటి నుంచి వైద్య సేవలు అందించి అతన్ని యధాస్థితికి తీసుకు వచ్చారు. మళ్లీ కొద్ది రోజుల నుంచి అనారోగ్యం రావడంతో ఎన్ని మందులు వాడినా వైద్యసేవలు చేయించిన చివరికి ఆ వృద్ధులు సోమవారం మరణించాడు. అతడు అనాధ కావడంతో అంత్యక్రియలు చేయడానికి ఎవరూ ముందుకు రాకపోవడంతో స్వయంగా ప్రేమ సమాజం ప్రసాద్‌రాజు గణేష్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ పుల్లేటి గణేష్ అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు.

## గ్రంథాలయాన్ని సందర్శించిన అసిస్టెంట్ ఇంజనీర్ అధికారి



చోడవరం, అక్టోబరు 10, ప్రభాతవార్త

చోడవరం గ్రంథాలయానికి అసిస్టెంట్ ఇంజనీర్ ఆర్.రామవతరం ఏపీఈ డబ్ల్యూఐసీ విచ్చేశారు. గ్రంథాలయ భవనం మరమ్మతులు చేసేందుకు ప్రభు త్వం నుంచి ఆదేశాలు రావడం వలన గ్రంథాలయానికి మరమ్మతులు చేయు నిమిత్తం వచ్చి పరిశీలించారు. భవనానికి సంబంధించి కొలతలు వేసి ఇక్కడ గ్రంథాలయానికి ఏమి అవసరమో వున్నవి తెలుసుకున్నారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి జి.తిరుమల కుమారి పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు వ్యవస్థాపనా మనస్తత్వ అభివృద్ధి కార్యక్రమం

చోడవరం, అక్టోబరు 10, ప్రభాతవార్త



చోడవరం జోన్ ఆరు మండలాల్లో 9వ తరగతి బోధిస్తున్న ఉపాధ్యాయులకు వ్యవస్థాపనా మనస్తత్వ అభివృద్ధి కార్యక్ర మాన్ని నిర్వహించారు. చోడవరం జోన్‌లో మొత్తం 70మంది ఉపాధ్యాయులకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా అన్ని అంశంపై రెండు రోజుల వృ త్యంతర శిక్షణ కార్యక్రమాన్ని ఎంఈవో శ్రీనువాసరావు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత ఆపశాల చోడ వరంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సంపూర్ణ భవిష్యత్ ఇచ్చేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమలంఓ కోర్సు డైరెక్టర్ బీ.రవికళ, శాస్త్రి, కొటాన రాంబాబు, ఆర్.సురేష్, సూర్యనారాయణ, సీఆర్‌పీ నాయుడు, పాల్గొన్నారు

## డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్‌పై లోకాయుక్తలో ఫిర్యాదు

### సమాచార హక్కుల పరిక్షణ వేదిక జిల్లా అధ్యక్షుడు వెంకటరమణ

చోడవరం, అక్టోబరు 10, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థలో ప్రభుత్వ నిబంధనలు బేఖాతరు చేస్తూ అవినీతిని ప్రోత్సహిస్తూ అక్రమ బదిలీ ఉత్తర్వులు ఇచ్చిన డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్‌పై లోకాయుక్తకు ఫిర్యాదు చేసినట్లు సమాచార హక్కు పరిరక్షణ వేదిక జిల్లా అధ్యక్షుడు ముప్పిన వెంకటరమణ తెలిపారు. ఉమ్మడి విశాఖ డీర్‌డీఏలో బదిలీలు జరిగి నాగులు నెలలు అయినప్పటికీ కొంతమంది జాయిన్ అయ్యారని కానీ ఏజెన్సీ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరుకు బదిలీ జరిగిన వారిలో ఏపీఎం జాయిన్ కాకుండా గైర్హాజరులో వున్నారని తెలిపారు. పాడేరు పీవో జిల్లా కలెక్టర్, సెర్ప్ సీఈవోలకు లేఖలు కూడా పంపించడం జరిగిందన్నారు. అయినప్పటికీ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు దిక్కరించి జాయిన్ కాలేదన్నారు. దీని వెనుక డీఆర్‌డీఏ లో కొంతమంది హస్తం వున్నట్టుగా ఆరోపణలు రావడం హెచ్‌ఆర్‌సీలో ఫిర్యాదులు కూడా చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగి బదిలీ జరిగి 45రోజులుగా జాయిన్ కాకుండా ఉన్నట్టయితే ప్రభుత్వ జీవో నెంబరు 11/ఎస్‌ఈఆర్‌పీ/హెచ్‌ఆర్/2017 తేదీ 2017 ఫిబ్రదరి 9లో భాగంగా క్రమశిక్షణ చర్యలు తీసుకోవలసి వుంది. కాని నిబంధనలు బేఖాతరు చేస్తూ గొలుగొండ కు బదిలీ చేస్తూ 2022 సెప్టెంబరు 20న ఉత్తర్వులు ఇచ్చారని ప్రలోభాలకు తలొగ్గి జీవోకి తూట్లు పొడిచారని రమణ తెలిపారు. అలాగే పోలవరం గ్రామ సంఘంలో నిధులు దుర్వినియోగంలో సీసీని సస్పెండ్ చేసి చేతులు దులిపేసుకున్నారని విధులు పట్ల నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోకపోవడంలోపలు అనుమానాలకు తావిస్తోందన్నారు.

## అవెన్యూ ప్లాంటేషన్‌లో దుర్వినియోగం నిధులు సంగతేమిటి?

చోడవరం, అక్టోబరు 10, ప్రభాతవార్త

ఇదే కాకుండా జిల్లాలో అవెన్యూ ప్లాంటేషన్‌లో దుర్వినియోగం జరిగిన నిధులు సుమారు 2కోట్లు రికవరీ చేయాలని ఆదేశాలు వున్నాయన్నారు. కానీ రికవరీ చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ సిబ్బందికి వత్తాసు పలుకుతూ రికవరీ పై శ్రద్ధ చూపడం లేదన్నారు. ఉమ్మడి విశాఖ డీఆర్‌డీఏలో జరిగిన పలు అక్రమాలపై ఆధారాలతో సెర్ప్ సీఈవోకు అందిన ఫిర్యాదుపై పీడీని విచారణ అధికారిగా నియమిస్తూ నివేదిక అందించాలని సీఈవో ఆదేశించారు. కానీ పీడీ విచారణ జరపకుండా ఆరోపణలు వున్న వాకిచే నివేదికలు తెప్పించుకుని విచారణ పక్కదాని పట్టించి నివేదిక సీఈవో కార్యాలయానికి అందజేశారన్నారు. అనకాపల్లి డీఆర్‌డీఏలో పాదర్శకత జవాబుదారితనం లోపించందన్నారు. అవినీతి మయంగా మారిందని మండిపడ్డారు. వీటన్నిటిపై లోకాయుక్తకు ఫిర్యాదు చేయడంతోపాటు కమిషనర్ పీఆర్, ప్రిన్సిపల్ సెక్రటరీ సెర్ప్ సీఈవో తదితరులకు ఫిర్యాదు చేయడం జరిగిందని సమాచార హక్కు పరిరక్షణ వేదిక జిల్లా అధ్యక్షుడు ముప్పిన వెంకటరమణ తెలిపారు.

## శ్రీగౌరీ సేవా సంఘం నూతన కమిటీ

గాజువాక, అక్టోబర్10, ప్రభాతవార్త

శ్రీ గౌరీ సేవా సంఘం హైస్కూల్ రోడ్డు గాజువాక నూతన కమిటీ ఎన్నికలు సమన్వయకమిటీ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికల్లో గౌరవాధ్యక్షులుగా కొణతాల కృష్ణ, అ ధ్యక్షులుగా బొడ్డేడ అచ్చియ్యనాయుడు, ప్రధాన కార్యదర్శిగా పెంటకోట వెంకటఅప్పలనాయుడు, కోశా ధికారిగా కెవీవీ పాగూశ్వరరావు, ఆడిటర్‌గా ఆడారి విశ్వేశ్వరరావు, ఉపాధ్యక్షులుగ ఆమళ్ళ రాము, పెం టకోట ఉమామహేశ్వరరావు, భీశెట్టి రామకృష్ణ, మళ్ళ ఆదినారాయణ, ఉప కార్యదర్శులుగా పీలా సుబ్ర మణ్యం, అయితంశెట్టి రమా, బంగారు నాయుడు, రాపేటి శ్రీను, మారిశెట్టి గాంధీ, రావేటి శ్రీని వాస రావులను ఎన్నుకోవడం జరిగింది. వీరికి గౌరీ సేవా సంఘం సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఇరు రాష్ట్రాల ఇంటక్ ఉపాధ్యక్షులుగా నీరుకొండ రామచంద్రరావు నియామకం



గాజువాక, అక్టోబర్10, ప్రభాతవార్త

ఉభయ తెలుగు రాష్ట్రాల ఐఎన్‌టీయూసీ యూనియన్ ఉపాధ్యక్షులుగా విశాఖ ఉక్కు కర్మాగారం ఉద్యోగా డాక్టర్ నీరుకొండ రామచంద్రరావుని నియమించారు. ఈ మేరకు అఖిలభారత ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు జీ.సంజీవరెడ్డి ఉత్తర్వులు అందజేశారు. గత నెలలో హైదరాబాద్‌లో జరిగిన ఇంటక్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. తెలుగు రాష్ట్రాల ఇంటక్ ఉపాధ్యక్షులుగా నియమించడానికి నీరుకొండ రామచంద్రరావు సంతోషాన్ని వ్యక్తం చేశారు. తనపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యత గల పదవి ఇచ్చిన ఇంటక్ జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డిని ధన్యవాదాలు తెలియజేశారు. ప్రస్తుతం నీరుకొండ రామచంద్రరావు స్టీల్ ఇంటక్ అధ్యక్షులుగా, విశాఖ జిల్లా ఇంటక్ ప్రధానకార్యదర్శిగా కొనసాగుతున్నారు.

## ఇల్లు కూలిన బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే గణబాబు

గాజువాక, అక్టోబర్10, ప్రభాతవార్త



గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు 61వ వార్డు బజార్‌నగరాల వీధిలో ఇల్లు కూలిన బాధితులను విశాఖ పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం నుండి రావల్సిన సాయాన్ని అందిస్తామని అలాగే తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు మజ్జి సోమేష్, కాకి పోలిరెడ్డి, చింతలపూడి సత్యనారాయన తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విజయదుర్గ దేవీ శరన్నవరాత్రి సంబరాలు



గాజువాక, అక్టోబర్ 10, ప్రభాతవార్త

శ్రీశ్రీశ్రీ విజయదుర్గ దేవీ శరన్నవరాత్రి పండుగ సందర్భంగా పారిశ్రామిక ప్రాంతం 60వ వార్డు జోహార్‌నగర్‌లో టూ టెంపుల్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో సోమవారం సుమారు 5వేల మందికి అన్నసమారాధన ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు పీవీ సురేష్ పాల్గొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులు మాజీ కార్పొరేటర్ వైసీపీ సిటీ ప్రెసిడెంట్ కలిదిండి బద్రీనాథ్, మాజీ కార్పొరేటర్ సీరం ఉమామహేశ్వరరావు, జనసేన నాయకురాలు అంగప్రశాంతి హాజరయ్యారు. ముఖ్య అతిధిగా సురేష్ మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతంలో ఇంత ఘనంగా అమ్మవారి నవరాత్రులు నిర్వహించినందుకు కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు.

## రాజీనామాల రాజకీయాలు విశాఖ ప్రజలు నమ్మరు

**విశాఖ రాజధానిపై ఉన్న ప్రేమ విశాఖ ప్రజల మనోభావాల పై లేదు**

**32మంది ప్రాణత్యాగ ఫలితం విశాఖ ఉక్కు పై ఒక్కరు అయినా రాజీనామా చేశారా**

**గంగవరం పోర్టు అమ్మేస్తే కనీసం అడిగారా**

గాజువాక, అక్టోబర్10, ప్రభాతవార్త



రుషికొండ మాయం చేసి, దసపల్లా భూములు పైన మౌనంగా ఉన్న వైసీపీ నాయ కులకి ఇప్పుడు విశాఖ పట్టణం గుర్తుకు వచ్చిందా, అధికార పార్టీ ఎమ్మెల్యేలా రాజీనామా డ్రామాలు ప్రజలు నమ్మే పరిస్థి తిలో లేరని ఇది భూటకపు రాజీనామాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాడు విశాఖ ఉక్కు కోసం ఎమ్మెల్యేలు, మంత్రులు రాజీనామా చేసారని, 32మంది ప్రాణత్యాగాలుతో ఏర్పడిన ఉక్కు కోసం ఎందుకు రాజీనామా చేయలేకపోయారని ప్రశ్నించారు. గంగవరం పోర్టు ప్రయివేట్ వాళ్లకి పువ్వుల్లో పెట్టి ఇచ్చిన ఘనత వైసీపీ ప్రభుత్వంది అని రుషికొండ మాయం చేసిన ఘనత కూడా వారిదే అని సుందరమైన విశాఖని శ్మశానంగా మారుస్తున్న మాటలురాని ఉత్తరాంధ్ర నాయకులకి నేడు మాటలు రావడం కొత్తగా రాజీనామాలు చెయ్యడం వెనుక రాజకీయ కోణం ఉందని ఉత్తరాంధ్ర ప్రజలు ఇటువంటి రాజకీయాలు నమ్మేస్థితిలో లేరని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మొల్లి ముత్యాలనాయుడు, రౌతు శ్రీనివాస్, వార్డు అధ్యక్షులు బి.రాజన్‌రాజు, డీవీ అప్పారావు, వర్రె రాంబాబు, ద్రోణాద్రి అప్పలనాయుడు, డీవీ సూరిబాబు, దానయ్య, జోసఫ్, నూకరాజు, కె.శ్రీను, భాగ్యలక్ష్మి, సన్యాసిరావు, జాన్ రమేష్, బొట్ట ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ గర్జన ర్యాలీని విజయవంతం చేయండి: పుర్రె సురేష్‌యాదవ్



గాజువాక, అక్టోబర్10, ప్రభాతవార్త.

మూడు రాజధానులకు మద్దతుగా విశాఖ పశ్చిమనియోజకవర్గ సమన్వయ కర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఆదేశాల మేరకు ఈనెల 15వ తేదీన 3రాజ ధానుల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టనున్న విశాఖ గర్జన ర్యాలీని విజయవంతం చేయాలని 59వ వార్డు వైసీపీ అధ్యక్షులు పుర్రె సురేష్‌యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం ఇందుకు సంభందించిన సమావేశం నిర్వహించారు. సీనియర్ నాయకులు సూచనలను తీసుకున్నారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం నూతన కమిటీ

గాజువాక, అక్టోబర్ 10, ప్రభాతవార్త



షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం, ప్రకాశ్‌నగర్, మల్కాపురం లో నూతన పాలకవర్గం కమిటీ సోమవారం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రెసిడెంట్ తంబారపు సొలే, ప్రధాన కార్యదర్శి గుడాల ఈశ్వరరావు, క్యాషియర్ నందికొళ్ల శ్రీధర్‌లను ఎన్నుకోవడం జరిగింది. మొత్తం 18మందితో కార్యవర్గంలో పెట్టడం జరిగింది అని కమిటీ సభ్యులు తెలిపారు.

## నేటమట్టమైన పిరిబంధ పాఠశాల భవనాన్ని పరిశీలించిన సివేరి అబ్రహం



అరకులోయ, అక్టోబర్ 10, ప్రభాతవార్త:

మండలంలోని సుంకరమెట్ట పంచాయతీ పరిదిలోని పిరిబంధ గ్రామంలో అకాల వర్షాలకు నేటమట్టమైన పాఠశాల భవనాన్ని సోమవారం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ మాజీ సభ్యుడు, అరకు నియోజకవర్గం యువనేత సివేరి అబ్రహం గ్రామస్థులు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిధిలావస్థకు చేరిన భవనం ఆదివారం నాడు కూలిపోవడంతో పెను ప్రమాదం తప్పిందని చెప్పారు. పిరిబంద గ్రామంలో నూతన పాఠశాల భవనాన్ని మంజూరు చేయాలని గతంలో పలు మార్లు అదికారులకు, పాలకులకు విన్నవించుకున్నప్పటికీ పట్టించుకోలేదని గ్రామస్థులు తెలిపినట్లు ఆయన చెప్పారు. ఇప్పటికైనా ఉన్నతాదికారులు స్పందించాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి స్వయంగా తీసుకువెళ్తానన్నారు. కాగా ఏజెన్సీలో ఇటువంటి శిధిలావస్థకు చేరిన భవనాలు కొన్ని ఉన్నాయని, వాటిని అధికారులు గుర్తించి, వాటి స్థానంలో నూతన భవనాలను మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ గెమ్మెలి చినబాబు, సచివాలయం సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కార్యదర్శి తీరుపై డిజిపిఓకు సర్పంచ్ ఫిర్యాదు

పరవాడ, అక్టోబర్10, ప్రభాతవార్త



తన పట్ల పాలకవర్గం పట్ల పంచాయితీ కార్యదర్శి అనుచితంగా ప్రవర్తిస్తున్నారని అతనిపై చర్యలు తీసుకోవాలంటు వాడచీపురు పల్లి సర్పంచ్ శివలంక లక్ష్మి అనకాపల్లి జిల్లా గ్రామ పంచాయితీ అధికారిణి(డిజిపిఓ)కు ఫిర్యాదు చేసారు. ఈమేరకు సోమవారం సర్పంచ్ శివలంక లక్ష్మి ఒక పత్రికా ప్రకటన జారీ చేసారు. తమ గ్రామ పంచాయితీకి చెందిన గ్రంధాలయం, వ్యాయామశాలను తెరవకుండా అడ్డుపడుతున్నారని అన్నారు. ఇటీవలే సింహాద్రి సియస్‌ఆర్ నిధులుతో నిర్మించిన గ్రంధాలయం, వ్యాయామశాలను ప్రారంభించిన తదుపరి వాటిని తమ కార్యదర్శి మూసివేసారని వాటి తాళాలు తీసి ప్రజలకు ఉపయోగించుకునే విధంగా చేయమని సర్పంచ్‌గా ఆదేశించినప్పటికిని భవనం యొక్క తాళాలు తీయడంలేదని అన్నారు. ప్రజలకు అవసరమైన సౌకర్యాలు ఎన్టీపిసి కల్పిస్తె తమ కార్యదర్శి వాటిని ప్రజలకు అందకుండా చేయడం ఎంతవరకు భావ్యమని వీటిపై తగిన విచారణ చేసి గ్రంధాలయం, వ్యాయామశాలను తిరిగి తెరిపించి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో గ్రంధాలయం, వ్యాయామశాల విషయంలో మండల స్థాయి అధికారులకు కూడా ఫిర్యాదు చేసిన వారు పట్టించుకోలేదని వీటిపై న్యాయం జరగకపోతే జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకువెళతానని అన్నారు.

## వైద్య విధానపరిషత్‌లో వైద్యసేవలు, నూతన నిర్మాణ పనులను పరిశీలించి డిప్యూటీ సీఎం



అనకాపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త

వైద్య సేవలు, నూతన నిర్మాణ పనులను కె.కోటపాడు, వైద్య విధానపరిషత్‌లో నిర్మాణ పనులను డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పరిశీలించారు. 5.60 కోట్ల రూపాయలతో అధునాతనంగా నిర్మిస్తున్న అదనపు పడక గదుల నిర్మాణ పనులు పరిశీలన జరిగింది. బాలింతలకు ఏర్పాటు చేసిన వైద్య సదుపాయాలపై ఆరా తీశారు. ఆసుపత్రి చికిత్స పొందుతున్న పలువురిని పరామర్శించి వారి బాగోగులపై వైద్యాధికారుల సంమక్షంలో ఆరా తీశారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఆసుపత్రిలో అపరిశుభ్ర పరిసరాలు ఉండకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎమర్జెన్సీ, రక్త పరీక్ష, ఎక్స్-రే గదుల పరిశీలన వంటివి శాఖలను పరిశీలించారు.



## సలహా కమిటీ బోర్డు చైర్మన్‌గా ఉక్కు సీఎండీ అతుల్ భట్



విశాఖపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త

ఇండియన్ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ డవలప్‌మెంట్ వైజాగ్ చాప్టర్‌లో సలహా కమిటీ చైర్మన్‌గా విశాఖ ఉక్కు సీఎండీ అతుల్ భట్‌ను నియమితులయ్యారు. ఆర్ఐఎన్ఎల్‌తో ఐఎస్‌టిడీ అనుబంధంగా చాలాకాలంగా ఉంది. విశాఖ ఉక్కు ఎల్లప్పుడూ ఐఎస్‌టిడికి అనేక విధాలుగా మద్ధతునిస్తూ వస్తోంది. సోమవారం జరిగిన కార్యక్రమంలో ఐఎస్‌టిడి విశాఖ చాప్టర్ చైర్మన్ డాక్టర్ హేమయడవల్లి, గౌరవ కోశాధికారి సరస్వతీరావు, జాతీయ కౌన్సిల్ సభ్యుడు జీ.సంజీవరావు ఇతర అధికార్లతో పాటు సీఎండీ అతుల్‌భట్‌ను కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాబోయే రెండేళ్ల కార్యాచరణ ప్రణాళికపై చర్చించారు. రాబోయే రోజుల్లో ఐఎస్‌టీడీ, ఆర్ఐఎన్ఎల్ ద్వారా అనేక శిక్షణా కార్యక్రమాలు, హెచ్ఆర్ సంబంధిత ఈవెంట్‌లు, కార్యకలాపాలు నిర్వహించనున్నారు. దేశంలో 50కిపైగా అధ్యాయాలు, 9000 మందికి పైగా వ్యక్తిగత సభ్యులు, 325 సంస్థాగత సభ్యులతో, ఇదీ ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ట్రైనింగ్ అండ్ డవలప్‌మెంట్ ఆర్గనైజేషన్స్, జెనీవాకు అనుబంధంగా ఉంది. ఐఎస్‌టిడి విశాఖ చాప్టర్ హెచ్ఆర్ వృత్తి నుంచి 500 మంది సభ్యులతో దేశంలోని అతిపెద్ద చాప్టర్‌లలో ఒకటి.

## జివిఎంసి కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్‌ను సందర్శించిన సీపీ శ్రీకాంత్

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)




జివిఎంసి కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్‌ను సందర్శించిన నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ సోమవారం సందర్శించారు. ముందుగా జివిఎంసి కమిషనర్ పి.రాజాబాబును కలిసి అనంతరం మానిటరింగ్ చేయు విధానాన్ని పరిశీలించారు. నగర పోలీస్ కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్‌కు జివిఎంసి నిర్వహిస్తున్న కమాండ్ అండ్ కంట్రోల్ రూమ్‌కు గల తేడాలను గమనించి, ట్రాఫిక్ సిగ్నల్ సింక్రనైజేషన్‌ను గురించి చర్చించారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా సిబ్బంది తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు.




## మూడు రాజధానులపై బహిరంగ సభ పోస్టర్

### ఇప్పటికే చంద్రబాబు, తులసిరెడ్డి, జీవీఎల్ చేతుల మీదుగా ఆవిష్కరణ - 22న విశాఖలో మూడు రాజధానులపై బహిరంగ సభ - రామకృష్ణ బీచ్‌లో బహిరంగ సభ నిర్వహణ - తెలుగు శక్తి అధ్యక్షుడు బివి రామ్

అల్లిపురం, అక్టోబర్ 10, ప్రభాతవార్త



మూడు రాజధానుల అంశంపై తెలుగు ప్రజల అభిప్రాయం తెలుసుకునేందుకు ఈనెల 22న బీచ్ రోడ్డులో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని తెలుగుశక్తి అధ్యక్షుడు బివి రామ్ అన్నారు. ఇదే విషయమై ఆయన జిల్లా కలెక్టర్ మల్లికార్జునకు సోమవారం ఉదయం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్‌తో మాట్లాడుతూ వాస్తవానికి ఈనెల కొటో తేదీన సభ ఏర్పాటు చేద్దామని గతంలో వినతిపత్రం సమర్పించామన్నారు. అక్టోబర్ ఒకటో తేదీ ఉదయం 7 గంటలకు పోలీసులు ఈ సభకు అనుమతి ఇచ్చారన్నారు ఇంత తక్కువ సమయంలో బహిరంగ సభ ఏర్పాటు చేయలేని పరిస్థితులలో 22వ తేదీన సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సభకు పర్మిషన్ ఇప్పించవలసిందిగా నాలుగో తేదీన కలెక్టర్‌ను రామ్ కోరడం జరిగింది. నేటివరకూ ఎటువంటి పర్మిషన్‌లు ఇవ్వలేదని రామ్ నేటి ఉదయం కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సభకు అనుమతి ఇస్తే ఆ విషయాన్ని రాష్ట్రంలోని వివిధ జిల్లాల ప్రజలకు తెలియజేస్తామన్నారు. తద్వారా పెద్ద సంఖ్యలో ప్రజలు సభకు హాజరు అయ్యేందుకు అవకాశం ఉంటుందన్నారు. విశాఖ రాష్ట్రంలోని వివిధ జిల్లాల ప్రజలకు తెలియజేస్తామన్నారు. తద్వారా పెద్ద సంఖ్యలో ప్రజలు సభకు హాజరు అయ్యేందుకు అవకాశం ఉంటుందన్నారు. విశాఖ రామకృష్ణ బీచ్‌లో నిర్వహించే బహిరంగ సభకు ముఖ్యమంత్రి కూడా హాజరవుతారని అన్ని రాజకీయ పార్టీలు ముఖ్యనేతలు హాజరవుతారని సుమారు 50వేల మందికి పైగా ప్రజలు పాల్గొంటారన్నారు. నేపథ్యంలో అనుమతి ఇచ్చే విషయంలో పోలీసులు సత్వరమే స్పందించే విధంగా కలెక్టర్ చొరవ తీసుకోవాలని కోరారు.

## మానసిక శారీరక ఆరోగ్యం పట్ల పోలీసులు మరింత శ్రద్ధ వహించాలి

### - ఎస్పీ ఎంఎస్ గౌతమిశాలి



అనకాపల్లి, ప్రభాతవార్త

మానసిక ఆరోగ్యం పట్ల సరైన అవగాహన కల్పించే లక్ష్యంతో డబ్ల్యూ హెచ్‌ఓ ఏటా అక్టోబర్ 10వ తేదీన ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. అందరికీ మానసిక ఆరోగ్యం ప్రపంచ ప్రాధాన్యం అనే అంశాన్ని ఈ ఏటి నినాదంగా ప్రకటించింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు విధులు తీవ్ర ఒత్తిడితో కూడుకున్నవని, అనారోగ్యం వస్తే ప్రతి ఒక్కరూ డాక్టర్ వద్దకు వెళ్ళి చికిత్స చేయించుకుంటారన్నారు. అదే ఒత్తిడికి గురైన వారు మానసికంగా కృంగిపోతారని దీనిని అధిగమించేందుకు పోలీసు సిబ్బందికి ఇలాంటి అవగాహన కార్యక్రమాల ద్వారా ఒత్తిడిని అధిగమించి, మానసిక శారీరక ఆరోగ్యం పట్ల పోలీసులు మరింత శ్రద్ధ వహించాలని ఆకాంక్షించారు. మానసిక వైద్యులను తమ విలువైన సమయాన్ని వెచ్చించి సూచనలు, సలహాలు తెలియజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఒత్తిడి అంటే ఏమిటి దానివలన జరిగే పరిణామాలు, నష్టాలు మానసిక ఆరోగ్యం గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర విషయాలపై సిబ్బంది మానసిక వైద్యులు విశాఖపట్నం మెంటల్ కేర్ హాస్పిటల్ డాక్టర్ కె బి రవికుమార్, విశాఖపట్నం జీవీఎంసీ డాక్టర్ కె గౌతమ్ పోలీస్ సిబ్బందికి ముఖ్యంగా పౌష్టికాహారం, నిద్ర, శారీరక శ్రమ, యోగ, పాజిటివ్ థింకింగ్, మానసిక బలం పెంపొందించడం మరియు నియమబద్ధమైన జీవనశైలి ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఒత్తిడి నుంచి బయటపడవచ్చునని తమ విలువైన సూచనలు సలహాలు ఇచ్చారు. మానసిక అనారోగ్యం పట్ల ఏ సమస్య ఉన్న మమ్మల్నీ నేరుగా కలవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయభాస్కర్, అదనపుఎస్పీ (క్రైమ్స్) బి లక్ష్మీనారాయణ ఇతర జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది, మహిళా పోలీసులు ప్రత్యక్ష దృశ్య శ్రావణం ద్వారా పాల్గొన్నారు.

## విశాఖ సిటీ పోలీస్ స్పందనకు 54 ఫిర్యాదులు

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)



విశాఖ నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ఆదేశాల మేరకు ప్రతివారం జరిగే స్పందన కార్యక్రమాన్ని అడ్మిన్ ఏడీసీపీ ఎమ్మార్కే రాజు సోమవారం విశాఖ సిటీ పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. అన్నీ పోలీస్ స్టేషన్లలో జరిగిన స్పందన కార్యక్రమాలను సీపీ సిహెచ్.శ్రీకాంత్ వీడియో కార్ఫరెన్స్ ద్వారా పర్యవేక్షించారు. అందులో భాగంగా సిటీ పోలీస్ సమావేశ మందిరంలో జరిగిన స్పందనలో అడ్మిన్ ఏడీసీపీ ఎమ్మార్కే రాజు స్వయంగా స్పందన పిటిషనర్లతో మాట్లాడి ఫిర్యాదులను పరిశీలించారు. తక్షణమే వీడియో కార్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని సీపీ అధికారులను ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో ప్రజలు కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి. సివిల్ కేసుల విషయంకు సంబంధించిన 54 ఫిర్యాదులను అందజేశారు.



## సమన్వయంతో పనిచేయాలి

### జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు



విశాఖపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త

ప్రతి అధికారి దిగువ సిబ్బందిని సమన్వయం చేసుకొని పనిచేయాలని జీవీఎంసీ కమిషనర్ పి.రాజాబాబు ఆదేశించారు. సోమవారం ఆయన జీవీఎంసీ ఉన్నతాధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ రాజాబాబు మాట్లాడుతూ, స్పందనలో వచ్చే ఫిర్యాదులను తక్షణం పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పర్యటనలకు వెళ్లినప్పుడు దిగువ స్థాయి సిబ్బందికి, వార్డు కార్యదర్శులకు ఆ వార్డుల్లోని సమస్యలపై అవగాహన లేదని, ఏ విషయం అడిగినా సరైనా సమాధానం చెప్పడం లేదని, ఆయా శాఖలకు సంబంధించిన సిబ్బంది ఆయా పనులపై పూర్తి అవగాహన కలిగి వుండే విధంగా తర్ఫీదు ఇవ్వాల్సిన బాధ్యతపై అధికార్లదే బాధ్యత అని, ముఖ్యంగా వాలంటీర్లకు తడి-పొడి చెత్తపై అవగాహన లేదన్నారు. యూజర్ ఛార్జీలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఆర్పీలు, వాలంటీర్లపై వుందన్నారు. అనంతరం రెవెన్యూ వసూళ్ళపై ఆయా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీసీపీ సురేష్, అదనపు కమిషనర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గృహ లబ్ధిదారులకు ఇసుక ఉచితం

### జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్

పాడేరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త

అల్లూరి జిల్లాలో గృహ లబ్ధిదారులు అందరూ ఇసుకను ఉచితంగా తీసుకోవచ్చని అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ స్పష్టం చేసారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహనిర్మాణాలలో భాగంగా జిల్లాలో 14,613 గృహాలు మంజూరు చేయడం జరిగిందని గృహనిర్మాణ శాఖ పర్యవేక్షణలో లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకునేందుకు వారికి దగ్గరలో ఉన్న వాగు, వంత, సెలయేరు, గెడ్డ, పెద్దకాలువా లాంటి మూడవ స్థాయి నీటి ప్రవాహాల నుండి ఇసుకను ఉచితంగా తీసుకోవచ్చని కలెక్టర్ సుమిత్ కుమార్ వివరించారు. ఇసుక రవాణాకు ట్రాక్టర్ ట్రాలీ. తోపుడు బండి, ఎడ్లబండి వినియోగించవచ్చని అయితే ఇసుక రవాణా సమయంలో గృహ మంజూరు పత్రం తప్పనిసరిగా వెంటుంచుకోవాలని కలెక్టర్ స్పష్టం చేసారు. లబ్ధిదారులు ఇసుక రవాణాకు స్థానిక రెవెన్యూ, పోలీస్, పంచాయితీగ్రామ సచివాలయం, మైనింగ్ శాఖల అధికారులు సిబ్బంది ఎటువంటి అభ్యంతరాలు విడించరాదని ఆదేశిస్తూ సంబందిత అధికారులకు జిల్లా కలెక్టర్ సర్క్యులర్ ద్వారా ఆదేశాలు జారీ చేసినట్టు పేర్కొన్నారు.

## గాజువాక సిఎల్సి మినిస్ట్రీస్ అధినేత బిషప్ సుధీర్ కుమార్‌కు ఘన సత్కారం



అల్లిపురం, అక్టోబర్ 10, ప్రభాతవార్త

గాజువాక శ్రీనగర్‌లోని క్రిస్టియన్ లైఫ్ సెంటర్ చర్చ్ వార్షికోత్సవ సభ జరిగింది. ఈ సందర్భంగా సిఎల్సి మినిస్ట్రీస్ అధినేత బిషప్ సుధీర్‌కుమార్ మహంతి దేవుని సేవలో 45 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా సుధీర్‌కుమార్‌ని ఘనంగా సత్కరించారు. ఈ ఆధ్యాత్మిక సమావేశానికి ముఖ్యఅతిధిగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా.జాన్‌వెస్లీ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముందుగా సభ్యులందరూ ఘనంగా సన్మానించి దైవ ఆశీర్వాదములు దేవుడు ఆయనపై ఉంచాలని ప్రార్ధించడం జరిగింది. జాన్ వెస్లీ మాట్లాడుతూ సిఎల్సి మినిస్ట్రీస్ స్థాపించి నేటికి 45 సంవత్సరాలు పూర్తియిన సందర్భంగా దేవునికి కృతజ్ఞతలు తెలిపారు. సుధీర్ సిఎల్సి చర్చి అభివృద్ధికి ఎంతగానో శ్రమించారని ఎన్నో సమాజిక కార్యక్రమాలు ఈసిఎల్సి చర్చి ద్వారా చేయడం మనందరికీ గర్వకారణమని ముఖ్యంగా ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు లెప్రసీ వ్యాధిగ్రస్తులకు ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు. వితంతువులైన మహిళలకు వేల సంఖ్యలో కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. మంచినీటి సదుపాయంలేని గ్రామాలలో ఎన్నో బోర్లు వేయించడం మురికివాడల్లో మెగా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడం లాంటి ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేయడం ఆశ్చర్యకరమని మనందరికీ గర్వకారణమని చెప్పారు. దాబోయే సార్వత్రిక ఎన్నికలలో మరల ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని బలపరిచి గెలిపించవలసిన బాధ్యత క్రైస్తవులైన అందరి మీద ఉన్నది చెప్పాడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రసంగీకులు రెవరెండ్ క్రిస్టి తమ సందేశం వినిపించడం జరిగింది. ఈ సమావేశంలో మెర్సీ మహంతి, ఆల్ ఫ్రెండ్ మహంతి పెద్ద సంఖ్యలో క్రైస్తవ కుటుంబాలు, క్రైస్తవ మత పెద్దలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి : జిల్లా ఎస్పీ

అనకాపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా ఎస్పీ స్పందనకు 28 ఫిర్యాదులు అందాయి, జిల్లా పోలీసు కార్యాలయంలో అక్టోబర్ 10న జిల్లా ఎస్పీ ఎంఎస్ గౌతమి శాలి స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి చట్టపరిధిలో చర్యలు చేపట్టాలని ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు.

## డాక్టర్స్ టి 20 జెర్సీలు, విన్నర్ ట్రోఫీ ఆవిష్కరణ

అల్లిపురం, అక్టోబర్ 10, ప్రభాతవార్త



విశాఖ వేదికగా నవంబర్ నెలలో జరుగనున్న డాక్టర్స్ టి 20 ప్రీమియర్ క్రికెట్ లీగ్ జెర్సీలు విన్నర్ ట్రోఫీ ఆవిష్కరణ అత్యంత ఘనంగా జరిగింది. నగరంలోని బెస్ట్ వెస్టన్ హోటల్ లో సోమవారం జరిగిన కార్యక్రమంలో భాగంగా ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ రాష్ట్ర అధ్యక్షుడు పైడా కృష్ణప్రసాద్ చేతుల మీదుగా ఈ ఆవిష్కరణ జరిగింది. రెండు తెలుగు రాష్ట్రల నుంచి ఎనిమిది జట్లు ఈ టోర్నీలో పాల్గొంటున్నాయని సుమారు 200 మంది ఆయా విభాగాల వైద్యులు టోర్నీలో పాల్గొంటున్నట్లు టోర్నీ నిర్వహణకుడు డ్రీమ్స్ ఎంటర్టైన్మెంట్స్ మేనేజింగ్ డైరెక్టర్ అనిల్‌కుమార్ పెండేలా తెలిపారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా ఐపీఎల్ తరహాలో నిర్వహించనున్న ఈ క్రికెట్ పోటీలు వారం రోజులపాటు గీతం కళాశాల రైల్వే గ్రౌండ్ లో నిర్వహిస్తున్నాట్లు చెప్పారు. ఈ కార్యరకమంలో ప్రముఖ ఆర్థోవైద్య నిపుణులు డా.టిడిఆర రెడ్డి, శ్రావణ్ షిప్పింగ్ కంపెనీ అధినేత సాంబశివరావు, నేరేడుకో సంస్థ రాష్ట్ర అధ్యక్షులు నగేష్, హాలిడే వరల్డ్ ఎండి కె విజయమోహన్, పల్స్ ఫార్మా సేల్స్ హెడ్ చంద్రారెడ్డి, డబుల్ హార్స్ మినప గుళ్ళు సంస్థ ప్రతినిధి జగదీష్ తదితరులు పాల్గొని ఎనిమిది జట్టుకు చెందిన జెర్సీలను ఆయా జట్ల లోగోలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాలకు చెందిన సుమారు 150మంది ఆయా విభాగాలలో నిష్ణాతులైన వైద్యులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం పగడ్బందీగా నిర్వహించండి

### జిల్లా కలెక్టర్ రవిపట్టంశెట్టి



అనకాపల్లి, అక్టోబర్ 10, ప్రభాతవార్త

సమాచార హక్కు చట్టం 17(ఎ) వార్షికోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ రవిపట్టంశెట్టి జిల్లా అధికారులకు ఆర్టీఐ మీద అవగాహన కల్పించడం జరిగింది. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని స్పందన హాలు నందు వీడియో కాన్ఫరెన్స్ మావేశ మందిరంలో సమాచార హక్కు చట్టం అమలు తీరుపై జిల్లా కలెక్టర్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరమణ, జిల్లా అధికారులు అందరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సమాచార హక్కు చట్టం పక్కాగా అమలుచేయాలని దరఖాస్తుదారులు కోరిన సమాచారాన్ని ఆర్టీఐ నిబంధనల మేరకు నిర్దిష్ట గడువులోగా అందించాలని సూచించారు. ప్రభుత్వ శాఖల్లో పారదర్శకత జవాబుదారీతనం పెంపొందించేందుకు ప్రభుత్వ కార్యకలాపాల సమాచారాన్ని ఎటువంటి గోప్యత లేకుండా ప్రజలకు అందించాలనే లక్ష్యంతో సమాచార హక్కు చట్టం ఏర్పడిందన్నారు. రపజాధనంతో చేపడుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి వివరాలను తెలుసుకునే హక్కు ప్రజలకు ఉందని, ఈ విషయాలపై అడిగే సమాచారాన్ని జాప్యం లేకుడా అందించాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సెక్షన్ 4(1బి)లో పొందుపరిచిన 17 అంశాలను తూచా తప్పకుండా అమలు చేయాలన్నారు. ముఖ్యంగా కార్యాలయాల ముందు పౌర సమాచార అధికారి పేరు, అప్పిలేట్ అధికారి పేరు. ఫోన్ నెంబర్లు, అందిస్తున్న సేవలకు సంబంధించిన పూర్తి స్థాయి సమాచారాన్ని తెలుపుతూ సమాచార హక్కు చట్టం బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రతినెలా మూడో శుక్రవారం సమాచార హక్కు చట్టం దరఖాస్తులపై ప్రభుత్వ కార్యాలయాల్లో సమీక్షా సమావేశం నిర్వహించి సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఆర్టీఐ చట్టాని సరైన మార్గంలోని వినియోగించుకుంటే సమాజానికి ఎంతో మేలు చేకూరుతుందన్నారు. తరువాత జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరమణ జిల్లాలో సమాచార హక్కు చట్టం అమలు తీరును జిల్లా అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 30న ప్రతిభకు ప్రోత్సాహం

### 32 మందికి మీడియా అవార్డులు ప్రధానం - 150 మంది పిల్లలకు ఉపకార వేతనాల పంపిణీ - అత్యధికంగా వైద్యానికే ప్రాధాన్యత



అల్లిపురం, అక్టోబర్ 10, ప్రభాతవార్త

వైజాగ్ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా అక్టోబర్ 30న ప్రతిభకు ప్రోత్సాహం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మీడియా అవార్డుల కమిటీ చైర్మన్ ఆర్ నాగరాజు పట్నాయక్‌లు తెలిపారు సోమవారం డాబాగార్డెన్స్ విజేఎఫ్ పెస్ క్లబ్ కార్యాలయంలో గంట్ల శ్రీనుబాబు అధ్యక్షతన కార్యవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సభ్యులంతా సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం కార్యదర్శి దాడి రవికుమార్‌తో కలిసి వీరు పాత్రికేయులతో మాట్లాడుతూ సభ్యుల సంక్షేమానికి సంబంధించి అనేక నిర్ణయాలు తీసుకోడం జరిగిందన్నారు. తమ పాలకవర్గం హయంలో జర్నలిస్టుల కుటుంబ సభ్యులు వైద్య ఖర్చులు, మృతుల ఖర్చుల కోసం సుమారు రూ. 23లక్షలు వెచ్చించడం జరిగిందన్నారు. దీపావళి నిర్వహణతో పాటు 30న ఏయూ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో ప్రతిభావంతులైన జర్నలిస్టులకు అతిధుల చేతుల మీదుగా మీడియా అవార్డులు అందజేస్తామన్నారు. కపిలగోపాలరావు, మసూనా మాస్టార్ అవార్డులతో పాటు వేర్వేరు కేటగిరిల్లో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఫోటో వీడియో, వెబ్ జర్నలిస్టులకు 32 మందికి నగదు ప్రశంసపత్రాలు అవార్డులు అందజేస్తామన్నారు. జర్నలిస్టుల పిల్లలకు సుమారు 150మందికి ఉపకార వేతనాలు అందజేస్తామన్నారు. ఇప్పటికే తుది జాబితాను సిద్ధం చేశామన్నారు. ఈ కమిటీకి అధ్యక్షుడిగా గంట్ల శ్రీనుబాబు వ్యవహరిస్తున్నారన్నారు. నార్ల భవన్ మరమ్మత్తులు తర్వలో చేపట్టేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇక వ్యాజ్యాల్లో అనుకూలంగా తీర్పులు రావడంతో ఇప్పటికే తీసుకున్న నిర్ణయం మేరకు వచ్చే ఏడాది ఏప్రిల్‌లో ఎన్నికలు నిర్వహించడానికి కార్యవర్గం తీర్మానించడం జరిగిందన్నారు. ఇదే విషయాన్ని జిల్లా కలెక్టర్ మల్లికార్జునకు తెలియజేసి సుజావుగా ఎన్నికల నిర్వహణకు తగిన సహయం అందించాలని కోరడం జరిగిందన్నారు. న్యాయపరంగా కేసులు పెండింగ్‌లో ఉండటం వల్లే ఎన్నికల నిర్వహణలో జాప్యం జరిగిందన్నారు. కావున సభ్యులంతా తమకు గతంలో మాదిరిగానే సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో మరో ఉపాధ్యక్షుడు టి నానాజీ, కోశాధికారి పిఎస్ మూర్తి, కార్యవర్గ సభ్యులు పి వరలక్ష్మి, ఇరోతి ఈశ్వరరావు, ఎంఎస్ఆర్ ప్రసాద్, ఇ దివాకర్, డి గిరిబాబు, డేవిడ్, గయాజ్, శేఖరమంత్రి, సనపల మాధవరావు తదితరులు పాల్గొన్నారు.


**CHANGE OF NAME**

★ **I, Ghattamaneni Pavithra** W/O Ghattemanenii Venkateswar Rao R/O 1-67 Garagalamma Veedhi Pedaboddepalli Narsipatnam Vizag Changing My Name From Ghattamaneni Pavithra To Ghatomaneni Pavethra Henceforth Being Called As Ghatomaneni Pavethra For All Purposes. **(Ro.No.33994)**

★ **I, Ghattamaneni Purushottam** Chowdary S/O.Ghattemanenii Venkateswar Rao R/O.1-67, Garagalamma Veedhi, Pedaboddepalli, Narsipatnam, Vizag Changing My Name From Ghattamaneni Purushottam Chowdary To Ghattamaneni Purushothem Chowdarry Henceforth Being Called As Ghattamaneni Purushothem Chowdarry For All Purposes. **(Ro.No.34001)**

★ **I Ghattamaneni Mohan Surya Satyanarayana** S/O Ghattemanenii Venkateswar Rao R/O. 1-67, Garagalamma Veedhi, Pedaboddepalli, Narsipatnam, Vizag Changing My Name From Ghattamaneni Mohan Surya Satyanarayana To Ghattaamaneni Surieya S/O Ghattemanenii Venkateswar Rao Henceforth Being Called As Ghattaamaneni Surieya For All Purposes. **(Ro.No.34004)**

★ **I, Ghattamaneni Lalitha** W/O Ghattamaneni Haari Babbu, R/O. 1-67, Garagalamma Veedhi, Pedaboddepalli, Narsipatnam, Vizag Changing My Name From Ghattamaneni Lalitha To Ghatamnenie Laliita W/O Ghattamaneni Haari Babbu Henceforth Being Called As Ghatamnenie Laliita For All Purposes. **(Ro.No.34008)**

★ **I, Ghattamaneni Rishi Sree** D/O Ghattamaneni Haari Babbu, R/O 1-67, Garagalamma Veedhi, Pedaboddepalli, Narsipatnam, Vizag Changing My Name From Ghattamaneni Rishi Sree To Ghattamaneni Riishhe Sree D/O Ghattamaneni Haari Babbu Henceforth Being Called As Ghattamaneni Riishhe Sree For All Purposes. **(Ro.No.34010)**

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## బురద మాయంగా రహదారి..రాకపోకలకు తీవ్ర అంతరాయం

**గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) అక్టోబర్ 10 ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి మండలం లక్కవరపేట పంచాయితీ సూరవరానికి వెళ్లే రహదారి అస్తవ్యస్తంగా తయారై రాకపోకలకు నరకయాతనగా మారింది. వాతావరణ మార్పుల కారణంగా వర్షాలు పడటంతో బురదమయంగా మారింది. మహిళలు నీరు తెచ్చుకోవటానికి కూడా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. అనారోగ్యంతో ఎవరైనా ఉంటే ఆస్పత్రికి తీసుకు వెళ్ళటానికి కూడా అంబులెన్స్ రాలేక బురదలో కూరుకుపోయే పరిస్థితి అక్కడ ఉంది. కావున అధికారుల స్పందించి తక్షణమే బీటీ రోడ్డు నిర్మించి గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించవలసిందిగా లక్కవరపేట ఉపసర్పంచ్ బి.గంగాధర్, గ్రామస్తులు కోరుతున్నారు.

## ఎంపీపీని ఘనంగా సన్మానించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చింతపల్లి (నర్సీపట్నం) అక్టోబర్ 10 ప్రభాతవార్త**



చింతపల్లి నూతన మండల పరిషత్ అధ్యక్షురాలుగా బాధ్యతలు చేపట్టిన కోరాబు అనూష దేవిని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పాడేరు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి గోపాలకృష్ణ రోణంకి, పాడేరు సబ్ కలెక్టర్ అభిషేక్ అనూష దేవికి పుష్ప గుచ్చం అందించి దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపిటిసి సభ్యులును, సర్పంచ్‌లను, సమన్వయం చేసుకొని మండ లంలోని గిరిజన గ్రామాలలో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి తమకు సహకరించాలని, అదే విధంగా గ్రామాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకువచ్చి ఆ సమ స్యలను పరిష్కారానికి కృషి చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య, సర్పంచ్ దురియ పుష్పలత, ఎంపిటిసి సభ్యులు దాసరి ధారలక్ష్మి, చింతాడ జయలక్ష్మి, లువ్వాబు మీనా కుమారి, కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, వైకాపా మండల అధ్యక్షుడు మోరి రవి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 17న మధ్యాహ్న భోజన పథకం సభ

**చింతపల్లి(నర్సీపట్నం) అక్టోబర్ 10 ప్రభాతవార్త**



ఈ నెల 17న చింతపల్లిలో మధ్యాహ్న భోజన పథకం అల్లూరి జిల్లా మహాసభను జయప్రదం చేయాలని, మధ్యాహ్న భోజనం పథకం జిల్లా నాయకులు, పసుపులేటి లక్ష్మి, కలుశెట్టి పద్మ, మినుముల జ్యోతి అన్నారు. చింతపల్లి సిఐటియు కార్యాలయంలో చింతపల్లి, జీకే వీధి మండలాల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. జిల్లా మొదటి మహాసభను ఈ నెల 17న చింతపల్లిలో నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మహాసభకు జిల్లా నలుమూలల నుంచి 200 మంది మధ్యాహ్న భోజన కార్మికులు రానున్నారని వెల్లడించారు, మధ్యాహ్నం భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేయనున్నామని వెల్లడించారు, 17న చింతపల్లిలో నిర్వహించ తలపెట్టిన ర్యాలీ, సభకు మధ్యాహ్న భోజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు, గూనూరు వరలక్ష్మి, హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంకిపాటి లక్ష్మి, చింతపల్లి, జీకే వీధి మండలాలకు చెందిన మధ్యాహ్న భోజన కార్మికులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

## సమయాన్ని సైతం లెక్కచేయకుండా గడపగడప కార్యక్రమం

### అభివృద్ధిని వివరిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటున్నాం: ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

**గూడెంకొత్తవీధి(నర్సీపట్నం) అక్టోబర్ 10 ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి మండల కేంద్రంలో సచివాలయం-1,2 పరిధిలో పనసపల్లి, లంకపాకలు, సంపంగిగొంది, కొత్తపాకలు, సిల్లిగూడ, డీ కొత్తూరు, గొందిపల్లి, పై గొందిపల్లి, బోనంగిపల్లి, దిందలపాడు, పూజారి పాకలు సమస్త, సుమారు 16 గ్రామాలకు 520 కుటుంబాలకు పరామర్శిస్తూ పాడేరు ఎమ్మెల్యే అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా అని ఆరా తీస్తూ గ్రామ గ్రామాన ప్రజలతో మమేకమై ఇంకేమైనా సమస్యలు ఉంటే తెలుసుకొని సంబంధిత అధికారులకు సమస్యలన్నీ పరిష్కారమయ్యేలాగా చర్యలు చేపట్టి అన్ని గ్రామాల సమస్యలకు శ్రీకారం చుట్టాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అనంతరం వర్షాన్ని సైతం లెక్కచేయకుండా చీకటిని సైతం లెక్కచేయకుండా ప్రజల మాటను దిక్కరించకుండా అన్ని గ్రామాలలో తిరిగి ప్రతి సమస్యను పరిష్కారం దిశగా చర్యలు చేపట్టడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ గడపగడప కార్యక్రమం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ప్రజల్లోకి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకోవడం ఎంతో సంతృప్తినిస్తుందని, ప్రజల ప్రేమ ఆప్యాయతలు ఆదరాభిమానులు పొందడం ఎంతో గౌరవంగా ఉందని ఆమె అన్నారు. గిరిజన ప్రజల అభివృద్ధికి అహర్నిశలు శ్రమించి మన్యప్రాంత అభివృద్ధికి సహకరిస్తానని, మన్య ప్రాంతంలో ఇంత అభివృద్ధికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతగానో సహకరిస్తున్నారని, ఎల్లప్పుడూ కూడా జగన్మోహన్ రెడ్డికి ముఖ్యమంత్రి బాధ్యతలు అప్పగించి మరింత అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని ప్రజలను కోరారు. ప్రజలకు ఎటువంటి సమస్య ఉన్న సంబంధిత అధికారులకు వెంటనే తెలియజేయాలని పరిష్కారం కార్యరూపం దాల్చకపోతే నా దృష్టికి తీసుకురావాలని వివరించారు. ఈ కార్యక్రమంలో జీకేవీధి ఎంపీపీ బోయిన కుమారి, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, తహసీల్దార్ రాజ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు, ఆర్డబ్ల్యూఎస్ అధికారి, పీఆర్‌జేఈ జ్యోతి బాబు, సీపీవో చల్లంగి రాంప్రసాద్, కో ఆప్షన్ సభ్యులు షేక్ దావూద్, ఎంపీటీసీ నాగమణి, మండల నాయకులు అరుణ్ కుమార్, ఆంజనేయులు, వీవీఆర్టీ, అన్ని పంచాయితీల సర్పంచులు, సిఆర్పోల సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను స్వాగతించిన చిన్నారి


**గూడెంకొత్తవీధి (నర్సీపట్నం) అక్టోబర్ 10 ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి మండలం పూజారిపాకలు సమస్త గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో విచ్చేసిన పాడేరు ఎమ్మెల్యేలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మికి ఆ గ్రామానికి చెందిన ఓ చిన్నారి పాప పూల బొకే అందించి తమ గ్రామానికి స్వాగతించింది. ఆ చిన్నారితో ఎమ్మెల్యే కాసేపు ముచ్చటించడం జరిగింది. ఈ వినూత్న సంఘటన చూపరులను ఆకట్టుకుంది.

## పొంగి పొర్లుచున్న గోస్తనీ నది

**పద్మనాభం, అక్టోబర్ 10 ప్రభాతవార్త**



పద్మనాభం మండలంలో పలు గ్రామాల మధ్య నుండి ప్రవహిస్తున్న గోస్తని నది గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు సముద్రం వలె నీరుతో నిండి ప్రవహిస్తుంది. నదిని ఆనుకొని పక్కనే ఉన్న పంట పొలాలలోకి నీరు ప్రవేశించి పలు చోట్ల పొలాలు నాశనమైపోతుందని రైతులు వాపోతున్నారు. ఈ ప్రవాహం పొందుర గ్రామ ప్రాంతం నుండి వెళ్ళుటం వలన అక్కడ కాజ్వే నిర్మాణం లేకపోవడం వలన పేడ గ్రామాలకు రవాణా నడుపాయం తెగిపోయింది. విద్యార్థులు వ్యాపారస్తులు వాహనదారులు లారీలు ఆటోలు తదితర వాహనాలన్నీ కాజ్వే నిర్మాణం లేకపోవడం వలన నానా ఇబ్బంది పడుతున్నారు. అత్యవసర చికిత్స నిమిత్తం నగరానికి వెళ్లాలంటే కష్టమని ఇలాంటి పరిస్థితులపై స్థానిక ప్రజలు ఎన్నిమార్లు ప్రజాప్రతినిధులకు, నియోజకవర్గ ప్రతినిధులకు వినతిపత్రాలు ఇచ్చి నా ఫలితం శూన్యమని ప్రజలు అంటున్నారు. ఇకనైనా అల్లూరి సీతారామరాజు పుట్టిన ప్రాంతం తమిది అధికారులకు, నాయకులకు ప్రేమ ఉంటే వంతెని నిర్మాణాన్ని చేపట్టి గ్రామ ప్రజల కష్టాలను తీర్చిన వారు అవుతారని ప్రజలందరూ ప్రజాప్రతినిధులను వేడుకుంటున్నారు.

## బోడపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం

**కోటవురట్ల(నర్సీపట్నం),అక్టోబర్ 10,ప్రభాతవార్త**



కోటవురట్ల మండలంలో బోడపాలెం గ్రామంలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు జోరువానను సైతం లెక్కజేయకుండా ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందజేయడం జరుగుతుందన్నారు. పార్టీకతీతంగా అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. వైస్ ఎంపిపి దత్తుడు బాబు, మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్య నారాయణరాజు, ఎంపిపి అప్పలనాయుడు, జెడ్పీటిసి ఉమాదేవి, సర్పంచ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మూడు రాజధానులకు మద్దతుగా బైక్ ర్యాలీ

**నర్సీపట్నం, అక్టోబర్ 10 ప్రభాతవార్త**



మూడు రాజధానులకు మద్దతుగా నర్సీపట్నం మండలంలో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీని ఎంపీపీ సోల్ల రాజేశ్వరి ప్రారంభించారు. ర్యాలీ నిర్దేశించి ఎంపీపీ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మూడో రాజధాని ఏర్పాటుకు సంకల్పించారన్నారు. విశాఖకు పరిపాలన రాజధాని వస్తేనే ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. విశాఖపట్నంకి రాజధాని రాకుండా టిడిపి నాయకులు అడ్డుపడుతున్నారని ఆమె విమర్శించారు. ఒకే రాజధాని కావాలంటూ అమరావతి రైతుల ముసుగులో రియల్ ఎస్టేట్ వ్యాపారులు చేపట్టిన పాదయాత్రను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు త్వరలో సత్యనారాయణ సర్పంచులపురం అధ్యక్షులు బొంపక ఆంజనేయుడు సర్పంచ్ సానాపతి వెంకటరత్నం బంటు నాగరాజు నిద్ర లలిత శ్రీనివాసరావు పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

## పాఠశాలను సందర్శించిన రాష్ట్ర ఫుడ్ కమిటీ చైర్మన్

**నర్సీపట్నం, అక్టోబర్ 10 ప్రభాతవార్త**



రాష్ట్ర ఫుడ్ కమిటీ చైర్మన్ విజయ్ ప్రతాప్ రెడ్డి నర్సీపట్నం మున్సిపాలిటీలోని పెదపడేపల్లి పాఠ శాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండిఎం మధ్యాహ్న భోజనం పథకం, జగనన్న గోరుముద్ద గురించి ఏ విధంగా వారికి అందుతున్నది అడిగి తెలుసుకున్నారు. అలాగే జగనన్న ప్రభుత్వం ప్రవేశపెట్టిన బాలామృతం వివిధ ఆహార పథకాల గురించి పిల్లలకు అవగాహన కల్పించారు. ఇవన్నీ కూడా పిల్లల మానసిక వికాసానికి, దృఢత్వానికి ఎంతగానో ఉపయోగపడతాయని తద్వారా పిల్లలకు మానసిక దృఢత్వం, మంచి ఆరోగ్యం ఏర్పడుతుందని అందువల్లనే పేద బలహీన వర్గాల పిల్లలకు ఇవన్నీ అందే విధంగా కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. ఆకలి చావులు ఉండకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్టు రాష్ట్ర ఫుడ్ కమిటీ చైర్మన్ ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లా పర్యటనలో భాగంగా ఆయన సోమవారం నర్సీపట్నంలోని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలోని సరుకుల నాణ్యత, మండల స్టాక్ పాయింట్‌లోని బియ్యం తుకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. వీటిని అర్హులైన లబ్ధిదారులకు అందేలా అధికారులు చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. ఆహారానికి సంబంధించి లబ్ధిదారులకు అందజేస్తున్న భోజన సరుకులను పూర్తిస్థాయిలో పరిశీలనకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టామన్నారు. దీంట్లో భాగంగా ఏమైనా లోపాలు ఉంటే జిల్లా అధికారుల సమక్షంలో వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ప్రతాపరెడ్డి పేర్కొన్నారు. స్కూల్ హెచ్ఎం లక్ష్మీబాయి స్కూల్ చైర్మన్ బేతిరెడ్డి విజయకుమార్ పాల్గొన్నారు.

## నాడు-నేడు పనులకు శంకుస్థాపన

**యలమంచిలి, అక్టోబర్ 10 ప్రభాతవార్త**

నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో గల సోమలింగపాలెం ఉన్నత పాఠశాలలో రెండో విడతగా మంజూరైన రూ.93 లక్షలతో యలమంచిలి పట్టణ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రూ.64 లక్షలతో మంజూరైన నిధులతో చేయబోతున్న పనులకు సోమవారం నాడు మున్సిపల్ చైర్మన్ పిల్లా రమాకుమారి, యలమంచిలి మండల ఎంపిపి బోదెపు గోవింద్‌లు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ అందించే ఉచిత విద్యను అత్యాధునిక సౌకర్యాలతో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలనే ఉద్దేశ్యంతో మన బడి నాడు-నేడు పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. ఎంపిపి బోదెపు గోవింద్ మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధి కొరకు ముఖ్యమంత్రి తపిస్తున్నారని నాడు-నేడు పనులలో ఎటువంటి అవతకలకు తావివ్వకూడదని నాణ్యత విషయంలో రాజీ పడకుండా పనులు చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, అరేపు గుప్తా, ఎమ్‌ఈఓ విశ్వనాథం, సోమలింగపాలెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.నారాయణ రావు, పట్టణ వైసిపి పార్టీ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్య దొర,వైసీపీ సీనియర్ నాయకులు సేనాపతి రాము, కర్రి శివ, రైల్వే స్టేషన్ రోడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.వి.సాయిబాబా, ఉపాధ్యాయులు విశ్వేశ్వరరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## కార్మికవాడలో పారిశుధ్యం నిర్వహించాలని జోనల్ కమిషనర్‌కి వినతి

**భీమునిపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త**



స్పందన కార్యక్రమంలో జివిఎంసి భీమునిపట్నం జోనల్ కమిషనర్‌కి జ్యూట్ మిల్లు కార్మికవాడలో పారిశుధ్యం నిర్వహించాలని, వీధి దీపాలు వెలిగించి కార్మికవాడలో నివసిస్తున్న ప్రజలను భయాందోళన నుంచి విముక్తి చేయమని వినతిపత్రం ఇవ్వడమైనది. చిట్టివలస జూట్ మిల్ క్వార్టర్స్ ప్రాంతంలో జీవీఎంసీ వారు కల్పించవలసిన కనీస మౌలిక వసతులు అయిన పారిశుధ్యం, నీరు, వీధి దీపాల నిర్వహణ చేయకపోవడం వల్ల ఆ ప్రాంతం పూర్తిగా అంధకారంలో ఉంది. క్వార్టర్స్‌లో చాలాచోట్ల డెబ్రిస్, పిచ్చి మొక్కలతో నిండి ఉంది. తద్వారా పాములు, పురుగులు పెరిగి చీకట్లో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. సత్వరమే చర్యలు చేపట్టాలని తెలుగుదేశం విశాఖ పట్నం పార్లమెంటరీ సెక్రటరీ పిట్ట సురేష్‌తో పాటు పార్లమెంటరీ తెలుగు యువత సెక్రటరీ పిల్ల రాజేష్ పాల్గొని జోనల్ కమిషనర్ కోరడమైనది. త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు.

## విద్యార్థుల్లో వ్యవస్థాపక మనస్తత్వం పెంచాలి

**పద్మనాభం అక్టోబర్ 10 ప్రభాతవార్త**



పద్మనాభం మండలం పద్మనాభం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో రెండు రోజుల శిక్షణలో భాగంగా మండల విద్యాశాఖ అధికారి శివరాణి మాట్లాడుతూ నేటి ప్రపంచీకరణ నేపథ్యంలో విద్యార్థుల మనస్తత్వాలకు అనుగుణంగా వారిని తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని విద్యార్థుల్లో వ్యవస్థాపక మనస్తత్వం పెంపొందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. పాఠశాల వేదికగా విద్యార్థుల్లో వ్యవస్థాపక మనస్తత్వం అభివృద్ధి పెంపొందించే రెండు రోజుల శిక్షణలో తొమ్మిదవ తరగతి విద్యార్థులకు శిక్షణ ఇవ్వాల్సి ఉందని అందుకు జిల్లాస్థాయిలో శిక్షణ పొందిన శిక్షకులు మండల స్థాయిలో ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నారని తెలిపారు.

## చెరువును తలపిస్తోన్న క్రీడామైదానం

**యలమంచిలి, అక్టోబర్ 10 ప్రభాతవార్త**

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్, డీగ్రీ కళాశాలల వద్ద ఉన్న క్రీడా మైదానం వర్షపు నీటితో నిండి చెరువును తలపిస్తోంది. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు క్రీడా మైదానంలో భారీగా నీరు చేరింది. వర్షపు నీరు బయటకు వెళ్లే మార్గం లేక ఎక్కడికక్కడ నిలిచిపోయింది. విద్యార్థులు, పట్టణ ప్రజలు వ్యాయామం, నడక కొనసాగిస్తూ వివిధ క్రీడలు ఆడడానికి అనువుగా క్రీడామైదానం ఉంది. వర్షపు నీరు నిల్వ ఉండటంతో వ్యాయామం, క్రీడలకు ఇబ్బందిగా మారింది. పలువురు కోచ్‌లు విద్యార్థులకు ఈ మైదానంలోనే ఫుట్‌బాల్, వాలీబాల్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. వర్షపు నీరు క్రీడా మైదానంలో నిలిచిపోవడంతో ప్రస్తుతం శిక్షణ తరగతులు కూడా నిలిచిపోయాయి. అధికారులు స్పందించి నిలిచిపోకుండా ఉండేటట్టు వర్షపు నీరును బయటికి వెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. అలాగే మైదానంకి అనుకుని ఉన్న ఖాళీ ప్రదేశంలో కూడా తుప్పలు పెరిగిపోయి విషసర్పాలు వచ్చే అవకాశం ఉందని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు.

## 3 రాజధానుల వికేంద్రీకరణకు కాంగ్రెస్ కార్మిక సంఘం మద్దతు

**తగరపువలస, అక్టోబర్10, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందేలా, 3 రాజధానులు చేస్తే ఉత్తరాంధ్ర ప్రజలు అందరూ అభివృద్ధి చెందుతారనే ఉద్దేశ్యంతో ఆయన ముందుచూపును రాష్ట్ర ప్రజలు గౌరవించాలనీ చిట్టివలస కాంగ్రెస్ కార్మిక సంఘం నాయకులు తెలిపారు. 26 జిల్లాల ప్రజలకు మంచి జరగాలని, జగన్మోహన్ రెడ్డి చూస్తుంటే 29 గ్రామాలలో టిడిపికి చెందినటువంటి కొంతమంది బినామీలు బాగుపడాలనే కుటిల రాజకీయం చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేయడం విడ్డ రంగా ఉందనీ ఎద్దేవా చేశారు. 26 జిల్లాల కోట్ల మంది ప్రజల తాలూకా ఓట్లుతో గతంలో అనేక దఫాలు నెగ్గిన చంద్రబాబుకు కుళ్ళు రాజకీయం చేయడం సిగ్గు చేటనీ, అందువల్లనే చంద్రబాబు నాయుడు విధానాలు నచ్చకే రాష్ట్ర ముఖ్య మంత్రిగా జగన్ మోహన్ రెడ్డిని రాష్ట్ర ప్రజలు ఎన్నుకున్నారనీ చెప్పారు. టీడీపీకి 29 గ్రామాల ప్రజల ముఖ్యమా లేక 26 జిల్లాల ప్రజలు ముఖ్యమా అనీ ప్రశ్నించారు. 3 రాజధానుల వికేంద్రీ కరణకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామనీ అన్నారు. చిట్టివలస కాంగ్రెస్ కార్మిక సంఘం అధ్యక్షులు జె.వి కైలాష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.ఆదినారాయణ రెడ్డి, కార్యదర్శి దల్లి అప్పలరెడ్డి, నాయకులు తదితరులు మద్దతు ఇచ్చారు.

## వికేంద్రీకరణకు మద్దతుగా జేఏసీ సమావేశం

**భీమునిపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త**



వికేంద్రీకరణకు మద్దతుగా విశాఖ గర్జనకు సోమవారం పార్టీ కార్యాలయంలో భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జేఏసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికై వికేంద్రీకరణకు మద్ద తుగా విశాఖ గర్జన కార్యక్రమానికి పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా ఉత్తరాంధ్ర ప్రజలు నేను సైతం అంటూ ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతతో ఆత్మగౌరవం కాపాడుకునే సమయం వచ్చింది కనుక విశాఖ గర్జన కార్య క్రమాన్ని ముందుండి నడపేందుకు గానూ ప్రతీ ఒక్కరూ గ్రామాల్లో, వార్డులలో వాడవాడలా దీని విషయమై సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ వికేంద్రీకరణతో పాటు విశాఖ రాజధాని యెక్క ఆవశ్యకత కూడా ఎంత అవసరమో ప్రతీ ఒక్కరికీ తెలిసేలా చేయాలని ప్రతీ ఒక్కరికీ పిలుపు నిచ్చారు. ఉత్తరాంధ్ర వెనుకబడిన ప్రాంతం అలాంటి ఉత్తరాంధ్రకు ఖచ్చితంగా అభివృద్ధి అనేది అవసరమని ఉత్తరాంధ్రలో ఉన్న ప్రతిపక్షం వారు ఒక్క అమరావతికే స్వాగతం పలుకుతున్నారు గాని ఉత్తరాంధ్ర అభివృద్ధికి సహకరించకుండా ఒక పార్టీ పరంగా వెళుతున్నారని తమ ప్రాంతం అభివృద్ధి అనే నినాదంతో వెళ్ళకపోవడం అనైతి కతకు నిదర్శనమని ఇకనైనా అలాంటి ఆలోచనలు మానుకొని ప్రతీ ఒక్కరు విశాఖ గర్జనకు సహకరించాలని కోరారు. అనంతరం మాజీ మంత్రి నియోజకవర్గ పరిశీలికులు బాలరాజు మాట్లాడుతూ వికేంద్రీకరణ వలనే పరిపాలనా సౌలభ్యం జరుగుతుందని మన భావితరాల భవి ష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర విభజన వలన జరిగిన పరిస్థితులు మరల భవిష్యత్తు తరాలకు పునరావృతం కాకుండా ఆలోచనతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాంది పలికారు. వార్డు కార్పొరేటర్‌లు, వార్డు ఇన్‌చార్జ్‌లు, వార్డు ప్రెసిడెంట్ లు, మూడు మండలాల ఎంపిపిలు జెడ్పిటిసిలు, వైస్ ఎంపిపి సర్పంచ్‌లు, ఎంపిటిసిలు ఆయా పదవుల్లో ఉన్న నాయకులు ప్రభుత్వ అధికారులు, కార్యకర్తలు అభిమానులు, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల వారు, ఉద్యోగులు, వ్యాపారులు పారిశ్రామిక వేత్తలు, విద్యాసంస్థలు అధినేతలు, మాజీ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, పద్మనాభం ఎం.పి.పి.కె.రాంబాబు, జి.వి.ఎం.సి. 4వ వార్డు కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు, ఏ.ఎం.సి. చైర్మన్ యలమంచిలి సూర్యనారాయణ, వైస్ చైర్మన్ బోని అప్పలనాయుడు, దాట్ల పెద్దబాబు, కె.వరాలరాజు, కె.శ్రీకాంత్, వైస్సార్సీపీ భీమిలి మండల ప్రెసిడెంట్ గాడు శ్రీను, ఆనందపురం నాయకులు మజ్జి వెంకటరావు, జీవీఎంసీ 3వార్డు ఇన్‌చార్జ్ మైలపిల్లి షణ్ముఖరావు, మైలపల్లి లక్ష్మణరావు, పెన్షనర్స్ సంఘ అధ్యక్షుడు టి.భీమారావు, సిరిగిడి సూర్యనారాయణ, శిల్లా కరుణాకర్ రెడ్డి, వంశీ, కొప్పల కృష్ణారావు, మణిశంకర్ నాయుడు, అధికారులు భీమిలిజోనల్ కమీషనర్ వెంకటరమణ, భీమిలి ఎంపీడీవో వెంకట రమణ, ఆనందపురం ఎంపీడీవో లావరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థినికి నగదు ప్రోత్సాహకాలు

**ఆనందపురం, అక్టోబర్ 10, ప్రభాతవార్త**



ఆనందపురం మండలం, వెల్లంకిగ్రామంలో ఇంటర్మీడియట్ చదువుతున్న, రాజ్‌వంశీ సుప్రియ విద్యార్థినికు కాలేజీ ఫీజు నిమిత్తం వేములవలస ఉపసర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ సొంత నిధులు, రూ.5000 విద్యార్థినికు శ్రీ శుభ బలరాం చారిటబుల్ సేవ ట్రస్ట్ చైర్మన్ పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ చేతుల మీదుగా ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ మాట్లాడుతూ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ తన సొంత నిధులతో టెన్త్ క్లాస్ టాపర్లుగా నిలిచిన ఆనందపురం మండలంలో ముగ్గురు విద్యార్థులను సన్మానించి ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయల చొప్పున నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. చిన్న వయసులో మంచి కార్యక్రమాలు చేస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు తమవంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని, విద్యార్థులు మంచి భవిష్యత్తుకు పునాది వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు, పి.సాయి రమేష్, కోరాడ రమణ, ఒడ్ల భార్గవ్, విద్యార్థిని తల్లిదండ్రులు ఆర్.ప్రీతి పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ పాదయాత్రకు కర్నూలు తరలిరావాలి

**తగరపువలస, అక్టోబర్10 ప్రభాతవార్త**



జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ జూడో పాదయాత్రకు భీమిలి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కర్నూలుకు తరలిరావాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భోగి రమణ తెలిపారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14 నుంచి 21 వరకు కర్నూలులో రాహుల్ పాదయాత్రకు మద్దతుగా జిల్లా కాంగ్రెస్ నాయకులు నాలుగు రోజులు ఉండేవిధంగా సిద్ధం కావాలని అన్నారు. తగరపువలసలో ఆర్టీసీ కాంప్లెక్స్ నిర్మాణం చేస్తామనీ గత మంత్రులు చెప్పి మోసం చేశారని అన్నారు. తగరపువలసలో ఆర్టీసీ కాంప్లెక్స్ చాలా అవసరమని తెలిపారు. అంతేకాకుండా చిట్టివలస జ్యూట్ కార్మికులకు అన్యాయం జరిగిందని వారికి 16 నెలలు జీతం రావలసి ఉండగా 5 నెలలు జీతంతో సరిపెట్టారనీ తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ గాదం మహేష్, ఆనందపురం మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు పల్లా వెంకట రమణ పాల్గొన్నారు.

## 10న లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్

**మాధవధార, అక్టోబర్ 10 ప్రభాతవార్త**

పోస్టు పెన్షనర్ల లైఫ్ సర్టిఫికేట్ విషయమై ఈ నెల 10న పోర్టు పెన్షనర్ల వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్‌కు పోస్టల్ డిపార్టుమెంటు అంగీకారం తెలిపిన పెన్షనర్లు (పోరు వారికి మాత్రమే)కు మాధవ యువజన సమాజం, మాధవధార రేషనే డిపో వద్ద ఉదయం 9.30ని.ల నుండి మధ్యాహ్నం 3.30ని.ల వరకు గ్రామమందిరం, మల్కాపురం మెయిన్‌రోడ్డు వద్ద ఉదయం 9.30ని.ల నుండి మధ్యాహ్నం 3.30వరకు 14 శుక్రవారం పెన్షనర్లు విడిగా ఆధార్ కార్డు, పెన్షన్ బుక్కు, బ్యాంకు బుక్, సెల్ ఫోను తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ పోర్టు పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు (మాధవధార) సహకరించాలని అసోసియేషన్ ప్రెసిడెంట్ చౌదర అప్పారావు తెలిపారు.

## లేస్ డిసిప్లస్ పాటించండి

**మాధవధార, అక్టోబర్ 10 ప్రభాతవార్త**



విశాఖ నగరంలో ప్రయాణించే లారీ డ్రైవర్లు తప్పనిసరిగా లేస్ డిసిప్లిన్ పాటించాలని డిటిసి రాజా రత్నం తెలియజేశారు. సోమవారం షీలానగర్‌లోని విశాఖపట్నం లారీ ఆపరేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్లో లారీ ఆపరేటర్లు ప్రతినిధులు, డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. విశాఖ నగరంలో లారీ డ్రైవర్లు లేన్ డిసిప్లిన్ పాటించకపోవటం వలన, అతి వేగం వలన, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడుపుట వలన, ప్రమాదాలు జరిగి ఈ ఏడాది జనవరి నుండి నేటి వరకు 70కి పైగా ప్రాణాలు కోల్పోవటం జరిగినది. లారీ డ్రైవర్లు లెస్ డిసిప్లస్, ఇతర రహదారి భద్రతలను పాటిస్తే ఈ ప్రమాదాలను నివారించవచ్చని తెలియజేశారు. లారీ ఆపరేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నందు తమ డ్రైవర్లకు అవగాహన కల్పించి ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ విశాఖ నగరం, విజయనగరం, శ్రీకాకుళం నుంచి విజయవాడ వెళ్ళు వాహనాలకు గాజువాక-లంకలపాలెం మీదుగా అనుమతించాలని కోరారు. అంతే కాకుండా నగరంలో నియంత్రణా సమయాన్ని కాస్త తగ్గించి, విశాఖపట్నం పోర్ట్ నుంచి వచ్చే లోడ్లను త్వరగా గమ్యస్థానానికి సమయానికి చేర్చటానికి వాటిపై ఆధారిత పరిశ్రమలను అభివృద్ధి దృష్ట్యా సహకరించాలని కోరారు. ఆరిటిఓఆర్ని హెచ్. శ్రీనివాస్ లారీ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# 15నాటి విశాఖ గర్జన సక్సెస్ కావాల్సిందే

**7వపేజీ తరువాయి**

అంటూ టీడీపీ రాజకీయం చేస్తోందన్నారు. రాష్ట్రంలో 1983 అనంతరం ఎక్కువ కాలం అధికారంలో ఉండి తెలుగుదేశం పార్టీయే అని ఉత్తరాంధ్రకు ఏ ఒరగబెట్టారో ప్రకటించాలని మంత్రి బొత్స సవాల్ విసిరారు. ఉత్తరాంధ్ర వాసులుగా ఈ ప్రాంత అభివృద్ధిని కాంక్షిస్తున్నామన్నారు. అమరావతి రైతులు ప్రాంతీయ విభేదాలను సృష్టిస్తున్నారని, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని, వారి దోపిడీ అడ్డుకున్నామని అక్కస్సు అమరావతి వాసులకు ఉందని, ఇకపై ముసుగులో గుద్దులాటలు వద్దని స్పష్టం చేశారు. అమరావతి రైతుల పాదయాత్ర టిడిపి నిర్వహిస్తుందని, దీన్ని వైసీపీ పార్టీగా మధ్య వివాదాస్పదమైన ముక్తకంఠంతో వ్యతిరేకించే సమయం ఆసన్నమైందన్నారు. ఇది రెండు పార్టీల మధ్య వివాదాస్పదమైన పోరన్నారు. రానున్న ఈ నాలుగు రోజుల్లో ప్రతి వార్డులో విస్తృతంగా ప్రజల్లో అవగాహన కల్పించి విశాఖలో జరిగే మహా గర్జనను విజయవంతం చేయాల్సిన బాధ్యత వైసీపీ శ్రేణులపైనే ఉందన్నారు. టీడీపీ నేతలు సహనం కోల్పోయి మాట్లాడుతున్నారని, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు విశాఖ అభివృద్ధిని ఎందుకు వద్దంటున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఉత్తరాంధ్రప్రాంత వాసులుగా, ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలను వ్యక్తం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈనెల 15న ఎల్ఐసి జంక్షన్ నుంచి బీచ్ రోడ్‌లో ఉన్న వైయస్ఆర్ విగ్రహం వరకూ భారీ గర్జన నిర్వహించాలని అందుకు అందరూ కృషి చేయాలని మంత్రి బొత్స పిలుపునిచ్చారు. ఉత్తరాంధ్రలో జరిగిన అభివృద్ధి అంతా వైయస్ఆర్ హయాంలో జరిగిందేనని బొత్స పేర్కొన్నారు. 14ఏళ్ళ ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు ఉత్తరాంధ్రకు ఏం చేశారో ప్రకటించాలని డిమాండ్ చేశారు.

**పవన్ కళ్యాణ్ ఉత్తరాంధ్ర వ్యతిరేకులు..**
**మంత్రులు గుడివాడ, కొట్టు సత్యనారాయణ..**

జనసేన అధినేత పవన్ కళ్యాణ్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు ఉత్తరాంధ్ర వ్యతిరేకులని పరిశ్రమలశాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ఆరోపించారు. సోమవారం సాయంత్రం విశాఖ సర్క్యూట్ హౌస్ బంగ్లాలో వేర్వేరుగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశాల్లో మాట్లాడారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షునిగా కొనసాగుతున్న అచ్చెన్నాయుడు ఉత్తరాంధ్ర అభివృద్ధి వద్దనట్టుగా మాట్లాడుతున్నారని మంత్రి అమర్నాథ్ ఆరోపించారు. చంద్రబాబు మాటలు నమ్మి ఈప్రాంత వాసులకు ద్రోహం చేస్తున్నారన్నారు. టీడీపీకి ఈప్రాంత వాసుల ఓట్లు, సీట్లు కావాలి తప్ప ఉత్తరాంధ్ర అభివృద్ధి అవసరం లేదన్నారు. అమరావతి రాజధాని అని అచ్చెన్నాయుడు చేస్తున్న మాటలను ఈ ప్రాంత వాసులు ఖండిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో అచ్చెన్నాయుడు రాజకీయ సమాధి తప్పదని హెచ్చరించారు. అమరావతి యాత్ర పేరిట ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలను దెబ్బతీస్తే ఉపేక్షించేది లేదని, ఇప్పటికైనా అమరావతి టు అరసవెల్లి యాత్ర నిలిపి వేస్తే మంచిదని అమర్నాథ్ హెచ్చరించారు. పవన్ కల్యాణ్‌కు ఉత్తరాంధ్ర అంటే కక్ష అని గాజువాక ప్రజలు ఓడించారని విశాఖపై కక్ష పెట్టుకున్నారన్నారు. పవన్‌కు విశాఖ సినిమా జీవితం ఇచ్చిందన్నారు. విశాఖకు వ్యతిరేకంగా పవన్ మాట్లాడడం తల్లిపాలు తాగి రొమ్ము గుద్దడం లాంటిదని అమర్ వ్యాఖ్యానించారు. ఉత్తరాంధ్ర ఉద్యమంలోకి వెళ్లడానికి రాజీనామా చేయాలని ఆలోచనలో ఉన్నట్టు మంత్రులు అన్నారు. కాని మంత్రులు రాజీనామా చేస్తామనలేదన్నారు. మేం ఎందుకు రాజీనామా చేయాలని, తప్పు చేసిన టిడిపి ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మూడు రాజధానుల బిల్లును త్వరలో అసెంబ్లీలో ప్రవేశపెడతామని స్పష్టం చేశారు. మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ విశాఖపట్నంకు రాజధాని అవసరం లేదని పవన్ కళ్యాణ్ చెప్పగలరా అని ప్రశ్నించారు. పవన్ ఏ ఉద్దేశ్యంలో రాజకీయ పార్టీ పెట్టారో అర్థం కావడం లేదన్నారు. అమరావతి రైతుల యాత్ర డమ్మీ యాత్రగా అభివర్ణించారు. ఉత్తరాంధ్ర వాసుల వలసలను అడ్డుకట్టే వేసేందుకు విశాఖలో రాజధాని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రభుత్వం చేసిన ప్రతి పనిని పవన్ విమర్శించమే ధ్యేయంగా పెట్టుకున్నారని అన్నారు. అప్పులు చేయడంలో ఏపీ దేశంలో నాలుగోస్థానంలో ఉందన్నారు. తీసుకున్న అప్పులు చెల్లించడంలో మొదటి స్థానంలో ఉందన్నారు.

# అచ్చెన్న, అయ్యన్న, బండారు, వెలగపూడి మీకు రాజకీయ భిక్ష పెట్టింది ఉత్తరాంధ్ర ప్రజలు కాదా...

**7వపేజీ తరువాయి**

అడ్డుకుంటున్నాయి. శివరామకృష్ణ కమిటీ కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన నివేదిక ప్రకారం వికేంద్రీకరణ ద్వారా అన్ని ప్రాంతాల అభివృద్ధి చెందుతాయని అది సమగ్ర రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కమిటీ నివేదికను ఆదారంగా తీసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి తీసుకున్న వికేంద్రీకరణ నిర్ణయం యావత్ ఆంధ్రా రాష్ట్రంలో గర్వించదగ్గ విషయం, ఉత్తరాంధ్రకు సంబంధించి విజయనగరం, శ్రీకాకుళం, వెనుకబడిన ప్రాంతాలు, నేటికీ అని అభివృద్ధికి నోచుకోక ఎంతోమంది వలసలు పోతున్నారు. ఇవి అన్ని చూసిన ప్రజలు ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయానికి హర్షం వ్యక్తం చేస్తున్నారు. శివరామకృష్ణ కమిటీ సిఫార్సుల ఆధారంగా కేంద్ర ప్రభుత్వం 10 సంవత్సరాల పాటు హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా ఉంచితే ఓటుకు నోటు కేసుకు భయపడి రాత్రికి రాత్రి హైదరాబాద్‌ను అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమరావతిలో రాజధాని కడతాం అని దానికి సుమారు లక్ష కోట్లు కావాలని వారి సామాజిక వర్గానికి అమరావతిని రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం వదిలేసి కేవలం 29 గ్రామాలకు అభివృద్ధిని పరిమితం చేసి సొంత సామాజిక వర్గం అబివృద్ధికోసం రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెట్టి రాష్ట్ర భవిష్యత్‌ను అంధకారంలోకి తోసివేశారు. అమరావతి నుంచి అరసవెల్లి రైతుల పాదయాత్ర అనే ముసుగులో సొంత సామాజిక అభివృద్ధి యాత్ర చేస్తూ ఉత్తరాంధ్ర పై దండయాత్ర చేస్తున్నారు. తెలుగు సంప్రదాయంలో మహిళలు తొడకొట్టడం అనేది ఏనాడు చూడలేదని కాని పాదయాత్రలో పాల్గొన్న వారు తొడకొట్టి ఉత్తరాంధ్ర ప్రజలను రెచ్చగొడుతూ సవాలు చేస్తుంటే ఉత్తరాంధ్ర ప్రజలు సహించరని అన్నారు. పాదయాత్ర చేస్తున్న ప్రజల దిగజారుడుతనానికి గాని బరితెగించిన తనానికి ఇక్కడికి వారు వస్తే ఇక్కడి ప్రజా సంఘాలు గాని, వ్యాపార వర్తక సంఘాలు, విద్యార్థి సంగాలు మేధవులు, రైతులు మహిళా సంఘాలు వారిని తిప్పికొట్టి వ్యతిరేకించే పరిస్థితి వస్తుందని అన్నారు. భారతదేశంలో అభివృద్ధి చెందిన నగరాల్లో ఒకటైన విశాఖ 25 లక్షల జనాభాతో అనిన హంగుల అర్బాటాలతో రైల్వే కనెక్టివిటీ, నౌకాయాన సౌకర్యం ఎయిర్ కనెక్టివిటీతో విశాఖకు రాబోతున్న మెట్రో రైలు ఐటి హబ్, హిందుస్ధాన్ షిప్ యార్డ్ ఇండస్ట్రియల్ కారిడార్ సుమారు 940 కిలోమీటర్ల తీర ప్రాంతం నేవల్ బేస్ అన్ని సౌకర్యాలు ఉన్న విశాఖ నగరాన్ని రాజధానిగా చేస్తే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాన్కి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిపక్ష నాయకులు బండారు సత్యనారాయణ, అచ్చెన్నాయుడు, అయ్యన్నపాత్రుడు, పల్లా శ్రీనివాస్, మాట్లాడుతూ మాటలు ప్రజలు ఛీకొట్టే విధంగా ఉన్నాయి సినిమా టికెట్లు అమ్ముకునే బండారు సత్యనారాయణ వందల కోట్లు ఎలా సంపాదించాడు. రెండు ఎకరాలతో మొదలైన అచ్చెన్నాయుడు వందల కోట్లు సంపాదించి విశాఖ రాజధాని మాకు అక్కర్లేదు అంటూ వారికి రాజకీయ భిక్ష పెట్టిన విశాఖ ఉత్తరాంధ్ర ప్రజల అభివృద్ధి ని అడ్డుకుంటున్నారు. ఇదే వైఖరి కొనసాగిస్తే ఉత్తరాంధ్ర ప్రజలు వారిని తరిమి కొడతారని హెచ్చరిస్తున్నాం 2024 ఎలక్షన్‌లో మాకు విశాఖ రాజధాని ఉత్తరాంధ్ర అభివృద్ధి అక్కర్లేదు మాకు కేవలం అమరావతి మాత్రమే ఆధారంగా కావాలని పోటీ చేయండి, లేదా రిజైన్ చేసి అదే నినాదంతో పోటీ చేయండి, మేము సవాల్ విసురుతున్నాం ఇక్కడి ప్రజలు మిమ్మల్ని తరిమి తరిమి కొడతారు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విశాఖ నగరంలో సమ్మిట్‌లు పెట్టి ఇక్కడ సంపదను అమరావతికి తీసుకెళ్ళి ఇక్కడ ప్రజలకు ద్రోహం చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని మిమ్మల్ని తరిమి కొడతారని హెచ్చరించారు. ఈనెల 15వ తేదీన అంబేద్కర్ విగ్రహం నుంచి బీచ్ రోడ్డు పార్క్ హోటల్ దగ్గర రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వరకు సుమారు మూడున్నర కిలోమీటర్లు లక్ష పైన జనాభాతో పాదయాత్ర ఒక ఉద్యమంలా వెళ్లి వికేంద్రీకరణ అనే నినాదంతో విశాఖ గర్జనతో ఉత్తరాంధ్ర అభివృద్ధిని సాధిస్తామని అన్నారు.

# ఈనెల 10వ తేదీ నుంచి ఏజెన్సీలో సమగ్ర భూ సర్వే జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్



**పాడేరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

ఈనెల 10వ తేదీ నుండి ఏజెన్సీలో సమగ్ర భూ సర్వే చేయాలని అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో భూములు రీ సర్వే ఏజెన్సీలతో కలెక్టర్ చర్చించారు. డిజిపిఎస్(డిఫరెన్షియల్ గ్లోబల్‌పొజిషనింగ్ సిస్టం) యంత్రపరికరాలను పరిశీలించారు. నెట్ వర్క్ సదుపాయాలు లేని ప్రాంతాలలో డిజిపిఎస్ పరికరాలు సర్వేకు ఉపయోగపడతాయని సర్వే సంస్థల నిర్వాహకులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. పాడేరు డివిజన్ పరిధిలో ఉన్న 11 మండలాల్లో 2969 రెవెన్యూ గ్రామాల్లో రీ సర్వే చేస్తారని కలెక్టర్ తెలిపారు. రంపచోడవరం పరిధిలో 308 గ్రామాలలో రీసర్వే చేస్తారన్నారు. జియోకాన్ సర్వే సంస్థ వారు పాడేరు, పెదబయిలు, ముంచంగిపుట్టు మండలాలను, సిల్వర్‌లైన్ టెక్నో సొల్యూషన్స్ వారు హుకుంపేట, డుంబ్రిగుడ మండలాలను, ఎంఆర్‌కె జియో మాటిక్స్ వారు చింతపల్లి, జి.మాడుగుల, జికెవీధి మండలాలు, ప్లానెట్ జియోటెక్ వారు అనంతగిరి, అరకులోయ, కొయ్యూరు మండలాల్లో సర్వే చేస్తారని కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. అదేవిధంగా రంపచోడవరం పరిధిలో అడ్డతీగల, గంగవరం, మారేడుమిల్లి, రాజవొమ్మంగి, కంపచోడవరం మండలాల్లో నవీన్ సర్వే మరియు కనస్ట్రక్షన్ సంస్థ సర్వే నిర్వహిస్తారన్నారు. సర్వే సంస్థలకు మండల సర్వేయర్లు, పంచాయితీ కార్యదర్శులు, విఆర్‌ఒలు సహకరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్వే సహాయకులు వై.మోహన్‌రావు, జియోకాన్ సర్వేస్ ప్రతినిధి పి.కృష్ణప్రసాద్, నవీన్ సర్వే ప్రతినిధి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలు ఆకాంక్షలు గుర్తించండి

**7వపేజీ తరువాయి**

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నారు. కానీ ఆయన ఈ ప్రాంత అభివృద్ధి కోరుకోవడం లేదన్నారు. ఇక్కడ రాజధాని వద్దు అమరావతిలోనే ఉండాలని కోరుటుంటున్నారు. దీన్ని ఈ ప్రాంత ప్రజలంతా గమనించాలి ఆయన గతంలో ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఏనాడు ఈ ప్రాంత అభివృద్ధిని కోరుకోలేదని ఎద్దేవా చేశారు. ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు రావాని అనుకోలేదు మీకు అధికారం కోసం ఉత్తరాంధ్ర ప్రజల ఓట్లు కావాలి కానీ ఈ ప్రాంత అభివృద్ధి మాత్రం వద్దు అదీ వారి నైజం అని అన్నారు. రాజకీయాల్లో హత్యలు ఉండవు, ఆత్మహత్యలే ఉంటాయంటారు ఇక్కడ అభివృద్ధి వద్దనే వారందరికీ ఇక్కడ రాజధాని వద్దనే వారందరికీ అదే వర్తిస్తుంది. వారికి రాజకీయంగా ఇక సమాది మాత్రమే ఇష్టం లేకపోతే మాట్లాడోద్దు ఇక్కడ రాజధాని మీరు కోరుకోకపోతే కనీసం నోరు మెదపకండి కూర్చోండి, అంతేకాని చంద్రబాబునాయుడుకు బంట్రోతుల్లా తిరుగుతూ నష్టం కలిగిస్తుంటే ఇక్కడి ప్రజలు ఊర్కే కూర్చోబోరు అని అన్నారు. అందుకే ఈ ప్రాంతానికి పాదయాత్ర పేరుతో దండయాత్రగా వస్తున్న వార నోరు మూయించి వారు తమ యాత్రను ఆపేసే విధంగా ఈనెల 15న ప్రదర్శన నిర్వహించబోతున్నాం అందుకే అరసవెల్లి పాదయాత్ర విరమించుకోమని పిలుపునిస్తున్నాం కోర్టు అనుమతి ఇచ్చింది కదా అని రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తున్నారు. దీన్ని ఇక్కడి వారెవరూ చూస్తూ ఊరుకోబోరు అందుకే ప్రాంతీయ విభేదాలు సృష్టింస్తే సహించం ఈ ప్రాంత ప్రజల మనోభావాలు ఆకాంక్షలు గుర్తించి పాదయాత్ర విరమించండి. ఇక చంద్రబాబు దత్తపుత్రుడు ఇవాళ విశాఖ గర్జనపై ట్వీట్లు చేశారు. ఆయన ఎప్పటిలాగే చంద్రబాబునాయుడు విధానాలు మాట్లాడారు. ఇక్కడి పరిస్థితులు మీకు తెలియదు అయినా మీకు ఇక్కడి ఓట్లు కావాలి అందుకే ఇక్కడ పోటీ చేశారు. కానీ ఓడిపోవడంతో కక్ష కట్టారు. మీరు గతంలో అమరావతి గురించి ఏమన్నారో గుర్తు చేసుకోండి ఎవరి రాజధాని అమరావతి అన్న పుస్తకావిష్కరణలో ఏం మాట్లాడారో గుర్తు చేసుకోండి నా మనసులో కర్నూలు రాజధాని అని ఆనాడు అన్నారు. కానీ ఇవాళ విశాఖపై కక్ష కట్టి చంద్రబాబు విధానాలకు అనుగుణంగా మాట్లాడుతున్నారు.

**మనుషులు వేరు.. మనసులు ఒకటే..**

పవన్‌కళ్యాణ్‌కు సినిమా జీవితాన్ని ఇచ్చింది విశాఖపట్నం ఆయన ఇక్కడే నటనలో శిక్షణ పొందారు. చివరకు ఆయనకు పిల్లను కూడా విశాఖ ఇచ్చింది. కాని ఆమెను వదిలేశారు తల్లిపాలు తాగి రొమ్ము గుద్దే రకం పవన్‌కళ్యాణ్ ది అని అన్నారు. దీన్ని ఎవరూ హర్షించరు. మీరు చంద్రబాబు మనుషులు, వేరైనా మనసులు ఒకటే అందుకే ఇద్దరూ ఒకటే మాట్లాడతారు. ఇది అందరికి తెలుసు విశాఖకు వ్యతిరేకంగా మీ మాటలు అందరూ వింటున్నారు. అనంతరం మంత్రి గుడివాడ అమర్నాధ్ మాట్లాడుతూ విశాఖ ప్రాంతం అభివృద్ధి చెందుతున్న పరిస్థితుల్లో మీ వ్యతిరేకతను ప్రజలంతా చూస్తున్నారు. అమరావతిలో భూముల ధరలు పెరగాలన్న మీ విధానాన్ని మానుకొండి మీరు రాజకీయ జీవితంలో ప్రజా జీవితంలో ఉన్నారు. కావున ఇప్పటికైనా మీ విధానాన్ని మార్చుకోవాలి అన్ని ప్రాంతాలు సమంగా చూడాలి అచ్చెన్నాయుడుకు ఇంకా ఏమైన సిగ్గు ఉంటే ఈ ప్రాంతం ఇన్ని సార్లు నీకు రాజకీయ జీవితం ఇచ్చింది మంత్రిని కూడా చేసింది. అయినా మీరు ఈ ప్రాంతానికి ఏమి చేయలేదన్నారు. ఇప్పుడు ఈ ప్రాంతంలో రాజధాని కూడా వద్దంటున్నావు, నీ రక్షస మనస్తత్వం కేవలం బంట్రోతుగా మరిందన్నారు.

**మీడియా ప్రశ్నలకు సమాధానంగా:**

రాజీనామాలు ఎందుకు రాజీనామా చేస్తామని మంత్రులెవరూ చెప్పలేదు మా మంత్రులు కూడా ఏం చెప్పారు. ఇక్కడి ప్రజల ఆకాంక్ష ఇక్కడ ఎదుగుతున్న ఉద్యమం చూసి మాకు అందులో భాగస్వామ్యం కావాలని ఉంది, కావున సీఎం అనుమతి ఇస్తే అందులో పాల్గొంటామని మంత్రి ధర్మాన ప్రసాదరావు చెప్పారు. అంతే తప్ప రాజీనామా చేస్తానని ఆయన అనలేదున్నారు. పైగా వికేంద్రీకరణకు ప్రభుత్వం అనుకూలంగా ఉంది కాబట్టి ఎమ్మెల్యేలు కూడా రాజీనామా చేయాల్సిన అవసరం లేదని నేను చెప్పాను అమరావతి మాత్రమే రాజధాని కావాలని తెలుగుదేశం కోరుతోంది. కాబట్టి దాని కోసం వారు రాజీనామా చేయాలి గతంలో తెలంగాణ ఉద్యమంలో టీఆర్ఎస్ సభ్యులు రాజీనామా చేశారు. ఇక్కడ మా ఆకాంక్షకు ప్రభుత్వ సానుకూలంగా ఉన్నప్పుడు మేమెందుకు రాజీనామ చేయాలి ఈరోజు ఈ ప్రాంతం మీదుకు వస్తున్నవారు రెచ్చగోట్టే ప్రయత్నం చేస్తున్నారు. అందుకే ఇక్కడ కూడా ఉద్యమాలు మొదలవుతున్నాయి. రాజధాని ఎంపిక అధికారం రాష్ట్రాలకే ఉందని కేంద్రం కూడా స్పష్టం చేసింది. మాకు ఆ హక్కు ఉందని చెప్పడానికే పార్లమెంటులో ప్రైవేటు బిల్లు పెట్టాం అని అన్నారు. దానికే కట్టుబడి ఉన్నాం మా ప్రభుత్వం మూడు రాజధానులకు కట్టుబడి ఉంది. విశాఖలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ కర్నూలులో జ్యూడిషియల్ రాజధాని ఏర్పాటు అవుతుంది బీజేపీ నాయకులకు విశాఖపై ఏమైన చిత్తశుద్ధి ఉంటే ముందు స్టీల్‌ప్లాంట్ అమ్మకాన్ని అడ్డుకోమని చెప్పండి జీవీఎల్ నరసింహారావు ఎందుకు విశాఖ గురించి మాట్లాడుతున్నారు. ఉత్తరాంధ్ర ప్రయోజనాల విషయంలో మేము ఎక్కడా రాజీ పడబోమని వివరించారు.

# నూతన ఖజానా అధికారిగా ప్రసాదబాబు

**పాడేరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా నూతన ఖజానా అధికారిగా ఆర్.ప్రసాద్‌బాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రసాద్‌బాబు ఇంత వరకూ గొల్లపూడి ఎపివివిపి కమీషనర్ కార్యాలయంలో సహయ ఆర్థిక అధికారిగా (ఎఎఫ్ఒ)గా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై అల్లూరి జిల్లాకు ఆశాఖ ఉన్నతధికారులు కేటాయించారు. ఇప్పటి వరకూ ఇన్‌చార్జి డిటిఎఒగా విధులు నిర్వహిస్తున్న కె.సత్యనారాయణ నుండి బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా నూతన డిటిఎఒ ప్రసాద్‌బాబు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను మర్యాధపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిటిఎఒను ఎటిఒ జోగినాయుడు ఇతర సిబ్బంది పూలబొకెలను అందజేసి స్వాగతం పలికారు. అదేవిధంగా జిల్లాలోని పాడేరు, అరకు, చింతపల్లి ఉపఖజానా అధికారులు సిబ్బంది మర్యాధపూర్వకంగా కలిసి నూతన డిటిఎఒ ప్రసాద్‌బాబును అభినందించారు.

# ప్రమాదాలకు నిలయంగా మారిన వంజంగి మేఘాల కొండ ఘాట్‌రోడ్డు

**పాడేరు, అక్టోబర్ 10, ప్రభాతవార్త**

ప్రముఖ పర్యాటక కేంద్రంగా గుర్తింపు పొందిన వంజంగి మేఘాల కొండను తిలకించడానికి రాష్ట్రం నలుమూలల నుంచి పర్యాటకులు వందలాదిగా వస్తూ వెళుతున్నారు. వంజంగి మేఘాల కొండకు వెళ్లే రహదారి మాత్రం అధ్వాన్నంగా ఎక్కడ చూసిన గోతులు, రోడ్డుకు ఇరువైపులా వర్షాలు కారణంగా కోతకు గురై ఉంటూ వాహనాలు రాకపోకలకు ఎంతో ఇబ్బందిగా ఉంది. రహదారి వెడల్పు లేక కోతకు గురైన రోడ్డు మార్జిన్ దాటితే వాహనాలు ప్రమాదాలకు గురౌతున్నాయి. వంజంగి మేఘాల కొండ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటక కేంద్రంగా గుర్తింపు వచ్చినా పర్యాటకులు వాహనాలు రాకపోకలకు సరైన రహదారి సదుపాయాలు లేకపోవడంతో పర్యాటకులు పాడేరు ఐటిడిఎ అధికారులపై, పర్యాటక శాఖపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పాడేరు నుంచి వంజంగి ఘాట్ వరకూ సుమారు ఆరు కిలోమీటర్లు రహదారికూడా అధ్వాన్నాంగా మారడంతో తరుచూ వాహనాలు ప్రమాదాలకు గురౌతున్నాయి. ఆదివారం తెల్లవారుజామున మినీ టూరిస్ట్ బస్సు ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. అయితే పర్యాటకులు సురక్షింతగా బయటపడ్డారు. వరుసగా రెండవ రోజు సోమవారం రహదారి అధ్వాన్నంగా ఉండటంతో కారు రోడ్డుప్రక్కకు వెళ్లిపోయింది. అయితే ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగకపోయినా ప్రతీ రోజూ వాహనాలు వంజంగి రోడ్డులో జరుగుతూ ఉన్నాయి. వంజంగి మేఘాల కొండ దినదినాభివృద్ధి చెందటంతో తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా పర్యాటకులు అధిక సంఖ్యలో వారివారి సొంత వాహనాల్లో లేదా టూరిస్టు వాహనాల్లో వస్తూ వెళుతున్నారు. అయితే ఎటువంటి ప్రమాదాలు జరగకుండా వెళితే వారు అదృష్టంగా బావించే పరిస్థితులు ప్రస్తుతం నెలకొని ఉన్నాయి. వంజంగి మేఘాల కొండను తిలకించడానికి వస్తున్న పర్యాటకులు మాత్రం ఎంతో ఖ్యాతి గుర్తింపు పొందిన వంజంగి మేఘాల కొండకు వచ్చే పర్యాటకుల కోసం కనీసం రోడ్డు సదుపాయం కల్పించకుండా ఐటిడిఎ అధికారులు, పర్యాటక శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరించడంపట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

వంజంగి మేఘాల కొండలను తిలకించడానికి వస్తున్న పర్యాటకుల వాహనాలు అధ్వాన్నంగా ఉన్న రోడ్డు కారణంగా వాహనాలు చెడుపోతున్నాయని మేఘాల కొండను చూసి సంతృప్తిగా వెళ్లే పరిస్థితులు కనిపించటంలేదన్నారు. అంతేకాకుండా వంజంగి మేఘాల కొండకు వెళ్తే మార్గంలో కనీసం మలుపుల వద్ద లేదా ప్రమాదం ఉన్న ప్రదేశాలు వద్ద కనీసం హెచ్చరిక బోర్డులు కూడా పెట్టకుండా ఉన్నారని ఇలా ఉంటే ప్రమాదాలు జరగవా అంటూ పర్యాటకులు అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వంజంగి మేఘాల కొండను తిలకించడానికి వస్తున్న పర్యాటకులను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పాడేరు నుంచి వంజంగి ఘాట్ వ్యూ పాయింట్ వరకూ రోడ్డును వెడల్పు చేసి వాహన రాకపోకలకు వీలుగా ఉండేలా రోడ్డును అభివృద్ధి చేయాలని పర్యాటకులు కోరుతున్నారు. అయితే పంచాయితీ నిధులతో రోడ్డు అభివృద్ధి చేయడానికి కూడా నిధులు లేకపోవడంతో ఐటిడిఎ పై ఆధారపడినా రోడ్డు నిర్మిస్తామని చెప్పడమే తప్పా అదిఆచరణలోకి రాకపోవడంతో వంజంగి రోడ్డు అభివృద్ధికి మోక్షం లేకుండా పోయింది. ఇప్పటికైనా ఐటిడిఎ అధికారులు లేదా జిల్లా అధికారులు స్పందించి ఈ పర్యాటక సీజన్‌లోనైనా వాహనాలు ప్రమాదాలు గురికాకుండా ఉండేలా తాత్కాలికంగానైనా రోడ్డు అభివృద్ధి పనులు చేయించాలని లేదంటే పర్యాటక సీజన్ ప్రారంభం కావడంతో వాహనరాకపోకలు వచ్చివెళ్లే సమయంలో ఎటువంటి ప్రమాదాలు జరిగినా అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్థానికులతో పాటు పర్యాటకులు హెచ్చరిస్తున్నారు.

# రాష్ట్రంలో ఆక్వా రంగానికి సీఎం అండగా నిలవడం అభినందనీయం

**7వపేజీ తరువాయి**

నిర్ణయిస్తోంది. ఏపీలో ఆ రేట్లు అమలుకావడంలేదు, మరోవైపు మేతల ధరలూ ఆకాశాన్నంటుతున్నాయి. సిండికేట్లు ఇలా దోపిడీ చేస్తుండడంతో రైతులు, రైతు సంఘాల నేతలు శనివారం సీఎం దృష్టికి ఈ విషయాన్ని తీసుకురాగా ఆయన వెంటనే తక్షణ చర్యలు తీసుకోవడంపై ఆక్వా రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి రుణపడి ఉంటాం అని అన్నారు. ఆక్వా రంగాన్ని సీఎం జగన్ అన్నివిధాలా ఆదుకుంటున్నారు. కోవిడ్ విపత్కర పరిస్థితుల్లో సైతం ఉత్పత్తుల రవాణాకు అవకాశం కల్పించారు. ఆక్వా సాగులో మేతల రేట్లు పెరిగి విక్రయ రేట్లు తగ్గాయి. మేతల ధరల పెంపుపై సీఎం కమిటీని ఏర్పాటు చేయడం అభినందనీయం ఆయనకు రుణపడి ఉంటాం అని ఉత్తరాంధ్ర జిల్లాల హేచరీస్ అసోసియేషన్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ విలేకరులుతో చెప్పారు. ఆక్వాకు సర్కార్ అధిక ప్రాధాన్యం ఆక్వా రంగం ఆటుపోట్ల మధ్య సాగుతోంది. ముఖ్యంగా రొయ్యల సాగులో గిట్టుబాటు ధర రావడంలేదు. రేట్ల నిర్ణయంలో ప్రభుత్వం చొరవ తీసుకుంటోంది. ప్రభుత్వం ఆక్వా రంగానికి అధిక ప్రాధాన్యం కల్పిస్తోంది, రేట్లు మేతలు ధరల నియంత్రణపై ప్రత్యేక దృష్టిసారించాలి అని దాసరి శ్రీనివాస్ తెలిపారు.

# జమీందారు వ్యవస్థతో ముడిపడిన మహారాజా వంటి మాటలు ఇప్పుడెందుకు ?

**7వపేజీ తరువాయి**

పాతికేళ్లలో కూడా అంత మక్కువ అవసరం లేదన్నారు. ఇప్పుడు స్వదేశీ సంస్థానాలు, జమీందారీలు లేవుని ఆయన చెప్పారు. వాస్తవానికి, బ్రిటిష్ (ఈస్టిండియా కంపెనీ సహా ఆంగ్లేయులు) చేసిన సేవలకు గుర్తింపుగా ఈ జమీందార్లకు రాజా, మహారాజా అనే ఘనమైన బిరుదులను ఇచ్చారన్నారు. 75 కిందట దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, 1950 జనవరి చివరి వారంలో ఇండియా-బ్రిటిష్ రాజ్యాంగబద్ధ రాచరిక వ్యవస్థతో ఎలాంటి సంబంధంలేని భారత సర్వసతా్తక రాజ్యం (రిపబ్లిక్ ఆఫ్ ఇండియా) అయిందన్నారు. తర్వాత భారత పార్లమెంట్ చట్టాల ద్వారా రద్దయిపోయాయిని, ప్రజలను పీడించి, చెడ్డపేరు మూటగట్టుకున్న జమీందారీ వ్యవస్థతో ముడిపడిన మహారాజా వంటి పేర్లపై పార్లమెంటరీ ప్రజాస్వామ్యం వ్యవస్థలో మోజు ఉండకూడదన్నారు. మాజీ సంస్థానాధీశులు, మాజీ జమీందార్లు చరిత్రలో భాగమే కాని వారి పాలనలో సాగిన వ్యవస్థలు శాశ్వతం కాదున్నారు. కాలగర్భంలో కలిసిన పాలన వ్యవస్థలతో ముడిపడిన మహారాజా వంటి పేర్లను ఎంత త్వరగా వదిలించుకుంటే అంత మంచిదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. రాజులు, మహారాజులు లేని ప్రజాతంత్ర వ్యవస్థలో బతుకుతూ కూడా మాజీ జమీందార్లపై మక్కువతో వారికి సంబంధించిన పేర్లను కొనసాగించడం వాంఛనీయం కాదన్నారు. రాజా, మహారాజా వంటి భూస్వామ్య వ్యవస్థకు చెందిన చారిత్రక అవశేషాలు ప్రజలకు చేసే మేలు ఉండదని ఆయన పేర్కొన్నారు.

# రాజుకుంటున్న రాజధాని రగడ

**7వపేజీ తరువాయి**

చేశారు. స్పీకర్ ఫార్మాట్లో రాజీనామా లేఖను జేఏసీ కన్వీనర్‌కి అందజేశారు. విశాఖను అమరావతి రైతులు వ్యతిరేకిస్తామంటూ ఎమ్మెల్యే ధర్మశ్రీ, జేఏసీ నాయకులు వెల్లడించారు. మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు కూడా రాజీనామాకు సిద్ధమంటూ ఉద్యమంలో పాల్గొనడానికి సిద్ధమని ప్రకటించారు. రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ సీఎం ఆదేశిస్తే, మంత్రి పదవికి రాజీనామా చేసి, ఉద్యమానికి నాయకత్వం వహిస్తానని ప్రకటించారు. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ గతంలో అమరావతిపై చేసిన విమర్శలను ప్రజలు మరిచిపోలేదని, ప్రజల అకాంక్షమేరకే మూడు రాజధానులు ఏర్పాటు చేస్తున్నామని, ఆ అజెండాతో ఎన్నికలకు వెళ్తామని రాష్ట్ర పరిశ్రమల శాఖ గుడివాడ అమర్నాథ్ ప్రకటించారు. దీంతో విశాఖ ఉత్తరాంధ్ర భవిష్యత్ కోసం ఏ నిర్ణయానికైనా సిద్ధమని వైఎస్సార్ ఉత్తరాంధ్ర నాయకులు చేస్తున్న ప్రకటనలు రాజకీయంగా మరింత వేడికి గ్కస్తున్నారు. ఇప్పటికే తెలుగుదేశం పార్టీతో పాటు జనసేన, బీజేపీ, వామపక్షాల నాయకులు అమరావతి కోసం పోరాట చేస్తుండగా ఉత్తరాంధ్ర వైకాపా నాయకులు విశాఖ రాజధానిగా ఉండాలని ఉద్యమం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో భవిష్యత్‌లో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకోబోతున్నాయో సర్వత్రా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# ఆదమరిస్తే అంతేసంగతులు

**- పట్టుతప్పితే పరలోకానికే**

**- ప్రమాదమని తెలిసినా తప్పని ప్రయాణం**

**- ప్రైవేటు వాహనాలను నియంత్రించలేకపోతున్న అధికారులు**

**- నిధులు మంజూరై టెండర్లు ఖరారైన ప్రారంభం కాని బూసిపుట్టు రోడ్డు**

**ముంచగిపుట్టు, ప్రభాతవార్త**



వేలకురాని బస్సులు వచ్చిన బస్సు కూడా ఏదోచోట మరమ్మతులకు గురై నిలిచిపోవటంతో పాటు తారురోడ్డు ఉన్న గ్రామాలకు రవాణా సదుపాయం లేకపోవడంతో విసిగిపోయిన ప్రజలు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి ప్రమాదాల బారిన పడుతున్నారు. మండలంలో బరడా, లక్ష్మీపురం, వనుగుమ్మ, పెదగూడా, కిలగాడ, సుజనకోట, సుజనపేట, దోడిపుట్టు పంచా యతీలకు పక్కా తారురోడ్లు ఉన్నాయి. ఐతే ఈ పంచాయతీలకు ఆనుకుని పదులసంఖ్యలో గ్రామాలు ఉన్నాయి. తరురోడ్డు సదుపాయం ఉన్నా రవాణా సదుపాయం లేకపో వటంతో ఆయా గ్రామాల ప్రజలు వారపు సంతనాడైనా, ఇతరసమయాల్లో మండల కేంద్రానికి చేరాలంటే పైవేటువాహనాలను ఆశ్రయించకతప్పడంలేదు. ఇదేఅదునుగా చేసుకుని ప్రైవేటు వాహన దారులు అధికమొత్తంలో డబ్బులు గుంజటమే కాకుండా పరిమితికిమించి ప్రయాణికులను ఎక్కించి ప్రమాదాలను తెచ్చిపెడుతున్నారు. ఇదిలా ఉండగా మండలంలో రూడకోట, కుమడ, బూసిపుట్టు ఒడిశా ప్రాంతంమైన బెజ్జింగి తదితర ప్రాంతాలకు గిరిజనులు ఎక్కువగా ప్రయాణాలు సాగిస్తూ ఉంటారు. ఆయా ప్రాంతాలకు సరైన రోడ్డు సదుపాయం లేకపోవటంతో అర్‌టిసి బస్సులు నడపకపోవటంతో ఆది, సోమ, మంగ్ల వారాల్లో బెజ్జింగి, రూడకోట, బూసిపుట్టు వారపు సంతకు అధిక సంక్యలో గిరిజనులు వస్తూ ఉంటారు. వారిని గమ్యస్దానాలు చేర్చాలంటే ప్రైవేటు వాహనాలే సరన్యం ఇదే అదునుగా చేసుకునే ప్రైవేటు వాహనదారులు గతుకుల రోడ్లలో కండీషన్‌లో లేని జీపులు, వ్యాన్లు, నడపడమే కాకుండా లైసెన్సు, అనుభవం లేని మైనర్ డ్రైవర్లను ఎక్కిస్తూ ప్రమాదాలకు కారణమౌతున్నారు. ఇదిలా ఉండగా ప్రధాన రహదారుల్లో మలుపుల వద్ద ఆర్‌అండ్‌బీ అధికారులు హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతోపాటు రహదారి వెంబడి తుప్పలు తొలగించకపోవటంతో ఎదురుగా వచ్చేవాహనాలు కనిపించక తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. గత్యంతరంలేని ప్రయాణికులు ప్రమాదని తెలిసినా తప్పని పరిస్థుతుల్లో ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుసదుపాయం ఉన్న గ్రామాలకు బస్సు, రవాణా సదుపాయం కల్పించాలని అలాగే రహదారులను మెరుగుపరిచి ప్రమాదాల నుంచి తమను కాపాడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# ఇరుకురోడ్డుతో ఇక్కట్లు.. వాహనదారుల పాట్లు

## పెరిగిన వాహనాలతో రద్దీగా మారిన మండల కేంద్రం

**కొయ్యూరు, ప్రభాతవార్త**

ఇరుకు, ఇరుకు రోడ్డుతో వాహనాదారులు బెరుకు, బెరుకుగా ప్రయాణం సాగించాల్సి వస్తోంది. వాహనాల రాకపోకలు అమాంతంగా పెరిగిపోవడంతో మండలకేంద్రం నిత్యంరద్దీగా మారి వాహనచోదకులకు అవస్థలు తప్పడంలేదు. గతకొంతకాలం క్రితం వరకు మండల కేంద్రం చెప్పుకోదగ్గ రద్దీగా ఉండేదికాదు. దీనితో మండల కేంద్రంలో సింగిల్‌రోడ్డే అయినప్పటికీ ఇటు వాహనాదారులకు గాని, స్థానిక ప్రజలకు గాని ఇబ్బంది ఉండేదికాదు. గతకొంతకాలంగా మండలకేంద్రంలో వాహనాల రాకపోకల సంఖ్య అమాంతంగా పెరిగిపోయింది. దీనికితోడు ఇరుకురోడ్డు కావడంతో రెండు వాహనాలు ఎదురెదురుపడితే తప్పుకుపోవడానికి ఎంతో సమయం పడుతోంది. మండలకేంద్రంలో డబుల్‌రోడ్డు నిర్మాణం అనేమాట గతకొన్నేళ్లుగా వింటూనే ఉన్నప్పటికీ అది కార్యరూపం దాల్చకపోవడంతో మండలకేంద్రంలో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తప్పడంలేదు. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు స్పందించి మండలకేంద్రంలో డబుల్‌రోడ్డు నిర్మించాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## మెమోరాండం ఇవ్వడానికి వెళ్ళిన సర్పంచులను అరెస్టు చేయడం దారుణం

ఎస్.రాయవరం. అక్టోబర్ 10 ప్రభాతవార్త



రాష్ట్ర పంచాయితీ రాజ్ కమిషనర్‌కి మెమోరాండం ఇవ్వడానికి వెళ్ళిన సర్పంచులను అరెస్టు చేయడం దారుణమని దీనిని ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ ఛాంబర్, రాష్ట్ర సర్పంచుల సంఘం తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర పంచాయితీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షుడు వై.వినోద్ రాజు అన్నారు. సోమవారం మధ్యాహ్నం పెదగుమ్ములూరులోని తన నివాసంలో విలేఖరులతో మాట్లాడుతూ నిన్న రాష్ట్ర పంచాయితీ రాజ్ ఛాంబర్ కార్యాలయాన్ని ముట్టడించి, సర్పంచుల బాధలు, గ్రామీణ ప్రజల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వానికి బలంగా తెలియపరిచిన సర్పంచులకు అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో రాష్ట్రంలో నున్న మొత్తం 12918 మంది సర్పంచులు అందరూ కూడా రాజకీయాలకతీతంగా ముందుకు వచ్చి, ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ ఛాంబర్, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘాల ద్వారా చేపట్టే ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొని మన నిధులు, విధులు, హక్కులు, అధికారాలను సాధించుకొని, నమ్మి ఓటు వేసి గెలిపించిన గ్రామాల ప్రజల రుణం తీర్చుకుందామని పిలుపునిచ్చారు. సర్పంచుల న్యాయబద్ధమైన, చట్టబద్ధమైన, రాజ్యాంగబద్ధమైన డిమాండ్లయిన కేంద్ర ప్రభుత్వం 14, 15వ ఆర్థిక సంఘాల ద్వారా రాష్ట్రంలోని 12918 గ్రామ పంచాయితీలకు పంపిన రూ.8,700 కోట్ల లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గ్రామ పంచాయితీల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. గ్రామ సర్పంచ్‌ల గౌరవ వేతనాలను రూ.15000కు పెంచవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని, మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులను గ్రామ పంచాయితీల, సర్పంచుల ద్వారానే గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే అధికారాలను గతంలో మాదిరిగానే పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. గ్రామ సచివాలయాలను, వాలంటీర్లను గ్రామ పంచాయితీల పరిధిలోనికి తీసుకువచ్చి, సర్పంచుల ఆధీనంలోనే వారితో పని చేయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని, ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ ఛాంబర్, రాష్ట్ర సర్పంచుల సంఘాలు చేస్తున్న 12 డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేకపోత రాజకీయాలకతీతంగా సర్పంచులు అందరం ఐక్యమై ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని వై.వినోద్ రాజు తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం, గ్రామీణ ప్రజల సంక్షేమం కోసం రాజకీయాలకతీతంగా రాష్ట్రంలో ఉన్న మొత్తం 12918 మంది సర్పంచులు కూడా ఐక్యమై ఉద్యమించి, రాజ్యాంగం మనకి కల్పించిన హక్కులను, నిధులను, విధులను సాధించుకుందామని, రాష్ట్రంలో ఉన్న మొత్తం 12918 మంది సర్పంచులకు డిమాండ్లు, ఉద్యమ కార్యాచరణను సవివరంగా వ్రాసి పోస్టు ద్వారా పంపటం జరిగిందన్నారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాల్లోనూ విస్తృతంగా పర్యటించి సభలు, సమావేశాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రజలకు, సర్పంచులకు చేస్తున్న అన్యాయాలను, నిధులు దారి మళ్లింపును సవివరంగా తెలియ పరచడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రతి మండలంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

## రైతాంగం ప్రతి ఒక్కరూ ఈ కెవైసి నమోదు చేయించుకోవాలి

ఎస్.రాయవరం, అక్టోబర్ 10, ప్రభాతవార్త



పంటలు వేసిన ప్రతి ఒక్కరూ ఈకేవైసి నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి లీలావతి సూచించారు. సోమవారం మధ్యాహ్నం మండలంలోని పేటసూదిపురం రైతుభరోసా కేంద్రంలో పంటనమోదు ఈకేవైసి నమోదు ప్రక్రియను ఆమె పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మండల పరిధిలో 19,364 ఎకరాలు పంట నమోదు అయిందన్నారు. పంటనమోదు చేసుకున్న వెంటనే రైతులు ఈకేవైసి చేయించు కోవాలన్నారు. ఈకేవైసి చేయించుకున్న రైతులకు మాత్రమే పంటల బీమా, పంట నష్టాల నమోదు, సున్న వడ్డీ పంట రుణాలు వంటి అంశాలు ముడిపడి ఉన్నందున రైతులు వెంటనే ఈకేవైసి చేయించుకోవాలని సూచించారు.

## మొగలో బోటు తిరగబడి మొత్తవల గల్లంతు

ఎస్.రాయవరం, అక్టోబర్ 10, ప్రభాతవార్త



మండలంలోని వాకపాడు శివారు బంగారమ్మపాలెం మొగలో బోటు బోల్తా ఘటనలో మొత్తవల గల్లంతయినట్లు బాధితుడు కారే సోమేష్ తెలిపారు. సోమవారం ఉదయం మొగలో వేట ముగించుకుని వస్తున్న వేళ పోటు ఎక్కువగా ఉండడంతో బోటు బోల్తా పడగా, అందులో వున్న సుమారు రూ.70వేల విలువ చేసే మొత్తవల గల్లంతయిందన్నారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ మైలపల్లి శ్రీను రెండు బోట్లలో 30 మంది మత్స్యకారులతో కలసి గాలించినా దొరకలేదన్నారు. ఈ విషయమై మత్స్యశాఖ అధికారికి వ్రాతపూర్వకంగా ఫిర్యాదు చేశామని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## రెండు వ్యాన్లు ఢీకొని ఒక వ్యక్తికి గాయాలు

ఎస్.రాయవరం, అక్టోబర్ 10, ప్రభాతవార్త



రెండు వ్యాన్‌లు ఢీ కొన్న ఘటనలో ఒక వ్యక్తికి గాయాలయినట్లు స్థానిక ఎస్ఐ పి.ప్రసాదరావు తెలిపారు. సోమవారం ఉదయం హైదరాబాద్ నుండి విశాఖకు ఇంజన్ ఆయిల్ లోడుతో వెళుతున్న ఐషర్ వ్యాన్ అడ్డరోడ్డు దాటిన తరువాత గోకులపాడు బంక్ దగ్గర్లో టైర్లు పేలిపోవడంతో రహదారి ప్రక్కన నిలిపినట్లు తెలిపారు. అదే మార్గంలో వెళుతున్న మరొక ఐషర్ వ్యాన్ ఆగి వున్న వ్యాన్‌ను వెనుక నుండి బలంగా ఢీ కొట్టింద న్నారు. దీంతో వెనుక వ్యాన్ క్లీనర్‌కు తీవ్ర గాయాలు కావడంతో హైవే పెట్రోలింగు సిబ్బంది హుటాహుటిన నక్కపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు. వ్యాన్ సిబ్బంది ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## 13న కేజే పురంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

మాడుగుల అక్టోబర్ 10 ప్రభాతవార్త

మాడుగుల మండలం కేజేపురం గ్రామంలో 13న ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నారు. జనసేన ఆధ్వర్యంలో జరిగే ఈ మెగా నేత్ర వైద్య శిబిరానికి అవసరమైన నేత్ర రోగులను హాజరై ఉచిత సేవలు పొందాలని కోరుతున్నారు. గ్రామ ప్రధాన జంక్షన్‌లో గల వేదికపై ఈ శిబిరం నిర్వహిస్తామన్నారు. అవసరమైన నేత్రా రోగులకు ఉచిత శస్త్ర చికిత్సలు నిర్వహించడం, అలాగే ఉచిత కంటి అద్దాలు అందజేయడం జరుగుతాదన్నారు. కాబట్టి శిబిరానికి హాజరయ్యే వారు ఆధార్ కార్డు రావాలని జనసైనికులు కోరుతున్నారు.

## రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించండి : బూడి

మాడుగుల అక్టోబర్ 10 ప్రభాతవార్త



ఆసుపత్రికి వివిధ వ్యాధులతో వచ్చినవారికి సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించాలని ఉప ముఖ్యమంత్రి, పంచాయితీరాజ్ శాఖ మాత్యులు బూడి ముత్యాల నాయుడు అన్నారు. స్థానిక వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో సోమవారం అభివృద్ధి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన మంత్రి మాట్లాడుతూ మండలంలో ఉన్న 30 పడకల ఆస్పత్రిని 50 పడకల ఆసుపత్రిగా స్థాయిని పెంచుటకు రూ.5.60 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ నిధులతో అధునాతనమైన నూతన పడకలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఆస్పత్రిలో నూతనంగా ఏర్పాటుచేసిన ఫిజియోథెరపీ సెంటర్‌ను చిన్నపిల్లల విభాగాన్ని పరిశీలించారు. వార్డుల్లో ఉన్న పేషెంట్లతో మాట్లాడి వైద్యం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రికి నూతనంగా తీసుకువచ్చిన ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు విద్యుత్ పరికరాలను పరిశీలించారు. నూతనంగా నిర్మాణం జరుగుతున్న అదనపు పడకలను పరిశీలించి పనులను వేగవంతంగా పూర్తిచేయాలని కాంట్రాక్టర్‌ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి జగన్ మోహన్, ఆసుపత్రి సూపరెంట్ డా.సునీల్, జగదీశ్వర రావు, వైదేహి, రమా, సౌజన్య, కళ్యాణి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అనాధ శవానికి అంత్యక్రియలు

చోడవరం అక్టోబర్ 10 ప్రభాతవార్త



స్థానిక ప్రేమ సమాజంలో ఒక అనాధ వృద్ధుడు మరణించడంతో ప్రేమ సమాజం ప్రసాదరాజు గణేష్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ పుల్లేటి గణేష్ స్వయంగా అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. కరోనా కాలంలో ప్రాణాప్రాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నప్పుడు ఆ వృద్ధున్ని కొంతమంది యువకుల సహాయంతో గణేష్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ గణేష్ ప్రేమ సమాజంలో జాయిన్ చేయడం జరిగింది. అప్పటి నుండి వైద్య సేవలు అందించి అతన్ని యథాస్థితికి తీసుకొచ్చారు. మళ్లీ గత కొద్ది రోజుల నుండి అనారోగ్యంగా ఉండడంతో పాటు ఎన్ని వైద్య సేవలు అందించినా చివరికి ఆ వృద్ధుడు సోమవారం మృతి చెందాడు. అతడు అనాధ కావడంతో అంత్యక్రియలు చేయడానికి ఎవరూ ముందుకు రాకపోవడంతో స్వయంగా ప్రేమ సమాజం ప్రసాద్ రాజు, గణేష్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ పుల్లేటి గణేష్ అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. వీరిని పలువురు అభినందిస్తున్నారు.

## మైచర్లపాలెం గడపగడపలో ధర్మశ్రీ

చోడవరం అక్టోబర్ 10 ప్రభాతవార్త



ప్రభుత్వ నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం చోడవరం మండలం ఖండేపల్లి సచివాలయం పరిధిలోగల లిమైచర్లపాలెంలి గ్రామంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదే శించారు. అలాగే ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ రానున్న రోజుల్లో ఈ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే వికేంద్రీకరణ ఎంత అవసరమని, ముఖ్యంగా విశాఖ రాజధాని అయితే మన ప్రాంతాలు ఎంతో అభివృద్ధి చెందుతాయని చెప్పారు. కాబట్టి ప్రతీ ఒక్కరు వికేంద్రీకరణకు మద్దతు తెలుపుతూ జగనన్నకు తోడుగా నిలవాలని పిలుపు నిచ్చారు. ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## మత్స్యగెడ్డ ఒడ్డున రామ భక్తులు ఆత్మీయ సమ్మేళనం

ముంచంగిపుట్టు, అక్టోబర్ 10 ప్రభాతవార్త



మండలంలో గల సుజనకోట పంచాయితీ కుమ్మరిపుట్టు మత్స్యగెడ్డ ఒడ్డున శ్రీరామ మాల ధరించిన రామ భక్తులు అందరూ సోమవారం ఆత్మీయ సమ్మేళనం అయ్యారు. టీటీడీ సహకారంతో సమరత సేవ ఫౌండేషన్ వారు తిరుపతి, సింహాచలం, భద్రాచలం, శ్రీశైలం వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాలకు బస్సులలో తీసుకువెళ్లి, దైవ దర్శనాలు కల్పిస్తున్న సౌకర్యాలపై రామ మాల ధరించిన భక్తులంతా చర్చించారు. భవిష్యత్తులో అధిక శాతం మంది మాలలు ధరించి దైవ దర్శనానికి వెళ్లేలా ప్రభుత్వం గిరిజనులకు టీటీడీ ద్వారా కల్పిస్తున్న సౌకర్యాలపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని రామ భక్తులు తీర్మానించుకున్నారు. అనంతరం రామ భక్తులు సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సమ్మేళన కార్యక్రమంలో పనస, కుమ్మరిపుట్టు గ్రామాలకు చెందిన 60 మంది రామభక్తులు పాల్గొన్నారు.

## వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్ గెలుపే ధ్యేయం

ముంచంగిపుట్టు, అక్టోబర్ 10 ప్రభాతవార్త



వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్ గెలుపే ధ్యేయంగా పనిచేస్తామని వైసీపీ మండల అధ్యక్షులు పాంగి మల్లికార్జున్ అన్నారు. మండలంలో గల జోలాపుట్టు పంచాయితీ కేంద్రంలో సర్పంచ్‌లు, వైసీపీ నేతలు గ్రాడ్యుయేట్ అయిన అభ్యర్థులను కలిసి దరఖాస్తు ఫారంలను అందించి రెవెన్యూ కార్యాలయానికి వెళ్లి ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు వేసేందుకు ఓటర్‌గా నమోదు చేసుకోవాలని డిగ్రీ పూర్తి చేసిన యువతీయువకులను కోరారు. ఈ సందర్భంగా వైసీపీ మండల అధ్యక్షులు మల్లికార్జున్ మాట్లాడుతూ వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సుధాకర్ గెలుపుకు వైసీపీ శ్రేణులంతా గ్రామ స్థాయిలో కలిసికట్టుగా పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు నీలకంఠం, గంగాధర్, నరసింగరావు, ఎంపీటీసీ కమల, వైసీపీ మండల నేతలు జయదేవ్, తిరుపతి, అర్జున్, పద్మారావు, సోలెమాన్, భాగత్‌రాం, పులిరాజు, రాంప్రసాద్ పాల్గొన్నారు.

## షెడ్లు పరిశీలన

నక్కపల్లి, అక్టోబర్ 10 ప్రభాతవార్త

మండలంలోని దేవవరం గ్రామంలో చెత్త సంపద కేంద్రాన్ని ఎండివో దెందుకూరి సీతారామరాజు, ఇవోఆర్డీ వెంకటనారాయణలు సోమవారం పరిశీలించారు. ఈ మేరకు సర్పంచ్ గొర్ల రాఘవకుమారి ఆధ్వర్యంలో తడిపొడి చెత్తను వేరు చేసిన మేరకు వర్మీకంపోస్ట్‌ను తయారు చేసేందుకు ఎండివో, ఇవోఆర్డీ విడుదల చేశారు. చెత్త సంపద కేంద్రాన్ని చూసి కార్యదర్శి సాయిలక్ష్మిని అభినందించారు. వీరితో పాటు మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు గొర్ల నర్సింహమూర్తి ఒరిస్సా రమణిలు పాల్గొన్నారు.



విశాఖపట్నం విమానాశ్రయంలో సోమవారం రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన విశాఖ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ చుక్కవరలక్ష్మి

## పూర్వ విద్యార్థులు అపూర్వ కలయిక

గొలుగొండ అక్టోబర్ 10, ప్రభాతవార్త



ఎఎల్ పురం హైస్కూల్లో 10వతరగతి పూర్వ విద్యార్థులు సోమవారం అల్లూరి పార్కులో సమ్మోహమయ్యారు. 1994-95 సంవత్సం బ్యాచ్ అనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ తమ ప్రస్తుత స్థితిని పరిచయం చేసుకుంటూ అనందంగా గడిపారు. నాడు ఉన్న ఉత్సాహం నేడు ఈ కలయికలో చూపించారు. అరే అనుకోనే వారిమి ఇప్పుడు ఏమిరా ఏలా ఉన్నావు అని అప్యాయంగా పలకరింపుతో నాటి చలిపి స్మృంతులను గుర్తుచేసుకున్నారు. అలాగే ఒకరి కోకరు ఏలా ఉన్నారు, ప్రస్తుతం ఏమి చేస్తున్నారు. ఆరోగ్యం ఏలావుంది, పిల్లలు ఏలావున్నారు. అంటూ కుశల ప్రశ్నలతో రోజంతా సందడిగా గడిపారు. అక్కడే అందరూ కలిసి బోజనాలు చేసారు. వెళ్ళే మందు నాటి పదితరగతి అఖరి జ్ఞాపకంగా తీసుకన్న గ్రూపు పోటోకు అనుబందంగా ఈ సమ్మేళనం మరోక్క మారు తీపిగుర్తుగా వారు అంతా గ్రూపుగా పోటోలు దిగి బాయి బాయి చెప్పుకుంటూ చిరునవ్వుతో వెనుదిరిగారు. ఈ కలయికకు అప్పటి క్లాస్ మేట్ సిరాపురి శివ తరగతి విధ్యార్థుల సమ్మేళనంకు ప్రాతినిధ్యం వహించారు.

## బహిరంగ ప్రదేశాల్లో వ్యర్ధాలు

గొలుగొండ అక్టోబర్ 10, ప్రభాతవార్త



బహిరంగ ప్రదేశాల్లో పడవేస్తున్న వ్యర్ధాలతో రోగాలకు రాజ మార్గలుగా మారుతున్నాయని గ్రామాల్లో ప్రజలు అందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా గ్రామాలు వస్తున్న వ్యర్ధాలు, పాఠశాలల్లో విద్యార్ధులకు అందించే మధ్యాహ్న భోజన వ్యర్థాలు ఒక నిర్ధేశించిన ప్రదేశాల్లో కాంకుగా బహిరంగ ప్రదేశాల్లో వేస్తుడటంతో వ్యాధులకు నిలయాలుగా మారుతున్నాయి. ఏడతెరిపి లేని వర్షాలతో అవస్దలు పడుతున్న ప్రజలకు అపారశుధ్యం పెద్ద సమస్యగా మారుతుంది. పిల్లలు బహిరంగ ప్రదేశాల్లో ఈగలు దోమలు వాటిని తాకి వాటి ద్వారా అనేక రోగాలు వెంటతెచ్చకుంటున్నారని అందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే స్దితి కొన్ని పాఠశాల వద్ద దర్శిన మిస్తుంది. చీడిగుమ్మల హైస్కూల్లో విద్యార్ధులు వడ్డించిన మధ్యాహ్న బోజన వ్యర్ధాలను ఇలా స్ధానిక అటస్దలం వద్ద పడేస్తున్న దృశ్యం దర్శినమిస్తుంది. నిత్యం అపారశుధ్యంగా మారుతున్నాయి. పారిశుధ్య ఏక్కడ బడితే అక్కడే దర్శినమిస్తుంది. అలాగే అన్ని గ్రామ పంచాయితీల్లో పారిశుధ్యం మెరుగుపడాలి వర్షాలు కరుస్తున్న సమయంలో అపారశుధ్యం నెలకోకుండా చూడాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## డా. బిఆర్ అంబేద్కర్ గురుకులాల సొసైటీ జూమ్ కాన్ఫరెన్స్

పిఎంపాలెం, అక్టోబర్ 10, ప్రభాతవార్త



డా। బిఆర్ అంబేద్కర్ గురుకులాల సొసైటీ జిల్లా సమన్వయకర్త ఎస్.రూపవతి విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల ప్రధానోపాధ్యాయులు, భోదన, భోదనేతర సిబ్బందితో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో మెస్, ఆహార నాణ్యత, పున: ప్రారంభ ఏర్పాట్లు, శుభ్రత, వారాంతపు పరీక్షలు, సిలబస్ పూర్తి, విద్యార్దులు హాజరు, ఎఫ్ఎ 1 పరీక్షలు, ఫిట్‌కు సంబందించిన వివిధ అంశాలపై చర్చించారు. ఇండియా రిజిస్ట్రేషన్, ప్రాక్టికల్స్, ఆరోగ్యం, పరిశుభ్రత, పరిస్దితులు, టిఎంఎఫ్ వినియోగ వస్తువులు, సంస్దల సజావుగా నడవడానికి అవసరమైన సూచనలను ప్రధానోపాద్యాయులకు అందించారు.

## నేటి నుంచి ఫార్మాసిటిలో మెగా ఎగ్జిబిషన్

పరవాడ, అక్టోబర్10, ప్రభాతవార్త




జెన్ ఫార్మాసిటిలో ఫార్మా పరిశ్రమలకు ఉపయెగపడే పరికరాలు, ల్యాబ్ పరికరాల ప్రదర్శనతో పాటు ఉత్పత్తుల్లో తీసుకోవల్సిన రక్షణ చర్యలు, పర్యావరణ రక్షణకు తీసుకోవల్సిన చర్యలుపై ఫార్మా రంగ ప్రతినిధులకు, ఇతర పరిశ్రమల వర్గాల వారికి ఉపయెగపడే విధంగా ప్రత్యేకంగా నేటి నుండి ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు జెయన్ ఫార్మా మ్యాన్ ఫ్యాక్టర్సు అసోషియేషన్ ప్రతినిధులు. సుబ్బారావు, శివరామ ప్రసాద్‌లు తెలియజేసారు. సోమవారం ఫార్మా మ్యాన్ ఫ్యాక్టర్సు అసోషియేషన్ కార్యాలయంలో ఎగ్జిబిషన్ ముఖ్య కారణాలు వాటి వలన ఉపయెగాలపై తెలిపెందుకు సోమవారం విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఫార్మా మ్యాన్ ఫ్యాక్టర్సు అసోషియేషన్ ప్రతినిధులు మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత మొట్టమొదటి సారిగా విశాఖఫార్మాసిటిలో ఫార్మా రంగకు ఉపయెగపడే విషయాలపై ఎగ్జిబీషన్ ఏర్పాటు చేసామని అన్నారు. దీనిలో భారతదేశంలో ఉన్న ఫార్మా రంగంకు ఉపయెగపడే సాధనాలు, పరికరాలుతో పాటు ఏబ్రాడ్ వంటి దేశంతో పాటు మరికొన్ని దేశాల నుండి వచ్చిన వాటితో మెత్తం 127 తయారీదార్లుతో వివిధ అంశాలవారిగా ఆప్‌టెక్ ఇండియా సహాయ సహకారలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ ఎగ్జిబిషన్‌లో ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 175 ఫార్మా పరిశ్రమల ప్రతినిధులు పాల్గొంటున్నారని తెలిపారు. ఫార్మా రంగం నుండే కాకుండా ఏపి చాంబర్ ఆఫ్ కామర్సు, విశాఖ ఫార్మాసిటి, విశాఖ ఆటోనగర్ యంఎస్ఎంఇ అసోషి యేషన్ ప్రతినిధులు కూడా పాల్గొంటున్నారని తెలిపారు. ఈ ఎగ్జిబిషన్‌కు అనుభందంగా ఫ్యాక్టరీస్, కాలుష్యనియంత్రణామండలి అధికారుల సహాయంతో ఫార్మా రంగంలో క్వాలిటి, భద్రత, పర్యావరణం, థర్మల్ సైంటిఫిక్ నాలెడ్జి వంటి వాటిపై ఎంపిక చేసిన ప్రతినిధులకు మూడు రోజల పాటు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎగ్జిబిషన్ 3రోజుల ( మంగళ, బుధ, గురువారం) పాటు ఫార్మాసిటిలో జరగనుందని ఈఅవకాసంను ఫార్మారంగంతో పాటు మిగిలిన రంగాల వారు కూడా ఉపయోగించుకోవచ్చని తెలిపారు.

## విద్యావంతులే కాదు సుమీ..సేవాతత్పరులు

### రోడ్డుకిరువైపులా జంగిల్ క్లియరెన్సు చేసిన సేవా సంఘ సభ్యులు

కొయ్యూరు, అక్టోబర్10, ప్రభాతవార్త



విద్యావంతులు, ఉద్యోగ స్థులేకాకు సుమీ..వారంతా సేవాతత్పరులు. చిన్న అవకాశం దొరికితేచాలు తమలో ఉన్న సేవాభావాన్ని చూపిస్తూ, మానవతాధృక్పధాన్ని చాటుకోవడం ఆ అల్లూరి యువ గిరిజన సేవా సంఘసభ్యులకు అలవాటు. ఇందులోభాగంగా మండలంలోని మర్రిపాలెం నుండి గొలుగొండమండలం జోగుంపేటవరకు గలరోడ్డుకిరువైపులా తుప్పలు ఏపుగా పెరిగిపోయి, వాహనదారులకు రోడ్డుక్లియరెన్సులేక తరచూ రోడ్డుప్రమాదాలు సంభవిస్తుండటంతో ఇది గుర్తించిన సేవాసంఘ అధ్యక్షుడు టి.మల్లేసు తనసహచర సభ్యులతో కలిసి కత్తులుచేతబూని కార్మికుల్లా మారి పోయి రోడ్డుకిరువైపులా ఉన్న తుప్పలను నరికివేసి క్లియర్‌చేసారు. దీనితో సంఘసభ్యులను వాహన చోదకులు అభినందిస్తున్నారు. కార్యక్రమంలో సంఘసభ్యులు పి.మల్లయ్య, ఎన్.చెల్లయ్య, పి.రాజు బాబు, కె.చిరంజీవి, కె.సన్నీ, ఎన్.పవన్, టి.యువరాజ్, జె.రాంబాబు, టి.చందు, యు.లక్ష్మణ్, యు.అచ్చిరాజు, ఎం.రాజుబాబు, కె.పెద్దబ్బాయి అలాగే చిట్టింపాడు ఆశ్రమస్కూలు ఉపాధ్యాయులు ఉల్లిలక్ష్మయ్య, త్రినాధ్, రాజుబాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్ పోస్టుల భర్తీకై దరఖాస్తుల ఆహ్వానం

### కొయ్యూరు ఎంపిడిఓ మేరీరోజ్ వెల్లడి



కొయ్యూరు, అక్టోబర్10, ప్రభాతవార్త

మండలంలోని పలుపంచాయితీల్లో ఖాళీగా ఉన్న గ్రామవాలంటీర్ పోస్టుల భర్తీకై అర్హులైన అభ్యర్ధులనుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు కొయ్యూరు ఎంపిడిఓ మేరీరోజ్ సోమవారం ఒకప్రకటనలో తెలిపారు. మండలంలోని శరభన్నపాలెం-1లో క్లస్టర్6, అంతాడపంచాయితీలో క్లస్టర్1, కంఠారం పంచాయితీల్లో క్లస్టర్4 వాలంటీరుపోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. వీటికై ఈనెల10నుండి 12వరకు ధరఖాస్తులు సీ ్వకరించి, 13న పరిశీలించి, 14న ఎంపిడిఓ కార్యాలయంలో ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్టు వివరించారు. ఎంపికకాబడిన అభ్యర్ధులకు 15న ధృవపత్రాలు మంజూరుచేయడం జరుగుతుందని, వారు 18న విధుల్లో జాయిన్‌కావాల్సి ఉంటుందని ఎంపిడిఓ తెలిపారు. వివరాలకు 9491035289 సెల్‌నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

## అంగనవాడీలకు ప్రీస్కూల్ కిట్లు పంపిణీ

కొయ్యూరు, అక్టోబర్10, ప్రభాతవార్త



సోమవారం కొయ్యూరు ఐసిడిఎస్ ప్రాజక్టు పరిధిలోని పలు అంగనవాడి కార్యకర్తల ప్రీస్కూలు కిట్లు పంపిణీ చేసారు. సోమవారం ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ విజయకుమారి నెలవారీ సమీక్షాసమావేశం నిర్వహించారు. అంగనవాడి కేంద్రాల, ప్రీస్కూళ్ల నిర్వహణగూర్చి అంగనవాడి కార్యకర్తలకు పలుసూచనలు, సలహాలు అందించారు. అంగనవాడిసెంటర్లలో నిర్వహించాల్సిన కార్యక్రమాల గూర్చి వివరించారు. అటుపై కార్యకర్తలకు ప్రీస్కూలు కిట్లు అందించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు లలిత, బాలామణి, పలువురు అంగనవాడికార్యకర్తలు పాల్గొన్నారు.

## గంగవరం అంగనవాడీ భవన స్థలవివాదం

కొయ్యూరు, అక్టోబర్10, ప్రభాతవార్త

మండలంలోని మంప పంచాయితీ గంగవరం అంగనవాడిభవన నిర్మాణానికి సంభంధించి వివాదం ఏర్పడింది. గంగవరం అంగనవాడికేంద్ర భవన నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. దీనిలో గంగవరం దగ్గరలోని గొల్లపల్లివీధిలో భవననిర్మాణానికి స్థలపరిశీలన చేయడంపట్ల గంగవరం గ్రామస్థులు అభ్యంతరం వ్యక్తంచేస్తున్నారు. తమ గంగవరం గ్రామంపేరిట మంజూరైన అంగనవాడికేంద్రభవనాన్ని తమ గంగవరంలోనే నిర్మించాలని, గంగవరం గ్రామంలో నిర్మించడం వలన నాలుగుగ్రామాల ప్రజలకు అంగనవాడికేంద్రం అందుబాటులో ఉంటుందని ఈ విషయమై గ్రామసభ నిర్వహించి గ్రామస్థులందరి అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకోవాలని, అంతేతప్పా గొల్లపల్లివీధిలోనే నిర్మిస్తే సహించబోమని గంగవరం గ్రామస్థులు ఒకప్రకటనలో హెచ్చరించారు. దీనితో గ్రామంలో అంగనవాడిభవన వివాదం ఏర్పడినట్టయింది.

## రాజేంద్రపాలెంలో ఫారెస్టు అధికారుల దాడులు

కొయ్యూరు, అక్టోబర్10, ప్రభాతవార్త

మండలకేంద్రమైన రాజేంద్రపాలెంలో సోమవారం కొయ్యూరుఅటవీసెక్షన్ అధికారులు దాడులు నిర్వహించారు. ఫారెస్టుసెక్షన్ ఆఫీసర్ సింహాద్రి, ఎఫ్‌బిఓ దుర్గాప్రసాద్, పలువురుసిబ్బంది శింగవరం, రాజేంద్రపాలెంగ్రామాల్లోని పలువడ్రంగిపనివారుల ఇళ్లను, షెడ్లను తనిఖీలు చేసారు. మండలకేంద్రం నుండి పెద్దఎత్తున అక్రమకలప రవాణా, అక్రమకలపతో గృహోకరణవస్తువుల తయారీ జరుగుతుందన్న సమాచారం ఈ దాడులు నిర్వహిస్తున్నట్టు ఎఫ్ఎస్ఓ సింహాద్రి వివరించారు. కాగా మండలంలోనే అక్రమకలప రవాణాకు, కలపవస్తుసామాగ్రికి అడ్డాగా పేరొందిన రేవళ్ల గ్రామంపైన ప్రత్యేకదృష్టిసారించినట్టు ఎఫ్ఎస్ఓ తెలిపారు. ఇదిలాఉండగా అటవీశాఖ అధికారులు దాడుల సమాచారం ముందే అందుకున్న వడ్రంగిపనివారు కలపను అటవీశాఖ అధికారుల కంటపడకుండా ముందుగానే సురక్షితప్రాంతాలకు తరలించడం గమనార్హం.

## విద్యార్థి ఉన్నత విద్యకు గ్రామస్తుల సహకారం

గొలుగొండ లక్టోబర్ 10, ప్రభాతవార్త



ఉన్నత విధ్యలో విధ్యార్థి మరింత మెరుగైన పలితాలు సాదించి గ్రామానికి మంచి పేరుప్రఖ్యాతులు తీసుకురావాలని రామచంద్రాపురం గ్రామస్తులు సహ సహకారం అందించారు. లింగపేంట గ్రామ పంచాయితీ శివారు గ్రామమైన రామచంద్రాపురం గ్రామస్తులు, యువత మత గ్రామంలో ఉన్నత చదువులు చదువుతున్న పినపాత్రుని నాగలక్ష్మీకి అర్ధికంగా సాయం, కంప్యూటర్ పరికం సమకూర్చారు. డిగ్రీ రెండవత సంవత్సరం చదువుతున్న నాగలక్ష్మీ ఈ సహయం అందించి విధ్యను ప్రోత్సహించారు. మరింత ఉన్నత చదువుల్లో రాణించి గ్రామ ఉనికిని ఇనుమడింపచేయాలని అకాంక్షించారు. 25వేలు విలువుగల కంప్యెటర్, 20 నగదు అందజేసారు. ఇంకా విధ్యకు అవరమైన వసతులు కల్పించేందకు సిద్దమని వారు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా విధ్యార్థిని గ్రామస్తులు చూపిన అదరణ, ప్రోత్సాహం ఏన్నటికి మరువలేనిదని మీరు ఇచ్చన ప్రోత్సహంతో విధ్యలో ఉన్నతశిఖరాలను అందిరోహిస్తానని గ్రామస్తులకు కృతజ్ఞతులు తెలిపింది. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ లంక సత్యనారాయణ, గ్రామ పెద్దలు కోలా అప్పారావు, దన్నిన శ్రీనివాస్, కాశీ, గణేష్, బద్రీ, సాయిగణేష్, రామచంద్రాపురం సేవా సంఘం సభ్యులు పాల్గోన్నారు.



శ్రీకాకుళం వార్త 25 Glorious years

## పాలకొండ ఎంఎల్ఏకు మాతృవియోగం

పాలకొండ/వీరఘట్టం అక్టోబర్ 10 ప్రభాతవార్త





పాలకొండ నియోజకవర్గం వైసిపి ఎంఎల్ఏ విశ్వాసరాయి కళావతి తల్లి, మాజీ ఎంపి విశ్వాసరాయి నరసింహారావు దొర(వండవ దొర) భార్య విశ్వాసరాయి శాంతికుమారి(85) సోమవారం మృతిచెందారు. గత కొంతకాలంగా ఆమె అనారోగ్యంతో బాధపడుతున్నట్టుగా తెలిసింది. తన స్వగృహం వీరఘట్టం మండలం వండవ గ్రామంలో ఆమె తుది శ్వాస విడిచారు. దీంతో ఎంఎల్ఏ కళావతిని పరామిర్శంచేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు తండోపతండాలు వండవ గ్రామానికి వస్తున్నారు. మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎంఎల్‌సి పాలవలస విక్రాంత్‌తో సీనియర్ నాయకులు పాలవలస ధవళేశ్వరరావులు వెంటనే ఎంఎల్ఏ స్వగృహానికి చేరుకొని ఆమెను పరామర్శించి ఓదార్చారు. అనారోగ్యంతో బాధపడుతూ మరణించడంపై తమ ప్రఘాడ సంతాపాన్ని వ్యక్తం చేశారు. అలాగే పాలకొండ వైసిపి నాయకులు, కౌన్సిలర్లు వెలమల మన్మధరావు, కడగల వెంకటరమణ, కిల్లారిమోహనరావు, దుప్పాడ పాపినాయుడు, తుమ్మగుంటి శంకరరావు, నీలాపు శ్రీనివాసరావు, కొరికాన గంగునాయుడుతో పాటు మున్సిపల్ చైర్మన్ యందవ రాధాకుమారి సోమవారం పరామర్శించారు. ఎంఎల్ఏ మాతృమూర్తి మరణించిన వార్త తెలుసుకున్న ఐటిడిఏ పిఒ బి.నవ్య వండవ చేరుకొని ఎంఎల్ఏను పరామర్శించారు. అలాగే సీతంపేట, భామిని, పాలకొండ మండలాల నుండి వైసిపి నాయకులు పెద్దఎత్తున వండవ చేరుకొని తమ ప్రఘాడ సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## కోటదుర్గ ఆలయ హుండీ లెక్కింపు

పాలకొండ, అక్టోబర్ 10 ప్రభాతవార్త



పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ పట్టణంలో వెలసియున్న శ్రీ కోటదుర్గమ్మ అమ్మవారి ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమం దేవాదాయశాఖ అధికారులు సోమవారం కోటదుర్గ దేవాస్థానంలో చేపట్టారు. సెప్టెంబర్ 22 తేదీ నుండి అకోట్బర్ 10వరకు 19 రోజులకు గాను ఈ హుండీను తెరిచి లెక్కింపు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి వి.రాధాక్రిష్ణ, ప్రధాన అర్చకులు దార్లపూడి లక్ష్మీప్రసాద్‌శర్మల పర్యవేక్షణలో జరిగిన ఈ హుండీ లెక్కింపులో మొత్తం హుండీ ఆదాయం రూ 11లక్షల 39 వేల 960 రూపాయలు వచ్చినట్టు వివరించారు.

## రాజాం రహదారిలో కూలిన నిరుపేద రిక్షా బతుకు

పాలకొండ, అక్టోబర్ 10 ప్రభాతవార్త



అస్తవ్యస్తమైన రహదారులు కేవలం వాహనాలనే కాదు మనిషి జీవనంపై కూడా దెబ్బతీస్తున్నాయి. రెక్కాడితే డొక్కాడని ఓ నిరుపేద కూలికి నోటివద్ద కూడు తీసేసింది. పాలకొండ నుండి రాజాం వైపు వెళ్తున్న రహదారి పూర్తిగా నాశనమై గోతులమయమై అస్తవ్యస్తం కావడంతో అదే రహదారిలో రోజూ రిక్షాతో ఊకను రవాణా చేసుకుంటూ బతుకుతున్న నిరుపేద రిక్షావాడికి కడుపు రగిల్చేలా చేసింది. స్థానిక గొల్లవీధికి చెందిన ఓ వ్యక్తి ప్రతినిత్యం హోటళ్లకు ఊకబస్తాలను రైస్ మిల్లుల నుండి కొనుగోలు చేసి విక్రయిస్తుంటాడు. ప్రతి రోజులాగే తన రిక్షాతో వస్తుండగా గోతులో కూరుకుపోయి రిక్షా పూర్తిగా విరిగిపోయింది. దీంతో ఆ నిరుపేద రిక్షా డ్రైవర్ లబోదిబోమంటూ నిట్టూర్చడం సోమవారం ప్రభాతవార్త కంటపడింది. ఇటువంటి నిరుపేద కూలి బతుకులను చూసైనా అధికారులకు, ప్రజాప్రతినిధులకు కనికరం లేకపోతుందా, రోడ్డు నిర్మాణం చేయకపోతారానని ఈ సంఘటన చూసిన పలువురు విమర్శనా స్త్రాలు గుప్పిస్తున్నారు.

## స్పందనకు 23 వినతులు

సీతంపేట, ప్రభాతవార్త అక్టోబర్ 10



స్థానిక ఐటిడిఏ కార్యాలయంలోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో ఐటిడిఏ పీవో బి నవ్య ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 23 వినతులు వచ్చాయి.జాతాపు జజ్జువ గ్రామంలో మినీ అంగన్‌వాడీ కేంద్రం మంజూరు చేయాలని ఎన్ రమణమ్మ కోరగా దేవనాపురం పంచాయతీలో విద్యు త్ స్థంబాలు ఏర్పాటు చేయాలని సవర మోజేసు కోరారు.నీట్‌లో లాంగ్‌టెర్మ్ కోచింగ్ ఇప్పించాలని బెనరాయి గ్రామానికి చెందిన సవర సుభాని కోరారు.కె వీరఘట్టం గ్రామంలో రక్షితగోడ నిర్మించాలని ఆర్ మహేశ్వరరావు కోరారు.సిహెచ్‌డబ్ల్యూగా పనిచేస్తున్న తనకు జీతం ఇప్పించాలని బిల్లగూడ చెందిన ఎస్ రవణ కోరారు.పెదరామ పంచాయతీలో నాడు-నేడు పనులు మంజూరు చేయాలని సర్పంచ్ బి తిరుపతిరావు కోరారు.ఇలా అనేక సమస్యల పరిష్కారం కోరుతూ స్పందనలో గిరిజనులు వినతులు సమర్పించారు.ఈ స్పందన కార్యక్రమంలో పీవోతో పాటు డిడి నగేష్,సిడిపీవో రంగలక్ష్మి పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా బాట్మింటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షునిగా జైరామ్


కవిటి,అక్టోబరు10(ప్రభాతవార్త



జిల్లా బాట్మింటన్ ఉపాధ్యక్షునిగా కవిటిమండలానికి చెందిన తమరాల జైరామ్‌ను వరుసగా రెండోసారి ఎంపికచేసారు.తమరాల జైరామ్ బాట్మింటన్ క్రీడాకారుడుగా జిల్లాలోనే మంచి గుర్తింపు పొందిన వ్యక్తి.ప్రస్తుతం విశాఖపట్నంలో న్యాయవాద వృత్తిలో స్థిరపడినప్పటికీ స్వగ్రామమైన కవిటి ఉషోదయ బాట్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర,జిల్లా స్థాయిలో మంచి క్రీడ ప్రతిభను కనబరిచి అనేకసార్లు బహుమతులు కైవసం చేసుకున్న వ్యక్తి.అంతేకాక ఉద్దానం ప్రాంతంలో ఎందరో బాట్మింటన్ క్రీడాకారులను తయారుచేసి నేడు వారంతా ఉత్తమ ప్రతిభ కనబరచడమే కాక ఇటీవల శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్రస్థాయి బాట్మింటన్ పోటీలకు వారిలో తుంగాన శరత్,అలాగే జన్ని భరత్‌లు రిఫరీలుగా కూడా చేయడం మరింత విశేషం.అంతేకాక ఉద్దానం ప్రాంతంలో బాట్మింటన్ క్రీడా పట్ల నేటివరకు ఆకర్షితులుగా నిలుస్తూ ఉషోదయ ఇండోర్ స్టేడియంలో ప్రతిరోజు వందల సంఖ్యలో ఈ క్రీడను నేర్చుకుంటున్నారంటే అందుకు కారణం తమరాల జైరామ్ అని చెప్పక తప్పదు.అంతేకాక ఇటీవల కాలంలో హైదరాబాద్ వివేక అకాడమీలో శిక్షణ పొందుతున్న ఎమ్ శేషు,జె సోమేష్‌లు కూడా ఈయన శిష్యులు కావడం విశేషం.ఈయనను వరుసగా రెండోసారి ఉపాధ్యక్షులు ఎంపిక చేసారు.ఈమేరకు ఆదివారంనాడు జిల్లాకేంద్రంలో జరిగిన జిల్లా బాట్మింటన్ కార్యవర్గం ఎంపికలో ఉపాధ్యక్షునిగా ఎంపిక చేసి కుసుమ బద్రీనాథ్ చేతుల మీదుగా డిక్లరేషన్ పొంది అందుకున్నారు.ఇందుకు గాను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్,మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాల్,పిరియా సాయిరాజ్,జనసేన నాయకులు లోళ్ళ రాజేష్ అలానే స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు,మాజీ జెడ్పీటీసీ బెందాళం రమేష్,మాజీ సర్పంచ్ బగాది మధు,పాండవ చంద్రశేఖర్,బెందాళం వెంకటేశ్వరరావు అలానే ఉషోదయ గౌరవ అధ్యక్షులు బెందాళం బిబ్బిలాలు,ఉషోదయ అధ్యక్షులు బెందాళం రంగారావు,అలానే సంఘం ప్రతినిధులు తమరాల జైరామ్ ఎంపికపట్ల తమ అభినందనలు తెలిపారు.

## పెను ప్రమాదం నుంచి ప్రజలకు ఊరట


కవిటి,అక్టోబరు 10(ప్రభాతవార్త



పెను ప్రమాదం నుంచి రెండు గ్రామాల ప్రజలతోపాటు వేలాదిమంది బాటసారులకు ఊరట లభించింది.మండలం కవిటిపంచాయితీ ఎర్రగోవిందపుట్టుగ గ్రామంలో జడివాన కురిసిన భారీ వర్షాలకు భారీ వృక్షాలు నేలకొరిగి గాయి .అయితే సుమారు రెండేళ్లకాలంగా ఆందోళన కలిగిస్తున్న భారీ ఎండిపోయిన వృక్షం కూలిపోయి ఆధార వాటిల్లే దుస్థితి.దీనిపై స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు ఈ వృక్షాన్ని తొలగించేందుకు తమ వంతు ఆర్థిక సహాయం పలువురు అందించిన సంఘటన.అయినప్పటికీ ఈ బారీ వృక్షాన్ని తొలగించలేకపోయారు.దీంతో సమీపంలోగల పాఠశాల విద్యార్థులకు అలానే బాటసారులకు సమీపంలోగల గృహస్తులకు దినదిన గండం నూరేళ్ళు ఆయుష్షు అన్న సందంగా వారంతా ఆందోళన చెం దారు.జడివాన కురిసిన బారీ వర్షాలకు ఆ రెండు బారీ వృక్షాలు నేలకూలాయి.దీంతో స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు వెనువెంటనే స్పందించి సంబంధిత ఆర్‌అండ్‌బి అధికారి మోహన్,ఇ. వీరభద్రస్వామి,అలానే రెవె న్యూ సిబ్బంది నారాయణ,ప్రకాశరావు తదితరులు స్థానిక ప్రజాప్రతినిధులు కంకణ్‌ప్రసాద్,యుర్ర లక్ష్మి,మండలకోప్షన్ పాండవ చంద్రశేఖర్‌రావు సమక్షంలో ఈ రెండు వృక్షాలను యుద్ధప్రాతిపదికన తొలగించే కార్యక్రమం చేపట్టారు.

## పాఠశాలపై పిడుగు

ఇచ్ఛాపురం, అక్టోబర్ 10 ప్రభాతవార్త



మండలం పూర్ణాటకం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలపై సోమవారం ఉదయం పిడుగు సంభవించింది. విద్యార్థులంతా తరగతి గదిలో ఉండగా పాఠశాల పక్కన ఉన్న తాటిచెట్టుపై ఒక్కసారిగా పిడుగు పడడంతో ధాటికి పాఠశాల భవనం లోపల విద్యుదాఘాతం సంభవించింది. వైరింగ్ మొత్తం మీటర్‌తో సహా కాలిపోవడంతో పెచ్చులూడి కిందపడ్డాయి. 2, 3 తరగతి గదుల్లో ప్రమాదం చోటు చేసుకుంది. గదిలో ఉన్న విద్యార్థినిలు బోర అంజలి, బోర వైష్ణవి, బోర రేష్మ, బోర వర్షిత్, బోర ఆసినిలకు చెవుల వద్ద, చేతులపైన, నుదిటిపైన గాయాలయ్యాయి. ఈదుపురం ప్రాథమిక ఆసుపత్రి సిబ్బంది ప్రథమ చికిత్స అందించారు. సంఘటన స్థలం ఎంఇఓ కె.అప్పారావు పాఠశాల వద్దకు చేరుకున్నారు. ఇన్‌చార్జ్ తహశీల్దార్ ఎస్.గురుప్రసాద్, ఆర్ఐ శ్రావణ్‌కుమార్ తదితరులు పాఠశాలకు వెళ్లి సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా విద్యాశాఖాధికారి పగడాలమ్మ పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులను పరామర్శించారు. స్వల్ప ప్రమాదం కావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అలాగే కొఠారి పంచాయతీ పత్రిపుట్టుగలోకూడా పిడుగు సంభవించడంతో పత్రి పితాంబర్ అనే వ్యక్తికి ఇంటి భాగంలో స్వల్ప నష్టం వాటిల్లింది.

## స్ఫటిక లింగానికి రుద్రాభిషేకం

ఇచ్ఛాపురం, అక్టోబర్ 10 ప్రభాతవార్త



గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో గల ఉపాలయాల్లో ఒకటైన భ్రమరాంభ సమేత మల్లికా ర్జునస్వామి ఆలయంలో గల స్ఫటిక లింగానికి రుద్రాభిషేకం నిర్వహించారు. ఉత్కళాంధ్రుల సంస్కృతి ప్రకారం గౌరీ పౌర్ణమి నుంచి కార్తీక పౌర్ణమి వరకు ప్రతి సోమ వారం అభిషేకాలు నిర్వహించాలని ఆలయ కమిటీ నిర్ణయించింది. ఈ మేరకు తొలిసోమవారం రుద్రాభిషేకం నిర్వహించారు. ఆకాశదీపం, సంధ్యాహారతి నిర్వహించారు. ప్రతి సోమవారం కార్తీకమాసం ముగింపు వరకు సాంప్రదాయం కొనసాగిస్తున్నట్లు ఆలయ కమిటీ తెల్పింది.

## ఇన్‌వార్డ్ రెమిటెన్స్‌ల కోసం ఆన్‌లైన్ పరిష్కారం స్మార్ట్‌వైర్ ప్రారంభించిన ఐసిఐసిఐ బ్యాంక్

బలగ, అక్టోబర్ 10 ప్రభాతవార్త

ఐసిఐసిఐ బ్యాంక్ నేడు తమ వినియోగదారులకు స్విఫ్ట్ ఆధారిత ఇన్‌వార్డ్ రెమిటెన్స్ సేవలను వేగవంతంగా, సౌకర్యవంతమైన పద్ధతిలో అందించేందుకు ఆన్‌లైన్ పరిష్కారాన్ని నేడు ఆవిష్కరించింది. స్మార్ట్‌వైర్‌గా పిలుస్తున్న ఈ సదుపాయం ద్వారా ఎన్ఆర్ఐలతో పాటుగా దేశీయ వినియోగదారులు ఇన్‌వార్డ్ రెమిటెన్స్ లావాదేవీలను ఆన్‌లైన్‌లో, పేపర్ రహిత పద్ధతిలో చేయవచ్చునని ఐసిఐసిఐ బ్యాంక్ ఇంటర్నేషనల్ బ్యాంకింగ్ గ్రూప్ హెడ్ శ్రీరామ్ హెచ్.అయ్యర్ చెప్పారు. దేశంలో ఈ సేవలను పరిచయం చేసిన మొట్టమొదటి బ్యాంక్‌గా ఐసిఐసిఐ బ్యాంక్ నిలిచిందన్నారు. పరిశ్రమలతో మొట్టమొదటి సారిగా పరిచయం చేసిన ఈ సేవలు ద్వారా లబ్ధిదారులు వైర్ ట్రాన్స్‌ఫర్ అభ్యర్థన ప్రారంభించడం, ఆన్‌లైన్ డిక్లరేషన్/డాక్యుమెంట్లు సమర్పించడం, ఎక్ఛేంజ్ రేట్లను ముందుగానే బ్లాక్ చేయడం, లావాదేవీల స్థితిని ట్రాక్ చేయడం చేయవచ్చునని ఈ సదుపాయం ద్వారా ఖచ్చితమైన సమాచారాన్ని లబ్ధిదారునికి అందిస్తారని చెప్పారు.

## ఘనంగా గౌరీపౌర్ణమి వేడుకలు

సంతకవిటి, అక్టోబర్ 10 ప్రభాతవార్త



మండలంలో పలు గ్రామాల్లో గౌరీపౌర్ణమి ఉత్సవాలు ఆదివారం రాత్రి ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలో దేవాంగులవీధిలో (సేనాపతులు) ఆధ్వర్యంలో కుమ్మరి కులానికి చెందిన వారు గౌరీదేవి విగ్రహాలు భారీ మంగళవాయిద్యాల నడుమ, బాణాసంచా పేలుళ్ల నడుమ, భారీ ఊరేగింపుతో తీసుకెళ్లారు. మండలంలో కాకరాపల్లి, కొత్తూరు, మందరాడ, తాళాడ, బూరాడపేట, వాల్తేరు, మామిడిపల్లి, వైఎస్ పురం, సిరిపురం, ఎస్ఆర్ అగ్రహారం, కావలి తదితర గ్రామాల్లో గౌరీపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## చౌదరి శ్రీను కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జోగులు

వంగర, అక్టోబర్ 10 ప్రభాతవార్త



విజయనగరం జిల్లా వంగర మండలం చౌదరివలస గ్రామంలో చౌదరి శ్రీను అనే 13 ఏళ్ల విద్యార్థి ఇటీవల వేగావతి నదిలో గల్లంతై మరణించిన విషయం తెల్సిందే. శాసనసభ్యులు కంబాల జోగులు, జెడ్పీటిసి ప్రతినిధి, మండల కన్వీనర్ కరణం సుదర్శనరావు, స్థానిక సర్పంచ్, వైస్ సర్పంచ్ తదితరులు కలిసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగులు మాట్లాడుతూ భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి తనతోపాటు మండల పార్టీ నేతలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా నిలుస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు.

## మృతుడి కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం

మెళియాపుట్టి, అక్టోబర్ 10 ప్రభాతవార్త



మెళియాపుట్టి మండలం రాజపురం గ్రామానికి చెందిన దుర్యోధన గౌడ్ (35) కూలి కోసం ఎప్పటి లాగే పొలం పనికి వెళ్లాడు. అయితే ఇతనితో ఎవరూ లేకపోవడం, పొద్దునే పొలం పని చేస్తుండగా పాము కాటు వేయడంతో అక్కడికక్కడే కొట్టుకుంటూ చనిపోయాడు. ఎండ ఎక్కువగా ఉండడంతో శరీరం మొత్తం కాలిపోయింది. ఎవరూ లేకపోవడంతో విషయం సాయంత్రం వరకు కుటుంబీకులకు తెలియలేదు. అటువైపు వెళ్లే గొర్రెల కాపరి చూసి ఊరులో ఉండే వారికి తెల్పడంతో అప్పటికే దుర్యోధన చనిపోయాడు. పేదరికంతో కూడుకున్న కుటుంబానికి దాతలు ఎవరైనా ఉంటే మా ఇద్దరు ఆడపిల్లలను ఆదుకోండి అంటున్న భార్య పిల్లలు విషయం తెలుసుకున్న సిక్కోలు ఉద్దానం సేవా సమితి వెంటనే స్పందించి రూ.10వేలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు శరత్, వసంత్, చిన్నికృష్ణ, చంటి, మోహన్, తిరుపతి పాల్గొన్నారు.

## బడి-ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలి

రాజాం, అక్టోబర్ 10 ప్రభాతవార్త



రాజాం మున్సిపాలిటీ పరిధిలో బడిఈడు పిల్లలు బడి బయట ఉండేందుకు వీల్లేదని రాజాం మున్సిపాలిటీ పరిధిలోని అన్ని సచివాలయాల్లో ప్రత్యేకంగా సర్వే నిర్వహించి, పిల్లలందరినీ బడిలో చేర్పించి చిట్టి గురువులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాజాం మున్సిపల్ కమిషనర్ కృష్ణారావు సచివాలయాల వెల్ఫేర్ మరియు విద్యాశాఖ అసిస్టెంట్లకు చెప్పారు. సోమవారం తన కార్యాలయంలో ఆయన సచివాలయ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. చిట్టి గురువులు కార్యక్రమం చాలా విలువైందని చెప్పారు. ప్రతి ఒక్కరిలో విద్యార్థి దశ చాలా కీలకమైనదని చెప్పారు. అశ్రద్ధ చేస్తే దాని ప్రభావం అతని జీవితం ఆ లోటు ఎవరూ పూడ్చలేనిది ని తద్వారా రాష్ట్రం, దేశంపైన పడే ప్రమాదం ఉందన్నారు. కావున ఉద్యోగులు చిట్టిగురువులు కార్యక్రమం ఉద్యమంలా చేపట్టాలని కోరారు.

## వికేంద్రీకరణకు మద్దతుగా రిలే దీక్షలు


జలుమూరు/నరసన్నపేట, అక్టోబర్ 10 ప్రభాతవార్త



నరసన్నపేట మారుతీనగర్ కూడలి వద్ద వికేంద్రీకరణకు మద్ధతుగా నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు ఆధ్వర్యంలో మూడోరోజు రిలే దీక్ష జరుగుతుంది. మూడో రోజు జలుమూరు మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మాజీ డిప్యూటీ సిఎం ధర్మాన కృష్ణదాసు మాట్లాడుతూ మూడు ప్రాంతాలు అభివృద్ధి చేయాలని ప్రభుత్వం కృషి చేస్తుంటే టీడీపీ మాత్రం ఒక్క ప్రాంతం అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తుందని అన్నారు. టీడీపీ కుట్రలను ప్రజలే తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఉత్తరాంధ్ర ప్రజలంతా విశాఖ రాజధాని కోసం ఉద్యమించేందుకు సిద్ధం కావాలని అతను పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట ఎంపిపి ఆరంగి మురళి, జెడ్పీ చైర్మన్ పిరియా విజయ, పోలాకి జెడ్పీటిసి ధర్మాన కృష్ణచైతన్య, జలుమూరు ఎంపిపి వాన గోపి, వైస్ ఎంపిపి తంగి మురళీకృష్ణ, అల్లాడ, చల్లవానిపేట పిఏసిఎస్ అధ్యక్షులు ముసలినాయుడు, రాజప్పలనాయుడు, మండల ప్రత్యేక సలహాదారు పైడి విఠల్, మండల వైసిపి కన్వీనర్ ఎం.శ్యామలరావు, ఎంపిటిసి కె.ప్రసాదరావు, ఎంపిటిసి ప్రతినిధి పొన్నాడ విజయభారతి, సర్పంచ్‌లు జుత్తు నేతాజీ, బుద్దాల శ్రీనివాసరావు, బొమ్మాళి ప్రసాదరావు, సర్పంచ్‌ల ప్రతినిధులు కూర్మారావు, బలగ అర్జున్, కనుసు సీతారాం, బోర సింహాచలం, పిఏసిఎస్ డైరెక్టర్ సత్యం, నరసన్నపేట పిఏసిఎస్ అధ్యక్షులు ప్రభాకరరావు, నడుపూరి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి కొళాయి వద్ద ప్రతిఒక్కరు శుభ్రత పాటించాలి

రేగిడి, అక్టోబర్ 10 ప్రభాతవార్త



మండలం అప్పాపురం గ్రామపంచాయతీ మజ్జి రాముడుపేటలో జలజీవన్ మిషన్ టీం అవగాహన కార్యక్రమం ఆర్‌డబ్ల్యుఎస్ శ్రీచరణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో నీరు మరియు పారిశుధ్య కమిటీ ఏర్పాటు మరియు కమిటీ నిర్వహణ కోసం ఏర్పాటు చేయడం జరిగిందని ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ శ్రీచరణ్ స్థానిక విలేకరులకు తెలిపారు. గ్రామసర్పంచ్ కరణం శ్రీనివాసరావు మరియు సెక్రటరీలను కలిసి పలు విషయాలపై చర్చించారు. గ్రామంలో గతంలో కంటే నేడు ప్రతి ఇంటికి జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఒక్కరికి నీరు అందించే పథకాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ జి.శ్రీచరణ్ తెలిపారు. జేజేఎంటి లీడర్ జి.సూరపు నాయుడు, గ్రామ సర్పంచ్ కరణం నిర్మల శ్రీనివాసరావు మాట్లాడుతూ త్రాగునీటి కుళాయి వద్ద ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలోపంచాయతీ కార్యదర్శి ఆశా స్వాతి, అగ్రికల్చర్ అసిస్టెంట్ ప్రవల్లి, లక్షుంనాయుడు, పోలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మండల సమావేశానికి పలువురు అధికారులు డుమ్మా

### తూతూ మంత్రంగా మండల సమావేశం

ఆమదాలవలస, అక్టోబర్ 10 ప్రభాతవార్త



మూడు నెలలకొకసారి జరుగుతున్న మండల సమావేశానికి అధికారులకు తమ సమస్యలను చెప్పుకోవడానికి వస్తే అధికారులు కనిపించడం లేదని కొర్లపేట ఎంపిటిసి అన్నెపు భాస్కరరావు, దన్నానపేట ఎంపిటిసి గొర్లె సూర్యం మండల సమావేశంలో అధికారులను నిలదీశారు. సోమవారం మండల సమావేశం ఎంపిపి తమ్మినేని భారతమ్మ అధ్యక్షతన జరిగింది. ఎంపిపి భారతమ్మ వచ్చి కొద్దినిమిషాలలో వ్యక్తిగత పనులపై బయటకు వెళ్లిపోయారు. వైస్ ఎంపిపి సోమరాజు జగన్నాథం అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఉదయం 10.30 గంటలకు ప్రారంభం కావల్సిన సమావేశం వర్షం కారణంగా 11 గంటల తర్వాత ప్రారంభం అయ్యింది. అధికారులు ఎవరూ రాలేదు. కొందరు అధికారులు వచ్చి మినిట్స్ బుక్‌లో సంతకం చేసి వెళ్లిపోయారు. సభ్యులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి గ్రామాల్లో పలు సమస్యలను చర్చించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవల్సిన అధికారులు సమావేశానికి హాజరు కాకపోవడంపై పలువురు ఎంపిటిసిలు అసహనం వ్యక్తం చేశారు. మండలంలో 26 మంది అధికారులు హాజరు కావల్సి ఉన్నప్పటికి శిశు సంక్షేమశాఖ, పౌర సరఫరాలు, ఉపాధిహామీ పథకం, వ్యవసాయశాఖ, పశుసంవర్ధకశాఖ, విద్యాశాఖ, విద్యుత్ శాఖ, వైద్యశాఖలు మొత్తం 8 శాఖలపై సమీక్ష జరిపి మమ అనిపించారు. ఏ అధికారి వచ్చి ఆ శాఖపై సమీక్ష అయిన వెంటనే బయటకు వెళ్లిపోవడం జరిగింది. చివర వరకు ఏ అధికారి సమావేశంలో ఉండలేదు. మండల సమావేశానికి అధికారులు ఎవరో అనాధికారులు ఎవరో తెలియ రాలేదు. సర్పంచ్‌లకు బదులు భర్తలు వచ్చి కూర్చున్నారు. ఎంపిటిసి మహిళలకు బదులు వారి భర్తలు కూర్చున్నారు. చూసే వారికి ఇది మండల సమావేశామేనా అనే విధంగా జరిగింది. ఈ విషయంపై ఇన్‌చార్జ్ ఎంపిడిఓ ఎం.రేణుకను విలేకర్లు అడుగగా సమావేశానికి రాని అధికారులపై కలెక్టర్‌కు నివేదిస్తామని తెలిపారు. ఇక నుంచి అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు సమావేశానికి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇతరులను సమావేశానికి రాకుండా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి చింపి గోవిందరావు, ఎంపిపి ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## వైద్యశిబిరాలు నిర్వహించాలి

కోటబొమ్మాళి, అక్టోబర్ 10 ప్రభాతవార్త



ప్రస్తుత వర్షాకాల సీజన్‌లో ప్రతి గ్రామంలో వైద్య శిబిరాలు నిర్వహించాలని చిన్నసాన ఎంపిటిసి నంబాళ్ల రాజశేఖర్ కోరారు. సోమవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిపి రోణంకి ఉమా అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజన్‌లో ప్రబలుతున్న వ్యాధులను దృష్టిలో పెట్టుకుని వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. రబీ సీజన్‌కు సంబంధించి వేరుశనగ, పెసర, మినుము, మొక్కజొన్న విత్తనాలు రైతులకు అందుబాటులోకి తీసుకు రావాలని మండల ప్రత్యేక ఆహ్వానితులు రోణంకి మల్లేశ్వరరావు, వ్యవసాయాధికారి గోవిందరావులు కోరారు.హరిశ్చంద్రపురం, సరియాబొడ్డపాడు, శ్రీజగన్నాధపురం, జగనన్న కాలనీలు పూర్తి చేసిన ఇళ్లకు విద్యుత్ సౌకర్యంకల్పించాలని బిల్లులు చెల్లించాలని శ్రీజగన్నాధపురం పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి నూక సత్యరాజు సంబంధిత ఏఈలను నిలదీశారు. దంత దరి గరీబుల గెడ్డ నుంచి దంత గ్రామం వరకు రోడ్డు గోతులమయం అయ్యిందని, అవి పూడ్చాలని జెడ్పీటిసి సభ్యులు దుబ్బ వెంకటరావు, రోడ్లు భవనాల జేఈ సరోజను కోరారు. జగనన్నకాలనీ ఇళ్లకు బిల్లులు చెల్లించలేదని మండల ఉపాధ్యక్షుడు 2 దుక్క రోజా రామకృష్ణారెడ్డి ఏఇని నిలదీశారు. కిష్టిపురం, దంత, పాకివలస గ్రామాల రహదారుల్లో ఉన్న పాత వంతెనల స్థానంలో కొత్త వంతెనలు నిర్మించాలని జలజీవన్ మిషన్ ద్వారా ఈ పథకం ఎన్ని గ్రామాలకు వచ్చాయని, పూర్తయినవి ఎన్ని, ఇంకా పూర్తి కానివి ఎన్ని విషయం తెలపాలని జెడ్పీటిసి సభ్యులు ఆర్‌డబ్ల్యుఎస్ జెఇని అడిగారు. రామేశ్వరం గ్రామంలో మురికి కాలువల్లో మట్టి పేరుకుపోయిందని, వర్షం పడితే రోడ్లుపైకి నీరు వస్తుందని ఆర్‌డబ్ల్యుఎస్ జెఇని కొత్తపల్లి ఎంపిటిసి ప్రతినిధి పంకురాము నిలదీశారు. ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షుడు బోయిన నాగేశ్వరరావు, కళింగ కార్పోరేషన్, వెలమ కార్పోరేషన్ డైరెక్టర్లు ఎస్.హమసుందరరాజు, దుంగ సిమ్మన్న, మండల ప్రత్యేకాధికారి డాక్టర్ మంద లోకనాథం, ఎంపిడిఓ కె.ఫణేంద్రకుమార్, తహశీల్దార్ ఈశ్వరమ్మ, సిఎస్‌డిటి రాము, సూపరింటెండెంట్ మధు, డాక్టర్ సుధారాణి, వివిధ పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## స్పందించని స్పందన

సారవకోట, అక్టోబర్ 10 ప్రభాతవార్త

అధికార వర్గానికి కొమ్ము కాస్తున్న అధికారులు. బాధితులకు ఇలాగైతే ఎలా పరిష్కారం, న్యాయం జరగనుంది వారికే తెలుసును. అంతా తెలిసే మౌనం పాటిస్తున్నట్లుగా ఉంది. కలెక్టర్ ఉత్తర్వులు బేఖాతరు. వివరాల్లోకి వెళితే సారవకోట మండలం కుమ్మరిగుంట గ్రామానికి వరుదు ముకుందరావు స్పందనలో జిల్లా కలెక్టర్ ధరఖాస్తు సమర్పించారు. ఆ ధరఖాస్తులోని వివరాలు ఇలా ఉన్నాయి. కుమ్మరిగుంట గ్రామ సమీపంలో ఈదలకర్ర చెరువు యొక్క సాగునీరు ద్వారా దిగువ భాగంలో ఉన్నటువంటి పంట భూములను పూర్వం నుంచి సాగు చేస్తూ జీవిస్తున్నారని, కాగా ఇటీవల సదరు చెరువు గర్భం ఆక్రమణ చేసినందున సాగునీరు లేక వారి వ్యవసాయం నాశనం అవుతుందని, సదరు ఆక్రమణలు తొలగించి పంట ఫలసాయం నష్టపోకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## రికార్డుల నిర్వహణ సక్రమంగా చేపట్టండి

సంతబొమ్మాళి, అక్టోబర్ 10 ప్రభాతవార్త



సచివాలయంలో రికార్డుల నిర్వహణ సిబ్బంది పనితీరుపై డిఎల్‌డిఓ ఎల్.అలివేణి మంగమ్మ అసంతృప్తి వ్యక్తం చేశారు.సోమవారం హనుమంతు నాయుడుపేట సచివాలయంలో ఎంపిడిఓ ఉమాసుందరితో పాటు ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరు మార్చుకోవాలన్నారు. త్వరితగతిన లక్ష్యాలను చేరుకోవాలని ఆదేశించారు. సచివాలయంలో రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. వాలంటీర్ల హాజరు,పురోగతి తక్కువగా ఉందని సిబ్బంది సమయపాలన పాటిస్తూ సక్రమంగా విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్య నిర్వహణ, ప్రతిరోజు స్పందన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ప్రతిరోజు సచివాలయానికి వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. సంక్షేమ పథకాల అమలు తీరు, పథకాలకు అర్హులు, అనర్హుల జాబితాలు, స్పందన అర్జీలు, ఉద్యోగుల మూమెంట్ రిజిస్టర్లు, హాజరు రిజిస్టర్లు తనిఖీ చేశారు. రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ వెల్‌నెస్ కేంద్రం, సచివాలయం నిర్మాణ పనులు పరిశీలించారు.

## ఎమ్మెల్యే కళావతికి పరామర్శ

సీతంపేట,ప్రభాతవార్త అక్టోబర్ 10ః



పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యురాలు వి కళావతి మాతృమూర్తి వి శాంతికుమారి అకాల మరణం పట్ల ఐటిడిఏ పీవో బి నవ్య సంతాపం వ్యక్తం చేసారు. సోమవారం ఎమ్మెల్యే స్వగ్రామమైన వండవ గ్రామంలో ఎమ్మెల్యే కళావతిని పరామర్శించారు.ఎమ్మెల్యే మాతృమూర్తి శాంతికుమారి పార్థివదేహం వద్ద నివాళులు అర్పించారు.అలాగే మండలంలోని వైకాపా క్యాడర్ అంతా వండవ చేరుకొని ఎమ్మెల్యే కళావతిని పరామర్శించారు.

## రక్తహీనతను అధిగమించాలి

సీతంపేట,ప్రభాతవార్త అక్టోబర్ 10



ఃగర్భిణీలు రక్తహీనతను అధిగమించేందుకు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని సీడీపీవో రంగలక్ష్మి సూచించారు. సోమవారం స్థానిక ఏరియా ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు రక్తహీనత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలకు అందిస్తున్న పౌష్టికాహారం సక్రమంగా తీసుకోవాలన్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో సూపరెండెంట్ వెంకట్రావు,గైనకాలజిస్ట్,వైద్య సిబ్బంది,అంగన్‌వాడీ సిబ్బంది,గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.



## బుర్రిపాలెంలో గుర్తుండిపోయేలా...!

సూపర్‌స్టార్ మహేష్‌బాబు మాతృమూర్తి ఇందిరాదేవి మృతి విదితమే..ఇందిరాదేవి మృతికి సంతాపంగా హైదరాబాద్‌లో సంతాప సభ నిర్వహించారుకూడ.. కాగా అమ్మ జ్ఞాపకార్థం, ఎప్పటికీ గుర్తుండేలా మహేష్‌బాబు తమ పెద్దల స్వగ్రామం గుంటూరుజిల్లా బుర్రిపాలెంలో భారీ ఎత్తున సంస్మరణ సభ నిర్వహించబోతున్నారు.. అమ్మగురించి ఎప్పటికీ గుర్తు ఉంచుకునేలా ఎపుడూ మాట్లాడుకునేలా బుర్రిపాలెంలో సంస్మరణ సభ ఏర్పాటుచేస్తే బాగుంటుందని ఆయన ఆలోచనగా ఉందని తెలిసింది.. ఈనెల 16న బుర్రిపాలెంలో ఇందిరాదేవి సంస్మరణ సభ నిర్వహణకు సన్నాహాలుచేస్తున్నారని తెలిసింది.. కృష్ణతోపాటు ఫ్యామిలీ మొత్తం హాజరుకానున్నారు.. ఇదిలా ఉండగా గుంటూరుజిల్లా తెనాలి, స్థానికంగా ఉన్న మహేష్ అభిమానులుమాత్రం ఈ కార్యక్రమానికి భారీ ఏర్పాట్లు చేస్తున్నారు..త్వరలో అధికారిక ప్రకటన వెలువడనుంది..

## కృష్ణంరాజు కుటుంబానికి బాలకృష్ణ దంపతుల పరామర్శ

టాలీవుడ్ సీనియర్ నటుడు దివంగత కృష్ణంరాజు కుటుంబాన్ని సోమవారం నంద మూరి బాలకృష్ణ సతీసమేతంగా విచ్చేసి పరామర్శించారు.. తొలుత కృష్ణంరాజు నివాసానికి వచ్చిన వీరు కృష్ణంరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు.. అనంతరం కృష్ణంరాజు భార్య శ్యామలాదేవి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయాఫొటోలు ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి.



## ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్- 'పుష్ప' క్లీన్ స్వీప్



ఐకానిక్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా, ప్రముఖ దర్శకుడు సుకుమార్ దర్శకత్వంలోతెరకెక్కిన చిత్రం 'పుష్ప'.. ఈచిత్రం పాన్ఇండియా మూవీగా విడుదలై సంచలనం క్రియేట్ చేసింది.. బన్నీ పాన్ ఇండియాస్టార్‌గా ఎదగటంమాత్రమే కాకుండా , తన క్రేజ్‌ను మరింత పెంచేలా చేసింది..తాజాగా బెంగళూరులో జరిగిన ఫిల్మ్‌ఫేర్ అవార్డుల వేడుక లో ఈచిత్రం చాలా వరకు అన్ని కేటగిరీల్లో అవా ర్డులను సొంతం చేసు కుంది.. ఈ అవార్డులు రావటం పట్ల అల్లు అర్జున్ ఆనందం వ్యక్తంచేస్తూ సోషల్‌మీడియాలో పోస్ట్ పెట్టారు.. ఫిల్మ్‌ఫేర్ అవార్డుల్లో పుష్ప క్లీన్ స్వీప్ చేసింది.. బెస్ట్ యాక్టర్, బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ మ్యూజిక్ డైరెక్టర్, బెస్ట్ సినిమాటోగ్రఫీ, బెస్ట్ మేల్ సింగర్, బెస్ట్ ఫిమేల్ సింగర్‌తోపాటు బెస్ట్ ఫిల్మ్ కేటగిరీల్లో అవార్డులను సాధించింది.. అంద రికీ థాంక్స్ వినయంగా ఉన్నా..అంటూ పేర్కొన్నా రు. కాగా ఈచిత్రం అవార్డులను పొందటం పట్ల బన్నీ అభి మానులు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. కాగా పుష్ప2 త్వరలో పట్టాలెక్కనుందనే సంగతి విదితమే..ఈచిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.




## 'వీరమల్లు..'ప్రాక్టీస్ సెషన్



పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ హీరోగా క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో తెరకెక్కు తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా హరిహర వీరమల్లు.. ఈచిత్రం పవన్‌కల్యాణ్ కెరీర్ లో తొలిపాన్ ఇండియామూవీగా రాబోతోంది.. ఈచిత్రంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.. ఈచిత్రం నుంచి విడుదలైన ప్రచారచిత్రాలకు ప్రేక్షకులు, అభిమానులవిశేష స్పందన వస్తోంది..కాగా ఈచిత్రానికి సంబంధించిన వర్క్‌షాప్స్ నుంచి పవన్ లుక్ బయటికి రావటంతో సినిమా మరో లెవల్‌కు వెళ్లనుం దని తెలుస్తోంది. తాజాగా ఈచిత్రం ప్రాక్టీస్ సెషన్‌కు సంబంధించిన ఒక స్నేక్ పీక్‌ను యూనిట్ విడుదల చేసింది.. పవన్‌కల్యాణ్ ఇంటెన్స్ లుక్‌తో ఆకట్టుకుంటున్నారు. ఈ లుక్‌కు సూపర్ స్పందన వస్తోంది.. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. .ఈచిత్రానికి ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు.

## సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌కు ధన్యవాదాలు: బెల్లంకొండ సురేష్

ఫార్చ్యూన్ ఫోర్ సినిమాతోకలిసి ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మించిన చిత్రం స్వాతిముత్యం.. గణేష్, వర్ష బొల్లమ్మ జంటగా నటించారు. ఈచిత్రంతో లక్ష్మణ్ కె. కృష్ణ దర్శకుడిగా పరిచయం అయా్యరు. ఇటీవల విడుదలైన ఈచిత్రం మంచి హిట్ టాక్ అందుకుంది.. ఈసందర్భంగా ప్రముఖ నిర్మాత బెల్లంకొండ సురేష్ యూనిట్‌తోకలిసి



మీడియాతోమాట్లాడారు.. బెల్లంకొండ సురేష్ మాట్లాడుతూ, మూడో రోజుశుక్రవారం నుంచి అనూహ్యంగా కలెక్షన్లు పెరిగాయన్నారు.. చాలా ఆనందంగా ఉందన్నారు. మంచి కథ ఉంటే రపేక్షకులు ఆదరిస్తారనేందుకు ఈచిత్రమే నిదర్శనమన్నారు. ఇలాంటి సినిమాను నిర్మించిన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ వంశీగారికి ధన్యవాదాలు అన్నారు.. మా అబ్బాయి గణేష్ తొలి సినిమా అయినా సీనియర్స్‌తో చేయటం అందులోనూ మంచి కథతో రావటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. మా గురువు మోహన్‌బాబు తర్వాత ఈసినిమా నిర్మాతలకు జీవితాంతం రుణపడిఉంటానన్నారు.. దర్శకుడు ఈచిత్రాన్ని హిలేరియస్ కామెడీగా చూపించారన్నారు..ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలియజేస్తు న్నానని అన్నారు. చిత్ర దర్శకుడు లక్ష్మణ్, గణేష్, తదితరులు మాట్లాడారు.

## 'నేను స్టూడెంట్ సార్'



హీరో బెల్లంకొండ గణేష్ తన రెండో సినిమాగా 'నేను స్టూడెంట్ సార్'అనే యాక్షన్ థ్రిల్లర్ చేస్తు న్నారు.. ఎస్వీ2 ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో ప్రొడక్షన్ నెం2గా వస్తున్న చిత్రమిది... తొలి చిత్రం నాంది విమర్శకుల ప్రశంసలు అందుకో వటంతో పాటు కమర్షియల్‌గా విజయవం తమైంది... నాంది సతీష్‌వర్మ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. రాఖీ ఉప్పలపాటి ఈసినిమా తో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. దర్శకుడు కృష్ణచైతన్య కథను అందించారు. ఇటీవలే ఈచిత్రానికి సంబంధించి విడుదల చేసిన ఫస్ట్‌లుక్‌లో గణేష్ టెర్రిఫిక్‌గా కన్పిం చారు.. అవంతిక దస్సానిని ఈచిత్రంలో హీరోయిన్‌గా పరిచయంచేశారు.. ఇందులో ఆమె పాత్ర పేరు శ్రుతివాసుదేవన్. అలనాటి భాగ్యశ్రీ కూతురు అవంతిక దస్సా ని. ఈచిత్రంతోపరిచయం అవుతోంది.. ఫస్ట్ లుక్‌లోస్టైలిష్ అండ్ క్యూట్‌గా కాలేజీ స్టూడెంట్‌గా కన్పిస్తోంది.. సముద్రఖని, సునీల్ కీలకపాత్రలు పోషిస్తున్నఈచిత్రానికి మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తు న్నారు. సినిమా షూటింగ్ మొత్తం పూర్త యింది... ప్రస్తుతం ఈచిత్రం పోస్ట్‌ప్రొడక్షన్ దశలోఉంది..

## ఫైడ్ లుక్‌లో సాయికుమార్



అనసూయ భరద్వాజ్, సాయి కుమార్, శ్రీకాంత్ అయ్యంగార్, వైవా హర్ష, శ్రీనివాసరెడ్డి, చమ్మక్ చంద్ర తదితరులు నటిస్తున్న చిత్రం 'అరి', ఈసినిమాకు పెట్టుకున్న బ్యాడ్ ఈజ్ న్యూ గుడ్ అనేక్యాప్షన్ ఇంట్రెస్ట్ క్రియేట్ చేసేలా ఉంది.. ఈ చిత్రాన్ని ఆర్వీరెడ్డి సమర్పణలో ఆర్వీ సినిమాస్ పతాకంపై శ్రీనివాస్ రామిరెడ్డి, శేషు మారంరెడ్డి నిర్మిస్తు న్నారు.. ప్రతిభగల దర్శకుడిగా పేరొందిన జయశంకర్ ఈచిత్రాన్ని రూపొందిస్తున్నారు.. ఈసినిమాలో సాయికుమార్‌నటిస్తున్న ఫ్రైడ్ క్యారెక్టర్ లుక్‌ను తాజాగా హీరో ఆది సాయికుమార్ విడుదల చేశారు.. నెగిటివ్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్ ఇదని పోస్టర్ లుక్ ద్వారా తెలుస్తోంది. మనిషి ఎలా బతకకూడదు అనే విషయాన్నిఈసినిమా ద్వారా ఆసక్తిక రంగా చూపిస్తున్నారు.. ప్రస్తుతం అరి సినిమా చిత్రీకరణ పూర్తిచేసు కుంది.. త్వరలో విడుదల తేదీని ప్రకటించనున్నారు.

## కౌశిక్ వర్మ దమయంతి నుంచి 'పదరా పదరా వేటకు వెళ్దాం' సాంగ్



దమయంతి అనే రైటర్ కౌశిక్ వర్మను వశం చేసుకోవటానికి ఆమెచేసిన విశ్వప్రయత్నం విఫలం అవ్వటంతో తనుఇచ్చిన శాపం ఫలితమే ఈ జన్మల అనుభవిస్తున్న కథ కౌశిక వర్మ దమయంతి... వియాన్ జీ అంగారిక సమర్పణలో గురుదాత క్రియేటివ్ వర్క్స్ పతాకంపై విశ్వజిత్, అర్చన్ సింగ్ , ఊర్వశిరాయ్, రఘు దీప్ నటిస్తున్నారు.సుధీర్ , విశ్వజిత్ దర్శకత్వంలో నిర్మించిన ఈచిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని విడుదలకు రెడీ అయ్యింది. ఈసం దర్భంగా ఈచిత్రం నుంచి హేమచంద్ర పాడిన పదరా పదరా వేటకు వెళ్దాం అనే పాటను ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్ విడుదల చేశారు. అనం తరం ఆయన మాట్లాడారు.. మంచి కాన్సెప్ట్‌తో వస్తున్న చిత్రమన్నారు.. ఈసినిమాకు విశ్వజిత్ హీరోగా, నిర్మాతగా, దర్శకుడిగా చాలా కష్టపడి తీశారన్నారు. ఈసినిమాతో ఇండస్ట్రీకి ఎంటర్ అవుతున్న దర్శక, నిర్మాతలకు ఈ సినిమా బిగ్ హిట్ అవ్వాలని కోరుకుంటున్నానని అన్నారు. చిత్ర హీరో, నిర్మాత విశ్వజిత్ మాట్లాడుతూ, సినిమా బాగా నచ్చిందన్నారు.. 200 ఇయర్స్ బ్యాక్‌స్టోరీ అన్నారు. ప్రెజెంట్ స్టోరీలతో తెరకెక్కిన ఈసినిమా చాలా ఆసక్తికంగా ఉంటుందన్నారు. ఈచిత్రానికి ప్రేక్షకులు కచ్చితంగా కనెక్ట్ అవుతారన్నారు.. బ్యాక్‌డ్రాప్‌లో ఉండేపాత సాంగ్ కూడ బాగా వచ్చింద న్నారు.. సెన్సార్ నుంచి యుబైఏ సర్టిఫికెట్ అ ందిందని తెలిపారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు సుధీర్ మాట్లాడుతూ, ఇలాంటి హిస్టారికల్ మూవీకి దర్శకత్వం చేసే అవకాశం కల్పించిన విశ్వజిత్ గారికి ధన్యవాదాలు అన్నారు.. ఈసినిమాకు అందరి సపోర్ట్ కావాలని కోరారు.నటుడు రఘుదీప్, జిన్నా, కోడైరెక్టర్ లక్ష్మణ్, నటుడు అగస్టిన్, మేనేజర్ సాయికిశోర్ తదితరులు మాట్లాడారు.

## 'ఊర్వశివో రాక్షసివో' నుంచి సాంగ్



సూపర్‌హిట్ చిత్రాలను నిర్మించిన జీఎ2 పిక్చర్స్‌లో రాబోతున్న తదుపరి చిత్రం 'ఊర్వశివో రాక్షసివో' .అల్లు శిరీష్ హీరోగా నటిస్తున్న ఈచిత్రానికి రాకేష్ శశి దర్శకత్ వ్ం వహిస్తున్నారు.. ఈ చిత్రంలో శిరీష్ సరసన అను ఇమ్మాన్యుయేల్ నటిస్తోంది.. ఇదివరకే రిలీజ్ చేసిన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. కాగా తాజాగా ఈ చిత్రం నుంచి దీంతననా. అనే మొదటి పాటను రిలీజ్ చేశారు. సిద్ శ్రీరామ్ ఈ పాటను ఆలపిం చారు.పూర్ణదారి సాహిత్యం అందించారు.. ఈసాంగ్‌లో హీరో హీరోయిన్ల మధ్య కెమిస్ట్రీ పర్ఫెక్ట్‌గా వర్కవుట్ అయ్యింది.. అలాగే సిద్ శ్రీరామ్ హిట్ లిస్ట్‌లో మరో క్లాసిక్ మెలోడీ యాడ్ అయ్యింది.. ఈచిత్రా నికి అచ్చు రాజమణి సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మక బ్యానర్ జీఎ2 పిక్చర్స్‌పై ధీరజ్ మొగిలినేని నిర్మించారు. విజయ్ ఎం సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఈచిత్రం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుం టోంది.. ఈచిత్రాన్ని నవంబర్ 4న విడుదల చేయనున్నారు.

## మిస్టర్ అండ్ మిస్సెస్..షో



తెలుగు టివి రంగంలో గత పదేళ్లుగా సేవలందిస్తున్న జ్ఞాపిక ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ, దర్శకుడు అనిల్ కడియాల దర్శ కత్వంలో ప్రముఖ ఛానల్‌లో అనే కార్యక్ర మాలు నిర్వహించిన సంగతి తెలిసిందే.. ఈ షోలకు కంటెంట్ పార్ట్‌నుంచి చూసు కుంటూ నిర్మాతగా వ్యవహరిస్తు న్నారు ప్రవీణా కడియాల. నిర్మాత- దర్శకు లిద్దరూ భార్యభర్తలుకావటం విశే షం.. ఈ జోరుతో మిస్టర్ అండ్ మిస్సెస్ పేరుతో సరికొత్తగా షోను డిజైన్ చేసి పది ఫేమస్ జంటలతో ప్రేక్షకుల ముందుకు తీసుకొసు న్నారు.. ఎంతో క్రియేటివ్‌గా డిజైన్ చేసిన నిర్మాత ప్రవీణా కడియాల మాట్లాడుతూ, ప్రముఖ తెలుగు ఛానల్‌లో అక్టోబర్ 11న ప్రారంభం అవుతుందన్నారు.. ఈ షోకు ప్రముఖ నటి స్నేహ జడ్జిగా వ్యవ హరిస్తున్నారని తెలిపారు. ఆమెతో పాటు శివబాలాజీ కూడ జడ్జిగా వ్యవహా రిస్తున్నారని తెలిపారు.. ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి స్పెషల్ జడ్జిగా వ్యవహరించటం ఈ షోకు ప్రత్యేక ఆకర్షణ అని అన్నారు. శ్రీముఖి యాంకర్‌గా వ్యవహరిస్తున్నారు.


## ఫస్ట్ పాన్‌ఇండియా పాప్‌సాంగ్



ప్రముఖ సంగీత దర్శకుడు 'రాక్‌స్టార్' దేవిశ్రీ ప్రసాద్ ప్రస్తుతం తెలుగు, తమిళ, హిందీ భాషల్లో పలు క్రేజీప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు.. ఇపుడు ఆయన తాజాగా ఓపిల్లా.. అనే పాన్‌ఇండియా పాప్‌సాంగ్‌తో వచ్చారు.. ఇటీవల ఆయన ఓ పారి. .అనే హిందీ మ్యూజిక్ ఆల్బమ్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే.. హిందీలో దేవిశ్రీ రూపొందించిన తొలి మ్యూజిక్ ఆల్బమ్ ఇదే కావటం విశేషం.. అఇపుడు అదే పాటను తెలుగు, తమిళ భాషల్లో ఆవిష్కరించారు. తెలుగులో ఓ పిల్లా.. పేరుతో వచ్చిన ఈసాంగ్‌ను బిగ్‌బాస్ రియాల్టీ షో వేదికగా కింగ్ అక్కినేని నాగార్జున లాంచ్ చేశారు. తమిళ వెర్షన్ పాట ఓ పెన్నీ..ని తమిళ బిగ్‌బాస్ హోస్ట్ కమల్‌హాసన్ విడుదల చేసి దేవిశ్రీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సాంగ్‌కు కాన్సెప్ట్ డిజైన్, కొరియోగ్రఫీ, ఎడిటింగ్, దర్శకత్వ బాధ్యతలను దేవిశ్రీ నిర్వహించటం విశేషం. టీసిరీస్ అధినేత భూషణ్ కుమార్ ఈపాటను ప్రజెంట్ చేశారు.. స్పెయిన్, అమెరికా, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో అందమైన లొకేషన్స్‌లో ఈమ్యూజిక్ వీడియోను చిత్రీకరించినట్టు తెలుస్తోంది. ఇందులోదేవిశ్రీ ట్రెండీ కాస్ట్యూమ్స్‌లో తనదైన సింపుల్ స్టెప్పులతో ఆకట్టుకున్నారు.. ఫ్యాన్స్ ఎంజాయ్‌చేస్తున్నారు.

## శివకార్తికేయన్ ప్రిన్స్ రిలీజ్ డేట్

వరుస బ్లాక్‌బస్టర్ విజయాలతో దూసుకుపోతున్న శివకార్తికేయన్ హీరోగా, టాలెంటెడ్ డైరెక్టర్ అనుదీప్ కెవి దర్శకత్వంలో తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో తెరకెక్కుతున్న చిత్రం ప్రిన్స్.. అక్టోబర్ 21న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. అక్టోబర్ 25 దీపావళితో లాంగ్ వీకెండ్‌ను ప్రిన్స్ క్యాష్ చేసుకోనుంది.. విజయ్ దేవరకొండ ఈసినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు. ఒక



ఇండియన్ కుర్రాడికి, బ్రిటీష్ అమ్మాయి ప్రేమకథ, వారి ప్రేమథలోని సమస్యల హిలేరియస్‌గా ట్రైలర్ ప్రజెంట్ చేసింది. శివకార్తికేయన్, మారియా ర్యాబోషప్క ఇద్దరూ ఒక పాఠశాలలో పనిచేస్తుంటారు. శివకార్తికేయన్ తండ్రిగా సత్యరాజ్ ఒక సంఘ సంస్కర్త.. తను ప్రేమకి ఆమోదాన్ని తెలిపినప్పటికీ ప్రేమకథకు మరికొన్ని అడ్డంకులు ఉన్నాయి. అనుదీప్ కెవి విభిన్నమైన రోమ్-కామ్‌ను ఎంచుకుని , దాన్ని తన శైలిలో ప్రజెంట్ చేశారు. ట్రైలర్‌లో ప్రతి సన్నివేశంలో మంచి హాస్యం ఉంది. శివకార్తి కేయన్ తన కామెడీ టైమింగ్‌తో ఆకట్టుకున్నారు. సత్యరాజ్ పాత్ర కూడ చాలా వినోదాన్ని పంచింది.. శివకార్తి కేయన్, మరియా ర్యాబోషప్కల జోడీ ఫ్రెష్‌గా ఉంది.. నారాయణదాస్ నారంగ్ ఆశీస్సులతో సునీల్ నారంగ్, డి.సురేష్‌బాబు, పుస్కుర్ రామ్మోహన్ సంయుక్తంగా శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి , సురేష్ ప్రొడక్షన్స్, శాంతి టాకీస్ బ్యానర్లపై నిర్మిస్తున్నారు. సోనాలి నారంగ్ సమర్పి స్తున్నారు.



# కల్పవల్లి.. పైడితల్లి..

విజయనగరం (ప్రభాతవార్త)

విజయనగరంలో ప్రతి ఏటా జరిగే శ్రీ పైడితల్లి సిరి మానోత్సవం ఓ భక్తి పూర్వక సంప్రదాయం. రెండు రోజుల ఈ ఉత్సవం వేలాది జనం మధ్య ఓ కన్నుల పండుగ. పశ్చిమాకాశం సిందూరవర్ణం పులుముకుంది. పుడమితల్లి పులకరించింది. పైడితల్లికి ప్రతీకగా సిరిమాను సిరులు కురిపించేందుకు ముందుకు కదలింది. జయజయ ధ్వానాలు మిన్నుముట్టాయి. అందరి చూపులు నింగివైపుకే! భక్తి పారవశ్యంలో సిరిమానును తిలకించి బతుకు బంగారం చేసుకోవాలని ఒకటే ఆరాటం. పండుగలకే పండుగ ఉత్తరాంధ్రులకు సిరిమాను పండుగ.

## ఎవరీ పైడితల్లి? ఏమిటీ సిరిమాను పండుగ?

పుసపాటి వంశీయులు, విజయనగరం సంస్థానాధీశులకు ఇలవేల్పు బెజవాడ కనకదుర్గమ్మ. మణులు, మాన్యాలు ఇతోధికంగా సమర్పించిన భక్తులు వారు. కనకదుర్గమ్మ కటాక్షంతో పూసపాటి వంశంలో జన్మించినదో ఆణిముత్యం. అమ్మపేరునే పైడితల్లి (బంగారు తల్లి) అనేపేరు పెట్టి అల్లారుముద్దుగా పెంచారు. చిన్నారి పైడితల్లి రాజప్రాసాదంలోని భోగభాగ్యాలకు దూరంగా ఉంటూనే, కనకదుర్గమ్మను హృదయంలో పదిలపరుచుకుంది. రాజదర్పాన్ని ఏనాడూ దరి చేసరనీయలేదు. జనబాహుళ్యంలో మమేకమై అందరి కష్టసుఖాలనూ పంచుకుంది. ప్రజల మనస్సులను దోచుకుంది. అయినా విధి వక్రించింది. పొరుగున ఉన్న బొబ్బిలి సంస్థానంతో పొరపొచ్చాలు ఏర్పడ్డాయి. అధికార ఆధిపత్యం కోసం విదేశీయులైన ఆంగ్లేయులు, ఫ్రెంచి వారి కుతంత్రాలకు రెండు సంస్థానాల ఆశీశులూ ప్రభావితమై ఒకరిపై ఒకరు కత్తులు దూసుకున్నారు. మాటలు పెరిగి పోరుకు సిద్ధమయ్యారు. పోరువద్దని చిట్టితల్లి మొరపెట్టింది. కాదన్నాడు అన్న విజయరామరాజు! కదనానికి కదిలాడు. ఫలితం భీభత్సం. రెండు సంస్థానాల ఆధీశులు విదేశీయుల కుతంత్రాలకు కన్నులు మూశారు. పరిస్థితికి తల్లడిల్లిన పైడితల్లి కోట వెనుక భాగాన ఉన్న పెద్ద చెరువులో తనువు చాలించింది. ప్రజల్లో ఆహాకారాలు. పైడితల్లి కనుమరుగవడంతో కకావికలమయ్యారు. కానీ పైడితల్లి క్షేమదేవతగా కదిలింది. విజయరామరాజు సన్నిహితుడైన పతివాడ అప్పలనాయుడుకి కలలో కనిపించి తన ఉనికిని చెప్పింది. ఆ ప్రాంత ప్రజలకు ఇలవేల్పుగా అవతరిస్తానంది జలదేవతగా ఉద్భవించింది. చెరువు గర్భం నుంచి బంగారు బొమ్మను వెలికి తీసి గుడి కట్టించారు. వనంగుడిగా ప్రాచుర్యం పొందిన ఈ గుడిలో అవివాహితయైన పైడితల్లికి క్రీ.శ.1758 నుంచి పేరంటాలుగా ఉత్సవాలు జరుగుతున్నాయి. విజయనగరం విస్తరించడంతో నడిబొడ్డున మూడు లాంతర్ల ప్రాంతంలో మరొక ఆలయం నిర్మించి, సంవత్సరంలో ఆరుమాసాల పాటు పైడితల్లికి ఇక్కడ అన్ని ప్రధాన ఉత్సవాలు నిర్వహిస్తారు. చదురుగుడిగా ప్రశస్తి పొందిన ఇక్కడ నిర్వహిచంఏ ఉత్సవాలలో సిరిమాను ఉత్సవం అత్యంత ప్రధాన ఉత్సవం.

## సిరిమాను ఉత్సవం ఎప్పుడు?!

సుమారు మూడు శతాబ్దాలుగా నిర్వహిస్తున్న ఈ ఉత్సవానికి ధర్మశాస్త్రాలు ఆలంబనగా ఉన్నాయి. శరదృతువులో చంద్రుడు షోడశ కళాప్రపూర్ణుడు. చంద్రుడు, జగన్మాత ఒక్కటేనంటారు. శరన్నవరాత్రులు శక్తి పూజలకు విశిష్టమైనవి. పైడితల్లి కనకదుర్గ ప్రసాదం. బెజవాడ కనకదుర్గమ్మను శరన్నవరాత్రులలో ఆరాధించి విజయదశమినాడు అపరాజితగా, రాజరాజేశ్వరిగా ఆరాధించడం అందరికీ తెలిసిందే. విజయ దశమిలో విజయ అంటే అమ్మవారే! ఆమెకు ఇష్టమైన వారం మంగళవారం. జగన్మాత మంగళదేవత. పైడితల్లి కూడా మంగళదేవత. అందువల్ల విజయదశమి గడచిన తరువాత తొలి మంగళవారం పైడిల్లికి పండుగ చేయాలన్నది నిర్ణయం.

## రెండు రోజుల ఉత్సవం

పైడితల్లి పండుగ రెండు రోజులు జరుగుతుంది. ముందురోజు తొలేళ్ల ప్రజలంతా మొక్కులు తీర్చుకుంటారు. బాజా భజంత్రీలతో ఘటాలను శిరస్సులపై ఉంచుకొని గుంపులు గుంపులుగా ప్రతి వీధి, వాడల నుంచి పైడితల్లిని దర్శించి మొక్కులు చెల్లించుకుంటారు. రోజంతా పండుగ వాతవరణమే. పగలు రాత్రి అనే తేడా లేక అంతటా సందడే సందడి. రాత్రి తెల్లవార్లూ సాంస్కృతి కార్యక్రమాలు. ఆలయంలో వేద ఘోషలు. బయట నాటకాలు. సంగీత విభావరులు. ఎటు చూసినా ఎక్కడ చూసినా ఒకటే సందడి. మరునాడు సిరిమాను ఉత్సవం. సిరిమానును చింతచెట్టు మానుతో రూపొందిస్తారు. చింత చెట్టు చింతలు తీర్చే చెట్టు. ప్రధాన పూజారికి తల్లి కలలో కనిపించి చింతచెట్టు ఉనికి తెలియజేస్తుంది. అలా ఆ చెట్టుకు పూజలు చేసి పండగనాటికి తెచ్చి సిద్ధం చేఆస్తరు. పైడితల్లికి ప్రతీకగా ప్రధాన పూజారి ఆ సిరిమానును అధిష్టించి సూర్యాస్తమయ సమయంలో ఆలయం నుంచి అమ్మవారి పుట్టిల్లయిన రాజప్రాసాదానికి ముమ్మారు వెళతారు. రోడ్డు కిరువైపులా పైడితల్లి రూపంలో వస్తున్న సిరిమానును తిలకించడానికి వచ్చిన లక్షలాది జనాన్ని అనుగ్రహిస్తూ ఆ కోలాహలం ముందుకు సాగుతుంది. రాజ ప్రాసాద ప్రాంగణంలో పుట్టింటి ఆడపడచును సంప్రదాయ సిద్ధంగా సత్కరించడం జరుగుతుంది. ధర్మశాస్త్రాల్లో మూడు సంఖ్యకు ప్రాముఖ్యం ఉంది. త్రిమూర్తులు, త్రిశక్తులు, ముల్లోకాలు, మూడు కాలాలు, మూడు గుణాలు, త్రిపుటులు ఇలా ఎన్నో ఉన్నాయి. మన భావనలోనే రహస్యమంతా అంతర్లీనమై ఉంది. ఆ భావనయే రసం. రసం అంటే పరమాత్మ. పరమాత్మ ప్రతీక ఒక దీపిక. ఆ దీపికయే మనం పూజించే మంగళదేవత. కన్నతల్లి, కల్పవల్లి పైడితల్లి. తల్లికి పిల్లలపై తాపత్రయం ఎక్కువ. ఏ అమ్మకైనా అంతే! అందుకే బంగారుతల్లి పైడితల్లికి బెంగ మరీ ఎక్కువ. తన సంతానాన్ని కనున్నలారా చూడాలని, ఆప్యాయంగా పలుకరించాలని, వారి కన్నుల్లో ఆనందాన్ని వీక్షించాలని, అన్గురహించాలని సంవత్సరానికొకమారు సిరిమాను దేవతగా ముందుకొస్తుంది. ఆ తల్లి చూపులు వెలకట్టలేనివి. పైడితల్లిని నిరంతరం తలుస్తూ, కొలుస్తూ ఉండడం ఉత్తరాంధ్ర ప్రాంతంలో కొన్ని వందల ఏళ్లుగా ఉన్న విశ్వాసం!

విజయనగరం వార్త 25 Glorious years

# ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవ అవగాహన కార్యక్రమం

బాడంగి, అక్టోబర్ 10 ప్రభాతవార్త

జిల్లాపరిషత్ పాఠశాల బాడంగిలో దివ్యాంగుల ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు ఆధ్వర్యంలో ప్రపం చ మానసిక ఆరోగ్య దినోత్సవంపై విద్యా ర్థులకు అవగాహన కార్యక్రమం నిర్వ హించడం జరిగింది. ఈశ్వరరావు మాట్లాడుతూ 1992 నుంచి ప్రపంచ వ్యాప్తంగా ప్రతీ యేడాది అక్టోబర్ 10న ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం జరుపు కొంటున్నారని ప్రపంచలో ప్రతీ ఎనిమిది మంఇలో ఒకరు మానసిక అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారని కుటుంబ సమస్యలు, టీనేజ, వృద్ధాప్య సమస్యలు వంటి వాటివలన మానసిక ఆరోగ్యం దెబ్బతిని సమస్యలు వస్తునాన యని ఇవి పొగొట్టుకోవాలంటే సంగీతం వినటం, శారీరక వ్యాయామం, కుటుం బ స్నేహితులతో తమ భావాలను పంచుకోవడం, యోగా, మెడిటేషన్ వంటి ఉపశమనాన్ని ఇస్తాయని తెలిపారు. ప్రదానోపాధాయులు త్రినాధరావు మాట్లాడుతూ విద్యా ర్థులు పరీక్షలు, రిజల్ట్స్ సంబందించిన ఆందోళన ఇతరులతో పోల్చు కుని వెనుకబడ్డామనే ఆత్మనూన్యత ఉంటుంది మానసిక సమస్యల నుంచి దూరం కావోచ్చునని తెలిపారు. ఉపాద్యాయులు రమేష్, పిడి మోహన్, చిన్నారావు, కేతిరెడ్డి ఈశ్వరరావు పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి జాతర శుభాకాంక్షలు
మా ఖాతాదారులకు, రైతు మిత్రులకు, శ్రేయోభిలాషులకు
శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి జాతర శుభాకాంక్షలు
Since 1984 శ్రీ పైడిమాంబ రైతు డిపో & జనరల్‌స్టోర్స్
(చెదల నివారణ మా ప్రత్యేకత)
మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్, షాపునెం.156, విజయనగరం. సెల్: 9441749424
పి.వి.రమణ

శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి జాతర శుభాకాంక్షలు
Dr. K.N.మూర్తి
కంటి వైద్యనిపుణులు M.S.,D.O
Specialisation - IOL Surgery
సంప్రదించు వేళలు :
ఉ॥ 9గం॥ల నుండి మ॥ 1గం॥ వరకు RTC Complex ఎదురుగా, విజయనగరం.
సా॥ 5గం॥ల నుండి రా॥ 9గం॥ల వరకు తిరుమల కంటి ఆసుపత్రి, మూడులాంతర్ల దరి, విజయనగరం.
08922 229664, Cell: 8499951664

శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి జాతర శుభాకాంక్షలు
డా॥వైయస్ఆర్ వైద్యసేవ ద్వారా ఉచితంగా ఆపరేషన్ చేయబడును.
శంకర్ ఆర్థోపెడిక్ & ఫిజియోథెరపీ క్లినిక్
డా॥ ఎం.శంకర్‌రావు M.S.(Ortho)
జిల్లాపాల వీధి, విజయనగరం
ఫోన్: 08922 232227, 9440192848

శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి జాతర శుభాకాంక్షలు
మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, విజయనగరం జిల్లా ప్రజలకు ...
శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి జాతర శుభాకాంక్షలు.
రాజేష్ SBS సెంటర్
(కిరాణా, ఫ్యాన్సీ & స్టోర్స్)
షాపు నెం. 77, మున్సిపల్ కాంప్లెక్స్, విజయనగరం. ఫోన్: 233751(S)

# ఆలయ అభివృద్ధి పనులు చేపట్టాలి

## మాన్సాస్ చైర్మన్ పూసపాటి అశోక్ గజపతిరాజు -అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పణ

విజయనగరం (ప్రభాతవార్త)



శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయాన్ని అభి వృద్ధి చేయాలని మాన్సాస్ చైర్మన్, ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజ పతిరాజు కోరారు. పైడితల్లి అమ్మవారిని ఆయన సతీ సమేతంగా సోమవారం దర్శిం చుకున్నారు. తమ కుటుంబ ఆడపడుచు పైడి మాంబకు పట్టు వస్త్రాలను సమర్పించారు. అశోక్ గజపతిరాజుకు ఆలయ పూసారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పైడితల్లి అమ్మవారి ఆలయ అభివృద్ధి పనులను ఇన్నాళ్లు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. భక్తులు కానుకల రూపంలో ఇస్తున్న డబ్బును వారి కోసమే చేయాలని, అభివృద్ధికి సిజిఎఫ్ నిధులు కూడా ఉంటాయని సూచించారు. భారీ వర్షాలు పడుతున్నప్పటికీ, భక్తుల కోసం సరైన ఏర్పాట్లు చేయలేదని విమర్శించారు. ప్రభుత్వం రాజ్యాంగం ప్రకారం నడవాలని అశోక్ కోరారు. పలువురు టిడిపి నాయకులు అశోక్ గజపతి వెంట ఉన్నారు.

# ఉచితంగా దివ్యాంగులకు మోటారు వాహనం

పార్వతీపురం, అక్టోబర్ 10 ప్రభాతవార్త

జిల్లాలో దివ్యాంగులకు మూడు చక్రాల మోటారు వాహనాలు ఉచితంగా అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని పార్వతీపురం మన్యం జిల్లా దివ్యాంగులు శ్రాఖ సహయ సంచాలకులు ఎం.కిరణ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ విబిన్న ప్రతిభావంతులు, సీనియర్ సిటిజన్స్ సహకారం సంస్థ మార్గదర్శకాలను విడుదల చేసిందన్నారు. ఆన్‌లైన్ ద్వారా ఈ నెల 31వతేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

# ఆదివాసీలకు పట్టాలివ్వాలి

సాలూరు, అక్టోబర్ 10 ప్రభాతవార్త



సాలూరు మండలం పట్టు చెన్నూరు పంచాయతీ డికెవలస గ్రామంలో గత నలభై సంవత్సరాలుగా 60 ఆదివాసీ కుటుంబాలు సాగు చేస్తున్న భూములపై వారికి భూ హక్కులు కల్పించి పట్టాలు ఇవ్వాలని రైతు కూలీ సంఘం డిమాండ్ చేసింది. సోమవారం ఉదయం పట్టణ తహశీల్దార్ కార్యాలయం వద్ద రైతు కూలీ సంఘం అద్యక్షుడు ఊయక ముత్యాలు, కార్యదర్శి దంతులూరి వర్మ ఆధ్వర్యంలో ఆ గ్రామ ఆదివాసీ రైతులు ర్యాలీ నిర్వహించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ఆదివాసీ కుటుంబీకులు డికె వెలగవలస గ్రామ సమీపంలో ఉన్న బూముల తప్పులు, డొంకలు, వాటిన్నింటినీ శ్రమించి సాగుచేసుకుంటున్నారని చెప్పారు. ఆదివాసీలు రెవెన్యూ అధికారులను భూహక్కు కల్పించి రైతుభరోసా, బ్యాంకు రుణాలు ఇప్పించాల్సిందిగా దరఖాస్తులు పట్టుకున్న బేఖాతరు చేస్తున్నారన్నారు. రెవెన్యూ అధికారులు సమగ్ర దర్యాప్తు చేసి ఎన్నోఏళ్లుగా భూమి సాగు చేస్తున్న ఆదివాసీలకు భూహక్కు పత్రాలు ఇచ్చి న్యాయం చేయాలని కోరారు. రైతు కూలీ సంఘం ఉపాధ్యక్షుడు పి.ఆసిరి, ఎం.ప్రసాద్, మర్రి చెందు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి జాతర శుభాకాంక్షలు
మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అధికారులకు, పాత్రికేయులకు, ప్రజాప్రతినిధులకు, 22వ వార్డు ప్రజలకు
శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి జాతర శుభాకాంక్షలు
కరణం సూర్యతేజ
B.Com, LLM
అడ్వకేట్, తోటపాలెం, విజయనగరం.
సెల్ : 8688888399

శ్రీ పైడితల్లి అమ్మవారి దేవస్థానం, విజయనగరం
శ్రీ పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవములలో ముఖ్యమైన తేదీలు

| | |
|---|---|
| తే॥ 10-10-2022 దీ | తొలేళ్ళు ఉత్సవము |
| తే॥ 11-10-2022 దీ | సిరిమాను ఉత్సవము |
| తే॥ 18-10-2022 దీ | తెప్పొత్సవము |
| తే॥ 01-11-2022 దీ | ఉయ్యాలకంబాల ఉత్సవము |
| తే॥ 02-11-2022 దీ | చండీహోమం, పూర్ణాహుతి, దీక్ష విరమణ (వనంగుడి వద్ద) |

శ్రీ పైడితల్లి అమ్మవారి నిత్య అన్నదాన పథకం

| | |
|---|---|
| 1. రూ. 5,116/- లు సమర్పించినచో దానిపైన వచ్చు వడ్డీతో సం॥లో ఒక రోజున | 25 మందికి అన్నదానం |
| 2. రూ. 2,116/- లు సమర్పించినచో దానిపైన వచ్చు వడ్డీతో సం॥లో ఒక రోజున | 10 మందికి అన్నదానం |
| 3. రూ. 1,116/- లు సమర్పించినచో దానిపైన వచ్చు వడ్డీతో సం॥లో ఒక రోజున | 5 మందికి అన్నదానం |
| 4. రూ. 200/- లు చెల్లించి వారములో ఒక రోజున | 10 మందికి అన్నదానం |
| 5. రూ. 100/- లు చెల్లించి వారములో ఒక రోజున | 5 మందికి అన్నదానం |

విరాళములు స్వయముగా గాని, మనియార్డరు / బ్యాంకు డి.డి. ద్వారా శ్రీ కార్యనిర్వహణాధికారి, శ్రీ పైడితల్లి అమ్మవారి దేవస్థానం విజయనగరం వారి పేరునగానీ ఆన్‌లైన్ (కెనరా బ్యాంకు అకౌంట్ నెం. 35812200022986, IFSC Code - CNRB 0013581, ద్వారా కానీచెల్లించి రశీదు పొందవచ్చును.
గమనిక : రూ॥ 5,116/- లు లేదా అంతకంటే ఎక్కువ విరాళము చెల్లించినవారికి 10 సం॥ ల వరకు మాత్రమే అన్నదానం ఇంటిమేషన్లు పంపబడును.
గమనిక : ఆన్‌లైన్ ద్వారా పై పూజలు చేయించుకొనుటకు గాను భక్తులు aptemples.ap.gov.in అను వెబ్‌సైట్ ద్వారా గానీ లేదా HDFC A/c No.50100431529656, IFSC Code: HDFC0000744 కు పై రుసుము చెల్లించి, శ్రీ పైడితల్లి అమ్మవారి కృపకు పాత్రులు కావలసినదిగా కోరడమైనది.
ఈ-హుండీ చెల్లింపు కొరకు : aptemples.ap.gov.in అను వెబ్‌సైట్ ద్వారా గానీ లేదా Union Bank A/cNo. 060910100027235 IFSC Code: UBIN 0806099 కు చెల్లించవలసినదిగా కోరడమైనది.
ఈ-డొనేషన్ చెల్లింపు కొరకు : aptemples.ap.gov.in అను వెబ్‌సైట్ ద్వారా గానీ HDFC A/c No.50100431529656, IFSC Code: HDFC0000744కు చెల్లించవలసినదిగా కోరడమైనది.
గౌ॥ శ్రీ పూసపాటి అశోక్ గజపతిరాజు గారు ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ & చైర్మన్ మరియు ధర్మకర్తల మండలి
బి.హెచ్.వి.ఎస్.ఎన్.కిషోర్ కుమార్ సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి

# రోడ్డు ప్రమాదంలో నేలరాలిన విద్యాకుసుమం

గరివిడి, అక్టోబర్ 10 ప్రభాతవార్త



చీపురుపల్లి రైల్వేస్టేషన్‌కి సమీపం, రాజాం-చీపురుపల్లి ప్రదాన రహదారిపై సోమవారం మద్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో కాపుశంభాం గ్రామానికి చెందిన యడ్ల సత్యవతి(15) అనే విద్యార్థిని దుర్మరణం పాలైంది. ఈ ప్రమాదంలో సత్యవతి తండ్రి కనకరాజుకి తీవ్ర గాయాలయ్యాయి. దసరా సెలవులు ముగించుకుని నెల్లిమర్ల కెజిబివిలో తరగతులకు హాజరయ్యేందుకు తన తండ్రి కనకరాజు ద్విచక్రవాహనంపై నెల్లిమర్ల వెళుతుండగా వెనుక నుంచి వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీకొనడటంతో సత్యవతి అక్కడికక్కడే మృతి చెందింది. దసరా సెలవుల్లో తన అక్క, అమ్మ నాన్నలతో సరదాగా గడిపిన సత్యవతిని బస్సు రూపంలో మృత్యువు కాటువేయడంతో ఆ ఇంటి విషాద చాయలు అలుముకున్నాయి. కాపుశంభాం ప్రజలు కన్నీరు మున్నీరయ్యారు. ప్రమాదస్థలికి చేరుకున్న కుటుంబీకులు, గ్రామస్తులు విషాదవదనంతో తల్లడిల్లి పోయారు. కళ్ళెదుటే కన్న కూతురు బస్సు చక్రాల కింద నలిగిపోవడంతో ఆ తండ్రి గుండెలవిశేలా విలపించారు. ఇంటి నుంచి బయటుదేరిన పావుగంటలోనే విషాద వార్త విన్న సత్యవతి తల్లి, అక్క ఇతర కుటుంబీకులు గుండెలవిశేలా విలపించే తీరు అక్కడి వారిని కంటతడి పెట్టించింది. విద్యాభ్యాసానికి వెళుతున్న కూతురు దుర్మరణం చెందడంతో ఆ కుటుంబంలో రోదనలు మిన్నంటాయి. ప్రమాదస్థలికి కాపుశంబాం సర్పంచ్ భర్త, పిఎసిఎస్ అధ్యక్షులు లెంక శ్రీ రాములునాయుడు, మాజీ ఎంపిపి పైలబలరాం, ప్రాదేశిక సభ్యుడు టొంపల సంజీవరావు ఇతర ప్రజాప్రతినిధులు చేరుకుని ఆ కుటుంబాన్ని ఓదార్చారు. చీపురుపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు రోడ్డు ప్రమాదంలో విద్యా కుసుమం నేల రాలడం ఎంతైనా విచాకరం. ఉన్నత విద్యలు చదివిద్దామనుకున్న ఆ తల్లిదండ్రులు కల నెరవేరక పోవడం బాదాకరం.

# గిరిసీమల గిరిజనులు కల ఫలించిన వేల

కురుపాం, అక్టోబర్ 10 ప్రభాతవార్త

మారుమూల కొండ ప్రాంతాల బీరుపాడు గ్రామ గిరిజనులు దశాబ్దాల కల బస్సు సేవలతో నెరవేరింది. సోమవారం మాజీ ఉప ముఖ్యమంత్రి కురుపాం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి, మన్యం జిల్లా ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు కురుపాం నుంచి బీరుపాడు గ్రామానికి నూతనంగా బస్సుసర్వీసు సేవలను ప్రారంభించారు. బీరుపాడు గ్రామనికి ఇటీవల ఎమ్మెల్యే చొరవతో బిటి రోడ్డును నూతనంగా వేశారు. దుడ్డుకల్, దేరువాడ, గోయిపాక, బీరుపాడు తదితర సుమారు 30 గిరిజన గ్రామంలో ప్రజలకు ఎంతో సౌకర్యం కలుగుతుంది. బస్సు సౌకర్యం కల్పించడంపై గిరిజనులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ శ్రావణి, ఎంపిపిలు దీనమయ్య, శెట్టి పద్మావతి, జడ్పీటీసీలు రాదిక, గొర్లి సుజాత, జిల్లా కోఆప్షన్ సభ్యులు షేక్ నిషార్, అందరవరపు కోటేశ్వరరావు, ఆదిల్, ఎంపిటిసిలు స్వామియాజులు, బంగారునాయుడు, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి జాతర శుభాకాంక్షలు
శ్రీ సాయి సూపర్ స్పెషాల్టీ హాస్పిటల్
ఆర్.టీ.సీ.కాంప్లెక్స్ దరి, ఎల్.బి.జి.రోడ్, విజయనగరం.
ఫోన్: 08922 - 221234, 225723
డా॥ ఎ.శ్రీరామమూర్తి
M.S (Ortho)
ఎముకలు, కీళ్ళనరములు & పోలియో వ్యాధి నిపుణులు
వైఎస్ఆర్ వైద్యసేవ ద్వారా ఆపరేషన్లు చేయబడును

శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవ శుభాకాంక్షలు
ద్వారపూడి గ్రామ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, కార్యకర్తలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి జాతర శుభాకాంక్షలు.
వెన్న శ్రీనివాసరావు
మాజీ సర్పంచ్, ద్వారపూడి గ్రామం, విజయనగరం

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు : డిప్యూటీ సిఎం రాజన్నదొర

పాచిపెంట, అక్టోబర్ 10 ప్రభాతవార్త

జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమ ఫలాలు అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి దక్కిందని డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర అన్నారు. మండలంలోని సోమవారం పెద్దవలస, పద్మాపురం పంచాయతీల్లో గల పెద్దవలస, పద్మాపురం, బడ్నాయకవలస గ్రామాల్లో గడపగడప కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సదంర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట వేసిందని ఆయన అన్నారు. అదేవిదంగా రెండు పంచాయతీల్లో నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు రహదారులు మంజూరు చేశానన్నారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం అదికారంలోకి వచ్చిన తరువాత సంక్షేమ పథకాలైన జగనన్నతోడు జగనన్న వసతి జగనన్న దీవెన అమ్మఒడి, నాడు-నేడు జగనన్న ఆసరా జగనన్న బీమా అనేక సంక్షమ పథకాలను అర్హులందరికీ మంజూరు చేసి ప్రజలకు అందాయా లేదాని తెలుసుకునేందుకే గడపగడప కార్యక్రమం జగన్మోహన్‌రెడ్డి చేపడుతున్నారని అందులో భాగంగా ఈ గ్రామాలకి ఈ రోజు వచ్చామని ఆయన అన్నారు. పై పంచాయతీల్లో 90 శాతం అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించామని ఆయన తెలిపారు. ఇంకెవరైనా అర్హులైన లబ్దిదారులు సంక్షేమ ఫలాలు అందకపోయినట్లయితే సంబదిత వంటీరు సచివాలయం సిబ్బంది ద్వారా తెలియజేయాలని వారికి తప్పనిసరిగా సంక్షేమ ఫలాలు అందిస్తామని ఆయన సభాముఖంగా తెలిపారు. మీ అన్నగా మీ తమ్ముడుగా మీ మనవడిగా అందరూ జగన్మోహన్‌రెడ్డికి ఆదరించాలని మళ్ళీ సిఎంగా చేయాలని ఆయన ప్రజలను వేడుకున్నారు. అలాగే సుమారుగా రెండు దశాబ్దాలుగా నన్ను అదరిస్తున్న సాలూరు నియోజకవర్గ ప్రజలందరూ నన్ను సేవకులుగా అబిమానించి ఈ రోజు డిప్యూటీ సిఎం స్థాయికి ఎదగడానికి కారణం మీ ఆశీస్సులే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ప్రమీల రాణి ఎంపిడిఒ లక్ష్మీకాంతం, ఎంపిపి ప్రతినిధి పి.చినబాబు, మండల ఉపాద్యక్షులు కె.దనుంజయనాయుడు, మాజీ మండల ఉపాద్యక్షులు టి.గౌరీశ్వరరావు, జిల్లా వైఎస్సార్ పార్టీ నాయకులు దండి శ్రీనివాసరావు, కోటికి పెంట సర్పంచ్ ఇజ్రాడ అప్పలనాయుడు, మోసూరు సర్పంచ్ ప్రతినిధి రాము కేసలి సర్పంచ్ ప్రతినిది రాము, ఎంపిటిసి దండి ఏడుకొండలు, వ్యవసా చైర్మన్ ఎం.మధుసూదనరావు, వైఎస్సార్ పార్టీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది వెలుగు ఎపిఎం సత్యనారాయణ పలువురు అదికారులు పాల్గొన్నారు.



శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి జాతర శుభాకాంక్షలు
శ్రీమతి & శ్రీ కెల్ల శ్రీనివాసరావు, రోహిణి
జెడ్పీటీసీ, విజయనగరం విశాఖ డెయిరీ డైరెక్టర్
ప్రొ॥ శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్లు జొన్నవలస

శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి జాతర శుభాకాంక్షలు
Passion to Perform Quality
SS LOGISTICS
INFRASTRUCTURE & DEVELOPERS
Class - I Contractors
Maruthi Nagar, Phoolbaugh, Vizianagaram. Cell: 9704499001
SURESH BABU.T MCA

# ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

## ఉత్సవాలకు చేసిన ఏర్పాట్లు భేష్ -జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విజయనగరం (ప్రభాతవార్త)



శ్రీ పైడితల్లి అమ్మవారి ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కటుట్బడి ఉందని జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఇప్పటికే కొన్ని పనులు ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు. ఆయన సోమవారం కుటుంబంతో సహా పైడితల్లి అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా జెడ్పి చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ అమ్మవారి ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారను. త్వరలో పనులు మరింత వేగవంతం చేస్తామని చెప్పారు. ఇప్పటికే ఆలయ కమిటీని కూడా ఏర్పాటు చేశామన్నారు. కోవిడ్ సమయంలో రెండేళ్ల కూడా అమ్మవారి ఉత్సవాన్ని సంప్రదాయం ప్రకారం ఘనంగా నిర్వహించామన్నారు. పైడితల్లి అమ్మవారి జిల్లా ప్రజలను, రాష్ట్ర అభివృద్ధికి అహర్నిషలు కీషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని చల్లగా చూడాలని కోరారు. పుష్కలంగా వర్షాలు కురుస్తుండడం వల్ల పంటలు బాగా పండుతాయని రైతులంతా సంతోషంగా ఉన్నారని చెప్పారు. రెండు రోజుల క్రితమే వర్షాలు తగ్గిపోతాయని వాతావరణ శాఖ సూచన చేసిందని చెప్పారు. కానీ వర్షాలు కొనసాగుతున్నాయని, అయినప్పటికీ భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా యంత్రాంగం చక్కని ఏర్పాట్లు చేసిందని ప్రశంసించారు. అందరి కృషితో విజయనగరం ఉత్సవాలు, అమ్మవారి సిరిమానోత్సవాలు విజయవంతంగా జరుగుతున్నాయని చైర్మన్ చెప్పారు.

శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారి జాతర శుభాకాంక్షలు
Shri P.Ashok Gajapathi Raju Chairman, MANSAS
Courses Offered
B.TECH Programs: CSE, CSE-Artificial Intelligence and Machine Learning, CSE-Data Science, CSE-Internet of Things and Cyber Security with Block Chain Technology, CS&IT, IT, CIVIL, ECE, EEE, MECH, CHEM
PG Programs: M.Tech - Structural Engineering, MBA
Academic Year 2021-22 1035* Placement Offers *still counting
LAST 5 YEARS PLACEMENTS
mvgr @ 25 YEARS
MVGR College of Engineering (Autonomous)
Vijayaram Nagar, Chintalavalasa, Vizianagaram. Ph: 08922-241732/241039 www.mvgrce.edu.in



## సూపర్ ఫామ్‌తో చెలరేగిన శ్రేయస్ అయ్యర్

**రాంచి:** దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో మ్యాచ్‌లో భారత్ విజయానికి కీలకంగా మారిన శ్రేయస్ అయ్యర్ ఇటీవలి కాలంలో మంచి ఫామ్‌లోకి వచ్చాడు. ఈ మ్యాచ్‌లో ఇషాన్‌కిషన్ 93, శ్రేయస్ అయ్యర్ 113పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. వీరిద్దరే కీలకంగా మారారు. తొలివన్డేలో కూడా అయ్యర్ అర్థసెంచరీ బాదేసాడు. అయ్యర్ స్ట్రైక్‌రేట్ పడిపోకుండా మరీ చెలరేగాడు. సెంచరీ చేయడం ద్వారా వన్డేల్లో నాలుగోస్థానంలో బ్యాటింగ్‌కు దిగి దక్షిణాఫ్రికాపై సెంచరీ బాదిన తొలి భారత బ్యాటర్‌గా శ్రేయస్ రికార్డుసాధించాడు. ఇటీవలికాలంలో అయ్యర్ అద్భుత ఫామ్‌లో ఉన్నాడు. వన్డే ఫార్మాట్‌లో ఆరు ఇన్నింగ్స్‌లో అయ్యర్ నాలుగు అర్థసెంచరీలు, ఓసెంచరీ బాదాడు. చివరి ఆరువన్డే ఇన్నింగ్స్‌లో అయ్యర్ స్కోర్లు పెంచి రాణించాడు. భీకరఫామ్‌లో ఉన్నాడని తెలుస్తోంది. ఈ ఏడాది వన్డేల్లో ఆతడి సగటు 57.25. ఇప్పటివరకూ 32 వన్డేలు ఆడిన శ్రేయస్ అయ్యర్‌కు ఇది రెండోసెంచరీ. తొలిశతకాన్ని ఆతడు న్యూజిలాండ్‌పై నమోదుచేసాడు. రెండో మ్యాచ్‌లో అయ్యర్ 98 పరుగులవద్ద ఉండగా బౌలింగ్‌కు దిగిన రబాడ నోబాల్‌వేయడం కలిసివచ్చింది. ఫ్రీహిట్‌గా వచ్చినమరుసటి బంతిని రబాడా షార్ట్‌బాల్ వేస్తాడని ముందే ఊహించిన అయ్యర్ ఫోర్‌కొట్టి సెంచరీ పూర్తిచేసాడు. రెండో వన్డేలో అద్భుతంగా బ్యాటింగ్‌చేసిన అయ్యర్‌పై మాజీ క్రికెటర్లు, నెటిజన్లు ప్రశంసలు గుప్పిస్తున్నారు. వన్డే వరల్డ్‌కప్‌కోసం ఎంపికచేసే జట్టులో తొలి ఆటగాడు శ్రేయస్ అంటున్నారు.

## రొనాల్డో అరుదైన రికార్డ్!

**లండన్:** పోర్చుగల్ స్టార్ ఫుట్‌బాలర్, ఆల్‌టైమ్‌గ్రేట్ క్రిస్టియానో రొనాల్డో చరిత్ర సృష్టించాడు. ఇంగ్లీష్ ప్రీమియర్‌లీగ్‌లోభాగంగా ఎవర్టన్‌తోజరిగిన మ్యాచ్‌లో గోల్‌చేయడంద్వారా ఫుట్‌బాల్‌చరిత్రలో 700 గోల్స్ క్లబ్‌లో చేరిన తొలి ఆటగాడిగా రికార్డుసాధించాడు. అంతర్జాతీయ స్థాయిలోను అత్యధిక గోల్స్ 117 సాధించిన ఫుట్‌బాలర్‌గా కొనసాగుతున్నరొనాల్డో ఫుట్‌బాల్‌సామ్రాజ్యాన్ని మకుటంలేని మహారాజుగా ఏలుతున్నాడు. ఇప్పటివరకూ ఓవరాల్‌గా క్లబ్‌గోల్స్, ప్లస్ అంతర్జాతీయ గోల్స్ 817 గోల్స్‌సాధించిన రొనాల్డో భవిష్యత్తు తరాల్లో ఎవరికీ అందనంత ఎత్తులోనిలిచాడు. ఓవరాల్‌గా అత్యధికగోల్స్ సాధించిన ఆటగాళ్ల జాబితాలో రొనాల్డో తర్వాత అర్జంటీనా స్టార్ ఆటగాడు లియోనల్‌మెస్సీ ఉన్నాడు. మెస్సీ ఇప్పటివరకూ క్లబ్స్ స్థాయిలో 691 గోల్స్, 90 అంతర్జాతీయ గోల్స్ కొట్టాడు. ఓవరాల్‌గా చూస్తే మెస్సీ రొనాల్డోకంటే 36 గోల్స్ వెనుకబడి ఉన్నాడు. సోషల్‌మీడియా వేదికగా క్రిస్టియానో రొనాల్డోకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. క్లబ్‌స్థాయి ఫుట్‌బాల్‌లో రొనాల్డో 700 గోల్స్‌చేసిన తొలి ఆటగాడు అయితే యువీ 700 గోల్స్ క్లబ్‌లోకి స్వాగతం అంటూ తన ట్వీట్‌లోపేర్కొన్నాడు.

## వార్మప్‌మ్యాచ్‌తో టీమిండియా టి20 బోణీ

### 13 పరుగుల తేడాతో వెస్టర్న్ ఆస్ట్రేలియాపై గెలుపు





**పెర్త్:** టి20 ప్రపంచకప్ కోసం ఆస్ట్రేలియాకు చేరిన టీమిండియా విజయంతోనే తన పర్యటన షురూచేసింది. మెగాటోర్నీకోసం పెర్త్‌వేదికగా సిద్ధం అవుతున్న రోహిత్ సేన వెస్టర్న్ ఆస్ట్రేలియాతోజరిగిన ప్రాక్టీస్ మ్యాచ్‌లో దుమ్మురేపింది. సమిష్టిగా రాణించి ఈ వామప్‌మ్యాచ్‌లో 13 పరుగులతో గెలిచింది. బ్యాటింగ్‌లో సూర్యకుమార్ తన జోరును కొనసాగించగా బౌలింగ్‌లో అర్షదీప్‌సింగ్, భువనేశ్వర్‌కుమార్ సత్తాచాటారు. ఈమ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరువికెట్లకు 158 పరుగులుచేసింది. సూర్యకుమార్‌యాదవ్ 35 బంతుల్లో 52 పరుగులుచేసి అర్థసెంచరీచేస్తే దీపక్‌హుడా 14 బంతుల్లో 22, దినేశ్‌కార్తీక్ 19 పరుగులతో నాటౌట్‌గా నిలిచి రాణించాడు. కోహ్లీ ఈమ్యాచ్‌కు దూరంగా ఉన్నాడు. తర్వాత వెస్టర్న్ ఆస్ట్రేలియా ఎలెవన్ నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లకు 145 పరుగులుమాత్రమేచేసి ఓటమి చెందింది. జట్టులో సామ్ ఫాన్నింగ్ 59 అర్థసెంచరీతో చెలరేగాడు. ఇక భారత బౌలర్లలో అర్షదీప్‌సింగ్ 3/6తో సత్తాచాటాడు. యుజ్వేంద్రచాహల్ 15పరుగులిచ్చి రెండువికెట్లు, భువీ 26 పరుగులిచ్చి రెండు వికెట్లతో సత్తా చాటారు. ఈ మ్యాచ్‌లో టీమిండియాకు ఉన్న బౌలర్లు రాణించడం సహకరించింది. బలహీనంగా ఉన్న భారత జట్టు బౌలింగ్ విభాగానికి ఈ మ్యాచ్ ఎంతో విశ్వాసం పెంచింది.

రోహిత్‌మూడు పరుగులకే ఔట్ కాగా హార్ధిక్‌పాండ్యా 20 బంతుల్లో 27 పరుగులుచేసి పర్వాలేనిపించాడు. కోహ్లీతోపాటు రాహుల్‌కూడా ఈమ్యాచ్‌కు దూరంగా ఉన్నాడు. రిషబ్‌పంత్ తొమ్మిదిపరుగులుచేసి ఓపెనర్‌గా వచ్చాడు. వెస్టర్న్ ఆసీస్ బైలర్లలో జాసన్ బెహ్రెండార్ఫ్, మాత్యూకెల్లీ, ఆండ్రూటై వికెట్లు తీసారు. ఇదే జట్టుతో భారత్‌మరో వామప్ మ్యాచ్ ఆడుతుంది. ఈ మ్యాచ్ అనంతరం న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, ప్రధానజట్లతో భారత్ రెండు వార్మప్‌మ్యాచలు ఆడుతుంది. ఈనెల 23న పాకిస్థాన్‌తోజరిగే తొలిమ్యాచ్‌తో రోహిత్‌సేన తమ ప్రపంచకప్ యాత్రను షురూచేస్తుంది.



## థాయిలాండ్‌పై భారత్ జట్టు విజయం

### ఆసియా కప్‌లో టీమిండియా మహిళలజట్టు జైత్రయాత్ర

**సిల్‌హైటి,(బంగ్లాదేశ్):** మహిళల ఆసియాకప్‌టోర్నీలో గ్రూప్‌దశను భారత్ ఎంతోఘనంగా ముగించింది. థాయిలాండ్‌తోజరిగిన మ్యాచ్‌లో తొమ్మిది వికెట్ల తేడాతో భారత మహిళాజట్టు విజయం సాధించింది. దీనితో సెమిఫైనల్‌కు చేరింది. సోమవారం థాయిలాండ్‌తోజరిగిన చివరి లీగ్‌మ్యాచ్‌లో ఆజట్టును స్మృతిసేన 37 పరుగులకే కూల్చివేసింది. ఆ తర్వాత ఆరుఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి ఘనవిజయంతో గ్రూప్‌దశను ముగించింది. ప్రస్తుతం భారత్ 10 పాయింట్లతో అగ్రస్థానంలోకొనసాగుతోంది. నేటిమ్యాచ్‌లో టాస్ గెలిచిన కెప్టెన్ స్మృతి మంధాన బౌలింగ్‌ను ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన థాయిలాండ్ జట్టును భారత బౌలర్లు బెంబేలెత్తించారు. మూడో ఓవర్‌లోనే థాయ్‌ఓపెనర్ చాంథమ్‌ను దీప్తిశర్మ దెబ్బకొట్టింది. తర్వాత వికెట్ల పతనం కొనసాగింది. భారత బౌలర్లను ఎదుర్కొని థాయ్‌బ్యాటర్లు పరుగులు తీయలేకపోయారు. 16 ఓవర్లలో కేవలం 37 పరుగులుమాత్రమే చేసి ఆలౌట్ అయింది. జట్టులో నన్నపట్ కోంచారో యెంక్రై(12)దే అత్యధిక స్కోరు. మిగతా వారంతా సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యారు. స్నేహ్‌రాణా మూడు, దీప్తిశర్మ రెండు, రాజేశ్వరి గైక్వాడ్‌రెండు, మేఘనాసింగ్ ఒక వికెట్‌తీసారు. తర్వాత ఛేదనకు దిగిన భారత జట్టు కేవలం ఆరుఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. యువ ఓపెనర్ షెఫాలీవర్మ ఎనిమిదిపరుగులకే ఔట్ అయినా సబ్బినేని మేఘన 20, పూజ12 అలవోకగా పనిపూర్తిచేసారు. తొమ్మిది వికెట్ల తేడాతో స్మృతిసేన విజయం సాధించింది. స్నేహ్‌రాణా ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచింది. గ్రూప్దశలో భారత్‌కు ఇది ఐదో విజయం. ఒక్కపాకిస్థాన్‌మినహా ఆడిన అన్ని మ్యాచ్‌ల్లో నెగ్గి పాయింట్ల పట్టికలోమొదటిస్థానంలో ఉంది.

## వాణిజ్యం

## అదానీ చేతికి జై ప్రకాష్ సిమెంట్ !



**ముంబై, అక్టోబరు 10:** బిలియనీర్, ప్రపంచ మూడో అతిపెద్ద కుబేరుడు గౌతమ్ అదానీకి చెందిన అదానీ గ్రూప్ మరో సిమెంట్ కంపెనీని కొనుగోలు చేసినట్లు సమాచారం. సిమెంట్ పరిశ్రమలో తమ ఆదిపత్యాన్ని చాటుకునేలా తాజా డీల్ చేసు కున్నారని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. అప్పుల భారం తో ఉన్న జైప్రకాష్ పవర్ వెంచర్స్ లిమిటెడ్ సిమెంట్ యూనిట్‌ను కొనుగోలుకు ఎడ్వాన్స్‌డ్ చర్చలు జరుపుతోం ది. ఈ డీల్ విలువ దాదాపు రూ.5వేల కోట్లుగా పలు నివేదికల ద్వారా తెలుస్తోంది. ఈ డీల్ చర్చలు సక్సెస్ అయితే త్వరలోనే ఒక అధికారిక ప్రకటన వెలువడనుందని భావిస్తున్నారు. రుణ సంక్షోభంలో ఉన్న జైప్రకాష్ అసోసియేట్స్ అను బంధ సంస్థ జైప్రకాష్ సిమెంట్ గ్రౌండింగ్ ప్లాంట్ ఇతర ఆస్తులను కొనుగోలు చేయనున్నట్లు తెలుస్తోంది. సోమ వారం నాటి స్టాక్ ఎక్ఛేంజ్ ఫైలింగ్‌లో బోర్డు రుణాన్ని తగ్గిం చుకునే క్రమంలో సిమెంట్ వ్యాపారాన్ని విక్రయించాలని భావిస్తున్నట్లు జైప్రకాష్ అసోసియేట్స్ వెల్లడించిం ది. జై ప్రకాష్ పవర్ వెంచర్స్ సిమెంట్ గ్రైండింగ్ ప్లాంట్, అలాగే ఇతర నాన్-కోర్ ఆస్తులను విక్రయానికి, కొనుగోలుదారులను అన్వేషిస్తోందని ప్రకటించడం ఈ వార్తలు బలాన్నిస్తోంది. అయితే తాజా నివేదికలపై వ్యాఖ్యానించేందుకు అదానీ గ్రూప్, జైప్రకాఫ్ అసోసియేట్స్ ప్రతినిధులు అందుబాటులో లేరు. సిమెంట్ వ్యాపారంపై దృష్టిపెట్టిన అదానీ గ్రూపు మేలో స్విట్జర్లాండ్‌కు చెందిన హోల్సిమ్ లిమిటెడ్ నుంచి అంబు జా సిమెంట్స్ లిమిటెడ్, ఎసిసి లిమిటెడ్‌లను కొను గోలుచేసిన తర్వాత యేటా 67.5 మిలియన్ టన్నుల స్థాపిత ఉత్పత్తి సామర్థ్యంతో దాదా పు భారతదేశంలో రెండవ అతిపెద్ద సిమెంట్ ఉత్పత్తిదారుగా అవతరించింది.

## ఐపిఓకు 10 కంపెనీలు రెడీ

**ముంబై, అక్టోబరు 10:** పండుగ సీజన్ లో ఐపిఒల జోరు కొనసాగే సూచనలు కనిపిస్తున్నాయి. దాదాపు 10 సంస్థలు పబ్లిక్ ఇష్యూకు సిద్ధంగా ఉన్నాయి. ఇవన్నీ వచ్చే 4-6 వారాల్లో తమ ఐపిఒలను ప్రారం భించే అవకాశంఉంది. ఫైవ్-స్టార్ బిజినెస్ ఫైనాన్స్, ప్రిస్టైన్ లాజిస్టిక్స్, ల్యాండ్‌మార్క్ కార్స్ సెంకో గోల్డ్, డిసిఎక్స్ సిస్టమ్స్, కేన్స్ టెక్నాలజీ, యూనీపార్ట్స్ ఇండియా త్వరలో ఐపిఒకి రానున్న కంపెనీల జాబితాలో ఉన్నాయి. అయితే కొన్ని మాత్రం మార్కెట్‌లో ప్రతికూల వాతావరణం ఏర్పడితే వెనక్కి తగ్గే అవకాశం ఉందని పలువురు ఇన్వెస్ట్‌మెంట్ బ్యాం కర్లు తెలిపారు. 2021లో రికార్డుస్థాయిలో కంపెనీలు ఐపిఒ కి వచ్చిన విషయం విదితమే. పెద్ద ఎత్తున నిధులను సమీకరించాయి కూడా. కానీ 2022లో పరిస్థితులు మారిపోయాయి. ఈక్విటీ మార్కెట్లలోని తీవ్ర ఒడుదుడుకులు, ద్రవ్యోల్బణం, ఆర్థికమాంద్యం వంటి అంశాలు ప్రతికూలంగా మారాయి. సెప్టెంబరు త్రైమాసి కంలోనైతే ఐపిఒల ద్వారా కేవ లం రూ.2,965 కోట్ల సమీకరణ మాత్రమే జరిగింది. కరోనా ప్రభావం తీవ్రంగా ఉన్న 2020 జులై త్రైమాసికం తర్వాత ఇదే అత్యల్పం.

### వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 129 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 151 |
| విత్ స్కిన్ | (with skin) | 219 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 249 |

Azadi Ka Amrit Mahotsav | Government of India

# మన వారసత్వం, మన ఆత్మగౌరవం

ఒకనాడు భారత స్వర్ణయుగానికి నాంది పలికిన వారసత్వం మనది. ఈ సుసంపన్న వారసత్వం ప్రతి భారతీయుడికీ గర్వకారణం.

"నవ భారతావని తన సంస్కృతి, సమానతలకు గర్విస్తుంది. అలానే తన సామర్థ్యంపైనా అంతే విశ్వాసం కలిగి ఉంది. నవభారతావనికి వారసత్వంతోపాటు అభివృద్ధికి కూడా లోటు లేదు."

– నరేంద్ర మోదీ



**పౌరుల నమ్మకం బలోపేతం**

- కేదార్‌నాథ్ ప్రాంగణంతో ముడిపడిన వివిధ ప్రదేశాల పునర్నిర్మాణం; విశ్వనాథ స్వామి ఆలయ వైభవోపేత పునరుద్ధరణ
- అయోధ్యలో శ్రీరామునికి అత్యద్భుత... ప్రతిష్ఠాత్మక ఆలయ నిర్మాణం
- సోమనాథ ఆలయ ప్రాంగణ సుందరీకరణ; అంబాజీ తీర్థ క్షేత్రంలో యాత్రికుల కోసం సౌకర్యాల కల్పన; పావగఢ్‌లో కాళికామాత ఆలయ నవీకరణ
- దేవగఢ్‌లో వైద్యనాథ స్వామి క్షేత్ర అభివృద్ధి; పుణెలోని దేహూలో జగద్గురు స్వామి తుకారాం మహరాజ్ శిలా మందిరం ప్రారంభం

**యోగా, ఆయుష్ రూపంలో ప్రపంచానికి భారత్ అమూల్య బహుమానం**

- యోగాను ప్రపంచ స్థాయికి చేర్చిన అంతర్జాతీయ యోగా దినోత్సవం; ఆరోగ్యకర జీవన శైలి కోసం ప్రపంచం యోగాను అనుసరిస్తోంది
- మన ఆయుష్ సంబంధిత సంప్రదాయ వైద్య విధాన పరిరక్షణకు విశేష కృషి; అంతర్జాతీయ పెట్టుబడులు, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ప్రపంచ ఆయుష్ సదస్సు
- జామ్‌నగర్‌లో ప్రపంచ ఆరోగ్య సంస్థ వారి ప్రపంచ సంప్రదాయ ఔషధ కేంద్రం

**స్వాతంత్ర్య సమరయోధుల సంస్మరణ... సత్కారం**

- గిరిజన ఆత్మగౌరవ దినోత్సవంగా భగవాన్ బిర్సా ముండా జయంతి; గిరిజన స్వాతంత్ర్య వీరుల సంస్మరణార్థం పది కొత్త ప్రదర్శనశాలల ఏర్పాటు
- 'పంచతీర్థ' పేరిట డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌తో ముడిపడిన ఐదు ప్రసిద్ధ ప్రదేశాల అభివృద్ధి
- 'పరాక్రమ దినోత్సవం'గా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి; కోల్‌కతాలోని విక్టోరియా స్మారక మందిరంలో 'విప్లవ భారతి' విభాగం. ఎర్రకోట వద్ద కొత్త ప్రదర్శనశాల ఏర్పాటు

# మహాకాళ్ లోక్‌ను జాతికి అంకితం చేయనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినిలో 2022 అక్టోబరు 11న ఉదయం 6:00 గంటల నుంచి కార్యక్రమం ప్రారంభం

cbc 22201/13/0129/2223

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.